# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 11, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 5

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 20

**FRIDAY, THE 11th MARCH, 2005**

**12 L.A. III S. VOL-- III No. -5**

**20 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**


ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్<br>శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మూడవ సమావేశపు : పదిహేడవ రోజు )**

**శుక్రవారము, మార్చి 11, 2005**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**11-3-2005**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్

6. లఘుచర్చ

రాజోలిబండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో మినీ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి
(కొనసాగింపు)

7. ప్రభుత్వ బిల్లులు

1. 2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధన అకాడమీ (సవరణ) బిల్లు
(2005/ ఎల్.ఎ.బిల్లు నెం.1) (ఆమోదించబడినది)

2. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను బిల్లు
(2005/ ఎల్.ఎ.బిల్లు నెం.2 )(ఆమోదించబడినది)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The adjournment motion notice given by Sri P. Kesav and others regarding the Government failure in taking up relief activities in view of severe drought conditions in the state has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding corruption in the payment of scholarship to the weaker section students and the indifferent attitude of the Government has been disallowed.

The other adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding the misuse of crores of rupees in social welfare department in payment of scholarships to the students in general and Rangareddy District in particular has been disallowed.

The other adjournment motion notice given by Sri G. Kishan Reddy and others regarding diversion of T.T.D. Funds for other activities adversely affecting thousands of temples in the state has been disallowed.

The othher adjournment motion notice given by Sri Komireddi Ramulu regarding nominating new governing bodies to the Agriculture Market Committees for better management has also been disallowed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్):– అధ్యక్షా, కంచే చేను మేస్తున్న చందంగా సాంఘీక సంక్షేమ శాఖ వ్యవహారాలు జరుగుతున్నాయి. బడుగు, బలహీనవర్గాల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. వీరికి ఎవరి అండదండలు ఉన్నాయి.

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి):– అధ్యక్షా, ఒక్క జిల్లాలోనే రెండు కోట్ల రూపాయల బి.సి. స్కాలర్‌షిప్స్ గల్లంతు అయ్యాయి. రాష్ట్రం మొత్తంలో ఏ విధంగా ఉంటుందో చూడండి. అధికారులపై చర్యలు తీసుకోవాలంటే మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చ జరగాలి. ఎస్.సి., బి.సి., పిల్లల నోటికాడి బుక్క ని లాక్కొంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :– డ్రౌట్‌పైన మనం షార్ట్ డిస్కషన్ అనుకొన్నాము. బి.ఎ.సి.లో నిర్ణయాలు చేశాము. You come in a different form; I will take it up.

(అంతరాయం)

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్):– ఈ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ఫండ్స్‌ని డైవర్ట్ చేసింది.

శ్రీ నోముల నర్సింహయ్య :– బడుగు, బలహీనవర్గాల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. వీరికి ఎవరి అండదండలు ఉన్నాయి. The rules are not permitting our discussion; the time is not permitting our discussion to take place. సర్కారు చేసేది చేస్తుంది, అధికారులు మేసేది మేస్తారు అంటే ఎట్లా?

MR.SPEAKER: It is an important issue but you come in a different form. Let us not waste further time.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :– సుప్రీం కోర్టు తీర్పుకి వ్యతిరేకంగా తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను ఈ ప్రభుత్వం బదిలీ చేసింది.

మిస్టర్ స్పీకర్ :– మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో వస్తే నేను డిజ్‌అలౌ చేశాను. అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై రోజంతా చర్చించాలంటే ఎట్లా. Once Adjournment Motion is disallowed, I will not allow. మనకున్న రూల్స్‌కి లోబడి మీరు మరో నిబంధన ప్రకారంగా వస్తే చర్చించవచ్చు. Kindly cooperate now.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, స్కాలర్‌షిప్స్‌కి సంబంధించి కోట్లాది రూపాయలు తిన్నారని ఆరోపణలు వచ్చాయి. ఇంతకు ముందు విచారణ జరపడానికి హౌజ్ కమిటి వేయడం జరిగింది. ఇది సీరియస్ ఇష్యూ అని మీతోబాటు ప్రభుత్వం కూడా అంగీకరిస్తోంది. మీరు వేరే రూల్ ప్రకారంగా వచ్చి చర్చించుకొనే అవకా శాన్ని పరిశీలించండి.

సుప్రీం కోర్టు తీర్పుకి వ్యతిరేకంగా, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను బదిలీ చేశామని అంటున్నారు. అవి నిజంగా జరిగితే జాగ్రత్తగా పరిశీలించడానికి మీరు మరో ఫోరంలో వచ్చినప్పుడు డిస్కస్ చేయవచ్చు. అడ్జర్న్‌మెంట్ మోషన్ అంటే ప్రతి దానికి రెడీమేడ్ రిప్లై ఉండదు. సభా కార్యక్రమాలను నిబంధనల ప్రకారం జరుపుకొంటే, మీరు ఏ సమాచారం తెచ్చినా మాకు అభ్యంతరం లేదు. గవర్నమెంట్‌కి సంబంధించినంత వరకు ఇది చేయాలి, ఇది వద్దని లేదు. సమస్య ఉంటే తీసుకురండి. అధ్యక్షా, తమరికి, తమరిద్వారా ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా దేవేందర్ గౌడ్ గార్కి, బాబు గార్కి గుర్తు చేస్తున్నాను. గత నెల 14వ తేదీ నుండి, జరిగినప్రతి బి.ఎ.సి. మీటింగ్‌లో డ్రౌట్ ఇష్యూ పై చర్చించాలని సమయం పెట్టుకొంటున్నాము. ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చించేందుకు అవకాశం ఉందా. దీనిపై ఆలోచన చేయండి. దీని పైన చర్చ చేయడానికి మేము ప్రపోజ్ చేశాము. ఇప్పటికైనా సరే మీరు టైమ్ ఫైనలైజ్ చేయండి.

MR. SPEAKER: Minister garu, I will fix up the time for it and we will take it up.
ఉ.8.40

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు (కుప్పం) : అధ్యక్షా, ఇది ముఖ్యమైన సమస్య. రోశయ్య గారు అన్నారు. బిఎసిలో కలుస్తున్నామని అయినా మనం పెట్టుకోలేకపోయామని అన్నారు. ఇప్పటికే ప్రజలు మనని అపార్థం చేసుకునే పరిస్థితి వస్తున్నది. ఎందురంటే నెల రోజులు అయినా కరువుకు సంబంధించి మనం చర్చిండం జరగలేదు. రాష్ట్రంలో చాలా తీవ్రమైన కరువు ఉంది. నేను వేరే విషయాలలలోకి పోవడంలేదు. కనీసం సోమవారు నాటికైనా రం కరువుపై షార్ట్ డిస్కషన్ పెట్టుకుంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఒకసారి ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి ఈ విషయం మన్‌డే వచ్చేట్లు పాజిటివ్‌గా ఆలోచించండి. జనాలు వలసలు పోతున్నారు. త్రాగు నీటి సమస్య ఉంది. పనులు లేవు. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. కనీసం ఇక్కడ వాటిని గురించి మాట్లాడితే ప్రభుత్వానికి కూడా ఉపయోగం ఉంటుందని , అందుకు తగు చర్యలు తీసుకుని దీనిపై డిస్కషన్ మండే వచ్చే విధంగా చూడండి.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారు చెప్పింది అయినా, ప్రతిపక్ష నాయకులు చెప్పింది అయినా చాలా బాగుంది. అయితే మేమనేది ఏమంటే బడ్జెట్ సెషన్ మొదలైనా, బడ్జెట్ సెషన్‌లో మొత్తానికి మొత్తంగా ఇక్కడ డిమాండ్స్ మీద ఇప్పటి దాకా చర్చించడం జరగలేదు. తీవ్రమైన కరువు ఉంది. దానికి సంబంధించింది ఇది. నిన్న జరిగిన సభ తీరును, అంతకు ముందు సభ జరిగిన తీరును చూస్తే ఫలానా అంశం చర్చకు వస్తుందని అవుపడటం లేదు. మరొక ముఖ్యమైన అంశం ఈవినింగ్ సెషన్ . ఈ రోజు బిల్స్ పెట్టారు. మొన్న బిఎసి పెట్టారు. బిఎసిలో మమ్మల్ని కనీసం పిలువలేదు. మేము అనేది మీరు సబ్జెక్టును రెగ్యులేట్ చేయాలి. టైమును రెగ్యులేట్ చేయండి. మేము సెబ్జెక్ట్ డీవియేట్ అయితే మైకు కట్ చేయండి. అధ్యక్షా, నేను అనేది అసెంబ్లీని జనులు హాస్యాస్పదంగా చూస్తున్నారు. ప్రతిఒక్కరం ఇందుకు బాధ్యులమే. బడ్జెటుకు సంబంధించిన డిస్కషన్ ఇప్పటికి రాలేదు. నేతి బీర కాయలో నెయ్యి ఎంత ఉందో, బడ్జెట్ సెషన్స్‌లో ఈ అంశాలకు సంబంధించి అంత చర్చలు జరుగుతున్నాయి. కరువుతో అల్లాడుతున్న ప్రజల సమస్యలనుగానీ, వృత్తిదారుల సమస్యలనుగానీ, దళితుల సమస్యలను గానీ వదలి పెట్టి ఇక్కడ చేస్తున్నది ఎలా ఉందంటే, విసిన కర్రతో తానింతంటే, తాటి పట్టతో తానింత అన్నట్లు వారు ఇది చేయన మొదలు పెడితే మీరు ఇంకోలా అనడం అవుతున్నది. మధ్యలో మేము స్పెక్టేటర్స్‌గా కూర్చుంటున్నాం మమ్మల్ని మీరు ఏది చేయమంటే అది చేస్తాం . మొదట బిఎసికి పిలవండి.

శ్రీ చాడ వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మధ్యాహ్నం సెషన్ పెడుతున్నట్లు మాకు తెలియదు. బిఏసిలో కూడా చర్చించాము. అప్పుడు కూడా మాకు తెలియదు. వేరే వాళ్లు ఫోన్ చేసి చెబితే నేను ఆశ్చర్య పోయాను.

MR. SPEAKER: I have announced it in the House.

శ్రీ చాడ వెంకట రెడ్డి : బిఏసిలో నిర్ణయం చేసుకుంటూ చేయడం ఒక భాగం . సభ జరిగే తీరు పట్ల ప్రజలు చూస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వ పక్షం వైపు వారికి అన్ని అవకాశాలూ ఉంటాయి. ప్రతిపక్ష నాయకులు కొట్లాడి కొట్లాడి సమయం తీసుకుంటారు. మేము మధ్య ప్రేక్షక పాత్ర వహిస్తున్నాం . మేము ఇక్కడ ఎందుకు ఉండటం అనేది ఒక సమస్యగా ఉంది. డిమాండ్సు ఇప్పుడు 15 చర్చించాల్సి ఉంది. డిమాండు ఒక్కటి కూడా ఇక్కడ చర్చించబడలేదు. ప్రజలు ఏమనుకుంటున్నారో, సభ ఎటువైపు పోతున్నదో, సభా గౌరవం ఎటువైపు పోతున్నదనే అంశాలను మనం చూడాలి. అలాగే సభా సమయాన్ని రెగ్యులేట్ చేయాలి. నిన్న తమరు వారికి 20 నిమిషాలు మాకు 10 నిమిషాలు అని సమయం ఇచ్చారు. కానీ మాకు పదినిమిషాలు కాకముందే మైకు కట్ చేశారు. అది మాకు చాలా బాధ కలిగిస్తుంది. ఆరోపణలు, ప్రత్యారోపణల కొరకు గంటల గంటల సమయం పోతోంది. వాస్తవానికి ప్రజల సమస్యలు ప్రతిబింప చేయలేని దౌర్భాగ్య పరిస్థితి ఇది . ఇంతకంటే ఆవేదన లేదు. కరువుకు నిలయంగా ఉన్న మన రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. విద్యుదీకరణకు సంబంధించిన, లేదా ఎస్‌సి, ఎస్.టి కాలనీలకు సంబంధించిన, బిసి సంక్షేమానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. వాటిని గురించి చర్చించడానికి, మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. లేకపోతే బిఏసి పిలవండి. మాట్లాడతాము. మీరు చెప్పిన టైం ప్రకారం మేము కట్టుబడి ఉంటాము. మీరు ఇచ్చిన సూచనలను డీవియేట్ చేయం . ఆ విధంగా టైం అమలు పరచే విధంగా ప్రయత్నం చేయండి.

MR. SPEAKER: I will call the Floor Leaders.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, సభ బిఏసిలో చేసిన నిర్ణయం ప్రకారం నడుస్తున్నదని నా భావన . ఇక్కడ నోముల నర్సింహయ్య నుంచి సత్యనారాయణ గారి వరకూ ఉన్న ఎవరూ కూడా ఎక్కడా వాళ్లకు పార్టిసిపేట్ కావడానికి అవకాశం రావడం లేదు. సభా నియమావళిని అనుసరించి మేము అందరం కూర్చుంటున్నాము. కానీ వారంతా సమయం ఎంత వృధా చేస్తున్నారో చూడండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద వారు అరుస్తూనే ఉంటారు. తమరు ప్రతి పార్టీకీ ఒక నిమిషం సమయం ఇవ్వండి. అంతే గానీ ఒక అరగంట, గంట, రెండు గంటలు అంటూ కాదు. వాళ్లను సమయం ఎవరు వాడుకోవాలన్నది. డిసైడ్ చేసుకోమనండి. అంతేగానీ అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఇంత సమయం తీసుకోవడం సమంజసం కాదు. నేను ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ తమరు మార్కెట్ కమిటీని సూపర్‌సీడ్ చేయమని చెప్పాను. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే డెమోక్రటిక్ పార్టీ పవర్ వదలి వెళితే నామినేట్ అయిన సభ్యులు రాజీనామా చేయవలసిన అవసరం ఉంది. అయినా వారు రాజీనామా చేయలేదు. ప్రతి పక్షం నాయకులు రాజీనామా చేయడానికి మీరు ప్రయత్నించాలి. ఆ విధంగా చేస్తారా లేకపోతే సూపర్‌సీడ్ చేయిస్తుందా, నిర్దిష్టమైన నిర్ణయం కావాలి. ఇంకేమీ కాదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మా పార్టీకి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ : పది పార్టీలు ఉన్నాయి. ప్రతి పార్టీకీ 10 నిమిషాలు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి అంటే ఎలా? కిషన్ రెడ్డి గారూ మీరు ఉన్నారు. బిఎస్‌పి, బిజెపి, ఎస్‌పి తదితర పార్టీలు ఉన్నాయి. ప్రతి ఒక్కరినీ పిలవాలంటే సాధ్యం కాదు. It is not possible to for me to give chance to all the parties. Whenever there is requirement, I will

definitely give you opportunity to speak. ప్రతి అంశంపై పది గ్రూపులను , ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి మాట్లాడటం సంప్రదాయం గా ఉండదు.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, మొన్న తమరు బిఎసి మీటింగు ఉందని నోటీసు ఇచ్చారు.

MR. SPEAKER: Before you go into the subject, I want to clarify you.

శ్రీ వై. రామకృష్ణుడు : ప్రతిరోజూ బిఎసి పెట్టి ఎజెండా ఫిక్స్ చేయడం మంచిది కాదు. నాలుగు ఐదు రోజులకు ఒకసారి బిఎసి పెట్టి ఎజెండా ఫిక్స్ చేస్తే బాగుంటుంది. సభను డిస్టర్బ్ చేయడం మంచిది కాదు.

మిష్టర్ స్పీకర్ : డ్రౌట్ పైన మాట్లాడాలి. When I called the Floor Leaders -- దేవేంద్రగౌడ్ కూడా ఉన్నారు then I told Devender Goud that it may not be proper for me to call for B.A.C., again. I ascertained whether to treat the same meeting as B.A.C., for which he has agreed.

శ్రీ వై. రామకృష్ణుడు : నేను అగ్రీ అవుతున్నాను. అయితే రెండు మూడు రోజులకు బిఎసి పెట్టి మినిమం ఎజెండా ఫిక్స్ చేసుకోండి. ప్రతి రోజూ బిఎసి అంటే సందర్భంగా ఉండదు.

మిష్టర్ స్పీకర్ : ప్రతి రోజూ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వస్తున్నాయి. వాటిని రెగ్యులేట్ చేయడానికి I am convening B.A.C.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, డ్రౌట్ సీరియస్ ఇష్యూ. మండే రోజు దానిని షార్ట్ డిస్కషన్‌కు ఇస్తే బాగుంటుంది. ఆ విషయం మా లీడర్ చెప్పారు. మా అందరి అభిప్రాయం ఒకటే. రేపు , ఎల్లుండి హాలిడేస్, ఈవినింగ్ సెషన్ పెట్టుకోవాలి . డిమాండు డిస్కషన్ వేశారు. దానికి మాకు అభ్యంతరం లేదు. అదే విధంగా బిల్స్ పాస్ చేయడానికి ఏ గవర్నమెంట్ అయినా పూనుకుంటే దానికి అభ్యంతరం లేదు. మేమూ రెడీగా ఉంటాము. కానీ రేపు , ఎల్లుండి ఈ రెండు రోజులూ సెలవు.. ఈ రోజు ఈవినింగ్ సెషన్ పెడితే సభ్యులంతా వారి వారి నియోజక వర్గాలకు వెళ్లవలసిన అవసరం ఉంది. అందువల్ల ఇది సమంజసంగా కనపడటం లేదు. మమ్మల్ని కన్సల్ట్ చేసి పెట్టి ఉంటే బాగుండేది. కన్సల్ట్ చేయకపోయినా తమరు నిర్ణయం చేశారు కాబట్టి మేము కాదు అనడం లేదు. దానిని కన్సిడర్ చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ కె.రోశయ్య : ఈ రోజు ఈవినింగ్ సెషన్ పెట్టుకుంటామనే మాట తమరు నిన్న చెప్పారు. దానికి కూడా ఒక కారణం ఉంది. వాల్యూ యాడెడ్ ట్యాక్స్ ఏదయితే ఉందో దానిని మనం ఆమోదించేందుకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వరకూ పోయి వారి ఆమోదంతో 28 -03-05 న తిరిగి వస్తే తప్ప మీరు మేము అనుకున్నట్లుగా దీనిని అమలు చేయడం, అంటే వ్యాట్ అమలు లోకి వచ్చే అవకాశం లేదు. దానిని దృష్టిలో పెట్టుకుని మనం ఈ రోజు ఈవినింగ్ కూర్చుందాం అనుకున్నాం . నిన్న తమరు అనౌన్సు చేశారు. రామకృష్ణుడు గారు మీరు ఇవ్వాళ పెడితే బాగులేదు అంటే ఎలా? అది న్యాయం కాదు. రెగ్యులర్‌గా మనం కూర్చోవడం లేదు. ఈ రోజు కూర్చున వలసిన అవసరం ఉంది. బిఎసిలో లోపల కూర్చుని మాట్లాడినప్పుడు వాళ్ల వాళ్లందరూ ఒప్పుకున్నారు. అంగీకరించారు. ఇప్పుడు బిఎసి అంటే, ఫ్లోర్ లీడర్స్ ను పిలిస్తే మా పార్టీ తరఫున కూడా మాట్లాడటానికి ఒకరు ఇద్దరు సభ్యులు వస్తారు. అందరు సభ్యులూ , మొత్తం పార్టీల సభ్యులు రారు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మాకు అభ్యంతరం లేదు. He is misleading the House. మేము క్లియర్‌గా చెబుతున్నాం . కానీ ఈ ఈవినింగ్ సెషన్ పెట్టినట్లయితే ప్రతిపక్షాలన్నిటినీ కన్సల్ట్ చేయవలసిన అవసరం ఉంది. We are ready to pass the Bills, we are ready to participate in the debates of 304 or other subjects. 304 గానీ మరొకటి గానీ పెట్టాలనుకున్నప్పుడు, ఈవినింగ్ సెషన్ పెట్టాలంటే ప్రతిపక్షాలను కన్సల్ట్ చేయవలసిన అవసరం ఉంది. బిఎసికి పిలువ లేదు. నోముల నరసింహయ్య గారు అడిగారు ఎవరినీ పిలవలేదు చేయలేదు అని. అది కరెక్టు ప్రొసీజరు కాదు. రోశయ్య గారు మీకు చెప్పి ఉంటే ఉండవచ్చు. మీరు డిసైడ్ చేసి ఉండ వచ్చు. వ్యాట్ బిల్లు అన్నది ఈ రోజు కాదు దాదాపు రెండు నెలల నుంచి చెప్పుకుంటున్నదే. అప్పుడు అటువంటి సందర్భాలలో నిన్న పెట్టి ఉండవచ్చు . మొన్న పెట్టి ఉండవచ్చు . ఇంతకు ముందు ఈవినింగ్ సెషన్ పెట్టి ఉండవచ్చు. ఈ రోజు పెట్టుకుని పాస్ చేయడం ఇది చాలా ఇంపార్టెంట్ బిల్ అని తెలుసు. నిన్న మొన్న పెట్టుకొని ఉండవలసింది అని చెబుతున్నాం . మేము కూడా ఈవినింగ్ సెషన్ పెట్టి బిల్స్ పాస్ చేసే వారం . మేము పార్టిసిపేట్ చేయమని అనడం లేదు. ఈ రోజు మమ్మల్ని అడిగి చేయలేదని అడుగుతున్నాం . ఎక్సెప్షనల్ కేసులో , సభ్యులు చెప్పింది ఈ వీక్‌లో పెట్టుకోవడంలో తప్పు లేదు . కానీ నిన్న చెప్పి ఈ రోజు పెట్టడం అన్నది తప్పు అని.
ఉ.8.50

శ్రీ జి.కిషన్‌రెడ్డి:అధ్యక్షా, ఈ యొక్క పద్దుల మీద చర్చ జరిగే విధంగా మీరు చర్య తీసుకొని అన్నీ పార్టీలను ఆ దిశలో నడిపించాలని కోరుతున్నాను. ఈ రోజు కరువు, పేద ప్రజలకు సంబంధించిన వైద్యం, గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన రూరల్ డెవలప్‌మెంటు, ఎడ్యుకేషన్ ప్రధానమైన అంశాలు. గతంలో బడ్జెటు మీద చర్చ జరగలేదు. ఛైర్‌ను ప్రశ్నించే అధికారం లేదు. మీకే పూర్తి అధికారం ఉన్నది. సాయంత్రం సెషన్ అవసరం అయితే పెట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ.గోవిందనాయక్ (ఖానాపూర్): అధ్యక్షా, 1986 నుంచి ఎప్పుడు వెల్ఫేర్ డిమాండ్స్‌పెట్టలేదు . మొట్టమొదటిసారి మీరు వచ్చిన తరువాత సోషల్‌వెల్ఫేర్, ట్రైబల్‌వెల్ఫేర్, ఉమన్ వెల్ఫేర్, చైల్డు వెల్ఫేర్, మైనారిటీస్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ డిమాండ్స్‌పెట్టారు. ఈ డిమాండ్సు డిస్కస్ చేయలేకపోతున్నాము. శనివారం, ఆదివారం శాసన సభ పిల్చినా వచ్చేదానికి మేము రెడీగా ఉన్నాము. కరువు కూడా చాలా ముఖ్యం . ఈ ఇష్యూస్‌ని కంపల్సరీగా తొందరగా తీసుకొని మా వెల్ఫేర్ కాపాడవలసిందిగా కోరుతున్నాను. మీరు వచ్చిన తరువాతే వెల్ఫేర్ డిమాండ్స్ మీద మాట్లాడడానికి అవకాశం వచ్చింది.

మిస్టర్ స్పీకర్: తప్పనిసరిగా టేకప్ చేద్దాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### గ్రామపంచాయితీలకు నిధులు విడుదల

ప్రశ్న నెం .81 (1887)

సర్వశ్రీ బి.సారయ్య (వరంగల్), సిహెచ్.రాజేశ్వరరావు (సిరిసిల్లా), ఎన్.అమరనాథరెడ్డి (పుంగనూరు), దేవినేని ఉమామహేశ్వరరావు(నందిగామ), ఎన్.జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్), సి.హెచ్.అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం) – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) తగినన్ని నిధులను సమకూర్చడం ద్వారా గ్రామ పంచాయతీలను పటిష్టపరచే అవశ్యతకత ఉన్నదని ప్రభుత్వం గుర్తించిందా.

ఆ) ఈ పంచాయతీలు గత 5 సంవత్సరాలలో నిధులను పొందని విషయం , ఈ బకాయిలు రూ. 600 కోట్లకు పెరిగిన విషయం వాస్తవమేనా,.

ఇ)	అయితే, ఆ నిధులను విడుదల చేయడానికి ఎంతకాలం పడుతుంది?

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):**

అ)	అవునండీ, సముచిత స్థాయిలలో విధులను, అధికారాలను, నిధులను పెంపొందించడం ద్వారా స్థానిక సంస్థలను పటిష్టపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

(ప్రతిపక్ష సభ్యుల అంతరాయం వల్ల సమాధానం పూర్తి కాలేదు)

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు:అధ్యక్షా, మా పార్టీ తరపున మేము వేసిన ప్రశ్న ఆదాయం సరిగా లేక గ్రామ పరిపాలన కొన్ని గ్రామ పంచాయతీలకు భారంగా మారిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అయితే అటువంటి గ్రామాలు ఎన్ని ఉన్నాయి? ఆ పరిస్థితి నుంచి గ్రామ పంచాయతీలను రక్షించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? పంచాయతీ సర్పంచులను వివిధ కారణాలు చూపుతూ చెక్ పవర్ రద్దు గావించిన విషయం యధార్ధమేనా? ఇప్పుడు వేసిన క్వొశ్చన్‌లో ఒకటి సమస్య ఉన్నది మిగతావి అన్ని వేరుగా మార్చివేశారు.క్వొశ్చన్ క్లబ్ చేసే అధికారం ఆఫీసులో ఉండవచ్చు. ఉద్దేశాలు మారకుండా క్వొశ్చన్ సవరించాల్సిన అవసరం, సభ్యులతో సంప్రదించాల్సి వుంది. ఇలా చేయడంవల్ల మా ఇంటరెస్టు లేని విషయం వచ్చింది. మా ఇంటరెస్టు ఉన్న విషయం మాయమయిపోయింది. దయచేసి మీరు దీనిని సరిచేసి తరువాత ఈ క్వొశ్చన్ తీసుకోండి.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, క్వొశ్చన్ మెంబర్సు ఇచ్చిన తరువాత క్వొశ్చన్ ఎమెండు చేసి పోస్టు చేసే అధికారం స్పీకర్‌గారికి వున్నది. దాంట్లో మేము ఏమి కాదనడం లేదు. కాకపోతే క్వొశ్చన్ క్లబ్‌చేసి , రెండు క్వొశ్చన్సు సిమిలర్‌క్వొశ్చన్సు కాదా అన్నది చూడవలసిన అవసరం వుంది. క్వొశ్చన్ ఈ విధంగా ఫార్మాట్‌లో లేదు. ఈ ఫార్మాట్‌లో తీసుకురావడానికి, మీరు ఫార్మాట్ చూస్తే గత 5 సంవత్సరాల నుంచి ఏ విధంగా వున్నదో అనేటటువంటిది వస్తుంది. అంటే మేము వేసిన క్వొశ్చన్ మాకు నెగిటివ్‌గా వచ్చి ఫార్మ్ చేయడం జరిగింది.ఈ ఫార్మేషన్‌లోనే క్వొశ్చన్ అనేటటువంటిది తేడా రావాడం కరెక్టు కాదు. ఇటువంటి ఎనామిలిస్ సరిచేయవలసిన అవసరం వున్నది. మాకు చేయడంలో వ్యతిరేకత లేదు. క్లబ్ ఎప్పుడు చేస్తారు, రెండు సిమిలర్‌గా ఉన్నప్పుడు క్లబ్ చేయాలి, లేకపోతే మాడిఫై, ఎమెండు చేసే అధికారం స్పీకర్‌గారికి ఉన్నది, దాంట్లో మేము కాదనడం లేదు . కాని మేము ఇచ్చిన క్వొశ్చన్ క్వైట్ ఆపోజిట్‌గా వస్తే దానిని మేము ఏ విధంగా అర్ధం చేసుకోవాలో అర్ధం కావడం లేదు . ఇప్పటి నుంచి ఇటువంటి తప్పు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉన్నది. ఇది పోస్టుపోను చేసి తరువాత రెక్టిఫై చేసి పోస్టు చేస్తే బాగుంటుంది.

మిష్టర్ స్పీకర్: సారయ్యగారు వేశారు. What can I do? దానిని అప్పుడు వారు క్లబ్ చేశారు. There was a lot of similarity to the questions posed by you and by him. మీరు అడిగిన ప్రశ్నలకు సారయ్యగారి దాంట్లో కల్పడంలో మీరు అడిగిన ఉద్దేశ్యం రావడంలేదు అంటే if you feel there has been a difference మీరు వేసిన ప్రశ్నలో I will take up this part and the Minister will continue with the question. Your question I will examine and come back.

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, తమరు క్వొశ్చన్ అవర్ అయిన తరువాత బిఎసి పిలుస్తున్నారు. వారు వేసిన క్వొశ్చన్ మేము వేసిన క్వొశ్చన్ తెప్పించండి, మనం చూద్దాము. చూసిన తరువాత ఒకవేళ మీరు అన్నట్లుగానే వుంటే రేపు పోస్టు చేయండి, రేపు అడుగుతాము దీనిని పోస్టుపోన్డు చేయండి.

MR. SPEAKER: I will take up later. I will get the whole issue re-examined and come back.

## చిత్తూరు పట్టణ సహకార బ్యాంకు

ప్రశ్న నెం .82 (1953)

సర్వశ్రీ ఎ.ఎస్.మనోహర్ (చిత్తూరు), శ్రీమతి ఎల్.లలితకుమారి (పలమనేరు), డి.రమేష్ (మదనపల్లి)– గౌరవనీయులైన సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) చిత్తూరు సహకార పట్టణ బ్యాంకు సంక్షోభంలో వున్న విషయం వాస్తవమేనా:

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

ఇ) సదరు బ్యాంకు సమర్ధవంతంగానూ ఆర్థిక స్థిరత్వంతోనూ నడపడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**సహకారశాఖ మంత్రి ( శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):**

అ) అవునండి.

ఆ) చిత్తూరు సహకార పట్టణ బ్యాంకు రూ.13.43 కోట్ల మొత్తాన్ని కృషి, విజయ మహిళా, వాసవి, ప్రుడెన్షియల్ సహకార అర్బన్ బ్యాంకులలో పెట్టుబడి పెట్టింది. పైన పేర్కొన్న డిపాజిట్లపై రూ.12.59 కోట్ల మొత్తం వడ్డీ కట్టబడింది అయినప్పటికి, ఈ నాలుగు బ్యాంకులు ఆర్థికంగా ఖాయిలాపడ్డాయి 31.03.2004 వ తేదీ నాటికి నికర నష్టం రూ 22.48 కోట్ల మేరకు పెరిగినందువల్లనూ, డిపాజిట్లు తగ్గిపోయిన కారణంగానూ చిత్తూరు బ్యాంకు కూడా సంక్షోభంలో ఉన్నది. 23.09.2004 వ తేదీ నుండి అమలులోకి వచ్చే విధంగా ఈ బ్యాంకుపై 1949 బిఆర్. చట్టంలోని 35 (ఎ) విభాగం క్రింద భారతీయ రిజర్వు బ్యాంకు ఆదేశాలను జారీ చేసి, కొత్త డిపాజిట్లను సేకరించవద్దనీ, కొత్తగా రుణాలను ఇవ్వవద్దనీ బ్యాంకును ఆదేశించింది.

ఇ) గడువు మీరిన బకాయిల రికవరీపై శ్రద్ధ వహించవలసిందిగాను తన ఖర్చును తగ్గించుకోవలసిందిగానూ బ్యాంకుకు సలహా ఇవ్వడమయింది. వీటితోపాటుగా, రిజర్వు బ్యాంకు సలహా మేరకు 24.09.2004 వ తేదీన బ్యాంకు బోర్డును రద్దుచేసి, బ్యాంకు వ్యవహారాలను నిర్వహించడానికి ప్రత్యేక అధికారిగా చిత్తూరులోని డివిజనల్ కోఆపరేటివ్ అధికారిని నియమించడమయింది ఆయన 8.02.2005వ తేదీ వరకు రూ. 11.57 కోట్లమేరకు గడువు మీరిన బకాయిలను వసూలు చేశారు.

శ్రీ ఎ.ఎస్.మనోహర్: అధ్యక్షా, చిత్తూరు కోపరేటివ్ బ్యాంక్ అతిపురాతనమైనది. 1907 సంవత్సరంలో మనకు ఇండిపెండెంటు రాకముందే కోపరేటివ్ యాక్ట్ క్రింద రిజిష్టర్ చేయబడింది. ఇందులో 50 వేల మంది డిపాజిటర్సు ఉన్నారు. అలాగే 31,107 మంది షేర్ హోల్డర్సు ఉన్నారు. అయితే బ్యాంక్ డిపాజిటర్సు ఎక్కువగా వచ్చినందువల్ల దగ్గర దగ్గర 75కోట్ల రూపాయలు డిపాజిట్సు వచ్చాయి. దానిని అక్కడ ఉంచి ఇచ్చే పరిస్థితి లేకుంటే మంత్రిగారు చెప్పినట్లుగా వాసవి, ప్రుడెన్షియల్ బ్యాంక్, విజయ మహిళా బ్యాంకు , కృషి బ్యాంకులలో 13.43 కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. దీనికి ఇంటరెస్టు కలిపి 27 కోట్ల రూపాయలు ఈ బ్యాంకుకు రావలసిన అవసరం వున్నది. అయితే బ్యాంకుకి ఒక్క బ్రాంచే కాకుండా 5 బ్రాంచీలు ఎక్స్‌ట్రా 6 బ్రాంచిలుగా ఈ చిత్తూరు సహకార పట్టణ బ్యాంకును నడుపుతున్నారు. ముఖ్యంగా ఈ డిపాజిట్సు రానందువల్ల బ్యాంకును ఆర్‌బిఐ వాళ్లు 35 సెక్షన్ ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరిగింది . డిపాజిట్సు వేయడం తప్పితే ఇందులో వేరే అవకతవకలు లేవు అనేది వాస్తవం అందు మూలాన ప్రభుత్వం దయదల్చి బ్యాంకును రివైవల్ చేయాలి మళ్లీ పూర్వ కార్యకలాపాలు తీసుకురావాలి అనే ఉద్దేశ్యంతో మేము ప్రార్థిస్తున్నాము. దయచేసి ముఖ్యమంత్రిగారు, కోపరేటివ్ మంత్రిగారు , ఇద్దరు ఈ బ్యాంకును మళ్లీ పాత కార్యక్రమాలు జరిగే విధంగా బ్యాంక్‌ని పాత పద్ధతుల్లో నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పి తెలియచేస్తున్నాను.నేను అడిగిన క్వొశ్చన్‌లో సదరు బ్యాంకు సమర్ధవంతంగానూ ఆర్థిక స్దిరత్వంతోనూ నడపడానికి తీసుకున్న చర్యలు గురించి సమాధానం రాలేదు. ఈ బ్యాంకును ఎక్కడైనా వేరే బ్యాంకులో మెర్జి చేయండి, గవర్నమెంటు అయినా సరే

దీంట్లో షేరు హోల్డర్సు కొద్దిగా 30,40 కోట్ల రూపాయలు పెడితే బ్యాంక్ రివైవ్ అవుతుంది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ.9.00

ఈ బ్యాంక్‌లో పెట్టిన డబ్బులు ఆనాడు కోఆపరేటివ్ రిజిస్ట్రార్ ఇచ్చిన ఆదేశాలమేరకే అక్కడ పెట్టారు. మధ్యలో వీక్ అవుతుందని భావించి డిపాజిట్స్ తీసేసుకునేందుకై అడిగితే రిజర్వ్‌బ్యాంక్‌వారు కూడా ప్రుడెన్షియల్ బ్యాంక్ బాగుందని రిపోర్ట్ కూడా ఇచ్చారు. దయచేసి ప్రభుత్వం దీనిమీద చర్య తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): సర్, చిత్తూరు కోఆపరేటివ్ బ్యాంక్ నిబంధనలకు వ్యతిరేకంగా, ఇల్లీగల్‌గా అక్కడ ఉన్న బోర్డ్‌వారి స్వలాభంకోసం, కమీషన్ కోసం ఈ రూ.13.43 కోట్ల మొత్తాన్ని కోఆపరేటివ్ బ్యాంక్స్‌లో పెట్టారు. ఇక్కడ గమనించవలసినదేమంటే ఏ బ్యాంక్స్ అయితే దివాళాతీసి లాసెస్ చవిచూశాయో వాటిల్లోనే ఈ డిపాజిట్స్ అన్నీ పెట్టారు. కేవలం ఆ మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుని వారి స్వలాభంకోసం చేసినదే అన్న విషయం మంత్రిగారు గమనించాలి. ఈ బ్యాంక్‌లలో పెట్టటానికి మీరు పర్మిషన్ ఇచ్చారా, లేక ఇది ఇల్లీగల్‌గా పెట్టారా? ఈ మేనేజ్‌మెంట్‌పైన ఏదైనా ఎంక్వైరీవేశారా? ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చిందా? ఈ రిపోర్ట్‌లో ఏమని వచ్చింది? ఏవైతే క్యుములేటివ్ లాసెస్ ఉన్నాయో వాటికి ఈ మేనేజ్‌మెంట్ పూర్తిగా బాధ్యత వహించాలి. ఈ రిపోర్ట్‌లో ఏముంది? ఈ బ్యాంక్ రివైవ్‌చేయటానికి ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటుంది? దీంట్లో సుమారు 50,000 మంది డిపాజిటర్స్ ఉన్నారు. అందులో చిన్న డిపాజిటర్స్ ఎక్కువమంది ఉన్నారు. వారిని ప్రొటెక్ట్‌చేయటానికి ప్రభుత్వం తరఫున ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు మనోహర్‌గారు అడిగినట్లు ప్రభుత్వం దీనిపై ఎటువంటి చర్యా తీసుకోలేదనేది కరెక్ట్ కాదు. మనోహర్‌గారు, గాలి ముద్దుకృష్ణమనాయుడుగారు రిప్రజెంటేషన్స్ ఇచ్చారు. మనోహర్‌గారు బ్యాంక్ డైరెక్టర్స్‌తో కలిసి ఒక రిప్రజెంటేషన్ ఇవ్వగా, గాలి ముద్దుకృష్ణమనాయుడుగారు ముఖ్యమంత్రిగారికి ఒక రిప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ బ్యాంక్ రివైవల్‌గురించి, ఇంపోజ్‌చేసిన సెక్షన్ 35(ఎ) రిలాక్స్‌చేయాలని రిప్రజెంటేషన్ ఇచ్చారు. On the basis of that representation Government requested the RBI on 31.10.2004. Reply was received on 10.01.2005. అయితే ఆర్.బి.ఐ. 35(ఎ) సెక్షన్‌ను రిలాక్స్‌చేయలేదు, రూ.5,000 డ్రాచేసుకోవటానికి పర్మిషన్ ఇచ్చింది. ఇప్పటివరకు 18,566 మంది డిపాజిటర్లకు రూ.5,000 చొప్పున ఇవ్వటం జరిగినది. బ్యాంక్‌లో 50,000 మంది డిపాజిటర్లు కాదుగాని 41,462 మంది డిపాజిటర్లు ఉన్నారు. రెడ్డిగారు డిపాజిట్‌చేసే విషయంలో నిబంధనలగురించి అడిగారు. డిపాజిట్ చేసేనాటికి నిబంధనలు లేవు. కృషిబ్యాంక్ కొల్లాప్స్ అయిన తరువాత 2001లో ఆర్.బి.ఐ. డైరెక్షన్ ఇచ్చింది. Other than Commercial Banks తప్ప అర్బన్‌బ్యాంక్స్ దేంట్లోనూ డిపాజిట్ చేయకూడదని ఇచ్చింది. ఈ విషయంలో గవర్నమెంట్‌నుండి క్లియర్ ఇన్‌స్ట్రక్షన్స్ ఉన్నాయి. దాని తరువాత కూడా, పాత కమిటి రీజన్స్ నాకు తెలియదుగాని, డిపాజిట్లు పెట్టటంలో జాగ్రత్తపడాలి. ఈ అర్బన్‌బ్యాంక్స్‌నుండి సమాచారం తీసుకోవటానికి ఏమీలేదు. దాని తరువాత దీనిపై సెక్షన్ 51 ఎంక్వైరీ జరిగింది. DLCO, Tirupathi conducted 51 enquiry and submitted his report in the month of February, 2005. సివిల్, క్రిమినల్ యాక్షన్ తీసుకోవలసినదిగా ఆయన రిపోర్ట్‌లో పేర్కొన్నారు. ఇంకా ఆ రిపోర్ట్ గవర్నమెంట్‌వరకు రాలేదు. ఆ రిపోర్ట్ గవర్నమెంట్‌కు అందగానే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు మాట్లాడుతూ దీనిని రివైవ్‌చేయటానికి ప్రభుత్వంనుండి గ్రాంట్స్ కావాలనే విషయం ప్రస్తావించారు. అది పరిశీలనలో ఉన్నది. లిక్విడేట్ అయిన ఒక్కదానికి తీసుకునేది కాదు. మెర్జ్‌చేయటానికి ప్రయత్నం చేస్తారా అని అడిగారు. మెర్జ్‌చేయటానికిగాని, రివైవ్‌చేయటానికిగాని ప్రభుత్వం తరఫున తప్పకుండా ప్రయత్నం చేస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీమతి ఎల్. లలితకుమారి: అధ్యక్షా, చిత్తూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 98 సంవత్సరాల పురాతన చరిత్ర కలిగి మంచి సేవలు అందిస్తోన్న బ్యాంక్. సుమారు వేలమంది ఖాతాదారులు, లక్షలమంది సభ్యులు ఉన్నారు. అది ఒక్క చిత్తూరు టౌన్‌కే

పరిమితం కాదు. మూడు నియోజకవర్గాల ప్రజలకు అది సేవలు అందిస్తోంది. వేపంజేరి, చంద్రగిరి, అదేవిధంగా నా నియోజకవర్గమైన పలమనేరులోని బీద, బడుగు, మధ్యతరగతి ప్రజలకు ఈ బ్యాంక్ సేవలు అందిస్తోంది. ఎక్కడో నష్టం కలిగిన కారణంగా ఈనాడు ఖాతాదారులందరూ ఎంతో ఆందోళన చెందుతున్నారు. వారు ఎటువంటి దయనీయ పరిస్థితిలో ఉన్నారో అందరికీ తెలిసినదే. మంత్రిగారు చర్యలు చేపడతామని చెబుతున్నారుగాని స్పెసిఫిక్‌గా చెప్పటంలేదు. గతంలో మాదిరిగా బ్యాంక్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగించి ఆందోళనకు గురౌతున్న ప్రజలకు మరలా సేవలు అందించటానికిగాను ఈ బ్యాంక్‌ను వేరే ఏ బ్యాంక్‌లో అయినా విలీనంచేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా? బీద, బడుగు, మధ్యతరగతి డిపాజిటర్లు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. అటువంటి పరిస్థితుల్లో ఉన్నవారిని ఆదుకోవలసిన అవసరం ఉన్నది. బ్యాంక్‌ను ఆదుకుంటామని మాటల్లో చెప్పకుండా ఖాతాదారుల ఇంట్రెస్ట్‌ను దృష్టిలో ఉంచుకుని మీరు ఏమి చర్యలు చేపడుతున్నారో చెబితే బాగుంటుంది. ఒట్టి మాటలలోనే చెపుతున్నారు. స్పెసిఫిక్‌గా ఏ బ్యాంక్‌లో విలీనం చేయబోతున్నారు? ఈ బ్యాంక్‌ను పునరుద్ధరించటానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ.ఎస్. మనోహర్: అధ్యక్షా, మంత్రిగారు దీనిని రివైవ్ చేస్తామని చెప్పినందుకు చాలా సంతోషం. రివైవ్ చేయండి. ఈ బ్యాంక్‌ను 2003లో రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియావారు ఆడిట్‌చేసి మంచి బ్యాంక్ అని సర్టిఫికెట్ ఇచ్చారు. అప్పటికీ ఈ బ్యాంక్ డిపాజిట్స్ వేరే బ్యాంక్‌లలో ఉన్నాయి. అయితే 2004లో సడన్‌గా ఈ బ్యాంక్ డిపాజిట్స్ తగ్గిపోయాయంటూ ఆర్.బి.ఐ.వారు సెక్షన్ 35(ఎ) పెట్టారు. దానితో బ్యాంక్ కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ బ్యాంక్‌ను ఈ స్థితికి తీసుకురావటానికి కారకులైనవారిపైన చర్యలు తీసుకుంటామని అంటున్నారు. వేరే బ్యాంక్‌లలో డిపాజిట్‌చేయటానికి ఆ రోజుల్లో నిబంధనలు లేవని మంత్రిగారే చెప్పారు. ఆరోజు డిపాజిట్లు వేరే బ్యాంక్‌లలో పెట్టినప్పటికీ ఏ నిబంధనలు లేవు. ఆరోజు రిజిస్ట్రార్‌గారు ఒక లెటర్ ఇచ్చారు. వాసవి బ్యాంక్‌లోగాని, ఇతర బ్యాంక్‌లలోగాని డిపాజిట్ చేయవచ్చని ఆ లెటర్‌లో ఉన్నది. ఆ లెటర్‌ను తమకు పంపిస్తున్నాను. అలాగే రిజర్వ్‌బ్యాంక్‌వారు కూడా ఒక లెటర్ ఇచ్చారు. మా డిపాజిట్స్ వాపసుచేయమని వీరు లెటర్‌పెడితే రిజర్వ్‌బ్యాంక్‌వారు రిప్లై ఇచ్చారు.........

MR. SPEAKER: You pass on that information.

శ్రీ ఎ.ఎస్. మనోహర్: లెటర్ పంపిస్తున్నాను. దయచేసి మంత్రిగారు బ్యాంక్‌ను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు రిపోర్ట్‌లో ఖచ్చితంగా సివిల్, క్రిమినల్ యాక్షన్ తీసుకోమనే రికమండేషన్ వచ్చిందని చెప్పారు. ఎప్పటిలోగా యాక్షన్ తీసుకుంటారు? మేనేజ్‌మెంట్ కమిటి ఉంది. వాటి ప్రాపర్టీస్‌ను మీరు ఫ్రీజ్‌చేస్తారా? క్రిమినల్, సివిల్ యాక్షన్ తీసుకునేలోపు, వారి బాధ్యత ఎంత ఉందనేది తేలేలోపు వారి ప్రాపర్టీస్ ఫ్రీజ్ చేస్తారా?
ఉ.9.10

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, గౌ.సభ్యులు మనోహర్ గారు చెప్పినట్లు డిపాజిట్లు పెట్టేటప్పటికి నిబంధనలు లేవు కాని 1999లోనే ఆర్ బి ఐ వాసవి బ్యాంకు వీక్ బ్యాంక్ అని సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ మేనేజ్‌మెంట్ జాగ్రత్త పడలేదు. ఆ తరువాత కృషి బ్యాంకు తదితర కోఆపరేటివ్ బ్యాంకులలో డిపాజిట్లు పెట్టకూడదని ఆర్‌బి ఐ డైరెక్షన్స్ వున్నాయని తెలిసి కూడా అక్కడ డిపాజిట్లు వుంచడంలో కారణాలేమిటన్నది తెలియదు. కాని మా దగ్గరున్న సమాచారం మేరకు దీనిపై జరిగిన ఎంక్వయిరీలో పాత బోర్డుపైన ఈ విషయంలో రెస్పాన్సిబిలిటి ఫిక్స్ చేస్తూ డి ఎల్ సి ఒ డి సి ఒకు రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. ఒక బ్యాంకును మరొక బ్యాంకులో మెర్జ్ చేయడానికి ఇంతకు ముందు పర్మిషన్ లేదు. అయితే వన్ మంత్ బ్యాక్ ఆర్ బి ఐ ఒక బ్యాంకు నుంచి మరొక బ్యాంకుకు మెర్జ్ చేసుకోడానికి పర్మిషన్ ఇచ్చింది కాబట్టి ప్రభుత్వ పరంగా ఈ విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. గౌ సభ్యురాలు లలిత కుమారి గారు దీనికి కారణాలేమిటో స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరారు.ఇది వారి టైంలోనే

జరిగింది కాబట్టి దీనికి స్పెసిఫిక్‌గా సమాధానం వారి నాయకులు, వారి పెద్దలే చెప్పాలి. దానికి స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పవలసింది మేము మాత్రం కాదు.

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, అండర్ సెక్షన్ 51 మేరకు దీనిపై డి ఎల్ సి ఒ ఎంక్వయిరీ చేసి పాత బోర్డుపై రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేస్తూ డి సి ఒ కు రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టులోని ఫైండింగ్స్ ఆధారంగా పాత బోర్డుపై సివిల్, క్రిమినల్ యాక్షన్ తీసుకుంటామని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఏవైతే కో ఆపరేటివ్ బ్యాంక్స్ కొన్ని మోసం చేశాయో, మరి కొన్ని దెబ్బ తిన్నాయో అలాంటి బ్యాంకుల విషయంలో ప్రభుత్వం ఏ విధంగా యాక్ట్ చేయబోతుందో చెప్పమంటే ఇది ప్రీవియస్ గవర్నమెంటులో జరిగింది వారే సమాధానం చెప్పాలంటే ఎట్లా? మీరు గవర్నమెంట్ అనేది ఒక కంటిన్యువస్ ప్రాసెస్ అనేది మరచిపోతున్నారు. ఆ విషయం మరచిపోయి మమ్మల్ని సమాధానం చెప్పమంటే ఆ హేంగోవర్‌లోనేఇంకా మీరున్నారు. ఇది మంచిది కాదు. చార్మినార్ బ్యాంక్, కృషి బ్యాంక్, ప్రుడెన్షియల్ బ్యాంక్..... ఇలాంటి బ్యాంకులన్నీ బాగా దెబ్బతిన్నాయి. ఆ బ్యాంకులకు సంబంధించిన డిపాజిటర్లందరూ ఆందోళనలో వున్నారు. ఇటీవలి కాలంలో ఆర్ బి ఐ కూడా వీటన్నిటినీ క్లోజ్ చేసుకోమన్నారు. దీని వల్ల ఇబ్బంది వచ్చింది. మేము ఇదే సభలో కోరాము. ఈ బ్యాంకులను రివైవ్ చేయమని అపీల్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ఐదారు బ్యాంకుల నుండి ఐదారు కోట్ల రూపాయల వరకు రెవిన్యూ రికవరీ క్రింద కలెక్ట్ చేశారా లేదా? చేయకపోతే ఎప్పుడు చేయబోతున్నారు? ఇంకా రెవిన్యూ రికవరీ ఎప్పటిలోగా చేస్తారో చెప్పాల్సిన అవసరముంది. ఎందుకంటే లక్షల సంఖ్యలో స్మాల్ వ్యక్తులు, కొంతమంది చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్న వారు , మధ్య తరగతి వారు, పేద వారు చదువుల కోసం, సంసారం కోసం, తమ బ్రతుకు తెరువు కోసం ఈ బ్యాంకులలో డబ్బులు పెట్టారు. అదే విధంగా పెన్షనర్స్ కూడా తమ పెన్షన్ డబ్బులను పెట్టడం జరిగింది. ఈ బ్యాంకులు దెబ్బ తినడం వల్ల వారి పరిస్థితి చాలా దారుణంగా తయారయ్యింది. ఈ హౌస్‌లో కూడా కొంత మంది వున్నారు. 20 కోట్లు, 30 కోట్లు తీసుకొని ఆ బ్యాంకులకు ఎగనామం పెట్టినవారున్నారని ఈ రోజు పేపర్లలో కూడా వచ్చింది. కొంతమంది డబ్బు తీసుకొని మరల పే చేయలేదు. అవసరమైతే ఒక చట్టం తీసుకురండి. వారి నుండి రెవిన్యూ రికవరీ చేద్దాం. వారిని జైళ్లలో పెట్టడానికి ముందుకు పోదాం. ఎవరైతే దెబ్బ తీశారో వారిని ఖచ్చితంగా శిక్షించకపోతే ప్రజలు మమ్మల్ని క్షమించరు. దయచేసి మంత్రి గారిని కోరుతున్నాను. అనవసరంగా దీనిపై రెచ్చగొట్టే ప్రయత్నం చేయకుండా ఆ డబ్బును రికవరీ చేసే ప్రయత్నాలు చేయాలని నేను మంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, నేను గౌరవ ప్రతిపక్ష నాయకులను మీ ద్వారా స్పెసిఫిక్‌గా చెప్పేదేమంటే మైకు దొరికింది కదా అని.........

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, మీరేమో గౌరవ ప్రతిపక్ష నాయకులు కదా అని మైకు ఇస్తారు. ఆయనకు మైకు దొరికినప్పుడల్లా ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. హేంగోవర్‌లో ఎవరున్నారో కనపడుతోంది...... ఆయన హేంగోవర్‌లో వున్నారు కాబట్టే ఇంకా ప్రజలు మమ్మల్ని క్షమించరని అంటున్నారు. మీరు ఒకసారి రికార్డులు చూడండి. ప్రజలు మిమ్మల్ని క్షమించలేదు కనుకనే అక్కడ కూర్చోబెట్టారు...... ఇప్పుడు లలిత కుమారి గారు ఇలా జరిగిన దానికి బాధ్యులెవరంటే..... బాధ్యులెవరనేది నేనెట్లా చెప్పగలను వారి టైంలోనే జరిగింది కాబట్టి వాళ్లే చెప్పాలి.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధం లేకుండా గౌరవ ప్రతిపక్ష నాయకులు చాలా ప్రశ్నలడిగారు. అధ్యక్షా, ప్రశ్న ఒకసారి చూడమనండి. స్పెసిఫిక్‌గా క్వశ్చన్ పర్‌టైనింగ్ టు చిత్తూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్...... దానికి సంబంధించి ఏ చర్యలు తీసుకున్నాం, తీసుకోబోతున్నాం, తీసుకుంటాం అనే విషయాల గురించి చాలా స్పెసిఫిక్‌గా చెప్పాము. తతిమా బ్యాంకులకు సంబంధించిన సమాచారం కావాలంటే let him come in other form. I can tell the answer.
(తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

నేను అదే చెబుతున్నాను. గౌరవ ప్రతిపక్ష నాయకులు గతంలో ముఖ్యమంత్రిగా వున్నారు. ఇంత ఎక్స్‌పీరియన్స్ వుండి చిత్తూరు జిల్లా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు సంబంధించిన డిపాజిట్ల విషయంలో ఎట్లా పొరపాటు చేశారు? 1999లోనే వాసవి బ్యాంకు ఒక వీక్ బ్యాంక్ అని ఆర్ బి ఐ సర్టిఫై చేసి డైరెక్షన్ ఇచ్చినప్పటికీ ఆ బ్యాంకులో ఎందుకు డిపాజిట్లు వుంచారు?మా ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన విషయాల గురించి అడిగితే చెప్పగలం కాని ఎప్పుడో 1999, 2001, 2003 నాటి విషయాలనుకూడామమ్మల్ని చెప్పమంటే ఎలా? మైకు వుంది కదా అని తన ఇష్టం వచ్చినట్లు, ఎన్ టి ఆర్ ట్రస్ట్ భవన్‌లో మాట్లాడినట్లు ఉపన్యాసాలు ఇస్తూ నీతులు చెబితే ఎవరు వింటారు?

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఇది చిత్తూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు సంబంధిన ప్రశ్న. మంత్రి గారు దానికి జవాబు చెప్పారు. దానికి సంబంధించి ఉప ప్రశ్నలడగిండి.

(తెలుగుదేశం సభ్యుల నుండి అంతరాయం )

This is Question Hour. And the question has been very specific. This question pertains to Chittoor Cooperative Urban Bank. ఈ ప్రశ్నకు సంబంధించి అడగకుండా ప్రశ్నోత్తరాల సమయాన్ని జనరలైజ్ చేస్తే ఎలా?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా,ఒక సారి ఈ క్వశ్చన్ మరియు దానికి మంత్రి గారి సమాధానం చూడండి. To a question as to whether it is a fact that Chittoor Cooperative Town Bank is in crisis, the answer given is 'yes sir'. To the second question if so, the details thereof, the answer given is "The Chittoor Cooperative Town Bank has invested its amount of Rs.13.43 crores in Krishi, Vijaya Mahila, Vasavi and Prudential Cooperative Urban Banks. The interest accrued on the above deposits is Rs.12.59 crores. However, all these four banks became financially sick. అంటే 27 కోట్ల రూపాయలు బ్యాంకు డిపాజిట్ చేసిన తరువాత వడ్డీతో కట్టాలి. కాని కట్టలేదు. దానికి కారణం వీళ్లు కూడా డిఫాల్టర్స్ అయ్యారు. వీరు పే చేయలేదు. దీనికి కారణమేమిటి అధ్యక్షా? ఈ నాలుగు బ్యాంకులు దివాళా తీశాయి. కాబట్టి వారు పే చేయలేదు. అందు వల్ల ఆ బ్యాంకు సిక్ అయ్యింది. దానికి నేనడిగింది. మీరేమి చర్యలు తీసుకున్నారు, దీనిని ఏ విధంగా రికవరీ చేస్తారంటే..... ఈ విధంగా సమాధానం చెబుతున్నారంటే మీరు ఒకసారి ఆలోచించండి. ఈ హౌస్‌ను ఇదేమాదిరిగా రన్ చేస్తామంటే నేను మీకే వదిలిపెడుతున్నాను. ఎప్పుడైనా మేము అడిగినప్పుడు ఈ విధంగా ఎదురు దాడికి రావడం మంచిది కాదు. ఒకవేళ సమాధానం లేకపోతే ఈ విషయానికి సంబంధించిన సమాచారం లేదు మళ్లీ చెబుతామనవచ్చు.
ఉ.9.20

అధ్యక్షా, లేకపోతే వేరే రూపేణా రమ్మనవచ్చు. అంతేకాని ఎదురు దాడి చెయ్యడం మంచి కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు ఈ నాలుగు బ్యాంకుల గురించి అడిగుంటే ఖచ్చితంగా చెప్పేవాడిని. ఇంకా హ్యాంగోవర్‌లో ఉన్నారు, పెద్ద వాళ్లు, దాంట్లో చాలా మంది పెద్ద వాళ్లున్నారు, దీంట్లో చిన్న వాళ్లున్నారు, బడుగు బలహీన వర్గాల వాళ్లున్నారు అంటున్నారు. అధ్యక్షా, మీకు కూడా తెలుసు. 46 బ్యాంకులు లిక్విడేట్ అయ్యాయి సెక్షన్ 35 క్రింది వాళ్ల టైంలో. వాళ్లు ఏమి చేసారని నేను అడుగుతున్నాను. రైట్ వాళ్లు అడిగారు, ఇప్పుడు కృషి బ్యాంకులో ...

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు అడిగారు కదా, నేను సమాధానం చెప్పొద్దా ! ఏమిటిది? ఏమిటి?

అధ్యక్షా, కృషి బ్యాంకులో పది లక్షలు, ప్రుడెన్షియల్ కోపరేటీవ్ అర్బన్ బ్యాంకులో 458 లక్షలు, వాసవి కోపరేటీవ్ అర్బన్ బ్యాంకులో 860 లక్షలు ....

(తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

MR.SPEAKER: I will call for the entire record and place it. We will look into it. What is this behaviour? What he has spoken and what the Minister has spoken I will call for both the records. I will place it before you. But this is not the behaviour. I am sorry. I am advising you. Go back and take your seats. This is not the proper behaviour. Go and take your seats. Please take your seats. This is not the right behaviour. This is not good. I will place the entire transaction. Go and take your seats.

(AT THIS STAGE, MEMBERS BELONGING TO TDP LEFT THE PODIUM AND RESUMED THEIR SEATS)

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): We are not getting chance. You are giving chance to the Opposition and the Treasury Benches.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్‌లో ...... This is the problem we are facing. In the Question Hour, there is a deviation. Whenever supplementaries which are not related are being raised, there are allegations and counter allegations ultimately leading to this. From now on, I will stick only to signatories. That is the only way out. I am sorry. I will not allow you.

SRI AKBARUDDIN OWAISI: You have already allowed them. Give us also a chance.

MR.SPEAKER: Kindly take your seats. This is not done.

SRI AKBARUDDIN OWAISI: We feel like we are sitting in a gallery looking here and looking there. Anybody should be equally given a chance.

SRI NOMULA NARASIMHAIAH: I want to protest.

MR.SPEAKER: Let me complete Narasimhaiah Garu. Unless the House is in order, how can I allow you? I once again appeal to all the Members that when the supplementaries are raised....

(INTERRUPTIONS)

All the Members mean, the Ministers, the Opposition and all other political parties. When I say all Members, it means all the Members without any exemption or exception. I appeal to all the Members specially when it comes to the question hour. క్వశ్చన్ అవర్‌లో, క్వశ్చన్‌కి సంబంధించి ఎవరిపైతే పేర్లున్నాయో వారికే కాకుండా పేర్లు లేని వారికి కూడా ఉప ప్రశ్న వేసే అవకాశాన్ని ఇస్తున్నాను. దానిని బట్టి మీరు ఆ ఉప ప్రశ్నకే పరిమితమై........ ప్రతి

ప్రశ్నకు 5 నిమిషాలు, 10 నిమిషాలని ఉంటుంది. మొదటి ప్రశ్నకే గంటన్నర సేపు అందరం మాట్లాడతామని, మిగతా ప్రశ్నలకి మాకు సమయం ఇవ్వడం లేదనంటే It becomes impossible to manage. So, the time management unless the cooperation comes from all the Members, it will be difficult. From now on, I will stick only to the Members whose names are here. This is the policy which I have adopted. ఒక ప్రశ్నలో పది మంది పేర్లున్నా, Normal Parliamentary practices means only first two names will be called. I will stick only to that. మా పేర్లు ఉన్నాయి, మా పేర్లు ఉన్నాయి అన్నా కూడా I will not allow. I will allow only the first two names. They will be allowed and if there is time, going by the mood then only I will permit beyond this. I request the Members to bear this in mind. Having your name listed does not give you the right.

SRI AKBARUDDIN OWIASI: It should be for everything.

MR.SPEAKER: Even for the Ministers. I am also telling the Government. The Ministers are directed to give replies to questions which have been raised by the Members and which are relevant to the questions raised or which are the questions listed. ఏదైతే ప్రశ్నకు మీరు ఉప ప్రశ్న అడుగుతారో, ఆ ఉప ప్రశ్న ప్రధాన ప్రశ్నకు సంబంధించినదేతేనే, వాటికి జవాబు చెప్పాలి. లేదంటే, They are not allowed to reply and bring the House into some discussion. Now let us close the issue.

SRI AKBARUDDIN OWAISI: The Ministers are not responding properly.

MR.SPEAKER: I have made it very clear. Now, no more on this. And also provocations. Members are requested and directed to be restraint while instigations and provocations.

SRI AKBARUDDIN OWAISI: I really do agree with you. We will lend our full cooperation in this regard that chance to be given only to signatories and that chance will not be given to others. It is very nice. We will lend our full cooperation. But Speaker Sir, it should not be limited only to the Question hour. It should be extended to while discussing matters posted under Rule 304, 74, short discussions and even for the Budget discussions also. Time allocation of two hours for the Opposition, two hours for the Treasury Benches, one hour for the smaller parties is there. But this was not carried on. What we decide should be carried on.

Coming to this question Speaker Sir, the answer which was given here says 'Krishi Bank'. I would like to have a clarification in this regard as to whether it is 'krishi bank' or 'krushi bank'. If it is 'Krushi Bank' then why it has been mentioned as 'Krishi Bank' in the answer? The Hon'ble Minister while answering to the question mentioned 'Krushi Bank'. Which Bank is he referring to ? He is misleading the House. Is this not a serious thing? Also Sir, we would like to know as to the total deposits before the Bank collapsed and what are the deposits as of now? Also recoveries made in this regard. How many Banks are weak Banks and what action is the Government going to take about the weak Banks. This is what I wanted to ask.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈరోజు మీరు కొంచెం కఠినమైన ఆలోచనకు రావడం అభినందనీయంగా నేను భావిస్తున్నాను. అయితే, మీరు ఏ నిర్ణయమైతే తీసుకున్నారో దానిని తూచా తప్పకుండా అమలుపరచండి. ప్రధాన ప్రతిపక్షానికి ఒక రకంగా, అధికార పక్షానికి మరో రకంగా చూడకండి. మేము కూడా మెజారిటీ పీపుల్‌ని రిప్రజెంట్ చేస్తున్నాము. సంఖ్య తక్కువ ఉంటే ఉండవచ్చు. మా సైడ్ చూడకపోతే సిగ్నల్స్ ఎటో పోతాయి. మాకు సంబంధించిన అంశంలో మేము కూడా మా అభిప్రాయాల్ని చెప్పడానికి అవకాశం ఇవ్వండి. ఈ బ్యాంకులకు సంబంధించి మేము కూడా స్టేట్ కమిటీలలో ఉన్నాము. ప్రూడెన్షియల్, చార్మినార్, వాసవి సంబంధించిన దాంట్లో. వాస్తవికంగా ఎవరైతే విల్‌ఫుల్ డిపాజిటర్స్ .... బాగా డబ్బు ఉన్నవారు, శ్రీమంతులు, డబ్బు ఉన్న వాళ్లే ఎగ్గొడుతున్నారు. అసలు డిపాజిట్ చేసుకున్న వాళ్లు ఉరేసుకుంటున్నారు. డిపాజిట్ చేసుకుంటే ఏదో వస్తాయి అనుకుంటున్నారు, కాని నిరాశకు గురవుతున్నారు. వాళ్లు బ్రతుకులు చూస్తే బజారు పాలవుతుంది. ప్రత్యేకంగా ఐదుగురు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని చూసాము. ఈ సీరియస్ ఇష్యూ మీద ప్రభుత్వం స్పందించాలి. గత ప్రభుత్వం

చేయలేదు, చేసింది ఇలాంటివన్నీ అవసరం లేదు. మీరు చేసి చూపించండి.  దీనికి సంబంధించి కఠినమైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :  అధ్యక్షా,  ఉప ప్రశ్నకు సంబంధించి ఒక అంశం అడిగే ముందు తమరి నోటీసుకు తీసుకొచ్చే అంశం ఏమిటంటే .... నేను ఇంతకు ముందే చెప్పాను.  మీరు రెగ్యులేట్ చెయ్యడం కోసం అటువైపు నుండి గట్టిగా ప్రయత్నం చేస్తూ ఇటు వైపు ఖచ్చితంగా వినాలి. దయచేసి మీరు రెగ్యులేట్ చేసే దగ్గర కొంత మెతక వైఖరి అవలంభించవద్దని  మా అభిప్రాయం. రెండవ అంశం సార్,  మేము అడిగేది ఒక్కటే.

ఉ.9.30

మేము అడిగేది నిన్న పార్లమెంటుకు సంబంధించి ఏ ఏ పెద్దలు ఏమి చేశారో గమనించండి. మా  నాయకుడు వామ పక్షాల నాయకుడు.  మేమేదో పూర్తిగా అధికారంతో  సంబంధం లేకుండా,  ఏ రాష్ట్రాన్ని పరిపాలించే శక్తి  లేని విధంగా మా పార్టీలను  చూస్తే ఎలా?  మేము నిర్దిష్టమైన సూచనలు చేస్తున్నాము.  ప్రభుత్వానికి పనికి వస్తాయి.  ప్రతిపక్షం కూడా తగిన విధంగా వ్యవహరించాలని చెబుతున్నాము.  మాట్లాడడానికి అవకాశం రాకపోతే  మేము రావడం ఎందుకు?  మేము కన్నా లక్ష్మీనారాయణగారితో ఏకీభవించడం గురించి కాదు.  వారు కొన్ని విషయాలు చెప్పారు.  అటువైపు నుండి మాట్లాడారు.  ఇటు వైపు నుండి అదనంగా మాట్లాడారు.  మాట్లాడవలసిన దానికింటే  మించి మాట్లాడినప్పుడు చెప్పవలసింది.  ఇటువైపు నుండి ఇంకొంచెం ఎక్కువ మాట్లాడారు.  ఈ బ్యాంకులకు సంబంధించి  ఇంతకుముందు  మంత్రిగారు ఆల్ పార్టీ మీటింగ్ పిలిచారు. మేము అందరం వెళ్లాము.  ఇప్పుడు వాసవీ బ్యాంకు మరియు కొన్ని బ్యాంకులకు వెసులుబాటు కల్పించారు.  మిగిలిన వాటి కోసం ఏమి చేస్తున్నారు?  రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో మాట్లాడారా?  పూర్తిగా దగాపడి పోయినాయి. సర్వైవ్  కాని  వాటిని సర్వైవ్ అయ్యే  విధంగా మనం ఏమి ప్రయత్నం చేయలేమా?  వివరాలుంటే చెప్పమనండి.  డిపాజిటర్సు  ఉరి వేసుకుంటున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః ఈ రోజు అందరూ చెప్పారు.  మీరు సప్లిమెంటరీస్‌లో ఒకటి, రెండు పేర్లు పిలుస్తామన్నారు.  మా పార్టీ దానికి ఒప్పుకోవడం లేదు. ఈ విధంగా చేస్తే న్యాయం జరగదు.  అన్యాయం జరుగుతుంది.  దీని గురించి బిఏసిలో మాట్లాడండి.  టైమ్ రెగ్యులేట్ చేయండి.  మేము కోపరేట్ చేస్తాము. దయచేసి ఆలోచన చేయండి.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, 50 వేల మంది డిపాజిటర్సుకు సంబంధించింది.  రు.27 కోట్లు  నష్టం  రావడానికి ఒక మేనేజ్‌మెంట్ కారణమని రిపోర్టు వచ్చిందని అన్నారు.  వాళ్ల ఆస్తులను కన్ఫిస్కేట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఇంత పెద్ద మొత్తం మేనేజ్‌మెంట్ పెట్టిందంటే, అంత పెద్ద మొత్తం వారంతట వారు పెట్టారా?  లేక హైదరాబాదు నుండి  అప్పటి ప్రభుత్వంలో ఉన్న వారి డైరెక్షన్  పైన పెట్టారని ఎంక్వైరీ రిపోర్టులో వచ్చిందా?  ఈ కోణం నుండి ఎంక్వైరీ చేశారా?  అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, నేనుగా నేను చెప్పలేదు.  సభ్యులు అడిగిన దానికి మాత్రమే చెప్పాను.  ఎప్పుడైతే ఆంధ్ర జ్యోతి, పెద్దలు విషయం వచ్చినప్పుడు మాట్లాడాను.  అదర్ దాన్ దట్ మాట్లాడలేదు. ఒవైసీగారు అడిగిన దానికి సంబంధించి అది క్రిషి బ్యాంకు కాదు కృషి బ్యాంకు అని, టైపు మిస్టేక్ అయి ఉండవచ్చు.  దానికిఒవైసీగారు అంతగా ఆవేశపడక్కరలేదు.  కృషి బ్యాంకులో రు.10 లక్షలు, విజయ మహిళ బ్యాంకులో రు.18.20 లక్షలు,  ప్రూడెన్షియల్ బ్యాంకులో రు.455 లక్షలు, వాసవి బ్యాంకులో రు.860 లక్షలు  పెట్టారు.  1999లో వాసవీ బ్యాంకును వీక్ బ్యాంకు క్రింద ఆర్‌బిఐ డిక్లేర్ చేసింది.  డిపాజిట్సు ఎందుకు డ్రా చేయలేదు.  వీటి మీద  ఎంక్వైరీ జరిగింది. The DLCO has submitted report to the DCO, It is under examination. తరువాత రిపోర్టు రాగానే ఖచ్చితంగా ఎవరైన, ఎంత పెద్ద వారైనా వారి మీద సివిల్, క్రిమినల్

చర్య తీసుకోవాలని రిపోర్టు సబ్‌మిట్ చేసినట్టు తెలిసింది. ఖచ్చితంగా దాని రిపోర్టు ప్రకారం గవర్నమెంట్ తగిన చర్యలు తీసుకుంటుంది. కిరణ్ కుమార్ రెడ్డి చెప్పినట్లుగా ఆస్తులను కన్‌ఫిస్కేట్ చేసి రిపోర్టు తెప్పించుకుంటాము. రిపోర్టు రాగానే ఎంతటి వారైనా తగిన చర్యలు తీసుకుంటాము. మనోహర్‌గారు అడిగినప్పుడే చెప్పాను. ప్రభుత్వం మీరు ఇచ్చిన రిప్రజంటేషన్ మీద రియాక్ట్ అయి ఆర్‌బిఐని రిక్వెస్ట్ చేయడం జరిగింది. గవర్నమెంట్ రెక్విజిషన్ మీద రు.1000 నుండి రు.5000 వరకు ఆర్‌బిఐ రిలాక్స్ చేసిందని చెప్పాను. మూడు బ్యాంకుల నుండి ఇప్పిస్తారా? అంటే నాలుగు బ్యాంకులలో మూడు బ్యాంకులు లిక్విడేట్ అయ్యాయి.అండర్ సెక్షన్ 35 క్రింద ఉన్న బ్యాంకు. దానిలో రిజర్వు బ్యాంకు గైడ్‌లైన్సు ప్రకారం డిపాజిట్సు డ్రా చేయడానికి వీలు లేని పరిస్థితుల్లో ఉంది. ఆర్‌బిఐ పర్మిషన్ ఇస్తే తప్ప చేయలేము. ఆర్‌బిఐ పర్మిషన్ కోసం వ్రాశాము. నేను క్లియర్‌గా చెప్పాను. వాట్ మోర్ ఫర్‌దర్ రిప్లై అనేది అర్థం కావడం లేదు. ఆయన మీటింగ్‌లాగా పెట్టి అడిగినవి చెప్పమనడం, వాళ్లు ఆ మీటింగ్‌కు జవాబు చెప్పమని దౌర్జన్యంగా ప్రయత్నం చేయడం . ఆయన ఇష్టం వచ్చినట్టు ఆయన మాట్లాడిన దానికి, వాళ్లు అందరు మీ దగ్గరకు రావడం , దౌర్జన్యం ఏమిటి?

MR. SPEAKER: It is printed as Krishi Bank.

SRI AKBARUDDIN OWAISI: He should go on record. The depositors are getting panic.

MR. SPEAKER: There is a printing error. It is not Krishi but Krushi.

## రాజీవ్ గాంధి ఎత్తిపోతల పథకం రెండవ దశ

ప్రశ్న నెం. 83 (2240)

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి), శ్రీమతి స్వర్ణ సుధాకర్ (అమరచింత), శ్రీ సిహెచ్. వంశీ కృష్ణ (అచ్చంపేట), శ్రీ సి. లక్ష్మారెడ్డి (జడ్చర్ల)–గౌరవనీయులైన భారీసాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) వనపర్తి శాసనసభ నియోజక వర్గంలో తీవ్రమైన అనావృష్టి పీడిత ప్రాంతాల అవసరాలను తీర్చడానికి కొత్త కోట మండలంలో శంకర సముద్రంను ఆవలి ప్రాంతానికి రాజీవ్‌గాంధి ఎత్తిపోతల 2వ దశ (భీమా దశ. 2) ను వ్యక్తపరచాలనే ప్రతిపాదన ఉందా?

ఆ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

**భారీ నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)**

అ) లేదండీ

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా. జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు భీమా రాజీవ్ గాంధీ ఎత్తిపోతల పథకంలో రెండవ దశ పథకాన్ని శంకర్ సముద్రం తరువాత నీరు రాని ప్రాంతంలో వనపర్తి నియోజన వర్గానికి నీరు అందించే ప్రతిపాదన ఉందా అంటే చాలా

నిర్లక్ష్యంగా లేదని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కరువు పీడిత జిల్లా. వనపర్తి ప్రాంతంలో ఒకప్పుడు వనపర్తి రాజా వారు సప్త సముద్రాలని ఏడు పెద్ద చెరువులు నిర్మించారు. కొన్ని సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల ఈ చెరువులకు నీరు రాక పూర్తిగా దుర్భిక్షంగా మారింది. అధికారం చేపట్టిన కాంగ్రెసు ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఈ జిల్లాపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ రోజు రామన్నపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 312 కాంటూరులో ఉంది. శంకర సముద్రం 360 కాంటూరులో ఉంది. దానికి 53 మీటర్ల లిఫ్ట్ ద్వారా ఈ నీళ్లు తెచ్చి శంకర్ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేస్తున్నారు. వనపర్తి నియోజక వర్గంలో ఆరు మండలాలలో కేవలం కొత్తకోట మండలం వరకు నీరు వచ్చే అవకాశం ఉంది. కొత్తకోటలో తరువాత ఉండే మండలాల్లో పెద్ద మందడి,అడ్డాకుల, ఘనాపూర్, గోపాల్ పేట ప్రాంతాలకు సాగునీరు కల్పించడానికి అదనంగా 50 మీటర్ల లిఫ్ట్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గోపాల్‌పేట మండలంలో ఉన్న బుద్దారం రిజర్వాయర్ కాపాడగలిగితే మిగిలిన ప్రాంతాలకు 80 వేల ఎకరాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉంటుంది. జూరాల ప్రాజెక్టు మహబూబ్ నగర్ జిల్లాకు ఎస్యూర్డ్ వాటర్ 18 టిఎమ్‌సి కాని 12 టిఎమ్‌సిలకే పరిమితం చేసి ప్రాజెక్ట్ కట్టారు. 6 టిఎమ్‌సిల నీటిని దుర్భిక్ష ప్రాంతాలకు తరలిస్తే ఆ ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి అవకాశం ఉంటుంది. ఉ.9.40

అధ్యక్షా, అందుకని తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఈ లిఫ్ట్ సాధ్యం కాగలుగుతుంది. శంకర సముద్రం ఇప్పుడు నిర్మాణ దశలో వుంది. ఒకసారి ఈ నిర్మాణ దశతో, దీనితో బాటుగా అదనంగా మూడవ లిఫ్ట్‌ను ఏర్పాటు చేస్తే, ఈ గోపాల్‌పేటలో వుండే బుద్దారం టేలెండ్‌లో నీళ్లు వుంటే, మిగతా ప్రాంతాలకు కూడా నీరు వచ్చే అవకాశం వుంది. ఈ బచావత్ ట్రిబ్యునల్ అవార్డ్ కూడా పూర్తి అయిపోయింది. కొత్త ట్రిబ్యునల్ ముందుకు మనం పోతూ వున్నాము. పోయేటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ కొత్త ప్రతిపాదన కూడా ఈ ప్రాంతానికి అవసరమైనటువంటి ఆరు టియంసి.,ల నీళ్లు ఏవైతే మిగులుతున్నాయో వాటిని ఈ ప్రాంతానికి ఇవ్వడానికి ప్రభుత్వ వాదనను వినిపించి, ఈ ప్రాంతానికి న్యాయం చేయవలసిందిగా తమ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చిన్నారెడ్డి గారు ప్రశ్న వేశారు. ఈ ప్రశ్న అందక ముందే ప్రభుత్వం శంకర సముద్రం వరకు ఈ పథకాన్ని విస్తరింప చేసి మొత్తం 92 వేల ఎకరాలకు సాగు నీరు, సుమారు 9 టియంసి.,ల నీటిని ఎత్తిపోతల ద్వారా తీసుకువచ్చే కార్యక్రమం మొదలుపెట్టాము. దీనిలో భాగంగా సుమారు 45 గ్రామాలకు వనపర్తి, కొల్లాపూర్ నియోజక వర్గాలలో ఈ సాగునీరు అందించబడుతుంది. దాదాపు 45 గ్రామాల పేర్లు కూడా చదువుతాను. ఇక్కడ వనపర్తి నియోజక వర్గములో లో లెవల్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ ఫ్రమ్ రంగ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి 14 వేల ఎకరాలు, శంకర సముద్రం రైట్ కెనాల్‌లో 8 వేల ఎకరాలకు, శంకర సముద్రం లెఫ్ట్ మెయిన్ కెనాల్‌లో 17 వేల ఎకరాలకు మొత్తం 39 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాము. అదే విధంగా కొల్లాపూర్ నియోజక వర్గములో లో లెవల్ బ్రాంచ్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుండి 7 వేల ఎకరాలకు, ఏనుకుంట బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 14 వేల ఎకరాలు, శంకర సముద్రం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నుండి 32 వేల ఎకరాలు మొత్తం 53 వేల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ పథకం చేపట్టబడింది. దుర్భిక్ష ప్రాంతమైన మహబూబ్ నగర్ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం డా.రాజశేఖర్ రెడ్డి గారు పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని జిల్లాల కంటే ఇక్కడే ఎక్కువ సాగునీరు అందించే కార్యక్రమాలకు రూపకల్పన చేసిన సంగతి వాస్తవం. ఈ సందర్భముగా 92 వేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమానికి పనులు ప్రారంభము అయ్యే దశలో వుంది. ఇన్ని వేల ఎకరాలకు మహబూబ్ నగర్ జిల్లాలో సుమారు ఆరు లక్షల పై చిలుకు ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమం నిర్లక్ష్యం అనుకుంటే మాత్రం కొద్దిగా బాధ వేస్తుంది. కాని వారి ఆవేదన నాకు తెలుసు. కాని వారు ఏమంటున్నారంటే ఇంకా ఎత్తైన ప్రాంతము వుంది. ఆ ప్రాంతానికి ఇస్తే బాగుంటుంది, పరిశీలిస్తారా అని అడిగితే మాత్రం ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ రోజున పెద్దయెత్తున కార్యక్రమాలు చేస్తుంటే ప్రతి నియోజక వర్గములో, ప్రతి ప్రాంతములో కూడా ఇంకా మిగులు ప్రాంతాలకు సాగునీరు కావాలనే డిమాండ్ ఏదైతే వుందో, న్యాచురల్‌గా వస్తుంది. అయినప్పటికీ వారు సెలవిచ్చిన 12 టియంసి.,ల నీళ్లు, 18 టియంసి.,ల బదులుగా

వాడుతున్నామనే మాట ఏదైతే వుందో, ఈ 6 టియంసి.,ల నీటిని అదనంగా ఉపయోగించడానికి చేసే కార్యక్రమం ట్రిబ్యునల్ ముందు వుంచాలనే ఆలోచన, సలహా ఏదైతే వుందో అదే విధంగా థర్డ్ లిఫ్ట్ ద్వారా గోపాలపురం ఎత్తైన ప్రాంతానికి నీళ్లు అందించే కార్యక్రమం, ప్రాథమిక సర్వే చేస్తాము. ఈ విషయాలన్నీ కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

MR. SPEAKER: Q.No.2502.

డా.యన్. జనార్థన రెడ్డి : సార్, ఇప్పుడు మాకు అవకాశం లేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : అవునండీ, ఇప్పుడు ఇది ముఖ్యమైన ప్రశ్న. 9.30 గంటల తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ అని మనం అనుకున్న రూల్. దీనిని వాయిదా అయినా వేస్తాను. If you are not satisfied with the reply I will give opportunity to one or two. The only option is I have to postpone.

SRI P. KESHAV: I have written letter to you.

MR. SPEAKER: Yes. You have written letter to me. Q.No.84(2502) is being postponed at the request of the Member. Q.No.85(1889) is also postponed at the request of the Member.

(Interruptions)

The question has been postponed. No more than on that. You have made your point clear.

## వర్కింగ్ జర్నలిస్టులకు పింఛను పథకం

ప్రశ్న నెం. 86( 2291)

శ్రీ టి. పద్మారావు (సికిందరాబాద్)- గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో వర్కింగు జర్నలిస్ట్‌లకు ఫించను పథకం ప్రవేశ పెట్టేందుకు ఏదైనా ప్రతిపాదన వుందా?
(ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి ( మహమ్మద్ ఆలీ షబ్బీర్ ):**

(అ) లేదండీ.
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, మంత్రిగారు నేను అడిగిన ప్రశ్నను సరిగా గమనించలేదు. రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్‌లకు ఫించన్ పథకాన్ని ప్రవేశపెట్టే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా అని అడిగాను. దానికి సంబంధించిన వివరాలు అడిగాను. మంత్రిగారు తన సమాధానంలో లేదండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదండీ అని చెప్పారు. జనవరి, 10వ తేదీ నాడు మంత్రి గారు ఒక

స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. కేరళ రాష్ట్రంలో వుండే విధంగా మన రాష్ట్రంలో కూడా వర్కింగ్ జర్నలిస్ట్‌లకు పెన్షన్ పథకాన్ని ప్రవేశ పెడతామని పత్రికాముఖంగా చెప్పడం జరిగింది. దీని గురించి జర్నలిస్ట్‌లకు పెన్షన్ కొరకు ముగ్గురు నిపుణులతో ఒక కమిటీని వేశామని చెప్పడం జరిగింది. ఆ కమిటీ వారు సమాచార శాఖ కమీషనర్ గారికి రిపోర్టు ఇవ్వడం జరిగిన తరువాత ఈ పెన్షన్‌ను ఏవిధంగా చేయాలో చెప్పడం జరుగుతుందని చెప్పారు. ఒక బాధ్యత కలిగిన సమాచార శాఖ మంత్రి అయి వుండి, ప్రశ్నకు తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం ఎంతవరకు సమంజసము ఇది?

మిస్టర్ స్పీకర్ : మీరు ప్రశ్నలు అడగండి.

శ్రీ టి. పద్మారావు : వర్కింగ్ జర్నలిస్ట్‌ల యాక్ట్ 1995 ప్రకారం ఈ యాక్ట్‌లోకి ఎవరెవరు వస్తారు? వర్కింగ్ జర్నలిస్ట్స్ మరియు న్యూస్ పేపర్స్ ఎంప్లాయిస్, మిస్‌లేనియస్ ప్రొవిజన్ యాక్ట్ 1995 ప్రకారం కొంతమందికి ఈ పెన్షన్ వర్తిస్తుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ మధ్య ఎలక్ట్రానిక్ మీడియా వారు, మరికొన్ని వార్తా సంస్థలు, వార్తా ఏజెన్సీలు, ఫోటోగ్రాఫర్స్, స్థానిక కుంభకోణాలలో అవినీతి, అక్రమాలను, అవినీతి కార్యక్రమాలను వెలుగులోనికి తెస్తున్నారు. కొన్ని సందర్భాలలో వారిపై దాడులు కూడా జరుగుతున్నాయి. కొంతమంది ఇందులో ప్రాణాలు పోగొట్టుకున్నారు. 1995 వర్కింగ్ జర్నలిస్ట్‌ల యాక్ట్ ప్రకారం ఈ ఎలక్ట్రానిక్ మీడియా వారికి పెన్షన్ పథకం వర్తించదు. కాబట్టి ఈ యాక్ట్‌ను ఎమెండ్‌మెంట్ చేసి ఎలక్ట్రానిక్ మీడియా వారికి తదితర వార్తా సంస్థల సిబ్బంది వారికి కూడా ఈ యాక్ట్‌లో స్థానం కల్పించి పెన్షన్ పథకం వీరికి కూడా వర్తించేలా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గ్రామీణ ప్రాంతాలలో పని చేస్తున్న జర్నలిస్ట్‌లకు నెలకు 1500 రూపాయల చొప్పున, పట్టణ ప్రాంతాలలో వారికి మూడు వేల రూపాయల చొప్పున, అది కాకుండా రెండు కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ ఇవ్వాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. జర్నలిస్ట్‌ల వేతనాలపై ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించడం లేదు. పత్రికల యాజమాన్యాలు, ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాలు సక్రమంగా వేతనాలు అమలుపరచడం లేదు. పెద్ద,పెద్ద పత్రికలలో ప్రజాదరణ పొందిన పత్రికలు కూడా రెండు, మూడు వాయిదా పద్ధతులలో వేతనాలు చెల్లిస్తున్న సంఘటనలు హైదరాబాదులో అనేకం వున్నాయి. కనీస వేతనాలు కూడా అమలుపరచని పత్రికలు ఎన్నో వున్నాయి. దానికి సంబంధించి ఏమైనా రిపోర్టు వుందా? వేతన వ్యవస్థను పాటించని పత్రికల సంఖ్య ఎంత? చట్ట పరిధిలో నిర్దిష్ట యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి జర్నలిస్ట్‌ల యాజమాన్యాలపై చర్యలు చేపట్టడంలో ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరము వుందా? ఈ విషయాలను తెలియజేయవలసిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. సంక్షేమ నిధి ఏ మేరకు ఉపయోగపడుతుంది. ఏజెన్సీల నెపంతో జర్నలిస్ట్‌ల స్థితిగతులను నిర్లక్ష్యం చేయడం, రక్షణ లేని పరిస్థితి కల్పించడం, అపాయింట్‌మెంట్ ఆర్డర్ లేకుండా పని చేయించుకోవడం, పి.యఫ్., ఇయస్ఐ., వర్తింప చేయకపోవడం మొదలైన వాటిని అరికట్టాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మమద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంక్షేమం కొరకు వారి తరపు నుండి మాకు రిప్రజెంటేషన్ వచ్చిన విషయం వాస్తవం. కేరళ రాష్ట్రంలో అక్కడ పెన్షన్స్‌ను ఇవ్వడం జరుగుతుంది. ఇక్కడ కూడా ఆ విధంగా పెన్షన్ స్కీమ్స్‌ను ఇవ్వండి అని చెప్పడం జరిగింది. దాని విషయంలో నేను కమీషనర్, పబ్లిక్ రిలేషన్స్ గారికి కూడా రిప్రజెంటేషన్‌ను పరిశీలించమని చెప్పడం జరిగింది. ఆయన స్థాయిలో కేరళ నుండి పూర్తి వివరాలను తీసుకున్నా, ఇప్పటి వరకూ కూడా గవర్నమెంట్ దగ్గరకు, నా దగ్గరకు మాత్రం రిపోర్టు రాలేదు. రిపోర్టు గాని, ప్రపోజల్స్ గాని వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని అన్నారు. మంత్రిగారు కమీషనర్ గారి సమక్షంలోనే స్టేట్‌మెంట్‌ను డిక్లేర్ చేశారు.

ఉ.9.50

శ్రీ షబ్బీర్ మహ్మద్ అలీ ః   సార్, నాకు రెప్రజెంటేషన్ వచ్చింది వాస్తవం .   ఆ రిప్రజెంటేషన్‌కు సంబంధించి అన్ని విషయాలు డీటెయిల్డ్‌గా తెలుసుకుని ప్రపోజల్స్ సబ్‌మిట్ చేయమని నేను కమీషనర్‌కు ఆదేశాలు ఇచ్చాను.   ఆ ప్రపోజల్స్ రాగానే తగిన చర్యలు తీసుకుంటామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కర్నూలులో చట్ట విరుద్ధంగా రక్తాన్ని విక్రయించుట

**ప్రశ్న నెం .87( 2563)**

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు  ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలను నిర్ధిష్టపరచిన విషయం వాస్తవ మేనా?
ఆ) కర్నూలు పట్టణంలో రక్తాన్ని విక్రయిస్తూ  కొంతమంది వ్యక్తులు అక్రమ వ్యాపారాన్ని చేస్తూ ప్రజల ప్రాణాలతో  చెలగాటం ఆడుకుంటున్న విషయం వాస్తవమేనా?
ఇ)  అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రి (ముఖ్యమంత్రిగారి తరపున )(శ్రీ కె. రోశయ్య):**

అ) అవునండీ
ఆ) లేదండీ
ఇ)  ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ  చల్లా రామకృష్ణారెడ్డి ః  థ్యాంక్యూ సార్ .   ఈ సెషన్‌లో గౌరవ మంత్రిగారిని నేను అడుగుతున్న రెండవ ప్రశ్న ఇది. నేను అడిగిన మొదటి ప్రశ్నకు ఇమ్మీడియేట్‌గా యాక్షన్ తీసుకున్నారు.   నేను అడిగిన  మరుసటి రోజునే అడిషనల్   డైరెక్టర్(హెల్త్) ను పంపించి ఎంక్వైరీ చేయించారు.  ఇక్కడ  'ఏ' కు సంబంధించి – బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేసేందుకు  ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలను నిర్ధిష్టపరచిన విషయం వాస్తవ మేనా  అని అడిగితే, వాస్తవమేనని మంత్రిగారు సమాధానం చెప్పారు. ఆ నియమ నిబంధనలేమిటి? అని అడుగుతున్నాను.   సార్, తమరు అనుమతిస్తే ఈ ప్రశ్నకు సంబంధించి మరో మూడు నిముషాలు మాట్లాడుతాను.

శ్రీ కె . రోశయ్య ః   అధ్యక్షా, మామూలుగా బ్లడ్ బ్యాంక్స్ స్థాపించడానికి  డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్, 1940 క్రింద ఎఫ్  పార్టులో  12(బి) క్రింద  లైసెన్స్ ఇవ్వడం జరుగుతుంది.   దానికి కావలసిన కొన్ని ప్రధానమైన రిక్వైర్‌మెంట్స్ ఏమంటే

1)Minimum area required is 1000 square metres having proper lighting and ventilation, 2) Refrigerators with alarming devise, air-conditioners, hemoglobin determination equipment, Elisa test kit with reader, reasons for blood grouping, 3)qualified and full time technical staff, Medical Officer with training and experience in blood transfusion, registered nurses, blood bank technicians qualified in Diploma in Medical Laboratory or technical course with required experience, 4)maintenance of records and registers. Drug Control of India is the Central Licensing Approving Authority. License is issued by the Director of Drug Control Authority after the approval of Central Licensing Authority. అధ్యక్షా, ఈ కండీషన్స్ వుండాలి. దీనికి తోడుగా మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం 30.10.2001 నాడు ప్రత్యేకంగా ఒక జీ.ఓ. జారీ చేయడం జరిగింది. అది జీ.ఓ.ఆర్‌టి . నెం . 1148 . దీంట్లో కొన్ని నిబంధనలు చెప్పారు. అంతకు ముందున్న నిబంధనలలో కొన్ని లోపాలున్నట్లు ప్రభుత్వం దృష్టికి వస్తే అప్పుడు ఈ జీ.ఓ. జారీ చేయడం జరిగింది. ఇందులో వారు చెప్పిందే మంటే, ఫ్రెష్‌గా బ్లడ్‌బ్యాంక్ ఇవ్వాలంటే ఒక హాస్పిటల్– ప్రైవేటు హాస్పిటల్ గాని గవర్నమెంటు హాస్పిటల్ గాని– స్పాన్సర్ చేస్తే ఇవ్వాలని, లేదా నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ లయన్స్ క్లబ్ , రోటరీ క్లబ్ వంటి వాటికి ఈ నిబంధనలకు లోబడి బ్లడ్ బ్యాంక్స్‌కు పర్మిషన్ ఇవ్వడం జరుగుతుంది. ఎన్‌జిఓస్ అనుసరించవలసిన పద్ధతులు – N.G.Os. like Lions' Club, Rotary Club or known N.G.Os....

1)Aims and objects of the Trust must be furnished, 2)Must be registered with the Registrar of Cooperative Societies, 3)Ensure minimum of 30% of blood distribution free of cost to the white card holders, 4)Institution must be run on 'No-profit-no-loss' basis, 5)They should submit blood collection and distribution account to the State Blood Transfusion Council with a copy to the Licensing Authority, 6)Every commercial blood bank shall be attached to the Government Hospital or P.H.C., 7)The first charge on the blood shall be Government/P.H.C. and 8)Inspection should continue as per the guidelines of Government of India.

MR.SPEAKER: Is there anything to add, Ramakrishna Reddy Garu?

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి ః సార్, ప్రభుత్వ నియమ నిబంధనలు చెప్పారు, కాని మంత్రిగారికి అన్ని విషయాలు తెలుసు . బ్లడ్ డోనార్స్ నుంచి సేకరిస్తున్న రక్తం ఏ ఏ పరీక్షలకు నోచుకోవాలన్నది పాయింట్. దానికి సంబంధించి ఎట్టి పరిస్థితులలో హెచ్ ఐవి టెస్ట్ చేయవలసిన అవసరం వుంటుంది, అక్కడి నుంచి హెమోగ్లోబిన్ టెస్ట్ చేయాలి, తర్వాత హెపటైటిస్ –బి, మలేరియా తదితర టెస్టులు చేయాలి. ఇవన్నీ ఏమీ లేకుండా రక్తాన్ని విక్రయిస్తున్నారు. కర్నూలు టౌనులో ఎంతో హృదయ విదారకమైన సంఘటనలు జరుగుతున్నాయి. అధ్యక్షా, మంత్రిగారంటే నాకు చాలా గౌరవం వుంది. అక్కడ జరుగుతున్న విషయాలను మీద్వారా సభా దృష్టికి తీసుకరాదలిచాను. అక్కడ ఒక మనిషి ఒకేరోజు అనేకసార్లు రక్తాన్ని ఇవ్వడం, తర్వాత సొమ్మసిల్లిపోవడం, పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోవడం జరుగుతోంది. కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలకు చెందిన వాళ్లు తమ ఊర్లను, ఇళ్లను వదలిపెట్టి కర్నూలు చేరుకుని , అందరూ ఒక జట్టుగా ఏర్పడి, వేరే మార్గం లేక శరీరంలో ఉన్న రక్తాన్ని అమ్ముకుని ఆ వచ్చే డబ్బుతో తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. కర్నూల్‌లోని కొత్త బస్టాండ్ వీరికి అడ్డ . సార్, ఇందులో వాళ్ల తప్పేమీ లేదు, ఆకలి తీర్చుకోవడం కోసం చేస్తున్న పని ఇది. కాని అక్కడ వున్న బ్రోకర్స్ వీరిని మోసం చేసి డబ్బులు సంపాదిస్తున్నారు. బ్లడ్ బ్యాంక్స్‌కు ఏర్పాటుకు సంబంధించి, రక్తం సేకరించడానికి సంబంధించి ప్రభుత్వం కొన్ని నిబంధనలు విధించిందని మంత్రిగారు చెప్పారు, రైట్, నేను ఒప్పుకుంటున్నాను. తీసే బ్లడ్‌కు సంబంధించి అనేక పరీక్షలు చేయాలి. కాని అలా జరగడం లేదు. దరుదృష్టమేమంటే, అక్కడ పది , పన్నెండు మంది జత కట్టి రోజుకు ఒకరు చొప్పున రక్తం ఇచ్చి , రోజుకు ఒకసారే కాకుండా రెండు, మూడు సార్లు కూడా ఇచ్చి ఆ వచ్చిన డబ్బుతో అందరూ భోంచేసి ఆకలి తీర్చుకుంటున్నారు. పైపెచ్చు ఆరోజు ఆ డబ్బు సరిపోదనుకుంటే అదే వ్యక్తి మరోకసారి రక్తం ఇస్తున్నటువంటి పరిస్థితులున్నాయి. రక్తం సేకరించే బ్రోకర్స్ అమాయకులైన ఈ బ్లడ్ డోనర్స్‌ను మోసం చేసి, వారి అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. వీళ్ల నుంచి ఒక యూనిట్ అంటే 250 ఎంఎల్ రక్తం తీసుకుంటామని చెప్పి వాళ్లకు తెలియకుండా రెండు యూనిట్ల రక్తం తీసుకుంటున్నారు ఈ బ్రోకర్స్ . ఈవిధంగా అమాయకుల నుంచి సేకరించే రక్తం నెగెటివ్ గ్రూపైతే ఒక యూనిట్‌ను రూ. 1600 లకు, పాజిటివ్ గ్రూపైతే యూనిట్ రూ. 800 లకు అమ్ముకుంటున్నారు బ్రోకర్స్ . కాని బ్రోకర్స్ ఈ అమాయకులకు ఇచ్చేది మాత్రం రూ. 150, 200 లు . సార్, నేను

స్వయంగా ఒకరోజు కర్నూలులో హాల్ట్ చేసి ఈవిధంగా రక్తం ఇచ్చే ఒక వ్యక్తితో ఈవిషయాలన్నింటినీ తెలుసుకున్నాను. ఆ వ్యక్తి పది సంవత్సరాల క్రితం తమ ఊరు వదలి కర్నూలుకు వచ్చాడు. ఈ పది సంవత్సరాల కాలంలో కొన్ని వందల సార్లు తన రక్తం ఇచ్చాడు. ఎంతోమంది నిర్భాగ్యులు కర్నూలు పట్టణంలో ఈవిధంగా రక్తం అమ్ముకుని తమ ఆకలిని తీర్చుకుంటున్నారు. అమాయకులను పట్టి పీడించి, శరీరాన్ని పిండి రక్తాన్ని సేకరిస్తున్న బ్రోకర్స్ ఒక యూనిట్‌ను రూ. 1600, 800 ల చొప్పున బయట అమ్ముకుంటూ, వాళ్లకు కేవలం మాత్రం రూ. 150, 200 లు మాత్రమే ఇస్తున్న విషయం నిజం కాదా? అని అడుగుతు న్నాను.

ఉ 10.00

ఇటువంటి వారిని ఏ విధంగా అరికడతారు? కేవలం కర్నూలు అని కాదు. చాలా చోట్ల ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయి.

మిస్టర్ స్పీకర్:- రామకృష్ణారెడ్డి గారూ మీకు బాగా ఇన్‌ఫర్మేషన్ ఉంది. ఇది కేవలం క్వశ్చన్ అవర్. You pass it on to the Minister. వారు సమాధానం చెప్పిన తరువాత మళ్లీ సందేహాలుంటే అడగవచ్చు. కూర్చోండి. Any suggestions you write to the Minister.

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులైన రామకృష్ణా రెడ్డి గారి మానసిక వేదనను నేను అర్థం చేసుకుని షేర్ చేసుకుంటున్నాను. అలా జరిగితే ఇది చాలా దారుణమైన పరిస్థితి. కానీ నేను ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారాన్ని బేస్ చేసుకుని మాత్రమే జవాబు చెప్పగలను. వారు కర్నూలు జిల్లాలో చాలా దురాగతాలు జరుగుతున్నాయి అన్నారు. ఇంతవరకు డిపార్టుమెంటుకు ఎక్కడా కూడా కంప్లయింట్స్ రాలేదు. తమరి ద్వారా రామకృష్ణా రెడ్డి గారిని కోరుతున్నాను. వారి దగ్గర స్పెసిఫిక్‌గా సమాచారం ఉంటే, బ్రోకర్స్ పేర్లు ఉంటే నాకు పాసాన్ చేయండి. కంట్రోలర్ ఆఫ్ డ్రగ్స్‌కే కాకుండా పోలీసు వారికి కూడా హీనస్ క్రైమ్స్ ఎవరైనా చేస్తుంటే చర్య తీసుకోవడానికి ప్రభుత్వం హెజిటేషన్ లేకుండా చేస్తుంది అని తెలియపరుస్తున్నాను. టెస్ట్‌లు HIV, HCV, VDRL, యాంటీ మలేరియల్, హెమోగ్లోబిన్ టెస్ట్, క్రాస్ మ్యాచింగ్ ఇవన్నీ కూడా టెస్ట్‌లు కండక్ట్ చేసిన తరువాత ఆ బ్లడ్ సవ్యంగా ఉందీ అనుకుంటే నిబంధనావళి ప్రకారంగా ఉపయోగిస్తారు. లేకపోతే లేదు. ఏదైనా ప్రభుత్వ దృష్టికి రాకుండా అక్రమాలు సాగుతున్నాయి అంటే లేదు అని చెప్పే సాహసం నేను చేయలేను. ఉన్నటువంటి మెషనరీ పీరియాడికల్‌గా ఇటువంటివి చూస్తుంటారు. వారి దగ్గర స్పెసిఫిక్‌గా ఉన్న సమాచారం పంపిస్తే మరొకసారి దాని మీద పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవడానికి అధికారులను కోరతాను.

## మున్సిపాలిటీలను కార్పోరేషన్లుగా స్థాయి పెంపుదల

ప్రశ్న నెం. 88 (2137)

సర్వశ్రీ చాడ వెంకట రెడ్డి, జి. దేముడు (చింతపల్లి), పి. వెంకటరెడ్డి (మునుగోడు), షేక్ నాజర్‌వలి (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు ఎన్ని ఉన్నాయి?
ఆ) కొన్ని మునిసిపాలిటీలను మునిసిపలు కార్పొరేషన్లుగా స్థాయిని పెంచే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?
ఇ) అయితే వాటి వివరాలు ఏమిటి?
ఈ) మునిసిపాలిటీలలో వార్డులను విభజించాలనే ఏదేని ప్రతిపాదన కూడా ఉందా?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) 10 మునిసిపలు కార్పొరేషన్లు, 109 మునిసిపాలిటీలు, 02 నగర పంచాయితీలు ఉన్నాయి.
ఆ) అవునండీ.
ఇ) కార్పొరేషన్లుగా మునిసిపాలిటీల స్థాయిని పెంచేందుకు 11 ప్రతిపాదనలు అందాయి. మూడు మునిసిపాలిటీల విషయంలో ఇదివరకే ఉత్తరువులను జారీ చేయడమయింది. మిగిలిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.
ఈ) అవునండీ.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- ప్రశ్న రాష్ట్రంలో మునిసిపలు కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు ఎన్ని ఉన్నాయి, అవి ఏవి అంటే – అవి ఏవి అన్నది తీసి వేశారు. ఎలా తీసివేశారో నాకు అర్థం కాదు. ఏవి అన్న దానికి వివరాలు కావాలి దానికి సంబంధించిన సమాచారం దీనిలో లేదు అనే మాకు ఉన్న బాధ. మునిసిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు ఏ నిబంధనలు అనుసరించి ఏ ప్రాతిపదికన అప్‌గ్రేడ్ చేస్తున్నారు? ఇప్పుడు వచ్చిన దానిలో నిబంధనలు చూస్తే 70 శాతం వ్యవసాయ భూములు ఉన్న దానిని టౌన్ చేయకూడదు అని మాకు ఉన్న అభిప్రాయం. ఏ ప్రాతిపదికన మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా చేస్తున్నారో కావాలి. కార్పొరేషన్స్ మునిసిపాలిటీలకు సంబంధించి 11 ఉన్నాయి అన్నారు. ఆ 11 ఏవేవి? ఏ మునిసిపాలిటీలను అప్‌గ్రేడ్ చేస్తున్నారు? వాటి పేర్లు ఏమిటి? ఇప్పటికే 3 మునిసిపాలిటీలు అప్‌గ్రేడ్ చేశాము అన్నారు. ఆ మూడు ఏమిటి? వార్డు విభజనకు సంబంధించి ఎప్పుడు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎందుకు జాప్యం జరిగింది? వార్డు డివిజన్స్ ఎప్పటివరకు పూర్తి చేస్తారు? మంత్రి గారు పూర్తి సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు:- మొత్తం మునిసిపాలిటీల సంఖ్య 108. నగర పంచాయతీల సంఖ్య 2. మొత్తం నగర పాలక సంస్థలు 11. ఇప్పటివరకు మునిసిపల్ కార్పొరేషన్లుగా చేయడానికి వచ్చిన ప్రతిపాదనలు 11. వాటిలో 8 మునిసిపాలిటీలు నగర పాలక సంస్థలుగా ప్రకటించడమైనది. నెల్లూరు, కడప, కాకినాడ, నిజామాబాద్. అలాగే మిగిలిన 52 మునిసిపిసిపాలిటీలు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఇప్పటివరకు గ్రామపంచాయితీలను మునిసిపాలిటీలుగా చేయడానికి వచ్చిన ప్రతిపాదనలు 52. వాటిని వివాదాలు లేకుండా ఫైనలైజ్ చేసినవి 4. 1. జమ్మలమడుగు, 2. పులివెందుల 3.మెట్‌పల్లి, 4.వెంకటగిరి. మిగిలిన 48 పరిశీలనలో ఉన్నాయి. ఇప్పటివరకు మునిసిపాలిటీలు అప్‌గ్రేడ్ చేసినవి చాలా పేర్లు ఉన్నాయి. తమరు కావాలంటే ఆ లిస్టు కూడా రాసి ఇస్తాను. ప్రతిపాదనలో ఉన్న కార్పొరేషన్స్ ఏవి అని అడిగారు. కరీంనగర్, తిరుపతి, అనంతపురం, ఏలేరు, ప్రొద్దుటూరు, గాజువాక, ఒంగోలు.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- ఎప్పటివరకు ఫైనలైజ్ చేస్తారు? మునిసిపాలిటీలు కార్పొరేషన్లుగా ఇప్పటివరకు మూడు అయ్యాయి అన్నారు. నాలుగు పేర్లు చెప్పారు. చాలా సంతోషం.

శ్రీ కోనేరు రంగారావు:- మీరు ప్రశ్న వేసేసరికి మూడు అయ్యాయి. తరువాత లేటెస్ట్‌గా నాల్గవది చేశాము. మీరు ప్రశ్న వేశారు కనుక దానిని కూడా చెప్పాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి:- మంత్రి గారు ఉన్న సమాచారం లేటెస్ట్‌ది ఇచ్చారు. నేను తప్పు పట్టడం లేదు. పూర్తి సమాచారం ఇవ్వడం మంచిదే. సంతోషం. కాకపోతే మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా ఎప్పటివరకు చేస్తారు? తరువాత నిబంధనలు ఏమైనా ఉన్నాయా? ఆ నిబంధనలు ఏమిటో మంత్రి గారు చెప్పాలి. నిబంధనలు అతిక్రమించి చేసినట్లుగా మాకు

సమాచారం ఉంది. నిబంధనలను అనుసరించి చేస్తున్నారా? రాజకీయ సంకల్పంతో చేస్తున్నారా అని మాకు ఉన్న అభిప్రాయం. స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పాలి.

శ్రీ కోనేరు రంగారావు:- ప్రామాణికాలు ఉన్నాయి. గ్రామ పంచాయితీలు నగరపాలక సంస్థలుగా చేయడానికి క్రైటీరియాస్ – 1) జనాభా 25 వేల నుంచీ 40 వేల వరకు ఉండాలి. జన సాంద్రత చ. కి. మీటర్లు 1000 ఆ పైనకలిగి ఉన్ననూ, పట్టణ లక్షణాలు కలిగి ఉన్ననూ చేయవచ్చు. 2) వారి ఆర్థిక స్థితి సంవత్సరానికి 40 లక్షల పైన, తక్కువ ఆదాయం ఉన్ననూ, పట్టణ పరిస్థితులు ఉన్న ఎడల ఆ గ్రామాన్ని నగర పంచాయితీలుగా చేయవచ్చు. వ్యవసాయేతర పనుల మీద ఆధార పడ్డ జనాభా శాతం 50 ఆ పైన 3) ఆర్థిక ప్రాముఖ్యత మార్కెట్ సదుపాయాలు ఉండవలెను. పరిశ్రమలు స్థాపించడానికి అనువుగా ఉండవలెను. ఇతర పరిస్థితులలో లోకల్ ఏరియాలకు పట్టణ లక్షణాలు కలిగి ఉండవలెను. మునిసిపాలిటీలను 1 వ గ్రేడు చేయడానికి ఇదే రకమైన ప్రాతిపదికలు ఉన్నాయి. అలాగే కార్పొరేషన్స్‌కు కూడా ఉన్నాయి. అయితే ప్రామాణికాలను బట్టి, పరిస్థితులను బట్టి మాత్రమే క్రైటీరియాలను బట్టి మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా, నగర పంచాయితీలుగా చేయడానికి కూడా అవకాశం ఉంటుంది.

ఉ.10.10

## సాంకేతిక విద్యా కోర్సులకు ప్రపంచ బ్యాంకు రుణం

ప్రశ్న నెం . 89 (2336)

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి (కొత్తపేట) – గౌరవనీయులైన సాంకేతిక విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో సాంకేతిక విద్యా కోర్సుల కోసం ప్రభుత్వం ప్రపంచ బ్యాంకును రుణం కోరిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**సాంకేతిక విద్యా శాఖ మంత్రి ( శ్రీ నాయిని నర్సింహారెడ్డి): అధ్యక్షా,**

అ) అవునండీ.

ఆ) ప్రపంచ బ్యాంకు నిధులతో కేంద్ర ప్రభుత్వం సాంకేతిక విద్యా ప్రమాణాల అభివృద్ధి కార్యక్రమాన్ని అమలుచేయడానికి మన రాష్ట్రాన్ని ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మన రాష్ట్రంలో అమలులో వుంది. రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ, జాతీయ స్థాయి సెలెక్షన్ కమిటీ చేసే ఒక ఎంపిక ప్రక్రియ ద్వారా ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లను ఎంపిక చేయడం జరిగింది. ఎన్.బి.ఎ., / ఎన్. ఎ. సి. సి. లచే గుర్తింపు పొందినట్టి 8 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలను, 3 ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలను, ఒక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సాంకేతిక విద్యా ప్రమాణాల అభివృద్ధి కార్యక్రమ అమలుకోసం ( టి.ఇ. క్యు.ఐ.సి ) మన రాష్ట్రం నుండి ఎంపిక చేయడమయింది. వీటిలో నాలుగు విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలలు లీడ్ యిన్‌స్టిట్యూషన్స్‌కు గాను మిగిలిన ఎనిమిది నెట్ వర్క్ సంస్థలుగాను ఉన్నాయి. ఈ ప్రాజెక్టు కాలపరిమితి 2007 డిసెంబర్ నాటికి పూర్తి అవుతుంది. నోయిడా లోని నేషనల్ ప్రాజెక్ట్ యింప్లిమెంటేషన్ యూనిట్ ( ఎన్. ఎ. ఐ. యు ) 2007 డిసెంబర్ నాటికి పూర్తి అయ్యే ప్రాజెక్ట్ కోసం రు. 149.6670 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. భాగస్వామ్య సంస్థలు రాష్ట్రంలో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరుగుతున్నది. మొదటి వాయిదా చెక్కులను 2005 ఫిబ్రవరి నాటికి జారీ చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. జగ్గిరెడ్డి: అధ్యక్షా, మన రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలను గురించి ఆలోచించినట్లయితే ఒక విషయం తేటతెల్లం అవుతుంది. అమెరికా వంటి సంపన్న దేశాలలో దేశవ్యాప్తంగా 240 కళాశాలలు వుంటే, మన దేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో సుమారు 246 ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. గతంలో వున్న ప్రభుత్వాలు ఎన్ని ఇంజనీరింగ్ కళాశాలలు వుండాలి? ఎంతమంది ఇంజనీర్స్ అవసరం అవుతారు? ఈ అంశాలను గురించి అప్పటి ప్రభుత్వాలు పరిశీలన చేయకుండా ఇంజనీరింగ్ కాలేజెస్ యివ్వడంవల్ల 89 లేక 90 కళాశాలలు మూతపడే పరిస్థితిలో వున్నాయని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. ఇటువంటి పరిస్థితిలో వున్న సంస్థలను ఆదుకోవడం కోసం రాజశేఖరరెడ్డిగారు ప్రపంచ బ్యాంకు నిధులను అడగడమే కాకుండా ఈ సంస్థలన్నింటిని ఆదుకోవాలనే నిర్ణయం తీసుకొని, ఇటువంటి కాలేజెస్‌ను ఫర్దర్‌గా యివ్వకూడదనే చక్కటి నిర్ణయం తీసుకోవడం జరిగింది. రు. 110 కోట్లు విద్యా ప్రమాణాలను ఏరకంగా పెంచడం కోసం ఈ ప్రభుత్వం ఉపయోగిస్తుంది? ఫ్యాకల్టీ అనేది చాలా చక్కటి రోల్ ప్లే చేస్తుంది. ఫ్యాకల్టీ శక్తిసామర్థ్యాల వల్ల రిజల్ట్స్ పెరుగుతాయి. ఐటిఐ రిజల్ట్స్ చూసినట్లయితే 2001 సంవత్సరంలో 51 శాతం, 2002లో 42 శాతం, 2003లో 52 శాతం, 2004లో 13 శాతం వున్నాయి. ప్రభుత్వ ఐటిఐ యిన్‌స్టిట్యూషన్స్ యొక్క రిజల్ట్స్ పడిపోతూ వుంటే ఇంజనీరింగ్ కళాశాలలు పెంచే చర్యలు ఏవిధంగా తీసుకుంటారని అడుగుతున్నాను. విద్యాప్రమాణాలను ఏ రకంగా పెంచాలనే ఆలోచన చేశారు? దీనిపైన ప్రత్యేకమైన కమిటీ వేస్తారా? కాలేజెస్ ఫ్యాకల్టీ సామర్థ్యంతో చక్కగా నడిచే విధంగా ఖచ్చితమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు అడిగినట్లుగా ఈ రాష్ట్రంలో 238 ఇంజనీరింగ్ కళాశాలలు వున్నాయి. ఈ కళాశాలలకు సంబంధించి గత ప్రభుత్వంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలోని రూరల్ ఏరియాస్‌లో వున్న కళాశాలలు సమస్యల్లో వున్నాయి. వారు మాకు మెమొరాండం యిచ్చారు. హైదరాబాద్ సిటీ, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కువ ఇంజనీరింగ్ కళాశాలలు వుండడంవల్ల ఆనాడు రూరల్ ఏరియాస్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలు కొన్ని యిబ్బందులను ఎదుర్కొన్నాయి. వాటిని పరిపుష్టం చేయడానికి వర్క్ షాప్స్ ఆధునికీకరణ, సిబ్బంది, బోధనా సామర్థ్యం పెంపుదల, పరిశ్రమల అనుబంధ పరిశోధనలు, వనరుల సామర్థ్యం, మేనేజ్‌మెంట్ సామర్థ్యం సంస్థలతో పెంచుకోవడం దీని ప్రధాన ఆశయాలు. బాగా సామర్థ్యం వున్న కాలేజెస్‌ను లీడ్ కళాశాలలుగా ఎంపిక చేయడం జరిగింది. ఇవి తమ సామర్థ్యంతో , తన చుట్టు వున్న నెట్ వర్క్ కళాశాలలతో విజ్ఞానం పంచుకుంటుంది. నైపుణ్యత ఆధారంగా ఈ కళాశాలల ఎంపిక జరుగుతుంది. వీటికొరకు ప్రభుత్వం ఆలోచిస్తూ వుంది. రూరల్ ఏరియాస్‌లో వున్న ఇంజనీరింగ్ కళాశాలలను ఏవిధంగా ఆదుకోవాలనేది – అవి ప్రైవేట్ కాలేజెస్ – . వాటికి ప్రభుత్వం తరఫున ఏమీ సహాయం చేయలేము. గవర్నమెంట్ కాలేజెస్‌కు సమస్యలు వుంటే గవర్నమెంట్ ఆదుకొని బాగుచేయడానికి ప్రయత్నం చేయవచ్చు. ఆనాడు రూరల్ ఏరియాస్‌లో కాలేజెస్ పెట్టుకున్నారు. వారు తాము కూడా హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు వస్తామని అంటున్నారు. అందుకు రూల్స్ ఒప్పుకోవడం లేదు. ఈ కాలేజెస్‌ను అభివృద్ధి చేయడం కోసం ఏదయినా కమిటీని వేయాలని సభ్యులు అడుగుతున్నారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ కమిటీని వేసి ఏదయినా ఆలోచన చేయడం కోసం క్యాబినెట్‌లో కూర్చొని మాట్లాడి పరిష్కారం కొరకు ఆలోచిస్తాము.

**Question No.90**
**L.A.Q.No.2201**

S/Sri Akbaruddin Owaisi, Mumtaz Ahmed Khan(Yakatpura), Md.Muqtada Khan (Karvan), Syed Ahmed Pasha Quadri (Charminar)and Mohd.Moazam Khan (Asifnagar), M.L.As.

**QUESTION**

Will the Chief Minister be pleased to state:

a) whether it is a fact that the Government is imposing commercial rates for the power supplied to schools, temples and masjids;

b) if so, whether the Government will revise the rates and bring them on par with domestic rates; and

c) if not, the reasons therefor.

**ANSWER**

ON BEHALF OF CHIEF MINISTER, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS (SRI K.ROSAIAH):

a) Government educational institutions and educational institutions run by charitable institutions and recognised service institutions, churches, temples and masjids are being charged under I.T. Category-VII (i.e., general purpose) and not under commercial tariff rates. However, the educational institutions run by individuals, non-government organisations or private trusts are classified under L.T. Category-II (i.e., non-domestic and commercial) and charged with commercial tariff rates.

b and c) The tariff fixation and categorization of consumers/institutions is within the purview of the Andhra Pradesh Electricity Regulatory Commission as per A.P. Reforms Act, 1998.

(URDU)

SRI AKBARUDDIN OWAISI: Sir, Government educational institutions and educational institutions run by charitable institutions and recognised service institutions, churches, temples and masjids are being charged under I.T.Category-VII (i.e., general purpose). URDU

Is it only mandir, masjid and church and not gurudwara and other religious places of worship where other religious people pray? I want to know whether there is any proposal to give any sort of concession for these masjids, mandirs and churches. URDU

MR.SPEAKER: He wants to know whether facilities will be extended to the other religious institutions.

SRI K.ROSAIAH: That is what I am going to say Sir. In the answer, as rightly said by Hon'ble Member, I mentioned about temples, masjids only. But it is not like that. Let me clarify. L.T. Category-VII is general purpose. It is applicable for supply of energy to places of worship like churches, temples, mosques, gurudwaras, government educational institutions, student hostels run by Government agencies and educational institutions run by charitable institutions (public charitable trust, society registered under Societies Registration Act running educational and any medical institution on no-profit-no-loss basis and recognised as service institution). He asked what are the guidelines for recognising these institutions. Sir, now A.P.E.R.C. is there. They will scrutinise whether a particular institution is eligible for L.T. Category-VII or L.T.Category-II and when they scrutinise they will look into the running of the institutions from the record to know whether it is running on no-profit-no-loss basis or whether it is running it as a commercial organisation. The power of categorisation now lies with A.P.E.R.C.

SRI AKBARUDDIN OWAISI: Is there any proposal with the Government to give any concessions to these mandirs, masjids and churches and other religious houses where people can go

and pray. If it is not there, will the Government give concessional rates only to mandirs, masjids, gurudwaras and other religious places where they do not have any commercial outlets?

SRI K.ROSAIAH: There is a difference between the rates under Categories VII and II. Category II rates are higher than Category VII rates. Category II means they are charged on commercial lines. So there is a difference. But if my young friend wants to further examine the possibility of giving any concessions, it is not straightaway with the Government, but it has to be looked into by the A.P.E.R.C.

MR.SPEAKER: He wants further concession in Category VII.

SRI AKBARUDDIN OWAISI: I am not mentioning about any one particular category because I am not well aware what are the real tariff of each and every category. But what I am saying is minimum whichever category is there, if that is given that would be very good. Is there any proposal in future with the Government to examine the issue to give concession?

SRI K.ROSAIAH: Right now there is no proposal with the Government. Actually what we are trying all these months is not to go for increase of the tariff. We are doing our exercise. We are trying to contain it without any further increase.

MR.SPEAKER: The request may be examined.

SRI K.ROSAIAH: For examination, there is no problem.

ఉ . 10.20

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### విజయవాడలోని కనకదుర్గ దేవాలయ భూమి లీజు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.**90-ఎ(2734-ఎస్)**

Sri V.Radha Kirhshna (Vijayawada East)- Will the Minister for Endowments be pleased to state:

a) the extent of land belonging to Kanakadurga Temple that has been leased out to Sidhardha Arts College in Vijayawada;
b) the annual amount of rent for which those lands have been leased out; and
c) the details of the lands belonging to Kanakadurgamma Temple that have been leased out, the period of lease, the amount of rent fixed for lease and to whom they have been leased out?

**MINISTER FOR ENDOWMENTS (SRI M.SAYANARAYANA RAO):**

a) An extent of Ac.5.98 cents situated at Patamata, Vijayawada and an extent of land Ac.8.22 cents situated at Mogalrajapuram, Vijayawada city belonging o Sri Kanaka Durga Ammavari Temple has been leased out to the Academy of General and Technical Education (Siddartha College, Vijaywada);
b) The annual amount of rent for which those lands have been leased out are as follows:

   Patamata, Vijayawada - Ac.5.98 cents was leased out for 50 years from 1975 to 2025 with lease of Rs.6000/- per annum for first six years and with an enhancement of Rs.1000/- per annum for every next ten years and last four years.

   Mogal Rajapuram, Vijayawada - Ac.8.22 cents was leased out for 50 years from 1975 to 2025 with a lease of Rs.7500/- per annum and with an increase of Rs.1000/- per annum for every next ten years.
c) The Devasthanam owns an extent of Ac.224.62 cents (Ac.169.01 cents wet and Ac.55.61 cents dry land). The annual rent by way of lease are 2142.20 bags of paddy and Rs.1,24,140/- cash.

The total number of lease-holders is 25, for 2004-2005.

శ్రీ వి. రాధాకృష్ణ : అధ్యక్షా, ఎండోమెంట్స్ మినిస్టర్ గారు చెప్పినట్లు మొత్తం 14.2 ఎకరాల ల్యాండ్‌కు సంవత్సరానికి కనకదుర్గమ్మ గుడికి రెవిన్యూ చాలా తక్కువగా వస్తోంది. అక్కడ గజం స్థలం రు. 15 వేల నుండి రు. 20 వేల విలువ చేస్తుంది. అటువంటి ల్యాండ్‌ను అంత తక్కువ కౌలుకు ఏవిధంగా యిచ్చారో అర్థం కాదు. సిద్దార్థ యిన్‌స్టిట్యూషన్స్‌కు అతి తక్కువ కౌలుకు యిచ్చారు. ప్రస్తుతానికి విజయవాడలో హైయెస్ట్ డొనేషన్స్, హైయెస్ట్ ఫీజు వసూలు చేస్తున్నది సిద్దార్థ యిన్‌స్టిట్యూషన్సే. పబ్లిక్ సర్వీస్ చేయకుండా హైయెస్ట్ డొనేషన్స్, హైయెస్ట్ ఫీజ్ వసూలు చేస్తున్న సంస్థకు సంవత్సరానికి రు. 18 వేల లీజుకు ఏరకంగా యిచ్చారు? దీనికి సంబంధించి ఒక కమిటీ వేయండి. ఇప్పటివరకు ఎంత ఆదాయం వచ్చింది? కనకదుర్గమ్మ గుడికి వచ్చే ఆదాయాన్ని గవర్నమెంట్ హాస్పిటల్‌కు యివ్వాలనే ఒక కొత్త ప్రపోజల్ వున్నది. దాని విషయం ఏమిటి?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, కనకదుర్గమ్మ దేవాలయానికి సంబంధించి బ్యాంకు డిపాజిట్స్, గోల్డ్ రూపంలో నిధులు ఎంత వున్నాయి? సంవత్సరానికి ఎంత ఆదాయం వస్తుంది? విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్‌ను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మార్చడానికోసం , తిరుమలలో టిటిడి వారు విద్య, వైద్యానికి నిధులు వాడుతున్న విధంగా కనకదుర్గమ్మ దేవాలయ ఆస్థులను వాడతారా అని అడుగుతున్నాను. సిద్దార్థ మేనేజ్‌మెంట్‌కు కాంగ్రెస్ హయాంలోనే 1975లో స్థలాలు యిచ్చారు. సిద్దార్థ మేనేజ్‌మెంట్ ఈనాడు కృష్ణా జిల్లాలో విద్య, వైద్య రంగాల్లో మెడికల్ కాలేజెస్, డెంటల్ కాలేజెస్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజెస్ నెలకొల్పి విద్యా రంగంలో చాలా పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. రెంట్స్‌కు సంబంధించి ఏదయినా వివాదం వుంటే మంత్రిగారు కమిటీ ఏర్పాటు చేసి విచారించవచ్చు . మేనేజ్‌మెంట్ పరంగా సిద్దార్థ మేనేజ్‌మెంట్ కృష్ణా జిల్లాలో అందరూ గర్వపడే విధంగా కృషి చేస్తున్నారు. దేవాలయ భూములు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యిచ్చినవి కాబట్టి రెంట్స్ పెంచే విషయంలో కమిటీ వేసి అందులో అన్ని పార్టీల వారిని తీసుకోండి. మేనేజ్‌మెంట్ గురించి ఆ విధంగా మాట్లాడడం తగదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ. 10.30

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇది 1975వ సంవత్సరంలో వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు అప్పుడు మన వద్ద మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు లేవు. నేను ఎఐసిసి జనరల్ సెక్రటరీగా కర్ణాటకలో ఇన్‌ఛార్జిగా ఉన్నపుడు చాలామందికి సీట్సు ఇప్పించాను. మొత్తం డబ్బు కర్ణాటకకు పోతూ వుండేది. ఇంజినీరింగ్, మెడికల్ సీట్లు కోసం కొన్ని కోట్ల రూపాయలను తీసుకుపోయి అక్కడ పెడుతున్నారని, ఒక సదుద్దేశంతో ఒక మంచి కార్యక్రమం కోసం పాపం వాళ్లు స్థాపించాలనుకుంటున్నారు కాబట్టి దేవాదాయ శాఖ నుంచి భూమిని ఇవ్వడం జరిగింది. అది మంచి ఉద్దేశ్యమే. అయితే అప్పుడిచ్చిన ఎమౌంటు తక్కువ ఉంది. తర్వాత రేట్లు పెరిగాయి. మన బంజారా హిల్సులో, జూబ్లీహిల్సులో ఒక రోజు వంద రూపాయలకు దొరికేది ఇప్పుడు కోట్లు అయింది. అదే విధంగా అది 1975లో ఇచ్చిన రేటు. మంచి ఉద్దేశ్యంతో ఆ ఇనిస్టిట్యూట్‌కు ఇవ్వడం తప్పు కాదు. విజిలెన్సు ఎంక్వయిరీ చేశారు. సింహాచలంలో కూడా ఇదే సమస్య వస్తే ముఖ్యమంత్రి గారి పర్మిషనుతో సబ్ కమిటీని వేశారు. నలుగురు ఎమ్మెల్యేలు, కమిషనరు, కలెక్టరు, ఇఓలతో కమిటీ వేశాం. ఒక ఫిక్స్‌డ్ రీజనబుల్ ఎమౌంటు వేసి, పరిష్కారం చేశాం. అదే విధంగా మీ వద్ద కూడా కమిటీ వేస్తాం. సామరస్యంగా పరిష్కారం చేద్దాం.

శ్రీ వి. రాధాకృష్ణ : అధ్యక్షా, సిద్ధార్థ మేనేజ్‌మెంటు వారు చాలా సేవ చేశారన్నారు. ఏ రకంగా సేవ చేశారు? లక్షలూ, కోట్లూ వాళ్లు వసూలు చేశారు. ఒక్క రూపాయి కూడా ఎవరికీ దానం చేయలేదు. అమ్మవారికి సంవత్సరానికి రూ.18,500 అంటే, అక్కడ గజం రూ.15 వేల నుంచి 20 వేలుంది. ఏ రకంగా 1975లో ఇచ్చారు అంత రేట్లున్నపుడు? అందువల్ల ఆ జీవోను

కేన్సిల్ చేయాల్సిన అవసరం ఉంది. ఆ ఇనిస్టిట్యూషన్ ప్రైవేటు మేనేజ్‌మెంటుది. అమ్మ వారి గుడికి చెందినది పబ్లిక్ సర్వీస్‌కు యుటిలైజ్ చేస్తే ఫరవాలేదు గానీ ఒక ప్రైవేటు ఇనిస్టిట్యూషనుకు ఉపయోగపడకూడదు.

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అధ్యక్షా, అది ప్రైవేటు ఇనిస్టిట్యూషను కావచ్చు. ఉద్దేశ్యం సరిగానే ఉంది. ఆ రోజులలో మన వద్ద అటువంటి ఇనిస్టిట్యూషన్సు లేవు. కర్ణాటకలో మొత్తం ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలున్నాయి. అంతెందుకూ, ముఖ్యమంత్రి గారు, రవీందర్ రెడ్డి గారూ గుల్బర్గాలో చదివేరు. అప్పుడు మన వద్ద మెడికల్ కాలేజీలు లేవు. ప్రైవేటు అని కాదు. మంచి ఉద్దేశ్యంతో వెంగళరావు గారు శాంక్షను చేశారు. మిస్యూజ్ కాలేదు. కమిటీ వేసి, సామరస్యంగా పరిష్కారం చేద్దాం. మీరే పరిష్కరించండి, మిమ్మల్ని కమిటీలో వేస్తాం.

## జౌళి కార్మికుల వేతనాల సవరణ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.90-బి(2728-ఎస్)

Sri M.A. Gafoor (Kurnool), Sri Nomula Narasimhaiah, Sri J. Ranga Reddy (Miryalaguda), Sri Paturu Ramaiah (Nidumolu), Sri K. Lakshmana Murthy (Nagur), Sri K. Venkatanarasaiah (Madhira), Sri Sunnam Rajaiah (Bhadrachalam)and Sri M. Narasimha (Ibrahimpatnam)- Will the Minister for Labour and Employment be pleased to state:

(a) Whether it is fact that draft notification vide G.O.Rt.No.2405, dt., 12-11-2002 has been issued proposing revision of minimum wages of jute workers in the State including the workers of Srikakulam and Vizianagaram Districts;
(b) Whether it is also a fact that separate G.O., for jute workers is now being insisted contrary to the earlier practice of issuing common G.O., along with other workers; and
(c) If so, the reasons therefor?

**MINISTER LABOUR, EMPLOYMENT, TRAINING & FACTORIES (SRI G. VINOD):**

(a) Yes sir. The draft notification issued vide G.O.Rt.No.2405, dt. 12-11-2002 was confirmed vide G.O.Ms.No.34, L.E.T&F (Lab.II) Department, dated 17-07-2004 and the same are applicable to all the workers engaged in the Jute and Coir Industry in the entire State as on date.
(b) No, sir.
(c) However, on the draft notification issued by the Government revising minimum rates of wages in the employment in Jute and Coir Industry vide G.O.Rt.No.2405, dt. 12-11-2002, certain managements of Mesta used Twine and Yarn Mills in Srikakulam District have filed objections stating that their mills are mainly involved in manufacture of Twine and Yarn by using Bheemili Mesta as the main raw material and hence requested to fix separate wages to Mesta based Twine and Yarn manufacturing units for survival of the industry. A sub committee was constituted under the Chairmanship of A.P. State Minimum Wages Advisory Board to examine the objections filed by the managements of Mesta used Twine and Yarn units. After detailed discussions on the report submitted by the sub committee as well as the objections filed by the managements of Mesta used Twine and Yarn Mills, the A.P. State Minimum Wages Advisory Board (Statutory Board) unanimously recommended of the Government to fix separate wages to the said units. Based on the recommendations of the Board, the Government have added the employment in Mesta used Twine Mills to part-I to the schedule of Minimum Wages Act, 1948 vide G.O.Ms.No.9, dt. 08-02-05 for fixing minimum rates of wages separately to the said employment.

శ్రీ ఎం.ఎ. గఫూర్ : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానం అవునన్నారు. వివరాలు చెప్పారు. రెండవ ప్రశ్న అడిగాము. ఉమ్మడిగా ఉన్న జీవోలో మార్పులు చేసి, కార్మికులను డిఫరెన్షియేట్ చేయడానికి మేనేజ్‌మెంటు వత్తిడి తెస్తున్నాయా అంటే

కాదన్నారు. ఫ్యాక్ట్స్ ఏమిటంటే, 1994లో ఒకసారి రివైజ్ అయ్యాయి. 1994 వరకూ ఉండే జీవోలో మేస్తా సెపరేట్‌గా లేదు. జూట్, మేస్తా రెండూ ఒకే మిల్లులో తయారవుతాయి. అన్నీ జూట్ మిల్సే. ఆ పేరుతోనే వ్యాపారం చేస్తున్నారు. ఇప్పుడు ప్రత్యేకంగా మేస్తా వాడుతున్నాం కాబట్టి ఆ వేజెస్ మాకు అప్లయి కాదని యాజమాన్యాలు వత్తిడి తెస్తే జూట్ వర్కర్సుకి ఇచ్చే మినిమం వేజెస్ వారికి వర్తించవని 2005లో సెపరేట్‌గా జీవో ఇష్యూ చేశారు. అంటే 2004 వరకూ ఒక సిస్టం కంటిన్యూగా వస్తోంది. యాజమాన్యాల వత్తిడికి లొంగి ప్రలోభాలకు లొంగి అధికారులు చేశారు. గవర్నమెంటు కాదు. కొత్త గవర్నమెంటు వచ్చింది. రెవ్యూ చేయాలి. పాత ప్రభుత్వంలో చేసినదని మేము ఆరోపిస్తున్నాము. ఇన్ఫ్లుయెన్స్‌డ్ సర్కిల్సు ఇన్ఫ్లుయెన్సు చేశారు. జూట్ వర్కర్సును డిఫరెన్షియేట్ చేసి, మేస్తా వర్కర్సుని అన్యాయం చేయడానికి మేస్తాకి సెపరేట్‌గా కావాలని వత్తిడి చేశారు. సలహా మండలి వాళ్లదే. అయినప్పుడు అదే పద్ధతిలో రిపోర్టు వస్తుంది. గవర్నమెంటు మారింది. కార్మికుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అంటున్నారు. ఆ 2005 జీవో వల్ల 6 వేల మంది వర్కర్సుకి అన్యాయం జరుగుతోంది. అసలే శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన జిల్లా. వెనుకబడిన జిల్లాలో వర్కర్సుకి అన్యాయం జరుగుతోంది. దయచేసి, నేను కోరేది, ఆ జీవోను రివైజ్ చేస్తారా? జూట్ వర్కర్సుకి గతంలో ఉన్న సంప్రదాయం ప్రకారం మేస్తా, జూట్ రెండూ ఒకటే . రెండూ కలిపే ఉంటాయి. శాస్త్రీయ నామం వేరు అయితే కావచ్చు. జూట్ వేరే అని వేరే చోట అంటారు. ఇక్కడ మేస్తా అనవచ్చు. అన్నీ గోగునార మిల్సే. జూట్ పేరుతో వ్యాపారం చేస్తున్న వారు వర్కర్సుకి కనీస వేతనాలివ్వడం లేదు. 10 సంవత్సరాలనుంచి రివైజ్ కాలేదు. 1994లో చేశారు. ఇంతవరకూ రివైజ్ కాలేదు. మేస్తా పేరుతో అన్యాయం చేస్తున్నారు. దానిని సరి చేస్తారా లేదా?

శ్రీ జి. వినోద్ : సభ్యులు గఫూర్ గారు చెప్పినట్లు, this is a point relating to jute and mesta డిఫరెన్షియేట్ అయి వుంది. This has been confirmed way back in the year 2001 by the West Bengal, where these jute workers utilization is much more. And there itself they have differentiated between the jute and mesta workers. Infact I can read out one of the points, which has been raised in 2001 itself that the jute industry, as pointed out that it could be …..

శ్రీ ఎం.ఎ. గఫూర్ : వెస్టు బెంగాల్ గురించి చెబుతున్నారేమిటి సార్?

SRI G. VINOD: Gafoor garu, I am giving an example. There is a differentiation between the jute workers and mesta workers. The manufacturers, who are using the jute is of a different quality and mesta is of a different quality. It is some thing, which they are growing in Srikakulam and Vizianagaram for which they have fixed up separate wage. There is a sub committee that has already looked into it. There is a Government Order, which has been issued. Infact, it has gone to the court of law and now it is in a sub judicious manner. So the committee has already gone into the difference between the jute workers and mesta workers, they have done inspection and they have gone through the difficulties faced by both the workers. Now, they have gone to the court of law making a request that both the workers should be together and the court has issued an order. But it is infructuous at the moment since there is an order of the G.O., that was issued on 8th February, whereas these people have approached the court in the first week of March. This is the status as far as the present situation is concerned. So there is a difference between the mesta workers and jute workers.

ఉ 10 . 40

శ్రీ ఎం ఏ గఫూర్ : స్పీకర్ సర్, మొత్తం ఒక్కొక్క రాష్ట్రంలో ఏముంది అని చర్చించడానికి మన అసెంబ్లీలో సాధ్యం కాదు . మన రాష్ట్రంలో గతంలో ఏనాడు ఇటువంటి సంప్రదాయం లేదు . జూట్ వర్కర్స్‌కు సంబంధించి ఇది నిరంకుశ విధానం . నాస్తా, జూట్ సెపరేట్‌గా లేవు, రెండూ కలిసే వున్నాయి . ఇక్కడ సబ్జక్టు పక్కదారి పడుతున్నది . మన రాష్ట్రంలో ఈ రెండూ కలసి జూట్‌మిల్స్ పేరుతో నడుస్తున్నాయి . ఆ రోజున వున్నవాళ్లు ప్రలోభాలకు, వొత్తిడులకు లొంగి తప్పుడు నిర్ణయాలు చేశారు . దానిని మీరు రివైవ్ చేస్తారా లేదా ? వెస్ట్ బెంగాల్, లేక వేరే చోట ఏముంది అనేది మాకెందుకు ? మన ఆంధ్రరాష్ట్రంలో ఇంతకుముందు అటువంటి సంప్రదాయం లేదు . అసలు 1994 వేజెస్‌లో చాలా

అన్యాయం జరిగింది అంటుంటే ఇప్పుడు అంతకంటే తక్కువగా నిర్ణయించారు . కనీస వేతనాలకు గవర్నమెంట్ డైరెక్షన్ ఇస్తే మండలి నడుస్తుందా లేక మండలి నిర్ణయం మీద గవర్నమెంట్ నడుస్తుందా ? చెప్పండి . దీనిమీద గవర్నమెంట్ సలహా ఇవ్వాలి .

శ్రీ జి వినోద్ ః స్పీకర్ సర్, I would like to submit one point. సభ్యులుగారు చెప్పినట్లు వెస్ట్‌బెంగాల్ నెంబర్ వన్ స్థానంలో ఉంది . The State of West Bengal is always No.1 in jute industry, that is the mother of the jute industry. Every thing whatever comes down through the Orissa to Andhra Pradesh is the quality of jute, which is manufactured and the quantity in terms of economic conditions is important. So there is a difference between the jute and mesta.

In order to get these two things organized; the managements have made certain requisitions. The Minimum Wages Board has also gone into the issue, a sub committee has also gone into the details of the issue. The mesta is a byproduct, which is grown in Srikakulam and Vizianagaram districts and that has been emphasised. So on account of utilization of mesta -- it is a different product and the jute is a different product. As far as the matter raised by the Hon'ble Member is concerned, it is in a sub judicious manner. Once the court decides on it, we will take appropriate decision in the matter.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, మంత్రిగారికి తమరిద్వారా వెస్ట్‌బెంగాల్ పేరు చెప్పినందుకు ధన్యవాదాలు . తమరిద్వారా కోరేది రెండు రకాల మెటీరియల్‌తో దాంట్లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి మెజారిటీ ప్రొడక్షన్ వెస్ట్ బెంగాల్‌లో ఉంది కాబట్టి దానితో కంపేర్ చేసి చెబుతున్నారు . మ్యాటర్ కోర్టులో ఉంది కాబట్టి సబ్ జుడీస్ కాబట్టి ఎగైనెస్ట్ ద ప్రొవిజన్ పోవడం బాగుండదు అంటున్నారు . సబ్ జుడీస్ అవుతుంది కాబట్టి ఇతరత్రా అయినా కార్మికులకు అనుకూలంగా ఉండే నిర్ణయాలు తీసుకుంటారా ? మీరు బెంగాల్ విషయాన్ని ప్రస్తావించారు . బెంగాల్‌కు సంబంధించి కార్మికులకు ఇస్తున్న సంక్షేమచర్యలు విషయంలో, మినిమం వేజెస్ విషయంలో ఇతరచర్యల విషయంలో అటువైపు స్టడీచేసి పరిశీలించి కార్మికులకు న్యాయం చేయడానికి సిద్ధంగా వున్నారా ? బెంగాల్‌లో నిర్విఘ్నంగా 6 సార్లు ఒకేప్రభుత్వం ఉంటుంది . అందరి మన్ననలు పొందుతుంది . మీరు కూడా అటువంటి ప్రయత్నం ఏమన్నా చేస్తారా లేదా ?

SRI G. VINOD: I am speaking according to the newspaper item, which has come in West Bengal newspaper. In respect of adoptability is concerned, it will be adopted in accordance to the situation. As far as Andhra Pradesh is concerned, since the matter is in the court of law, we want to differentiate between the jute and Mesta workers. There is a number that has got to be specifically fixed. There are eight thousand mesta workers in Andhra Pradesh, whereas whatever decision we have to take, if it is over and above one thousand jute workers in each unit then only this particular issue is being taken up. We are trying to examine it. Once the court gives its decision, we will go according to it.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము -1)

## జీరో అవర్

శ్రీమతి పడాల అరుణ ః అధ్యక్షా, ఈ రోజు మహిళలందరికీ కూడా చాలా అత్యవసరమైన విషయం . ఎందుకంటే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దీపం కనెక్షన్లు ఉన్నవాళ్లకు కిరోసిన్ కట్‌చేసి కేవలం రెండు లీటర్లు మాత్రమే ఇస్తున్నారు . మహిళలను మోసగించి కిరోసిన్ ధరలు పెంచిన విషయం ప్రస్తావిస్తున్నాను . ఎందుకంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇప్పటి ముఖ్యమంత్రిగారు పాదయాత్ర చేస్తూ, మేము అధికారంలోకి వస్తే గ్యాస్‌మీద రు 100

సబ్సిడీ ఇస్తామనీ , మీకు ఎన్నో కార్యక్రమాలు చేస్తామనీ ప్రజలను మోసగించి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది . చేసిన వాగ్దానాలు ఏమయ్యాయో తెలియదు గానీ మూడుసార్లు గ్యాస్ ధరలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుంది . గ్రామీణ ప్రాంతాలలో కట్టెలు, కిరోసిన్, గ్యాస్ గానీ ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మహిళల ఆరోగ్యరీత్యా కంటిజబ్బులు, గుండెజబ్బులు రాకుండా ఉండాలని, సమయం వృధా కాకుండా ఉండాలనీ దీపం కనెక్షన్లు 25 లక్షలు ఇస్తే వారికి కిరోసిన్ కట్ చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తున్నది . అంతేకాదు, ఈ రోజు కిరోసిన్ కోసం మహిళలు రంగారెడ్డి, తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, అనంతపూర్ జిల్లాల్లో ఖాళీడబ్బాలు పట్టుకుని ధర్నాలు చేస్తున్నారు . గ్రామీణ ప్రాంతాలలో కట్టెల ధర మోపు రు 20 నుండి రు . 40, 50 వరకు అయింది . కిరోసిన్ ధర ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రు 9 . 50 పైసల నుండి రు 25, 30 అయింది . నేను మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది తెల్లకార్డులు, గులాబీ కార్డులు ఉన్నవారికి తప్పనసరిగా ఈ కిరోసిన్ రేట్లు తగ్గించాలని కోరుతున్నాను . మగవారికి వండిపెట్టే మహిళ, ఈ విధంగా కట్టెలు, గ్యాస్, కిరోసిన్ ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే వీధినపడే పరిస్థితి ఉంది . రెండుపూటలకు కలిపి ఒకేసారి వంట చేసే పరిస్థితి వస్తుంది . కిరోసిన్ రేటు తగ్గించాలనీ, బ్లాక్‌మార్కెటింగ్ కిరోసిన్‌ను కంట్రోలింగ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను .

( అంతరాయం )

రాష్ట్రం మొత్తం మీద 90 లక్షల కనెక్షన్లు ఉన్నాయి . మీ అందరికీ గ్యాస్ లేకపోతే భోజనం కట్ అవుతుంది . దయచేసి వెంటనే మీరు ఇస్తామన్న రు 100 సబ్సిడీ వెంటనే అమలుచేయాలనీ, కిరోసిన్ కోటాను కూడా ధరలు తగ్గించి, ఎక్కువ లీటర్లు ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని చెబుతున్నాను .

డా జి విజయ రామారావు : అధ్యక్షా, గౌరవసభ్యురాలు లేవనెత్తిన అంశాలు క్షుణ్ణంగా , వివరంగా పరిశీలించి తగు నిర్ణయం తీసుకోబడుతుంది .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్లో ఇస్యూ లేవనెత్తారు . మినిస్టరు నోట్ చేసుకున్నారు . The Government will take necessary action. You cannot go beyond it. కిరోసిన్ చాలా ముఖ్యమైనదే . మినిస్టరుగారు జీరో అవర్లో ఇంతకంటే ఎక్కువగా స్పదించడానికి స్కోప్ లేదు . ఫర్దర్‌గా మాట్లాడాలి అనుకుంటే బడ్జెట్ వస్తుంది .

( అంతరాయం )

జీరో అవర్లో మీరు అర్థం చేసుకోవాలి . This is not proper. కిరోసిన్ రెగ్యులేషన్ పైన అడిగారు . మినిస్టరుగారు చెప్పారు . సీనియర్ మెంబర్లు దయచేసి వారికి చెప్పండి . అరుణమ్మగారూ, మీరు చెప్పింది రిపిటీషన్ వస్తుంది . కిరోసిన్ గురించి చెప్పారు . ఐ కాల్డ్ నరసింహంగారు .

( అంతరాయం )

మీరు ఎంత మాట్లాడినా జీరో అవర్లో జవాబు రాదు . జీరో అవర్లో కేవలం నోట్ చేసుకుంటారు . This is zero hour. I request the senior Members to advise the Hon'ble Members.

{Interruptions from Hon'ble Members belonging to T.D.P.}

You have made your point very clear. It has been noted down. This is not proper. I have called Narasimham garu.

ఉ.10.50

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీ ఇస్యూ ఇంపార్టెంట్ అనుకుంటే you can discuss in the Budget. Not now. It can't go on like a debate. మీరే చెప్పారు, జీరో అవర్‌లో మనం టైమ్ రెగ్యులేట్ చేసుకోవాలని. మరి మీరే ఇట్లా చేస్తే ఎట్లా ?

( తిరిగి అంతరాయం )

It is not a good practice. You can't insist. మీరు ఇట్లా ప్రతి అంశాన్ని ఈ విధంగా చేస్తే ఎట్లా ? You can't force the Chair. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ మస్కు నర్సింహ ః అధ్యక్షా, ఇది మా ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలోని మంచి నీటి సమస్యకు సంబంధించిన అంశం. మా నియోజక వర్గంలోని మంచి నీటి సమస్యను పరిష్కరించాలని చాలా సందర్భాలలో ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం మొత్తం ఫ్లోరైడ్ వున్న ప్రాంతం. అయితే ప్రస్తుతం వున్న పరిస్థితి ఏమిటంటే, కనీసం ఆ ఫ్లోరైడ్ వున్న నీరు కూడా దొరకడం లేదు. గ్రామాలలో వున్న బోర్లన్నీ ఎండిపోవడం జరిగింది. కృష్ణా జలాలు మా ఇబ్రహీంపట్నం నియోజక వర్గం మీదుగా హైదరాబాదు నియోజక వర్గానికి వస్తున్నాయి. మొన్న 11వ తారీఖు నాడు గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఫ్లోరైడ్ నివారణ కోసం రు.72 కోట్లను మంజూరు చేయడం జరిగింది.

అయితే ఆ పనులకు సంబంధించి ఇప్పటి వరకూ టెండర్లు కూడా పూర్తి కాని పరిస్థితి వుంది. ఆ టెండర్లు పూర్తయ్యే వరకూ అక్కడ వున్న ప్రజలు మంచినీటి ఎద్దడితో ఇబ్బంది పడే పరిస్థితి వుంది. గ్రామాలలో వుండే పేదలు మంటినీటికి దూరమయ్యే పరిస్థితి వుంది. ఇప్పటికీ గ్రామాలలో మంచినీరు కొనుక్కునే పరిస్థితి వుంది. మా ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో ముఖ్యంగా 4 సెంటర్లలో మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని మంత్రి గారిని కోరుతున్నాము. ఇబ్రహీంపట్నం నియోజక వర్గ కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో కనీసం 8 రోజులకు ఒకసారైనా నీరు వచ్చే పరిస్థితి లేదు కాబట్టి యాచారం, ఆనమల్లి, మాల్, జింజోలి గ్రామం సెంటర్లలో నీటి సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

ఆ గ్రామాలలో డబ్బులున్న పెద్ద వారు హైదరాబాదు నుంచి మంచినీటిని కొనుక్కుంటున్నారు. మరి డబ్బు లేని పేదలకు ఫ్లోరైడ్ నీరే గతి. కాని ఇప్పుడు ఆ ఫ్లోరైడ్ నీరు కూడా దొరకని పరిస్థితి వుంది. అదే విధంగా రు.40 కోట్లతో 89 గ్రామాలలో మంచి నీటి సరఫరాకు ప్రణాళికలను రూపొందించడం జరుగుతోంది. అది పూర్తయ్యే లోపల ఇదే పరిస్థితి కొనసాగినట్లయితే ఇబ్రహీంపట్నం నియోజక వర్గంలో 8 గ్రామాలు పూర్తిగా ఖాళీ అయిపోయే పరిస్థితి వుంది కాబట్టి మా ఇబ్రహీంపట్నం నియోజక వర్గానికి యుద్ధ ప్రాతిపదిక మీద చర్యలు చేపట్టి మంచి నీరు సప్లయ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి పి.సబిత ః గౌరవ శాసన సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకోవడం జరిగింది. దాని మీద యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, ఏజన్సీ ప్రాంతాలలో ఫైర్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన అంశమిది. ఏజన్సీ ప్రాంతాలలో ఫైర్ స్టేషన్లు అర కొరగా వుండడం వల్ల చాలా ఇబ్బంది ఏర్పడుతోంది. మా బూర్గంపహాడ్ నియోజక వర్గంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరమూ ఏజన్సీ లోని దూర ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అగ్నిమాపక వాహనాలు వచ్చేసరికి అక్కడ పూర్తిగా కాలి బూడిదయ్యే పరిస్థితి వుంది. ఈ మధ్య జనవరి – ఫిబ్రవరి నెలల మధ్య కాలంలో జరిగిన అగ్ని ప్రమాదం వల్ల ఏలేరుపాడు మండలంలో ఊటగుప్పలలో 18 ఇళ్లు, నడిగొమ్ములలో ఒక ఇల్లు, శివకాశిపురంలో ఒక ఇల్లు కాలిపోవడం జరిగింది. అక్కడ ఒక మనిషి కూడా కాలి చనిపోవడం జరిగింది.

ఇప్పలగుంపలో ఒక ఇల్లు, మణుగూరుపాడు మండలంలోని మల్లేపల్లిలో ఒక ఇల్లు, కమలాపురంలో ఒక ఇల్లు, రాజుపేటలో ఒక ఇల్లు కాలిపోవడం జరిగింది. కమలాపురంలో 20 ఎకరాల గడ్డివాము కూడా కాలిపోవడం జరిగింది. రాజుపేటలో ఒక ఇల్లు కాలిపోవడం జరిగింది. మలకలపల్లి మండలంలోని అన్నారం గ్రామంలో మార్చి 5వ తారీఖున 40 ఇళ్లు కాలిపోవడం జరిగింది. అక్కడే 7 పశువులు కూడా మరణించడం జరిగింది. కమలాపురంలో ఈ నెల 6వ తారీఖున ఒక ఇల్లు కాలిపోవడం జరిగింది. బూర్గుంపహాడ్ ప్రాంతంలో పెద్దఎత్తున అగ్ని ప్రమాదాలు సంభవించి ఆస్థినష్టం, ప్రాణ నష్టం సంభవించడం జరిగింది. ఇదే కొనసాగితే అక్కడ వున్న ఏజన్సీ ప్రాంతాలు అన్నీ కూడా ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది.

అందువల్ల అగ్ని ప్రమాదాలను సకాలంలో నివారించడానికి బూర్గుంపహాడ్ నియోజక వర్గంలోని ఏజన్సీ ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల ఆస్థి, ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కె.జానారెడ్డి ః అధ్యక్షా, ఫైర్ స్టేషన్ల విషయమై గౌరవ సభ్యులు ప్రస్తావించారు, నేను పరిశీలిస్తాను.

SYED AHMED PASHA QUADRI

جناب سید احمد پاشاہ قادری- میں آپ کے ذریعہ وزیر ثانوی تعلیم کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ اِن دنوں انٹرمیڈیٹ کے امتحانات چل رہے ہیں - امتحانات کے کئی مراکز ایسے مقامات پر بنائے گئے ہیں جو متاثرہ علاقے ہیں- یہاں پر طلباء کی حفاظت نہیں ہوسکتی- امتحانی مراکز پر امتحانات دینے آنے والی مسلم لڑکیوں کو برقعہ اتارنے پر مجبور کیا جارہاہے اور اُن ہی مراکز پر مسلم خاتون اساتذہ کے برقعہ بھی اتارنے کیلئے مجبور کیا جارہاہے یہ انتہائی غلط طریقہ ہے- میں منسٹر صاحب سے درخواست کرتا ہوں کہ فوری امتحانات کے جو بھی مراکز ہیں انہیں ہدایت دیں کہ مسلم لڑکیوں اور مسلم لیڈی ٹیچرس کو برقعہ اتارنے پر مجبور نہ کریں- پرنسپل نامپلی گرلز جونیر کالج کے خلاف کئی شکایتیں وصول ہوئی ہیں - اس پرنسپل کے خلاف وہاں کے ایم ایل اے نے بھی متعلقہ عہدیداروں کو ایک تحریری درخواست دیئے ہیں کہ فوری پرنسپل جونیر گرلز کالج نامپلی کے خلاف کاروائی کی جائے لیکن آج تک بھی ان کے خلاف کوئی کاروائی نہیں کی گئی- پرنسپل جونیر گرلز کالج نامپلی کے خلاف کوئی کاروائی نہیں کرنے کی وجہہ سے وہ الٹا لڑکیوں اور مسلم اساتذہ کو نوٹسس دے رہی ہیں - متاثرہ علاقوں میں جو مراکز قائم کئے گئے ہیں وہاں پر فوری پولیس پکٹس بٹھائیں جائیں ۔ متاثرہ علاقہ جیسے جیا گوڑہ ' منگل ہاٹ اور گولی پورہ وغیرہ کے مراکز کو تبدیل کریں یا پھر پولیس کا موثر بندوبست کریں تاکہ امتحانات میں شرکت کرنے والے طلباء و طالبات کی حفاظت ہو سکے ۔ گذشتہ سال گولی پورہ میں ایک مسلم طالب علم امتحان دے کر واپس آ رہا تھا اُس کو وہاں پر قتل کردیا گیا ۔ میری حکومت سے گذارش ہیکہ متاثرہ علاقوں میں امتحانات میں شرکت کرنے والے طلباء کا تحفظ کیا جائے اور مسلم طالبات و خاتون اساتذہ کو برقعہ اتارنے پر مجبور نہ کرنے کیلئے ہدایات جاری کی جائیں تاکہ کسی قسم کی بھی بدنظمی نہ ہونے پائے اور نامپلی گرلز جونیر کالج کے پرنسپل کا فوری تبادلہ کردیا جائے ۔

శ్రీ పి.వెంకటేశ్వర రావు ః ఎగ్జామిన్ చేయించి, తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పింది వెరిఫై చేసి చెబుతాను.

శ్రీ కె.లింగయ్య (నేరేళ్ల): అధ్యక్షా, తెలంగాణా ప్రాంతానికి రావలసిన నీరు రావడం లేదు, రావలసిన ఉద్యోగాలు రావడం లేదు. హరిజన, గిరిజనులకు రావలసిన రిజర్వేషన్లను పాటించకపోవడం చాలా దురదృష్టకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే దివంగత నేత స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు 1985లో 610 జి.ఒ.ను విడుదల చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకూ 20 సంవత్సరాల కాలం గడిచినప్పటికీ ఆ 610 జి.ఒ.ను అమలు పరచలేదు. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను.

టూరిజమ్ డిపార్ట్‌మెంట్‌కు ఆంజనేయరెడ్డి గారు సి.ఎం.డి.గా వున్నారు. ఆయన 310 మంది వ్యక్తులను టూరిజమ్ డిపార్ట్‌మెంట్‌లో నియమించారు. రాజ్యాంగం పేర్కొంటున్న రోస్టర్ సిస్టమ్‌ను పాటించకుండా, హరిజన, గిరిజనులకు రావలసిన రిజర్వేషన్లను ఇవ్వకుండా నెల్లూరువాసులైన 310 మంది వ్యక్తులను టూరిజమ్ డిపార్ట్‌మెంట్‌లో నియమించారు. 610 జి.ఒ. ప్రకారం తెలంగాణాకు సంబంధించిన వ్యక్తులకు రావలసిన ఉద్యోగాలు ఆయనకు కనిపించలేదా ? అటువంటి తప్పిదాలను ప్రభుత్వం ఏ విధంగా సరి చేస్తుంది ? తెలంగాణా జిల్లాకు చెందిన వారే టూరిజమ్ శాఖా మంత్రిగా వున్నారు.

మరి వారి శాఖలోనే ఇంత అన్యాయం జరిగితే ప్రభుత్వం దానిని ఏ విధంగా సహిస్తుంది ? ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు 1450 కిలో మీటర్ల మేరకు పాదయాత్ర చేసి, తెలంగాణాలో పర్యటించినపుడు కంట కన్నీరు పెట్టి, నా తెలంగాణా ఈ విధంగా వున్నది, నేను అధికారంలోకి వస్తే, మీకు సాగు నీరు ఇస్తాను, త్రాగునీరు ఇస్తాను, ఉద్యోగాలు ఇస్తాను, మీకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి, తెలంగాణా రాష్ట్ర సమితితో కలసి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది.
ఉ.11.00

నిన్ననే 610 జి.వో మీద అఖిల పక్ష సమావేశంలో బాయికాట్ చేసిన చర్యలు ఈరోజు పత్రికలలో రావడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చి 9 మాసాలయింది. తెలంగాణా మీద వారి ఆలోచనా సరళిని బయటకు పెట్టమనండి. హోమ్ మినిస్టర్‌గారు తెలంగాణా యువకులను తెలంగాణావాదులందరూ నక్సలైట్లని అంటారు. ఇలా అయితే నక్సలైట్లు కాకుండా ఏమవుతారు? వ్యవసాయం చేసుకోవడానికి నీరు ఇవ్వడం లేదు....

( అంతరాయం )

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియచేస్తాను.

(అంతరాయం )

శ్రీ కె. లింగయ్య: మాకు అన్యాయం చేయవద్దు, ★★*....

( అంతరాయం )

MR. SPEAKER: It should not go on record. వారు చెప్పిన ఇష్యూని ప్రభుత్వం నోట్ చేసుకుంది. ఫర్‌దర్ సమాచారం ఉంటే పంపించండి. సమాచారాన్ని పాసాన్ చేయండి. ఇది జీరో అవర్. You kindly advise your Member.

శ్రీ ఎల్. రాజారావు : గతంలో మండల కార్యాలయాలలోని వాహనాలకు మరమత్తులు అయ్యాయి. అవన్నీ పాడైపోయాయి. దీనివల్ల 'ఇందిర ప్రభ' మిగతా కార్యక్రమాలను పర్యవేక్షించడానికి మారుమూల ప్రాంతాలలో వెళ్లడానికి అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం, మండల కార్యాలయాలకు వాహన సదుపాయాలు కల్పిస్తుందా, లేదా తమద్వారా తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

* Expunged as ordred by the Chair

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యులకు తెలియచేస్తాము.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్): 20 సంవత్సరాల నుండి అప్‌గ్రేడేషన్ అయిన అప్పర్ ప్రైమరి స్కూల్స్‌కి, ఆయా స్కూల్స్‌లో ఉండవలసిన ఫాకల్టీ ప్రకారంగా టీచర్ పోస్టులు మంజూరు కావడం లేదు. అందరికి విద్య అంటున్నారు. గుణాత్మకమైన విద్య అంటున్నాము. బోధనా సిబ్బంది లేకుండా సాధ్యమా? ఇటువంటి పరిస్థితిలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు తగ్గుతున్నాయి. దీని మీద ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోబోతుందో తెలియచేయాలని తమ ద్వారా విద్యాశాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు త్వరలో తీసుకుంటాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (పీలేరు): అధ్యక్షా, ఇది ఎండోమెంట్స్ మినిస్టర్‌కి సంబంధించింది. చిత్తూరు జిల్లాలో తిరుపతి సమీపంలో నా నియోజకవర్గంలో తలకోనఅనే పుణ్యక్షేత్రం ఉంది. అది పర్యాటక కేంద్రం కూడా. గతంలో ప్రభుత్వం అక్కడ కొన్ని చర్యలు కూడా చేపట్టింది. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కొన్ని గెస్ట్‌హౌజ్‌లు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కట్టింది. అటువంటి పుణ్య క్షేత్రంలో, మొన్న జరిగిన శివరాత్రి పర్వ దినాన చాలా మంది జనం అక్కడ హాజరైనారు. త్రాగునీటికి ఇబ్బంది ఉన్న పరిస్థితిలో కూడా అక్కడ ఎల్లవేళలా తలకోనగా ప్రసిద్ధిగాంచిన వాటర్‌ఫాల్స్‌ని చూడడానికి ప్రజలు వస్తూ ఉంటారు. చిత్తూరు జిల్లా వారే కాకుండా, కడప జిల్లా, మిగతా జిల్లాల వారు కూడా ఆ ఝరిలో మునిగి వచ్చి దైవ దర్శనం చేసుకుంటారు. అది ఆనవాయితి. గతంలో అక్కడ జారి పడి మునిగిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. కాబట్టి ఈసారి శివరాత్రి రోజున ఝరిలో మునగడానికి భక్తులు భయపడ్డారు. కాబట్టి ముందుగా మంత్రిగారు ప్రొటెక్షన్ వర్క్స్ చేసి అక్కడి దరిదాపుల్లో అపాయం లేకుండా చేయాలి. పర్యాటక శాఖ వారు టి.టి.డి., నుండి కన్‌స్ట్రక్షన్ చేసిన గెస్ట్‌హౌజ్‌లు తీసుకున్నారు. వారూ కొన్ని చేపట్టారు. ఇంతవరకూ చేయలేదు. మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఏ పరిస్థితులు ఉన్నాయో అలాగే ఉన్నాయి. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు చాలా పనులకు శాంక్షన్స్ ఇచ్చారు. అక్కడ పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దడానికి ఆ పనులు కూడా చేపట్టలేదు. దేవస్థానం వద్ద షాపింగ్ కాంప్లెక్స్ కి ఫౌండేషన్ స్టోన్ వేశారు. ఇంతవరకూ కట్టడాలు చేపట్టలేదు. అన్నింటకన్నా ముఖ్యంగా భక్తులకు అక్కడ త్రాగునీరుకు ఇబ్బంది ఉంది. ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకొని ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్, ఆర్.డబ్ల్యు.ఎస్., టూరిజం డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి వారి వారి పనులు చేపట్టి అక్కడి ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా చేయాలి. గతంలో, ప్రస్తుతం సినిమా షూటింగ్స్ జరిగి వారంతా డబ్బులు కూడా దేవస్థానానికి ఇవ్వడం జరిగింది.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. నా డిపార్ట్‌మెంట్ ద్వారా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటాను. మిగతావి సంబంధిత మంత్రులకు అందచేస్తాను.

శ్రీ పట్టి వసంతకుమార్ (ఉంగుటూరు): అధ్యక్షా, రాష్ట్రంలో జరుగుతున్న హైటెక్ మోసాల గురించి ప్రస్తావించదలచాను. ఈ రోజు క్వశ్చన్ అవర్‌లో చాలా చర్చ జరిగింది. రాష్ట్రంలో జరుగుతున్న వివిధ కోఆపరేటివ్ బ్యాంకులలో, ఇతర సంస్థలలో జరుగుతున్న మోసాల గురించి చెబుతున్నాను. కృషి, ప్రుడెన్షియల్, వాసవి, చార్మినార్ బ్యాంకుల గురించి చర్చించడం జరిగింది. ఒకే వ్యక్తి పదే పదే మోసాలకు పాల్పడుతున్నాడు. ఈ రాష్ట్రంలో 1998లో యూరో లాటరీ తగిలిందన్న పేరుతో రు.83 కోట్లు వచ్చిందని, దానిని ఇంటర్‌నెట్‌లో పెట్టి ఎంతో మంది ప్రజలను మోసం చేయడం జరిగింది. దీని వల్ల దాదాపు రు.7.61 కోట్లకు

సంబంధించి చాలా ప్రముఖ వ్యక్తుల పేర్లు చెప్పారు. కోలా కృష్ణమోహన్ కన్‌ఫెషనల్ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. రు.7.61 కోట్లు వివిధ వ్యక్తులు తన దగ్గర డిపాజిట్ చేశారనీ, వాటన్నింటిని ఆయన వివిధ కార్యక్రమాల క్రింద వాడానని చెప్పారు. దీనిలో ఎంతో మంది ప్రముఖుల పేర్లు, పార్టీల పేర్లు ప్రస్తావించారు. కన్‌ఫెషనల్ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. పోలీస్ వెల్‌ఫేర్ ఫండ్‌కి రు.65.00 లక్షలు, మహానాడుకు రు.17 లక్షలు, తెలుగుదేశం పార్టీలో చేరడానికి రు.12 లక్షలు ఇచ్చామని చెప్పారు. రు.1.10 కోట్లు చంద్రబాబునాయుడుగారికి ఇచ్చాననీ, రు.10 లక్షలు వైట్‌లోనూ, రు. 1కోటి బ్లాక్ మనీగా ఇచ్చానని చెప్పడం జరిగింది. రు.10 లక్షలు వెనక్కి తిరిగి ఇవ్వడం జరిగిందని తెలుగుదేశం పార్టీవారు చెప్పారు. నేను తమ ద్వారా కోరేదేమంటే రు.10 లక్షలు........

( అంతరాయం )

వారు తెలుగుదేశం పార్టీలో చేరింది ఫోటోలతోసహా ఉన్నాయి.

( కొందరు కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఫోటోలను చూపించసాగారు )

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ నోటీస్ లేకుండా ఎలా మాట్లాడారని అనసాగారు. పోడియం వద్దకు చేరుకున్నారు )

ఉ.11.10

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూల్) :- అధ్యక్షా, వారు ఏమి మాట్లాడుతున్నారు? ప్రతిసారి మా పార్టీ పేరును, మా నాయకులపైనా అభియోగాలు మోపుతున్నారు. What is this ?

MR.SPEAKER: Please take your seats. This is not proper.

(INTERRUPTIONS)

The House is adjourned for ten minutes.

(Then the House adjourned at 11.12 a.m. for ten minutes. )

**( టీ విరామానంతరం సభ 11.49 గంటలకు సమావేశమైంది. )**

(స్పీకరు గారు అధ్యక్ష స్థానం వహించారు. )

## లఘుచర్చ

## రాజోలిబండ మళ్లింపు పథకం ఉన్న ప్రదేశంలో మినీ జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్ట్ నిర్మాణం గురించి

(కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : నిన్న జరిగిన షార్ట్ డిస్కషన్ పై మేజర్ ఇరిగేషన్ మినిస్టరు గారు సమాధానం చెబుతారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, షార్ట్ డిస్కషన్‌లో సుమారు 7 మంది గౌరవ సభ్యులు మాట్లాడటం జరిగింది. ప్రభుత్వ పరంగా ఈ సభలో స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. మేము స్టేట్‌మెంట్‌లో కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.
ఉ.11.50

ఈ విషయం జనవరి 5వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కలక్టర్ ప్రభుత్వానికి ఒక మెసేజ్ ఇస్తే 6 వతేదీన దీని చరిత్ర పూర్వపరాలు మళ్లీ రిపిటీషన్ అవుతుందని దాని జోలికి పోను. ఇవి అన్ని సభ్యులు చెప్పినారు. ప్రభుత్వం కూడా స్టేట్‌మెంటులో ఇచ్చింది. దీని చరిత్ర గత సంవత్సరాలలో ఈ ఆయకట్టుకు నీరు వచ్చే విషయం పూర్తి సామర్థ్యం నీరు ఉపయోగించుకోలేకపోవడం ఆర్‌డిఎస్ రైతుల ఇక్కట్లు స్టాటిస్‌కల్‌గా సభ ముందు ఉంచే అవకాశం లేకపోలేదు. ఇది గౌరవ సభ్యులు కూడా చెప్పారు. అయితే ఆర్‌డిఎస్ రైతుల ప్రయోజనాలు నష్టం వాటిల్లితుందేమో అని ఉద్దేశాన్ని ఆ జిల్లా కలక్టరు జనవరి 5వతేదీన మెసేజ్ ఇస్తే,6 తేదీన నీటిపారుదల శాఖ తరుపున అక్కడ స్థానిక ఇంజనీర్లకు ఎంక్వైరి ఆదేశాలు ఇచ్చాము. ఎందుకంటే ఈ ప్రభుత్వానికి, శాఖకు ఈ అనుమతుల గురించి కాని కట్టడాలు మొదలు అవుతున్నాయి అనే విషయం కాని ప్రభుత్వ దృష్టికి రాలేదు. అనుమతుల విషయం అప్పుడు జరిగినట్టుగా ఈ ప్రాథమిక ఎంక్వైరీలో ఇంజనీర్లు చేసిన నివేదికలో సంబంధిత అధికారులతో మాట్లాడిన తరువాత విషయాలు స్పష్టమైనాయి. అయితే జనవరి 5వ తేదీన కలక్టరుగారి మెసేజ్ జనవరి 6వ తేదీన అక్కడి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు అతని కౌంటర్‌పార్ట్సుతో మాట్లాడిన తరువాత ప్రాథమికంగా ఇచ్చిన ఇన ఫర్మేషన్ మేరకే వెంటనే జనవరి 15వ తేదీన కర్నాటక నీటిపారుదల శాఖ మంత్రికి ప్రభుత్వ పరంగా నేను లెటర్ రాయడం జరిగింది. ఈ వ్యవహారం ఆర్‌డిఎస్ రైతులకు ఇబ్బంది కల్గించే విషయంగా వుంది. ఆర్‌డిఎస్‌ది ఉమ్మడి నీటిపారుదల రంగం మీద ఇంటరెస్టు ఆంధ్ర రాష్ట్రం కంటే చాలా తక్కువగా వుంది . మీరు 1.2 టిఎంసి అయతే 15.9 టిఎంసి నీరు ఆంధ్ర రాష్ట్రం వాడుకొనే ఒప్పందం ఉంది. ఈఒప్పందంలో పూర్తిగా మీరు ఏ నిర్మాణం చేపట్టినా కట్టడం చేపట్టినా ఏలాంటి మిగతా సర్దుబాట్లు చేయాలనుకున్నా సంప్రదించాల్సి వుంటే మీరు వాడుకోకుండా యూనిలేటర్లగా ఈ కార్యక్రమాన్ని అనుమతి ఇచ్చినట్లు తెలిసింది ఇప్పుడు పనులు జరుగుతున్నాయి. అందుకే వెంటనే ఇది నిలుపదల చేయవలసిందిగా నేను లెటరు వ్రాశాను. అంతకుముందే ఈ లెటర్‌తోబాటుగా మన దగ్గర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌ను, ఎస్.ఇ.లను కర్నాటక కౌంటర్‌పార్టుతో మాట్లాడమని చెప్పాము. ఆ మాటలు సందర్భం లోపల డిటేల్సు అన్ని కూడా ప్రాథమికంగా వచ్చాయి. ప్రభుత్వ దగ్గర అగ్రిమెంటు కాపీని అనుమతులు విషయం కానీ మేము రాసిన తరువాత కూడా ప్రభుత్వం స్పందించలేదు. అయినప్పటికి 27 ఫిబ్రవరిన అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సు ప్రభుత్వానికి లేఖ రాసినారు. వాళ్లతో సంప్రదించిన తరువాత ఇది సార్టుఔట్ చేయడానికి మార్చి 21, 25 మధ్యన ఇంజనీర్సు స్థాయిలో సమావేశము ఏర్పాటు చేయబోతున్నాము. దీనికి ప్రభుత్వ పరంగా ఆ ప్రభుత్వంతో చర్చించి కార్యక్రమం చేయాలనే విషయం ఇన్‌ఫర్మేషన్ వచ్చింది. దానికి అనుగుణంగానే ఈ మధ్యనే అక్కడ గౌరవ శాసన సభ్యులు స్థలాన్ని విజిట్ చేసి వచ్చిన తరువాత మాకు మాట చెప్పుకొని వెంటనే దీనిని గురించి ఆలోచనలు మొదలు పెట్టాము. మీకు తెలుసు. ఒక ఉన్నతి స్థాయి కమిటిని చేసి కౌంటర్‌పార్టు కర్నాటక ఇంజనీర్సుతో మాట్లాడి దీని సాధ్యాసాధ్యాలను మీద ఏ సందర్భంలో అనుమతులు

ఇచ్చారు. ఈ అనుమతుల్లో ఆర్‌డిఎస్ రైతులు మన రాష్ట్రానికి ఏ రకంగా ఇబ్బందులు ఏర్పడుతాయి అనే విషయాలను దానితోబాటు ఈ అనుమతుల విషయంలో నిర్వహించదల్చిన గైడ్‌లైన్సు ఏమి అయితే ఉన్నాయో వాటి అన్నిటిని కూడా ఈ రైతుల ప్రయోజనాలు కాలరాయకుండా ఈ ఆర్‌డిఎస్‌లో 250 క్యూసెక్కు నీరు వచ్చే విధంగా ఏరకంగా దీనిని మ్యానేజ్ చేయలన్నా విషయంలో మీద కూలంకషంగా చర్చించడం కోసమే ఉన్నత స్థాయి అధికారుల కమిటి వేయడం జరిగింది. ఒకటే మాట అంటున్నాను. ఇది ఆ రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించకుండా ఈ కార్యక్రమం తీసుకొంది. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వచ్చిన వెనువెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నిలుపుదల చేయవలసిందిగా కోరడమే కాకుండనే ఇంజనీర్సు స్థాయిలో ప్రభుత్వానికి అగ్రిమెంటు కాని లేకుండా అఫిషియల్‌గా ఇనఫర్మేషన్ రానిదే, I cannot make a statement. I cannot do anything. As a matter of fact, that is what I did. You have not consulted us. You please stop the construction first అని చెప్పేసి మేము రాశాము. ఒకవేళ ప్రభుత్వానికి వేరేరకంగా ఆలోచన వుంటే నిలుపదల చేయమని రాస్తామా? ఆర్‌డిఎస్ రైతుల ప్రయోజనాలు అవరోధం కల్గుతుంది అని అను మానంతోటి చేశాము. ఎందుకంటే మీరు ఏ లెవెల్లో నీరు తీసుకొని అనుమతి ఇచ్చారు. ఏ లెవెల్లో ఎన్ని రోజులు వాడుకోడానికి ఇచ్చారు ఇవి అన్ని వివరాలు ప్రభుత్వం దగ్గర లేనప్పుడు మేము వెంటనే అది నిలుపుదల చేసి మీరు అవార్డు ప్రకారం మమ్ములను సంప్రదించవలసిందిగా కోరాము. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడినారు. ఇలాంటివి సంప్రదించకుండా చేసే కార్యక్రమాలు గతంలో చాలా రోజుల నుంచి మహారాష్ట్ర, కర్నాటక ఈ కార్యక్రమాలు చేస్తూవస్తున్నాయి. దీనిని సమర్ధించడంలేదు దయచేసి గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇలాంటి కార్యక్రమాలు గతంలో చాలా సార్లు ఇక్కడ చేయబడ్డాయి The Karnataka State has taken up construction of Upper Tunga Project, Lift Irrigation Schemes at Singatloor, Basapur and Sasalwat and several other lift schemes above and below the Tungabhadra dam in gross violation of Bachawat Award. ఇది గతంలోజరిగింది. అప్పర బధ్ర నీటి అన్నిటివల్ల సుమారు 76 టిఎంసిలు వాటర్ ఓవర్ అండ్ ఎబౌ ఎన్‌టైటిల్‌మెంటు వాళ్లు వాడుకొనేటటువంటి పరిస్థితులు ఆ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ప్రొటెస్టు అంటే ఏ మేరకు ఎప్పుడు స్పందించాలి అనేది ఒక వివాదాంశం . కర్నాటక ప్రభుత్వం ఎన్‌టైటిల్‌మెంటు ప్రకారం 306 టిఎంసి కంటే మరో 76 టిఎంసిలు నీరు వాడుకుంటూ, in spite of our protests, కనస్ట్రక్షన్ చేసిన సంగతి గుర్తుకు తీసుకొని వస్తున్నాను. చాలా రోజుల నుంచి ఆర్‌డిఎస్‌లో కర్నాటక ప్రాంతంలో వాళ్లు 1.2 టిఎంసి సుమారు 4 నుంచి 5 అంతలు ఎక్కువగా వాడుకొనే పరిస్థితులు వాళ్లు కల్పిస్తూ వచ్చారు. దీనిని కూడా మనం ప్రొటస్టు చేస్తూవచ్చాము. అదే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ఆర్‌డిఎస్‌లో ఎక్కువగా నీటి వాడకాన్ని, కట్టడాల గురించి కూడా గతంలో చెప్పడం జరిగింది. దీంట్లోముఖ్యంగా ఆల్‌మట్టి విషయం తీసుకోవచ్చు. ఇది అంతర్ రాష్ట్రాలకు సంబంధించిన విషయం కాబట్టి తెలుసుకోవడం మంచిది. నేను చెబుతున్నాను. యాక్చువల్‌గా వైలేషన్ ఆఫ్ మహారాష్ట్ర లో కోయినా దగ్గర 20 టిఎంసి వాటర్ ఎక్స్‌ట్రా డైవర్షన్ చేస్తున్నారు. ఉజ్జయిని డ్యామ్ దగ్గర 60 టిఎంసికి దాదాపుగా 100 టిఎంసి చేస్తున్నారు. అన్‌ఆథరైజ్డు కనస్ట్రక్షన్ ఉరుమోడి దగ్గర 3.8 టిఎంసి, జ్యూరిలో 3.9 టిఎంసి, కెహరి 3.13 టిఎంసి, కుంభి 3 టిఎంసి, వేదగంగా 3 టిఎంసి, కదిరి 3 టిఎంసి, చికోరా 2.18 టిఎంసి మోర్నా 1.83 టిఎంసి, దేవగామ్ దగ్గర 6 టిఎంసి నీరు మొత్తం 29.84 టిఎంసి వాళ్లు అక్రమంగా డైవర్షన్ కాని వాడుకోవడంకాని జరుగుతోంది. అటు మహారాష్ట్ర ఇటు కర్నాటక అప్పర్ ఏరియాలో ఉండి అంతర్ రాష్ట్రాల జల ట్రిబునల్ ఇచ్చిన అవార్డు మేరకు ఈ రకంగా జరుగుతున్న సందార్భాలలో అనేక సార్లు అనేక రకాలుగా చెప్పడం జరిగినా అది కాలేదు. అని చెప్పి ఇది కూడా వాళ్లు కనస్ట్రక్షన్ చేసుకుంటే మేము ఊరుకుంటామని అనే మాట కాదు. ఈ రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు అనుమతులు విషయంలో ప్రభుత్వం దగ్గర ఇప్పటివరకుఅనాదరైజ్డుగా ఏదో అగ్రిమెంటు కాపీ తెచ్చారు. ట్రాన్సిలేట్ చేశారు. దాని ప్రకారంగా ఆలోచిస్తే మాత్రం 1090.5 మీద ఫ్లడ్ వాటర్ ఉన్నప్పుడు టర్బైన్సు వాడుకోవాలని దాని నుంచి క్రింద వాడుకోకుండ ఉండాలని ఏదో కండిషన్ ఉన్నట్లు నా దగ్గర అఫిషియల్‌గా లేకపోయినా అగ్రిమెంటు కాపీలో ఉన్నట్లు కనపడుతుంది. అయితే ఇక్కడ ఒకటి గుర్తించాలి. ఇది 3 టిఎంసి కెపాసిటి It is not a reservoir. It is only an anicut. చాలా తక్కువ నీటి పరిమాణం ఉండే కెపాసిటి వున్నది. ఒకవేళ 4750 క్యూసెక్కు నీరు వాడుకోవాలంటే లోపల దాదాపు 20, 22 గంటలు లోపల 3 టిఎంసి కూడా డిస్‌చార్జ్ అయ్యేటటువంటి అవకాశం వుంటుంది. అందుకే ఈ సాంకేతికంగా ఉన్నటువంటి పరిస్థితిలో ఈ అనుమతులు ఇచ్చారు, ఎటువంటి పరిస్థితిలో ఈ హైడల్

ప్లాంట్ నడపాలి అనేది కర్నాటక ప్రభుత్వం ఆదేశించింది నీటి అన్నిటి డిటేల్సు తెలుసుకోవడం, తెలుసుకొని ఇది ప్రయోజనాలకు ఖచ్చితంగా విఘాతం కల్గించే విషయంలో వుంటే ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పనిసరిగా నిలదీయడం జరుగుతోంది. ప్రొటెస్టు చేయడం జరుగుతుంది.ఈ రైతుల ప్రయోజనాలు కాపాడడం కోసం తప్పనిసరిగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆ ఉద్దేశ్య పూర్వకంగానే ఈ రోజు ఒక ఐదుగురితో హైపవర్ కమిటి మార్చి 31 లోపలనే నివేదిక ఇవ్వాలని దాన్ని ఆధారం చేసుకొని కర్నాటక ప్రభుత్వంతో చర్చలు ప్రొటెస్టులు అవసరం అయితే ఏ మేరకు ఈ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి చూడాలో ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆ మాట చెబుతున్నాను. ఎందుకంటే సభ్యులు చాలా మంది మాట్లాడినారు. జనార్ధనరెడ్డిగారు గౌరవ శాసన సభ్యులు మంచి మిత్రులు వారు చాలా సేపు మాట్లాడారు. వివాదాలకు దారితీసే మాటలను మాట్లాడినారు. ఏది ఏమైనా నేను అయితే మాత్రం వివాదాలకు పోవడం లేదు. మాట్లాడేప్పుడు ప్రభుత్వానికి మంచి సూచనలు చేస్తారని అనుకున్నాను. కాని వాళ్లు ఒక మాట చెప్పారు. మీరుఏ కోర్టుకు పోతారు అన్నారు. ఎక్కడికి పోతారు, సుదీర్ఘ పరిపాలనా అనుభవం, గతంలో మంత్రి స్థాయిలో వుండి ఏదో మంచి సలహాలు ఇస్తే తప్పనిసరిగా తీసుకుందాము అనుకుంటే వారి దాంట్లో సలహాలు ఏమి రాలేదు.

మ.12.00

ఒక్క మాట. ముఖ్యమంత్రిగారిమీద అభియోగం ఆరోపిస్తూ కార్యక్రమాలు చేయటం తగునా? He is the leader of the House. He is the Chief Minister of this House. This Government has protested with the Government of Karnataka. How can you accuse the Chief Minister in this? Speaker Sir, I wanted to ask this question through you.

(INTERRUPTIONS)

Yes, you are saying recommendations. Is there any proof? How can you prove it? We have written a letter. We have protested it. This is the protest of the Government and he is the Leader of the House and Chief Minister. How can you accuse him? Do not politicize this? There are so many violations. This Government has acted the moment the information is received. Have you done this earlier in the case of Almatti? Have you done in the case of so many other things? How much time you have taken to protest when you were in power? You never bothered about the interests of the State and today now that you are in the Opposition. మేము లెటర్స్‌వ్రాసి ప్రొటెస్ట్ చేసిన తరువాత, కాంగ్రెస్ శాసనసభ్యులు మా దృష్టికి తీసుకువచ్చిన తరువాత, అక్కడకు వెళ్లి చూసి వచ్చిన తరువాత మీరు వెళ్లారు. మీరు వెళ్లి ఏమిచేశారు? You are always in the habit of making every issue politicize. This is the concern of the people of RDS. Yes, this Government is concerned about this. Not only the RDS people but the people of this district and also the people of the State. That is why we are here. We are doing our job and better than most of the people in the previous case. There is no doubt about that. మొదట ఈ రిపోర్ట్‌వస్తే దీంట్లో ఉన్న సాధ్యాసాధ్యాలు, చేయవలసిన కార్యక్రమాలు ఏమిటనేది తెలిస్తే గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటకవారితో మాట్లాడే అవకాశం ఇదమిద్దంగా ఉంటుంది. సాంకేతికపరమైన అంశాలపై తప్పనిసరిగా సలహాలు తీసుకుందాము. గతంలో చేసిన వయొలేషన్స్‌కు, ఇప్పుడు ఉన్న వయొలేషన్స్‌కు తేడా ఉన్న, లేకపోయినా ఆర్.డి.ఎస్. క్రింద ఉన్న రైతుల ప్రయోజనాలను కాపాడాలి. ఇక్కడ ఇంకో విషయం చెప్పాలి. ఇదేదో చెబితే జస్టిఫై చేస్తున్నాను, సపోర్ట్ చేస్తున్నానని అనుకోవచ్చు. కాని ఆవిధంగా కానే కాదు. కర్ణాటక ఏరియాలో 1.2 టి.ఎమ్.సి.లకు బదులుగా దాదాపు నాలుగైదింతలు ఎక్కువ నీరు వారు వాడుకుంటున్నారు. ఆ తరువాతే మనకు నీరు వస్తుంది. ఒకవేళ ఈ ప్లాంట్ కనుక మొత్తం నీరు తీసుకుంటే కర్ణాటక రైతుల ఇంట్రెస్ట్ కూడా పోతుందనే విషయం కర్ణాటక ప్రభుత్వానికి తెలుసునో, తెలియదోగాని ఇటువంటి సాంకేతికపరమైన విషయాలను తప్పనిసరిగా చర్చిస్తాము. కమిటి ఇచ్చిన నివేదికను ఆధారంగాచేసుకుని ఆ రాష్ట్రప్రభుత్వంతో చర్చిస్తాము. ఈ విషయంలో ఎప్పుడూ రాజీలేనేలేదు. First of all, they have violated. They are not in tune with the spirit of the Award. So we are bringing it to their notice. Once the Technical Report comes, once we see officially the agreements they made, then definitely we will work, we will definitely take up the issue with the Government of Karnataka and any other agency that is part of this agreement. This I can say categorically. దీన్ని మసిపూసి మారేడుకాయనుచేసి క్రొత్తగా ఈరోజే ప్రేమ పుట్టుకువచ్చి ఈ రాష్ట్రప్రభుత్వం ఏదో చేస్తున్నది అనే ఆరోపణలుచేసి మేమేదో వారి హక్కులను రక్షించాలనే ప్రచార

కార్యక్రమాలు చేయకండని చెబుతున్నాను. అప్పుడైనా, ఎప్పుడైనా, ఇప్పుడైనా ప్రచారంతో పబ్బంగడుపుకోవాలంటే ప్రజలు అర్థంచేసుకుంటారు. We are very sincere. We are committed. We are concerned. We will definitely take up the issue. ప్రభుత్వపరంగా నేను ఇది చెప్పదలచుకున్నాను.

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్: కొంతమంది సభ్యులు ఈ చర్చలో మాట్లాడలేకపోయారు, they will ask for clarifications. వారు మాట్లాడిన తరువాత I will come back to you.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్): అధ్యక్షా, పాలమూరు జిల్లాకు సంబంధించిన ఆర్.డి.ఎస్. కెనాల్‌పై చర్చ జరుగుతోంది. వాస్తవంగా 87,000 ఎకరాలకు నీరు రావటంలేదు. 1976 నుండి 1987వరకు సుమారు 50,000 ఎకరాలు సాగయ్యాయి. ఆ తరువాతి సంవత్సరాలనుండి ఇప్పటివరకు కేవలం 30,000 ఎకరాలు మాత్రమే సాగులోకి వస్తున్నాయి. ఫండమెంటల్‌గా, though I am not a technical person, ఏ కెనాల్ డిజైన్ చేసినప్పటికీ they will follow a principle, that is coefficient of rugacity N; Value of 'N' 0/02. ఈ ఆర్.డి.ఎస్. కెనాల్ డిజైన్ చేసినప్పుడు 0.015 తీసుకున్నారు. There is a difference of 25-30%. ప్రధానంగా ఈ నంబర్ ఫాలోకావటం మూలంగా మనకు 87,000 ఎకరాలకు రావలసిన వాటర్ 50,000 ఎకరాలకు మాత్రమే పరిమితం అయినది. అంటే మిగతా 25,000 ఎకరాలకు కెనాల్ క్యారీయింగ్ కెపాసిటి డిజైన్ తప్పు కారణంగా వాటర్ రావటంలేదు. లక్ష ఎకరాలకు నీరందించటానికి డిజైన్‌చేయబడ్డ జూరాల ప్రాజెక్ట్ కూడా ఈనాడు 70,000 ఎకరాలకు మాత్రమే నీరందిస్తోంది. ఇప్పటికే టేల్యాండ్ ప్రాంతాలకు నీరు రావటంలేదు. ఈ ప్రిన్సిపుల్‌ను ఎందుకు పాటించటంలేదని మంత్రిగారిని అడుగుతున్నాను. రోగం ఒకచోట ఉంటే మందు వేరేచోట ఇచ్చినట్లుగా ఉన్నది. గత ప్రభుత్వం ఈ కెనాల్ క్యారీయింగ్ కెపాసిటి సిద్ధాంతాన్ని పూర్తిగా మార్చి ఎందుకు ఈ ఆయకట్టును ఇన్‌క్రీజ్‌చేయలేకపోయింది? జూరాల ప్రాజెక్ట్ పరిస్థితి కూడా అదేవిధంగా ఉన్నది.

ప్రస్తుత ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో రూ.46,000 కోట్లతో ప్రాజెక్ట్‌లను చేపడుతున్నారు. ఈ ఆర్.డి.ఎస్.కు వచ్చిన దుస్థితి రాష్ట్రంలో మరే ఇతర ప్రాజెక్ట్‌కు రాకుండా ఉండాలంటే మీరు ఈ ప్రిన్సిపుల్‌ను ఫాలో అవ్వాలి. ఈనాడు ఇ.పి.సి. ద్వారా పిలుస్తున్నారు. ఈ క్రొత్త ప్రాజెక్ట్‌లకు ఈ ప్రిన్సిపుల్‌ను పాటించకపోతే ప్రతి ప్రాజెక్ట్‌కు ఆవిధమైన గతే పడుతుంది. ఇటువంటి పొరపాట్లు జరగకుండా ఈ ప్రిన్సిపుల్‌ను అప్లైచేసి కెనాల్స్ నిర్మించవలసినదిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. 1,018 ఫుల్ రిజర్వాయర్ లెవెల్ ఉన్నప్పుడు కేవలం 850 క్యూసెక్కుల నీరు కూడా వచ్చే పరిస్థితి ఈ కెనాల్‌లో లేనప్పుడు, ఈరోజు హైడల్ ప్రాజెక్ట్ విషయానికి వస్తే ఈ ప్రాజెక్ట్ చేపట్టటంవలన నీరు రాదని మాట్లాడుతున్నారు. 850 క్యూసెక్కుల నీరే లేనప్పుడు ఈ హైడల్ ప్రాజెక్ట్‌కు 4,800 క్యూసెక్కుల నీరు ఎక్కడవనుండి వస్తుంది? అన్‌లెస్ ఫ్లో ఆఫ్ వాటర్ ఉన్నప్పుడు, అంటే సర్‌ప్లస్ ఫ్లో ఉన్నప్పుడు మాత్రమే అక్కడ తీసుకునే అవకాశం ఉన్నది. మనకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఉన్నది. మనకు రివర్సబుల్ పంప్‌సెట్స్ ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్స్‌లో వాటర్‌ను ఉపయోగించుకుని పవర్ జనరేట్‌చేసిన తరువాత that can be re-pumped back into the river water. ఈ పాజిబులిటీస్ ఉన్నాయి. దానిని వారు ఏదైతే మ్యాన్‌డేటరీగా పెట్టారో 1,019లో ఉన్నప్పుడు యుటిలైజ్ చేసుకుంటామని పెట్టారో దానిని ఇంప్లిమెంట్‌చేసే పద్ధతి ఎట్లా అనేది అడగండి. అధ్యక్షా, వాస్తవాలను వక్రీకరించి రాజకీయం చేస్తున్నారు. ఇదెట్లా ఉందంటే అశ్వత్థామ హతః అని గట్టిగా చెప్పి కుంజరహః అని చిన్నగా అన్నట్లుగా ఉన్నది. వాస్తవాలను ప్రక్కనపెట్టి కేవలం రాజకీయలబ్ధి కోసం చేయడం మంచిది కాదు. ఈ రైతులను కాపాడాలి. ఈ ప్రిన్సిపుల్‌ను తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వానికి మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. వెంకటరామిరెడ్డి (ఆలంపూర్): అధ్యక్షా, ఇరిగేషన్ మినిస్టర్‌గారు కమిటి వేసినందుకు సంతోషం. ఈ పవర్ ప్రాజెక్ట్‌వలన ఎంత డ్యామేజ్ జరుగుతుందనే విషయంపైన Committee of experts వేశారు. జనవరిలో మన గవర్నమెంట్

కర్ణాటక గవర్నమెంట్‌కు లెటర్ వ్రాసినప్పుడు వారు ఏవిధమైన యాక్షన్ తీసుకోలేదు. పవర్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్ ఇంకా జరుగుతూనే ఉన్నది. ముందు ఇమ్మీడియెట్‌గా ఈ పవర్ ప్రాజెక్ట్ కన్‌స్ట్రక్షన్‌ను స్టాప్‌చేయించండి.

మ.12.10

ఎక్స్‌పర్ట్ కమిటీని వేశారు కాబట్టి ఆ కమిటీ రిపోర్టు వచ్చేందుకు చాలా టైం పడుతుంది కాబట్టి ఈ లోపల ఆ ప్రాజెక్టు కంస్ట్రక్షన్ వర్క్ దాదాపు ముప్పాతిక భాగం పూర్తయిపోతుంది కాబట్టి ఆ కంస్ట్రక్షన్‌ను వెంటనే ఆపాలని కోరుతున్నాను. ఇంకొక విషయమేమిటంటే KWBT అవార్డు ప్రకారం మినిస్టర్ గారి రిప్లైలో ఇచ్చిన మేరకు Andhra Pradesh and Karnataka have to share and utilise the water under RDS in the ratio of seven to Karnataka and 93 to Andhra Pradesh. ఇప్పుడు ఈ పవర్ ప్రాజెక్టు పెట్టేది కూడా కర్నాటకలో. కర్నాటక వాళ్లే ఈ ప్రాజెక్టు పెడుతున్నారు. పవర్ కూడా కర్నాటక గవర్నమెంటే తీసుకుంటుంది. కర్నాటక గవర్నమెంట్ ఏమంటోందంటే 1090.5 లెవెల్ దాటితే మేము పవర్ ప్రాజెక్టు గేట్స్ ఓపెన్ చేస్తామంటున్నది. అది వారి కంట్రోల్‌లో వుంది అధ్యక్షా. అంతా కర్నాటక అధికారుల చేతిలో వుంది.ఈ విషయంలో వాళ్లకు మినిమల్ ఇంటరెస్ట్ వుంటుంది. ఎందుకంటే దీనిలోఐదు వేల ఎకరాల ఆయకట్టు మాత్రమే కర్నాటక గవర్నమెంటుకు వుండగా 87 వేల ఎకరాల ఆయకట్టు మహబూబ్ నగర్ జిల్లాలోని అలంపూర్ మరియు గద్వాల నియోజకవర్గాలలో వుంది. అందువల్ల వాళ్లకు ఈ విషయంలో మినిమల్ ఇంటరెస్ట్ వుంటుంది. ఇటువంటి పరిస్థితులలో how this Government is going to ensure 850 cusecs of water to RDS?దీనికి రెండు సొల్యూషన్స్ వున్నాయి. ఒకటి Government of Andhra Pradesh has to take over this project. లేదా ఆ పవర్ ప్రాజెక్టుకు నీళ్లు ఇచ్చిన తరువాత వాళ్లు ఆర్ డి ఎస్ క్రింద 850 క్యూసెక్కుల నీరు లిఫ్ట్ చేయాలి. అందుకు గాను ఒక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రోగ్రాం పెట్టమని చెప్పాలి.

•డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, ఆర్ డి ఎస్ ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లాలోని అతి పురాతనమైన ప్రాజెక్టు ఈ ప్రాజెక్టు ఆవిర్భావం నుండి చాలా కష్టాల్లో వుంది. ఇంతకుముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పినట్లు కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య వున్న ప్రాజెక్టు ఇది. ఈ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్ జిల్లాలోని అలంపూర్, గద్వాల నియోజకవర్గాల్లో 87,500 ఎకరాలకు సాగు నీరందాలి. అదేమాదిరిగా కర్నాటక ఏరియాలో 5,879 ఎకరాలకు సాగునీరందాలి. కాని కర్నాటకలో ఈ 5879 ఎకరాలకు గాను దాదాపు నాలుగింతలు అదనంగా సాగవుతోంది. మహబూబ్ నగర్ లాంటి వెనుకబడిన జిల్లాలో ఎప్పుడో 50 వేల ఎకరాలు సాగయ్యింది. కాని ఈ మధ్య కాలంలో 30 వేల ఎకరాలకు మించలేదు. అందువల్ల కొంతమంది రైతులు తమ జీవితకాలంలో ఆర్ డి ఎస్ నీరు రాదని కాలువలు కూడా దున్నుకొని వర్షాధార పంటలు వేసుకోవడం జరిగింది. దీనికి ప్రధానమైన కారణమేమంటే కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య వున్న ఈ ప్రాజెక్టు నియంత్రణ పూర్తిగా కర్నాటక చేతిలో వుండడం వల్ల మనకు దీనిపై ఏమాత్రం నియంత్రణ లేకుండా పోయింది. గత ప్రభుత్వంలో కూడా చాలాసార్లు ఈ ప్రాజెక్టు వల్ల కర్నాటకకు కేవలం ఏడు శాతం మాత్రమే లాభం వుండగా మన రాష్ట్రానికి 93 శాతం లాభం వుందని, అదేవిధంగా కర్నాటకకు కేవలం 1.2 టి ఎం సిలు వాడుకుంటుండగా మనం 15.9 టి ఎం సిలు వాడుకుంటున్నందువల్ల ఈ ప్రాజెక్టుపై పూర్తి నియంత్రణ మన చేతుల్లోనే వుండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. లేకపోతే కనీసం జాయింట్ యాజమాన్యం అయినా వుండేలా చర్యలు తీసుకోవలసిన అవసరముందని కోరడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో వాళ్ల ఎస్ ఇ చెపితేనే మనకు నీళ్లొస్తాయి లేకపోతే లేదు. కాబట్టి జాయింట్ యాజమాన్యం వుండిన పక్షంలో ఈ పవర్ ప్రాజెక్టు ఆర్ డి ఎస్ దగ్గర వచ్చే సందర్భంలోతప్పకుండా మన ఇంజనీర్లు అభ్యంతరం చెప్పి వుండేవాళ్లు. అందువల్ల కనీసం ఇప్పటికైన జాయింట్ యాజమాన్యం వుండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ రోజున ఈ పవర్ ప్రాజెక్టు ఏదైతే నిర్మాణం మొదలయ్యిందో దానిపై కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారనే మాట చెప్పడం జరుగుతున్నది. ఈ రోజు ఆర్ డి ఎస్ ప్రాజెక్టు క్రింద కాలువలలో పూర్తి స్థాయిలో నీరుంటే ఈ రోజు ఈ పవర్ ప్రాజెక్టుకు 4765 క్యూసెక్కుల నీరు కావాలి. ఈ రోజు ఆర్ డి ఎస్ కాలువ ప్రక్కన

• An asterisk before the name indicates confirmation by the Member.

ఈపవర్ ప్రాజెక్టు వచ్చి నీరు తీసుకునే అవకాశం వుండడం వల్ల పవర్ ప్రాజెక్టు స్లోప్ లెవెల్స్ చాలా స్టీప్‌గా వున్నాయి కాబట్టి రిజర్వాయర్ వుండే మేజర్‌కాలువకు ఈ రోజు సిల్ట్ రావడం వల్ల నీరు రావడం లేదు. ఈ స్లోప్ వల్ల ఈ నీరు పవర్ ప్రాజెక్టుకు పోయే అవకాశముంది కాబట్టి ఈ 850 క్యూసెక్కులలో 4450 క్యూసెక్కులు రేపు ఈ పవర్ ప్రాజెక్టు మొదలయిన తరువాత దానికి పోతుంది కాబట్టి రైతులకు నీరు రాకుండా పోయే అవకాశముంది. ఈ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కొంత పని కూడా జరిగింది కాబట్టి ఈ సభ ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపాలనే నిర్ణయం తీసుకున్నప్పటికీ ఈ ప్రాజెక్టు కర్నాటక ప్రభుత్వ ఆధీనంలో వుంది కాబట్టి మనం దీనిని ఆపగలుగుతామా అన్న విషయాన్ని మంత్రి వర్యులు చెప్పాల్సిన అవసరముందని కోరుతున్నాను. అదేవిధంగా ప్రతిపక్షాలు ఈ రోజు ఆలస్యంగా మేలుకొని ఇది సుబ్బారెడ్డి గారిది కాబట్టే అడ్డుపడుతున్నారు కాని ఇంకొకరిది అయివుంటే అడ్డు పడేవారా అని అడుగుతున్నాను. అదేవిధంగా దీనికి సంబంధించి నేను ఒకటి రెండు ఆల్టర్నేటివ్స్ కూడా వున్నాయని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులు జనార్థన్‌రెడ్డిగారు ఈ విషయమై డిస్‌కషన్ ఇనీషియేట్ చేసినపుడు చాలా బాగా మాట్లాడుతారని అనుకున్నాం . దీనిపై చర్చ జరిగిన సందర్భంలో జిల్లాలోని పేపర్లలో వచ్చిన విషయాలను కూడా ఆయన సరిగా చెప్పలేదు. ఈ విషయమై జిల్లాలో రాస్తారోకోలు, ధర్నాలు కూడా జరుగుతున్నాయి. కాని సభలో మాత్రం ఏమి చేస్తే బాగుంటుందని చెప్పే అవకాశం లేకుండా పోయింది. ఈరోజు 4765 క్యూసెక్కుల నీరు మొత్తం ఆనకట్టపైన ఫ్లో అయినపుడు కేవలం రెండు, మూడు మాసాల వానాకాలం సమయంలో మాత్రమే ఫ్లడ్ వాటర్ వచ్చినపుడు ఆ నీటిని వాడుకుంటామని చెప్పడం జరిగింది. కాని నేను కోరేదేమంటే ఈ ఫ్లడ్ వాటర్ వున్నపుడు టర్బయిన్ల ద్వారా ఆ నీరు వేగంగా పవర్ ప్రాజెక్టు వాళ్లు ఉపయోగించుకుంటారు కాబట్టి ఆర్‌డిఎస్‌లో రైతులకు నీళ్లు రావనే భయం వుంది. కాబట్టి నేను కోరేదేమంటే, ఆర్‌డిఎస్ నీళ్లు కింది నుండి టన్నెల్ ద్వారా తీసుకపోయి మళ్లీ రివర్ కోర్సులో ఏదైతే కలుపుతున్నారో ఆ నీరును రివర్ కోర్సులో గాకుండా ఆర్‌డి ఎస్ కెనాల్ ఎలైన్‌మెంటు చేసుకుని ఎక్కడైతే లెవెల్స్ కలుస్తాయో ఈ టర్బయిన్స్ ద్వారా వాడినటువంటి, ఎలక్ట్రిసిటి ప్రొడ్యూస్ చే సిన తర్వాత విడుదలయ్యే నీటిని ఆర్‌డిఎస్ కెనాలుకు కలిపే అవకాశం వుందా? అని అడుగుతున్నాను. ఆవిధంగా కాకపోయినా ఒకవేళ నీరు టర్బయిన్ నుండి బయటకు వచ్చిన తర్వాత మోటార్సు పెట్టి ఈ నీరును ఆర్‌డిఎస్ కెనాల్ నుంచి 850 క్యూసె క్కులు ఏవైతే రావాలో ఆ నీరును ఈ కెనాల్‌లో వేసి మిగతా నీరును రివర్ కోర్సులో కలుపుతే బాగుంటుందని మనవి చేస్తున్నా ను. ఈ పవర్ ప్రాజెక్టుకు సంబంధించి కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టి దాదాపు రూ. 6 కోట్ల వరకు ఖర్చు పెట్టారని చెప్పడం జరుగుతోంది. ఆ కాంట్రాక్టర్‌ను మధ్యంతరంగా వెళ్లిపొమ్మంటే ఆయన కోర్టుకెళ్లే అవకాశం వుంది కాబట్టి ప్రభుత్వమే ఈ ప్రాజె క్టును హ్యాండోవర్ చేసుకుని ఆ కాంట్రాక్టర్ పెట్టిన పెట్టుబడిని అతనికి చెల్లించే ప్రయత్నం చేసి ఈ ప్రాజెక్టును తన ఆధీనంలోకి తీసుకుంటే కెనాల్‌లో ఫ్లడ్ వాటర్ వున్న సమయంలోనే దీనిన పవర్ జనరేషన్‌కుపయోగించే అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా ఉత్పత్తి అయిన 4.5 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని మన రాష్ట్రానికే వినియోగించే విషయం గురించి ఆలోచిస్తే బాగుంటుందని, ఆవిధంగా మా జిల్లా రైతులు నష్టపోని విధంగా చర్యలు తీసుకునే అవకాశాన్ని పరిశీలించాలని, ఆర్‌డిఎస్ రైతులకు ఆవిధంగా న్యాయం జరగాలని కోరుతున్నాను.

మ.**12.20**

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాకు నీటిపారుదల విషయంలో చాలా అన్యాయం జరిగింది, ఇప్పుడు కూడా జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఆర్‌డిఎస్ గాని, జూరాల, భీమా ఇతర ప్రాజెక్టులన్నింటినీ క లుపుకుని చూస్తే జిల్లాకు మొత్తం దాదాపు 57.5 టిఎంసిల ఎలాట్‌మెంటు ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆరు లక్షల ఎకరా లకు సాగునీరు అందించవలసిన అవసరం వుంది. కాని దురదృష్టవశాత్తు ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక లక్ష ఎకరాలకు కూడా సాగు నీరు అందడం లేదని చెప్పడానికి చాలా విచారంగా వుంది. ఈ జిల్లా చాలా వెనుకబడి వుందని, అధికారంలోకి రాగానే ఈ జిల్లాను అభివృద్ధి చేస్తామని గతంలో తొమ్మిదేళ్ల అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం, ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ జిల్లా చాలా వెనుకబడి వుందని, జిల్లా బాగుపడాలంటే దత్తత తీసుకుని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చేయాలనే అభిప్రాయాన్ని వెలిబుచ్చి చంద్రబాబునాయుడు గారు ఆ జిల్లాను దత్తత తీసుకున్నారు. అప్పుడు ఆ జిల్లా

ప్రజలు చాలా ఆశలు పెట్టుకుని, జిల్లాను స్వయంగా ముఖ్యమంత్రిగారే దత్తత తీసుకున్నారు కాబట్టి ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని డెవలప్ చేస్తుందని ఆశించారు. కాని తొమ్మిది సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా ఎటువంటి అభివృద్ధికి జిల్లా నోచుకోలేదు, సాగునీటి రంగంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని చెప్పడానికి చాలా విచారంగా వుందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, జూరాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టామని వాళ్లు చెబుతున్నారు. దానికి కేటాయించిన నీరు 17.84 టిఎంసిలు అంటే దాదాపు దానికి 18 టిఎంసిల నీరు కేటాయించారు. 18 టిఎంసిలు కేటాయిస్తే, జలాశయాన్ని మాత్రం 10 టి.ఎంసి లకు సరిపడ నిర్మాణం చేశారు. ఎంత అన్యాయం, నష్టం జరిగిందో చూడండి, దాన్ని పూరించడానికి ఈనాడు అవకాశం వుందా? అని అడుగుతున్నాను. ఆ ప్రాజెక్టును పూర్తిగా నిర్మాణం చేస్తే, జలాశయాన్ని 18 టిఎంసి లకు సరిపడ నిర్మాణం చేస్తే దాని క్రింద 1.80 లక్షల ఎకరాలు సాగయ్యే అవకాశం వుంటుంది. దానికి బదులు కేవలం 1.2 లక్షల ఎకరాలకు మాత్రమే నీరందేలా చేశారు, అది కూడా ఈరోజు 30, 40 వేల ఎకరాలకు మాత్రమే అందించగలుతున్నారు. లక్ష ఎకరాలకు మాత్రమే నీరందించేలా చేశారని చెప్పడానికి చాలా విచారంగా వుందనే విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 18 టిఎంసి ల నీరు నిల్వ చేసే జలాశయాన్ని నిర్మాణం చేయడానికి బదులు పది టి.ఎంసి ల నీరు నిల్వ చేసే జలాశయాన్ని నిర్మాణం చేశారు. కాని ఆరు టిఎంసిలు మాత్రమే ఆపగలిగారు. పది టి.ఎంసిల నీరు నిల్వ చేస్తే తమ రాష్ట్రంలో గ్రామాలు మునిగిపోతాయని కర్ణాటక వాళ్లు అభ్యంతరం చెబితే ఆరు టిఎంసిలు మాత్రమే నిల్వ చేశారు. కర్ణాటక కు చెల్లించవలసిన రూ. 30 కోట్లు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదు, ఇప్పుడు వాళ్లు రూ. 30 కోట్ల కు బదులు రూ. 100కో ట్లు అడుగుతున్నారు. ఈ ప్రభుత్వమైనా రూ. 100 కోట్లు చెల్లించి ఈ జలాశయంలో పది టి.ఎంసి లు నిల్వ చేసి అనుకున్న విధంగా లక్ష ఎకరాలకు నీరందించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. బీమా ప్రాజెక్టు కూడా చాలా కాలం నుంచి పెండింగులో వుంది. గత ప్రభుత్వం చేపట్టలేదు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇస్తూ కార్యక్రమాలు చేపడు తున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇది తప్పా, అబద్ధం చెబుతున్నానా? అల్లరి ఎందుకు? మీరు చెబుతున్నపుడు మేము వినలేదా? దయచేసి వినండి, తెలియకపోతే అర్థం చేసుకోండి. అల్లరెందుకు? ఇప్పుడైనా సరే, సాగునీటి రంగంలో మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రాధాన్యతను ఇచ్చి, ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఈ ఆర్‌డిఎస్ ప్రక్కన ఏదైతే హైడల్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తున్నారో, దాని వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు తీరని నష్టం జరుగుతుంది. ఆ ప్రాజెక్టు నిర్మాణం ఆపాలి, దాన్ని ఏ విధంగా కంట్రోల్ చేయాలనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించి తగిన సొల్యూషన్‌ను కనిపెట్టి సభకు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) ః స్పీకర్ సార్, ఈరోజు ముఖ్యంగా ఈ హైడల్ పవర్ ప్రాజెక్టు మీద చర్చ జరుగుతోంది, నేనే వేరే విషయాలు చెప్పదలుచుకోలేదు. స్ట్రెయిట్‌గా గవర్నమెంటును అడుగుతున్నాను, becuase I don't want take much time. ఇతర సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. నేను హైడల్ పవర్ ప్రాజెక్టుకు మాత్రమే కన్‌ఫైన్ అయి స్ట్రెయిట్‌గా కొన్ని విషయాలు అడుగుతాను. ఆరోజు ప్రాజెక్టు స్టార్ట్ అయిన తర్వాత ఇమ్మీడియేట్‌గా మన స్టేట్ కన్‌సర్న్డ్ ఆఫీసర్స్ ఎస్.ఇ లు, ఇ.ఇ. లు అక్కడ ఇన్‌స్పెక్ట్ చేసి ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. కర్ణాటక ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తర్వాత సుబ్బారెడ్డి అనే వ్యక్తి అక్కడ పవర్ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తున్నారు, ఈ ప్రాజెక్టు వచ్చినట్లయితే ఆర్‌డిఎస్‌కు కంప్లీట్‌గా వాటర్ రాకుండా పోతుంది, మన స్టేట్ ఇంట్రస్ట్ దెబ్బతింటుందని, ఆర్‌డిఎస్ ఆయకట్టుదారులకు తీరని నష్టం జరుగుతుందనే విషయాన్ని చాలా స్పష్టంగా ప్రభుత్వానికి తెలియజేశారు. సార్, నా దగ్గర లెటర్స్ వున్నాయి, నేను వాటిని టోటల్‌గా చదివి వినిపిస్తాను. పాయింట్ బై పాయింట్ చదివి వినిపిస్తాను. ఈరోజు వాళ్లు వ1083 లెవెల్ దగ్గర కట్టారు, 1089 దగ్గర వుంటే తప్ప వాటర్ పుష్ కాదు, 1089 లెవెల్ దగ్గర వుంటేనే కాల్వలో 850 క్యూసెక్స్ వాటర్ వస్తుంది. ఆవిధంగా 140 కిలోమీటర్ల వరకు నీరు

పోతుంది. వాళ్లు 1083 లెవెల్‌లో కట్టుకున్నారు, దాని వల్ల ఆర్‌డిఎస్‌కు చుక్క నీరు కూడా రాదని 6.1.2005 నాడు అధికారులు ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. ఆ తర్వాత మినిష్టర్‌గారు రెండు లైన్స్‌తో ఒక లెటర్ వ్రాశారు, మీరు ఈవిధంగా చేస్తున్నారు అన్యాయంగా, దీని మీద మాకు కొంత సమాచారం కావాలి, ఈ విషయంలో మాకు అప్రెహెన్షన్, అనుమానం వుందని వ్రాశారు. అధికారులు అక్కడికిపోయి ఏ లెవెల్‌లో ప్రాజెక్టు కడుతున్నారు, ఎక్కడ కడుతున్నారని మొత్తం అఫీషియల్ రికార్డ్సు చెక్ చేసిన తర్వాతే ప్రభుత్వానికి తెలియజేశామని చెబుతున్నారు. Why I am telling this is, again the Government have stated that they are sending the same to a Technical Expert Committee. మళ్లీ ఎక్స్‌పర్ట్స్ కమిటీని పంపిస్తామని చెబుతూ కాలయాపన చేయడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆల్‌రెడీ అక్కడున్న ఇంజినీర్స్ టెక్నికాలిటీస్ అన్నీ డిస్కస్ చేసిన తర్వాతే మీకు ఉత్తరం వ్రాసిన విషయం వాస్తవం కాదా? ఆ తర్వాతే మీరు ఒక అబ్జక్షన్ రెయిజ్ చేశారు. ఆ విషయంపై ఇప్పటివరకు ఫర్‌దర్‌గా ఎటువంటి యాక్షన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకోలేదని నిన్న కర్ణాటక రాష్ట్ర మంత్రిగారు ఒక స్టేటుమెంటు ఇచ్చారు, నేను చెప్పడం కాదు. మినీ హైడల్ ప్రాజెక్టును అడ్డుకునే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కర్ణాటక జలవనరుల శాఖా మంత్రి మల్లిఖార్జున ఖార్గే స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఈ ప్రాజెక్టును నిలుపుదల చేయాలని లెటర్ వ్రాసిన మాట వాస్తవమే, మళ్లీ ఆ అంశాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తావించకపోవడం వల్ల దీని మీద ఫర్‌దర్‌గా మేము యాక్షన్ తీసుకోలేకున్నారు, this is the thing what he quoted yesterday. మనం దీని మీద మళ్లీ పర్‌ష్యూ చేయలేదు, యాక్షన్ తీసుకోలేదనే విషయం చాలా స్పష్టంగా కనబడుతోంది. ఈరోజు ఖచ్చితంగా దీంట్లో రెండవ అనుమానం లేదు. మహబూబ్‌నగర్ జిల్లా ఒక కరువు జిల్లా . ఈ ఆర్‌డిఎస్‌కు సంబంధించిన ప్రాజెక్టు 1938లో నిజాం పరిపాలనలో కట్టిన తర్వాత , స్టేట్స్ రీఆర్గనైజేషన్‌లో బౌండరీస్ అక్కడకి పోయాయి తప్ప , లేకపోతే ఎంటైర్ ప్రాజెక్టు మన రాష్ట్రానికి, మహబూబ్‌నగర్‌కు చెంది వుండేది. మొత్తం 93 శాతం వాటర్ మనకు దక్కింది. ప్రాజెక్టు వాళ్ల ఏరియాలో వుంది కాబట్టి మేనేజ్‌మెంటు వాళ్ల దగ్గర పెట్టుకున్నారు తప్ప మరొకటి కాదు. కరువు జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో జిల్లాలో ఆర్‌డిఎస్ ద్వారా 87 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి వుండగా, ఇప్పటికీ సరిగా నీళ్లు రావడం లేదు. వచ్చే 30,40 వేల ఎకరాలలో టోటల్‌గా ఒక్క ఎకరానికి కూడా ఇప్పుడు నీరు రాని పరిస్థితుల్లో, ఈ పవర్ ప్రాజెక్టును ఆపాలని గట్టిగా ఆ జిల్లాకు చెందిన కాంగ్రెస్ శాసనసభ్యులు వాదిస్తారనుకుంటే, చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, ఈ పవర్ ప్రాజెక్టు వచ్చినా ఫరవాలేదు, పవర్ ప్రొడ్యూస్ చేసిన తర్వాత మళ్లీ ఆ వాటర్‌ను ఆర్‌డిఎస్ లోకి లిఫ్ట్ చేసి ఇచ్చే విధంగా చేయాలని చెబుతున్నారు. ఈ వెనుకబడిన ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు చేసిన మోసాల మూలంగా, స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం చేసిన దగాల మూలంగా తెలంగాణా ప్రాంత ప్రజలు పూర్తిగా అన్యాయానికి గురయ్యారు, ప్రతి సందర్భంలో కూడా మోసపోయారు. మళ్లీ ఈనాడు ఈ అమాయక ప్రజలను అదే విధంగా మోసం చేస్తున్నారు. అందుకే స్ట్రెయిట్‌గా ఒక క్వశ్చన్ అడుగుతున్నాను.
మ.12.30

బికాజ్ వారి తోడల్లుడు. నిన్న పవర్ ప్రాజెక్టు మీద డిబేటు జరుగుతున్న సమయంలో వారి తోడల్లుడు అసెంబ్లీలోనే ఉన్నాడని ఈ రోజు పేపర్‌లో కూడా వచ్చింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక్క మాట చెబితే పని ఆగిపోతుంది. వారి ప్రోద్బలంతో అక్కడ ప్రాజెక్టు అవుతుంది. ముఖ్యమంత్రిగారూ, మహబూబ్ నగర్ జిల్లాకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది, ఆయన్ను ఆపాలి. ఈ ప్రాజెక్టు మహబూబ్ నగర్ ప్రాంతానికి గుదిబండలాగా తయారవుతుంది. మీరు మీ తోడల్లుడి యొక్క ఇంట్రస్టు కాపాడడానికి ఇంత దుర్మార్గమైన పని చేయకూడదు. దీనిని ఇమ్మీడియట్‌గా స్టాప్ చేయించాలి. ఆ విధంగా యాక్షన్ తీసుకోవాలి. Sir, I want direct answer from the Chief Minister.

/అంతరాయం/

Sir, our demand is that there is no other way out except stopping this project. ఈ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితులలో ఆపాలి. దానికి ఏమి చర్య తీసుకున్నారు? ఒకవైపు డబుల్ గేమ్ ఆడుతున్నారు. ప్రభుత్వం సరిగా మాట్లాడదు. వాటీజ్ ది యాక్షన్? మీరు ఏ విధంగా యాక్షన్ తీసుకుంటారు? Yes, there are options. ఆప్షన్సు లేవని అంటున్నారు. సజెషన్ ఇస్తామంటున్నారు. ఇది టోటల్‌గా ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్. అక్కడ పవర్ ప్రాజెక్ట్ పెడుతున్నాము. I would like to submit that the entire 93% of the interest is concerned to the Andhra Pradesh Government. మీరు ట్రిబ్యునల్ లోపల ఎలా ఆపాలి. ఇమ్మీడియట్‌గా కోర్టుకు వెళతారా? అక్కడ మీ ప్రభుత్వం ఉంది. మీరు అబ్జక్షన్ అప్రాప్రియేట్‌గా చేశారా? ముఖ్యమంత్రిగారు ఒక్క మాట చెబితే బాగుంటుంది. నిన్ననే ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ సోనియా గాంధీగారు సీతమ్మ అంత మంచిదని పొగిడారు. ఒక్క మాట చెప్పమనండి. స్వయానా వారు చెప్పాలి. ఆయన ఒక్క మాట చెబితే ఎందుకు స్టాప్ చేయరు? ఈ పవర్ ప్రాజెక్ట్ ఎందుకు స్టాప్ చేయరు? ఇదెంత అన్యాయం?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారు, వారి తోడల్లుడికి చెబితే వెంటనే పవర్ ప్రాజెక్ట్ ఆగిపోతుందని అభాండం వేశారు. ఆయనకు ఫేవర్ చేస్తున్నారని అన్నారు. ఈ రోజు మన కొడుకులే మన మాట వినరు. అటువంటిది ముఖ్యమంత్రిగారు , వారి తోడల్లుడిని, ఆ ప్రాజెక్టును క్లోజ్ చేయమని చెప్పడం సమంజసమా? ఆయన తోడల్లుడి మీద ముఖ్యమంత్రిగారికి ఏ విధమైన హక్కు ఉంటుంది? ముఖ్యమంత్రిగారు తన పని తాను చేసుకుంటాడు కాని తోడల్లుడితో ఏమి పని ఉంటుంది? He is making an allegation.

మిస్టర్ స్పీకర్: (డా. ఎన్.జనార్ధన్ రెడ్డిని ఉద్దేశించి )నిన్న మీరు మాట్లాడారు. The Minister has replied to it. If you have any thing more than that, you can raise it now.

డా. ఎన్.జనార్ధన్ రెడ్డి : నేను స్ట్రెయిట్‌గా కొన్ని ప్రశ్నలు అడుగుతాను. దానికి సమాధానం చెప్పమనండి. మంత్రిగారు మాట్లాడుతూ మీరు ఎప్పుడు వెళ్లారు అని అడిగారు. నేను ఇంతసేపు కామ్‌గా కూర్చున్నాను. మా శాసనసభ్యులు వెళ్లారు. వారు వెళితే, అసెంబ్లీలో చర్చ జరుగుతుంది, పని ఆపిస్తారా? వాస్తవంగా వర్క్ జరుగుతున్న సందర్భంలో రైతులు, రైతు సంఘాలు అక్కడికి వెళ్లడం జరిగింది. నేను, మా ఎమ్‌పి జగన్నాథ్‌గారు, చంద్ర శేఖర్ రెడ్డి, దయాకర్ రావు, భీముడు అందరం కలిసి వెళ్లాము. అక్కడ ఉన్న లేబర్ మా జిల్లా వాళ్లు . వారిని అడిగితే చెప్పారు. ప్రక్కనే ఉన్న కాలువ ఎక్కడకు పోతుందంటే మాకు తెలియదు అన్నారు. ఈ కాలువ త్రవ్వితే అక్కడ నీళ్లు పోతాయా అంటే ఆ లేబర్ పోవని చెప్పారు. మా రైతులకు నష్టం జరుగుతుందని చెప్పి, పని మానేపిస్తే మా అందరి మీద కేసులు పెట్టారు. మేము ఏమి తప్పు చేయలేదు. అన్యాయంగా అక్రమంగా ప్రాజెక్టు కడుతున్నారు. ఆపమంటే మా మీద కేసులు పెట్టారు. ఎస్ఇలను వెళ్లి మాట్లాడమన్నారు. ఇంత పెద్ద ప్రాజెక్టు, ఎస్ఇలు వెళితే డిస్ప్యూట్ సెటిల్ అవుతుందా? మంత్రిగారు ఎంత అమాయకంగా మాట్లాడుతున్నారు? ఇది హై లెవెల్‌లో తీసుకోమని ఇఇగారు ఒక లెటర్ వ్రాశారు. అందులో " There is a need to take necessary action at higher level to stop the present progress of the work in the interest of the ayacutdars of Mahabubnagar District. " క్లియర్‌గా వాళ్ల ఇఇ వ్రాశాడు. ఎంత అమాయకంగా మా మంత్రిగారు చెబుతున్నారు. మాకు లెవెల్స్ తెలియవు, ఏమి తెలియవు అంటున్నారు. మాకు ఏమి తెలియదంటున్నారు. ఇంజనీర్సు వ్రాసిన దానిలో లెవెల్స్ ఉన్నాయి. ఇంత చర్చ జరిగి, ఆందోళన జరుగుతుంటే ఆ సమాచారాన్ని తెప్పించుకొని చూడండి. మా జిల్లా రైతుల ఘోష వినపడుతుంది. మా జిల్లా రైతులను రక్షించమని మంత్రిగారిని సవినయంగా వేడుకుంటున్నాను. ఇంత నిర్లక్ష్యం తగదు. దయచేసి మా జిల్లా రైతుల విషయంలో శ్రద్ధ తీసుకొని విషయాలు తెప్పించుకోమని చెబుతున్నాము. కర్నాటక వాళ్లు అక్కడ వై.వి. సుబ్బారెడ్డి చేసుకున్న అగ్రిమెంట్. ఇది పరిశీలన చేయవలసిన అవసరం లేదు. ఇంగ్లీషులో ఉంది.

/అగ్రిమెంట్‌ను సభకు చూపించారు./

ఇంజనీరు ఒపీనియన్ ఇచ్చారు. అది కూడ మంత్రిగారు చెబుతున్నారు. కాని ఆ అగ్రిమెంటులో ఇంజనీర్సు ఒపీనియన్‌కు స్థానం లేదు. 1090 స్కీం వచ్చిన తరువాత ఓవర్ ఫ్లో అయినప్పుడు, ఫ్లడ్ ఉన్నప్పుడు తీసుకోవాలని ఎక్కడా లేదు. ఇది కర్నాటక వారు. రు.10లు ఇస్తే విడిచి పెడతారు. మా రైతుల పంటలు ఎండిపోతాయి. దయచేసి నిన్న కూడా సబ్జక్ట్ డీవియేట్ కాలేదు. ఈ రోజు వాళ్లు ఎన్ని తిట్టినా భరించడానికి సిద్ధంగా ఉన్నాను. మమ్ములను మీరు రక్షించాలి. మా రైతుల కోసం మాట్లాడుతున్నాము. దీనిలో ఒక క్లాజు చదివి వినిపిస్తాను. ఈ అగ్రిమెంటులో క్లాజ్-8లో " The release of water shall be totally controlled by the Irrigation Department and Karnataka Power Corporation Limited when there is power generation. In the event of power generation, the inflow into the turbine in the Power House shall be controlled by the Irrigation Department. " వారికి పంపిస్తాను. మమ్మల్ని పిలవమనండి. మొత్తం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. మంత్రిగారు వస్తానంటే వెళ్లి చూడడానికి సిద్ధంగా ఉన్నాను. మా రైతులు అలంపూర్ చౌరస్తాలో ఆందోళన చేస్తున్నారు. దీని గురించి ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారికి కూడా సవినయంగా మనవి చేస్తున్నాను. వెంటనే చర్యలు చేపట్టి వారిని రక్షించాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారి మీద ఆరోపణలు అంటున్నారు. నేను ఆరోపణలు చేయలేదు. వై.వి. సుబ్బారెడ్డి ఎవరు? ముఖ్యమంత్రిగారు గతంలో కొన్ని ప్రాజెక్టులు చేపట్టారు. ఇదే హౌస్‌లో రెండు కాదు నాలుగు అన్నారు. వై.వి. సుబ్బారెడ్డిగారిది కాకపోతే ముఖ్యమంత్రిగారిది అయితే స్ట్రెయిట్‌గా చెప్పమనండి. వారిని నోరు తెరవమనండి. నేను ఒక్క మాట అనలేదు. ఈ హౌస్‌లో నాలుగు సార్లు ఎమ్.ఎల్.ఎ. అయ్యాను. నిన్న నన్ను, నా కుటుంబ సభ్యులను అన్నా భరించాను. అన్నీ అసత్యం మాట్లాడినా భరించాను. నేను ఏమి పాపం చేయలేదు. ఎంత సత్యదూరమైనవి చెప్పినా కూడా ఏమి అనలేదు. మా ఆవేదనను వినమని మనవి చేసుకుంటున్నాను. ఏపి గవర్నమెంట్ టేకోవర్ చేస్తారని కొంతమంది మిత్రులు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారిని స్పందించమనండి. దానిని చూసుకుంటే , మాకు అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి. వెంటనే స్పందించమనండి.

మ.12.40

అధ్యక్షా, చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ ఈనాడు ఆరు కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు సుబ్బారెడ్డి, ఇవ్వాలన్నట్లుగా మాట్లాడారు. ఇచ్చుకోమని చెప్పండి, మాకు ఏమీ అభ్యంతరము లేదు. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వకపోతే జోలె పట్టడానికి కూడా సిద్ధముగా వున్నాము. చిన్నారెడ్డి గారిని కూడా రమ్మనమని చెప్పండి. అట్లా ఇచ్చేందుకు మేము సిద్ధముగా వున్నామని మనవి చేస్తున్నాను. ఈనాడు ఫ్లడ్ వున్నప్పుడు తప్పుడు సమాచారం ప్రజలకు ఇస్తున్నారు. ఫ్లడ్ వున్నప్పుడు జనరేషన్ అని అన్నారు. ఫ్లడ్ ఎప్పుడు వస్తుంది? 1090.5 వున్నప్పుడే ఫ్లడ్ వస్తుంది. ఇది 1083కి వెళితే ఫ్లడ్ వాటర్ వాడేయడానికా, మా నీళ్లను ఇంకా తీసుకొని పోవడానికా? దయచేసి అర్థం చేసుకోమని చిన్నారెడ్డి గారికి మనవి చేస్తున్నాను. లాస్ట్‌లో ఒక డిమాండ్ వుంది. ఒక్క నిమిషం అధ్యక్షా. ఈరోజు పెద్దలు నర్సిరెడ్డి గారు మాట్లాడారు. దత్తత తీసుకునేందుకే జూరాల కంప్లీట్ చేశామని. లింక్ కెనాల్ ఇచ్చారు సార్. సంగంబండ చేశాము, కల్వకుర్తి చేశాము. అదే విధంగా ......

MR. SPEAKER : What is your demand? మీ డిమాండ్ ఏమిటో పెట్టండి.

డా.యన్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఈ రోజున మా డిమాండ్ ఒక్కటే సార్.

( కాంగ్రెస్ శాసనసభ్యుడు దివాకర్ రావు నుండి అంతరాయం )

డా.యన్. జనార్థన రెడ్డి : చూడయ్యా, దండం పెడతానయ్యా, ఏమిటి సార్ ఇది. ఈ రన్నింగ్ కామెంటరీ ఆపలేరా?

MR. SPEAKER : Janardhana Reddy garu, you please address the chair. What is your demand? మీ డిమాండ్ ఏమిటో అడగండి. మీ డిమాండ్ చెప్పండి.

డా. యస్. జనార్థన రెడ్డి : మా ఆవేదనను అర్థం చేసుకోండి. ఈ రోజు వెంటనే ఈ పనిని ఆపాలి. సుబ్బారెడ్డి గారు ఇక్కడే వున్నారు, ముఖ్యమంత్రి గారిని పిలిపించమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : జనార్థన రెడ్డి గారూ, మీరు నిన్న మాట్లాడారు, మరలా ఈ రోజు ఏమిటి? పూర్తి చేయండి.

డా. యస్. జనార్థన రెడ్డి : అధ్యక్షా, ఇది ఇంటర్ స్టేట్ ప్రాజెక్టు. ఇంటర్ స్టేట్ ప్రాజెక్టులో మనకు హక్కులు లేవా? ఆ వాటర్ పైన మనకు హక్కులు లేవా? అందుకోసం ఈ రోజు కోర్టుకు వెళతారా? ఏదైనా చేయమనండి. ఉద్యమిస్తారా? ఆందోళన చేద్దామా? మంత్రిగారు ఇచ్చిన నోట్‌లోనే వుంది సమైక్యంగా పోరాడాలని. వెంటనే ఆపాలని చెప్పి డిమాండ్ చేస్తున్నాను.

*శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): అధ్యక్షా, ఆర్‌డియస్., సమస్యను, దాని తీవ్రత కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలోని గద్వాల్, అలంపూర్ రైతాంగానికి జరుగుతున్న ఘోరమైన నష్టాన్ని చర్చించవలసిన సందర్భములో హైడల్ ప్రాజెక్టు కట్టిన వారు ముఖ్యమంత్రికి చుట్టం, ఆయనకు చుట్టం, ఈయనకు చుట్టం అని చెప్పడం వలన సమస్యను తప్పుదారి పట్టియ్యడమవుతుంది. సమస్య యొక్క ప్రాధాన్యతను తగ్గించడమవుతుంది. ఆరు నెలల క్రింద ఇక్కడ హైదరాబాద్‌లో ఒక వ్యక్తిని ఒక సినిమా యాక్టర్ చంపారు, వారు చంద్రబాబు నాయుడు బావమరిది అని ఎవరైనా అన్నారండీ. ఎందుకు ముఖ్యమంత్రి గారి పేరు తెస్తారు? ఆ కాంట్రాక్టర్ ఎవరైనా కావచ్చు. ఆ ప్రాజెక్టు వలన తెలంగాణా రైతాంగానికి, మహబూబ్ నగర్ జిల్లాకు తీరని నష్టం జరుగుతుంది. ఆ హైడల్ ప్రాజెక్టును నిలిపివేయాలని మనం డిమాండ్ చెయ్యాలి. అంతేగాని ఎవరికి ఎవరు చుట్టం అనేది అక్కరలేదు. ఈ పాపం ఎవరిది? ఈ పాపం ఎవరిది? రెండు జీవనదుల మధ్యన ఒక కృష్ణా, ఒక తుంగభద్రా ఈ రెండు నదుల మధ్యన విడిదగోట్ల 40 కి.మీ., 30 కి.మీ., 25 కి.మీ., విడ్త్ వుంటుంది ఆ భూమి. దానిని నడిగడ్డ అని పిలుస్తారు అక్కడ.. రెండు జీవనదులు పారుతున్నాయి. ఇటు జూరాలతో లింకుపెట్టారు. అటు ఆర్‌డియస్.., కొంప ముంచారు. ఈరోజు ఆ భూములు ఎండిపోతుంటే రైతులు దిక్కులేక వలసపోతుంటే పాపం ఎవరిది?కోర్టు ఆదేశాల మేరకు కన్‌స్ట్రక్షన్ Sluice (తూములు) మూసివేయాలన్న ఆదేశాన్ని ధిక్కరించి దానికి బాంబులు పెట్టి పగలగొట్టిన గూండాలకు కొమ్ము కాసిన వారు ఎవరు? ఈ రోజున నీతులు చెబుతున్నారు. ఆర్‌డియస్.,కు రావలసిన 15.9 టియంసి.,ల నీళ్లు ఆర్‌డియస్.., ద్వారా మహబూబ్‌నగర్‌కు రావలసి వుంటే, గత 10,15 సంవత్సరముల నుండి ఏ ఒక్క నాడు కూడా 6,7 టియంసి.,లు మించి రావడం లేదు. నాకు అక్కడ భూమి లేదు. నేను రెండు సార్లు అక్కడకు వెళ్లాను. నేను స్వయంగా అక్కడకు పరిశీలన కొరకు వెళ్లాను. పాదయాత్రల కొరకు వెళ్లాను. రైతులు అల్లాడి పోతున్నారు. ఎవరు చేశారు సార్ ఈ అన్యాయం? కాలువలు నిర్వీర్యం అయిపోతున్నాయి, గండ్లు పడుతున్నాయి, శిధిలమవుతున్నాయి. కాలువ పొడవునా వున్న షట్టర్స్‌కు తుప్పు పట్టి పగిలిపోయి, షట్టర్స్ కూలిపోయి ఆ నీళ్లు తుంగభద్రలో కలుస్తుంటే నవ్వుతూ, సంబరపడుతున్నది ఎవరు సార్? ఈ పాపానికి ఎవరు కారకులు సార్? ఎవరు కారకులు సార్? మీరు టెక్నికల్‌గా ఎన్ని చెప్పినా, భారీ నీటిపారుదల శాఖా మంత్రి గారు ఏదో కమిటీ వేస్తామని అంటున్నారు. ఈ కమిటీలను మనం ఎన్ని చూడ లేదు. చూచి, చూచి విసుగొస్తుంది. యాభై సంవత్సరముల నుండి ఇదే కాలయాపన తప్ప చర్చా వేదికగా మార్చటం తప్ప ఏమి చేస్తున్నారు? జరగవలసిన నష్టం జరిగుతూదే వుంటుందీ! అక్కడ రైతులు గగోలు పెడుతూనే వుంటారు! కప్పలు ఒర్లుతనేవుంటవి–బర్లు బొర్రుతూనే వుంటవి. మీరు కమిటీలు వేసుకుంటూ పోండి. వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుంటూ వస్తారు. మన కొంప మునిగిపోతుంది. ఇప్పటికే అక్కడ కర్నాటకలో అక్రమ ప్రాజెక్టులు కడుతుంటే కళ్లప్పగించి చూస్తున్నాము. వాటిని మనం ఆపలేకపోయాము. దయచేసి తక్షణమే ఈ హైడల్ ప్రాజెక్టును ఆపాలి. ఆర్‌డియస్., నీళ్ల మీద మనకు హక్కు వుంది. ఇంటర్ స్టేట్ ఒప్పందము ప్రకారం, బచావత్ అవార్డ్ తీర్పు ప్రకారం 15.9 టియంసి.,ల నీళ్లు మనకు రావాలి. బ్రహ్మదేవుడు కూడా దీనిని అడ్డగించలేదు. మనకు హక్కు వుంది. ఈ హక్కును మనం స్థిరపరచుకోవాలి. కర్నాటక ప్రభుత్వముతో మాట్లాడండి. తక్షణం ఆపివేయమనండి. కేంద్ర ప్రభుత్వమును జోక్యం చేసుకోమని

* An asterisk before the name indicates confirmatuon by the Member.

అడగండి. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం స్పందించక పోతే, కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం మన మాట వినకపోతే మనకు సుప్రీం కోర్టు పెద్ద దిక్కుగా వుంది. సుప్రీం కోర్టులో మూడు అంశాలు రుజువు చేయవలసి వుంది. ఈ 15.9 టియంసి.,ల నీళ్ల మీద మనకు శాశ్వతమైన హక్కు వుంది. ఇంటర్ స్టేట్ ఒప్పందము బచావత్ ట్రిబ్యునల్ తీర్పు వుంది. ఈ హైడల్ ప్రాజెక్టు వలన మన హక్కులకు భంగము కలుగుతుంది, మనకు నష్టం జరుగుతుందని మనం రుజువు చేయగలుగుతాము. అంతేకాదు, ఈ నష్టం ఆషామాషీ కాదు. ఇర్రేపరబుల్ లాస్. దీనిని ఎవరూ భర్తీ చేయలేని విధంగా నష్టం జరుగుతుంది. కాబట్టి ఈ మూడు కారణాల వలన సుప్రీం కోర్టుకు మన రాష్ట్ర ప్రభుత్వం వెళ్లాలి. కమిటీల పేరు మీద కాలయాపన చేయవద్దు. ఈ ప్రాజెక్టును ఆపాలి. ఎలాగైనా రాజోలి బండ డైవర్షన్ స్కీంను ఆధునీకరించాలి. ఆ నది మీద, అదే తుంగభద్ర నది మీద వున్న సుంకేశుల కె.సి. కెనాల్ కొరకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు ఐదారువందల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి ఆధునీకరించగలిగినప్పుడు, సుంకేశుల రాతి కట్టడం పక్కన, ఇప్పుడు సరిక్రొత్తగా ప్రకాశం బ్యారేజి లాంటి పెద్ద బ్యారేజీ కట్టగలిగినప్పుడు, నిజాంలు కట్టించిన ఆర్‌డియస్ రాతి కట్టడంను ఎందుకు ఆధునీకరించరు? అక్కడ ఒక ప్రాజెక్టు ఎందుకు కట్టరు? కాలువలు ఎందుకు ఆధునీకరించరు? ఆయకట్టును ఎందుకు స్థిరీకరించరు? ఎందుకు ఈ కాకమ్మ కథలు, ఎవరికి చెబుతారు, ఎంత కాలం జోకొడతారు? మహబూబ్ నగర్ ప్రజలను,ఎంతకాలం జోకొడుతారు (తెలంగాణా ప్రజలను) ఈ హైడల్ ప్రాజెక్టు వలన తక్షణం నష్టం జరుగబోతుందని మా దృష్టికి కూడా వచ్చిందని మంత్రిగారు చెప్పారు. ఉత్తుత్తిగా కాకుండా, గట్టిగానే దీనిని అడ్డగించాలి. దీనిని ఆపాలి. ఆ జిల్లా ప్రజల యొక్క ప్రయోజనములను కాపాడాలి. ఒకవేళ కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి గారికి నష్టం అయితే, ఆయనకు ఇవ్వవలసిన పరిహారం ఇవ్వండి. ఒకవేళ ఆయన అలాంటి ప్రాజెక్టును కడతామంటే సుంకేశుల బ్యారేజీ దగ్గర అదే ప్రాజెక్టును పెట్టమనండి. కరెంటు మనకు తగ్గుతుంది. అ నీళ్లు శ్రీశైలంలోనికే పోతాయి ఏ రకంగా కూడా మనకు నష్టం లేదు. అక్కడ RDS వద్ద కట్టుకునే బదులు ఈ ప్రాజెక్టును ఇక్కడ కట్టుకోమని చెప్పండి. కాని ఆర్‌డియస్. వద్ద ఈ Hydel Project ను ఎట్టి పరిస్థితులలో కూడా ఆపడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ సభ, ఇక్కడ వున్న అన్ని పక్షాలూ సర్వశక్తులూ ఒడ్డి దీనిని ఆపాలని ఈ సభాముఖంగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్ : అధ్యక్షా, ఇప్పుడు ఈ ఆర్‌డియస్., విషయం మీద గతంలో కూడా చాలాసార్లు చర్చ జరిగింది. నేను ఆ వివరాలను తెలియజేయదలచుకోలేదు. Sharing of R.D.S. waters between Mahabubnagar and other districts. అయితే ప్రధానంగా ఈ ఆర్‌డియస్., అనేది కర్నాటక ప్రభుత్వం వారి కంట్రోల్‌లో వుంది.
మ.12.50

అధ్యక్షా, నీళ్లు అన్నీ మనకు రావాలి, అది కర్నాటక ప్రభుత్వం కంట్రోల్‌లో ఉంది. పర్మిషన్ ఇచ్చింది కూడా కర్నాటక గవర్నమెంట్. వ్యక్తులు ఎవరు అనే వివరాలలోకి నేను వెళ్లను. కాని ఒకటి. రాష్ట్రప్రయోజనాలు శాశ్వతం. మనందరి బాధ్యత, సభ యొక్క బాధ్యత ఏమిటంటే, రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం వాటిల్లకుండా, విబేధాలను మరచి మనందరం రాష్ట్రప్రభుత్వం తరపున కలసికట్టుగా కృషి చెయ్యాలి. ఈ హైడల్ ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు రాష్ట్రప్రభుత్వం తరపున .. మంత్రి గారి ప్రకటనలోకూడా మేము కూడా అభ్యంతరం చెప్పామని ఉంది. కాని ప్రభుత్వం మరికొంత చొరవ చూపించవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, కన్స్‌ట్రక్షన్ ఆల్‌రెడీ స్టార్ట్ అయింది. స్టార్ట్ అయ్యిందన్నప్పుడు, ఆ వివరాలు టెక్నికల్ డాటా, ఏ కండిషన్స్‌తో అక్కడ పర్మిషన్ ఇచ్చారు అనే వివరాలు ఇప్పటికీ తెప్పించుకోలేదు. ఆ వివరాలు ప్రభుత్వం తెప్పించుకొని ఉండవలసింది. ఒక అభ్యంతరం చెప్పామని మాత్రమే ప్రభుత్వం చెబుతుంది కాని టెక్నికల్ డాటా, అగ్రిమెంట్ కాపీ ఇవన్నీ మా దగ్గర లేవంటున్నారు. ఇది మాత్రం ఖచ్చితంగా లాప్స్ అని మేము అభిప్రాయపడుతున్నాము. తక్షణమే ఇప్పుడైనా ఆ వివరాలు తెప్పించుకోవాలి.

అధ్యక్షా, ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేసామని అంటున్నారు. అది 31 మార్చి అని టైం పెట్టారు. ఈలోగా కన్స్‌ట్రక్షన్ ఆపడానికి ... ఎందుకంటే ఆర్‌డిఎస్ ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారం ఎవరికీ లేదు. ఆర్‌డిఎస్ రైతుల ప్రయోజనాలను కాపాడాలి.

కాబట్టి కర్నాటక ప్రభుత్వంతో టేకప్ చేస్తారా? కర్నాటక ప్రభుత్వం కాదు కేంద్రప్రభుత్వంతో ఎందుకంటే వాళ్లు మా మాట వింటారో లేదో అనే అనుమానం రావచ్చు. బచావత్ అవార్డు ప్రకారంగా మన యొక్క ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వం మీద ఉంది కాబట్టి రాష్ట్రప్రభుత్వం వాళ్లు పోతారా, లేదూ, అఖిల పక్షాన్ని తీసుకుపోతామంటే మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. రాష్ట్రప్రజల తరపున ఆర్‌డిఎస్ రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఏ చర్యలు అవసరమో అన్ని చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఆర్‌డిఎస్‌కి సంబంధించి మా పార్టీ అభిప్రాయాన్ని మేము నిన్ననే చెప్పాము. తుంగభద్ర మొత్తం కంట్రోల్ అంతా కర్నాటక రాష్ట్రం దగ్గర ఉంది. మనకేమో నీళ్లు పారడం ఎక్కువగా ఉంది. 93 శాతం మనకు ఉంది, 7 శాతం వాళ్లకు ఉంది. మొట్టమొదట తుంగభద్ర బోర్డు ఒకటి ఏర్పాటు చేసి దాంట్లో జాయింట్ మేనేజ్‌మెంట్ ఉండకపోతే రానున్న కాలంలో మనకు ఇబ్బంది వస్తుంది. అందువల్ల దానికి సంబంధించి ఆలోచన చెయ్యాలని కోరుతున్నాను. రెండవది, ఈ మినీ హైడల్ ప్రాజెక్టు మూలంగా మనకు నీళ్లు రావనేటువంటి చర్చ జరుగుతుంది. అది క్రింది లెవల్‌లో నిర్మిస్తున్నారు, పై లెవల్‌లో నీళ్లు ఉన్నాయి. ప్రభుత్వం కూడా స్పష్టంగానే కర్నాటక ప్రభుత్వానికి ఒక లేఖ రాసింది, నిపుణుల కమిటీ వేసింది కాకపోతే దీనికి ఆలస్యం జరగడానికి వీలు లేదు. గుడ్డి వాడికి కావలసినవి కళ్లు. కాబట్టి మహబూబ్‌నగర్ జిల్లాకి కావలసినది నీళ్లు , రైతులకు నీళ్లు కావాలి. అందువల్ల మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి కావలసిన నీళ్లు అందించడానికి అవసరమైతే మినీ హైడల్ ప్రాజెక్టును ఆపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. అలాగే ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో ప్రభుత్వం టేకప్ చేసినా లేక వేరే పద్ధతులలో అయినా సరే రాజోలిబండకు మాత్రం నీళ్లు .. ఎలాంటి ఆటంకం రాకుండా చూడవలసిన అవసరం ఉంది. దానికి అవసరమైతే ఆల్ పార్టీస్ వైపు నుండి స్పాట్‌కి వెళ్లి పరిశీలన చేసి నీళ్లు మనకు రాకుండాపోతున్నాయి, క్రిందికి పోతున్నాయి, మనకు వచ్చే పరిస్థితి లేదు అనే అభిప్రాయం ఉంటే దానిపైన కూడా సరైన నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. కర్నాటక ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావలసిందే! అవసరమైతే కేంద్రప్రభుత్వం పైన ఒత్తిడి చెయ్యాలి. ఇంకా అవసరమైతే న్యాయస్థానాలకు వెళ్లాలి. మనకు కర్నాటక రాష్ట్రం నుండి అనేక సందర్భాలలో అన్యాయం జరుగుతూ వచ్చింది. వాళ్ల కంట్రోల్‌లోనే ఉంది. పై నుండి రావాలి కాబట్టి రావడం లేదు. ప్రభుత్వం వైపు నుండి స్పష్టమైన వైఖరి ఉండాలి ఎట్టి పరిస్థితులలో కూడా మహబూబ్‌నగర్ జిల్లా రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ఒక మంచి ప్రతిపాదన ఈ సభ ముందు ఉంచవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR. SPEAKER: After the reply, the issue will be closed.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు వాస్తవాలు చెప్పాలని ఈ సందర్భంగా అన్నారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, అదేదో తెలుగులో ఒక సామెత ఉంది. Because the issue has been raised, I must answer him. Can I do that sir? వాస్తవాలు చెప్పమంటున్నారు సార్. తెలుగులో ఒక సామెత ఉంది. దెయ్యాలు ఏవో అంటాయంట! అసలు వాస్తవం అనేది వారు ఎప్పుడైనా చెప్పారా? రాజకీయం చేయడం వాళ్లు బాగా నేర్చుకున్నారు. వాస్తవాలు ఎప్పుడు చెప్పారు వాళ్లు? సమస్య సమస్యగా గుర్తించబడింది. సరే, ఇక్కడ క్లారిఫికేషన్స్ గురించి అడిగారు. కృష్ణా రావు గారు మాట్లాడుతూ ...

(ఈ సందర్భంగా శ్రీమతి డి.కె. అరుణ లేచి తమకు కూడా మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

MR. SPEAKER: He will respond. Let him complete.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, కెనాల్ డిజైన్ క్యారీయింగ్ కెపాసిటీ గురించి గౌరవ శాసనసభ్యులు కృష్ణారావు గారు అడిగారు. ఈ కెపాసిటి ఇంప్రూవ్ చేయడానికి ఆ co-extent .02. ఇది టెక్నికల్ అంశం అధ్యక్షా! It has been taken care. In all the projects the carrying capacity is taken into consideration. All the co-extents whatever is talking about is already taken into consideration. ఆర్‌డిఎస్‌లో మోడ్రనైజేషన్ గురించి అడిగారు. గత చాలా సంవత్సరాల నుండి అనుకున్న మేరకు సాగు కావడం లేదని ప్రభుత్వ దృష్టిలో ఉందో లేదో నాకు తెలియదు గాని ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే మోడ్రనైజేషన్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో 75 కోట్ల రూపాయలతో ఒక ప్రతిపాదన సిద్ధం చేసాము. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని చేపడతాము.

అధ్యక్షా, అదే విధంగా ది యంగెస్ట్ ఎం.ఎల్.ఏ గౌరవనీయులైన వెంకట రామిరెడ్డి గారు మూడు సలహాలు ఇచ్చారు. ఈ కన్‌స్ట్రక్షన్ స్టాప్ చెయ్యాలని, ఆంధ్ర రాష్ట్రం అయినా ఇది టేకోవర్ చెయ్యాలని లేకపోతే లిఫ్ట్ 850 క్యూసెక్కులు ఆర్‌డిఎస్‌లో కలపాలని వారు సలహాలు ఇచ్చారు. అదే విధంగా చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ, జాయింట్ మేనేజ్‌మెంట్ గురించి, ఆర్‌డిఎస్ కెనాల్ లోయర్ లెవల్‌లో రిలీజ్ చెయ్యాలని ఈ సలహాలిచ్చారు. అయితే సాంకేతిక పరమైన అంశాల మీద ఈ చట్ట సభలో గౌరవ శాసనసభ్యులు చెప్పినవి సాధ్యమా, అసాధ్యమా అనే విషయాల మీద కాకుండా రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఇంకా ఏ ఏ చర్యలు తీసుకోవాలి, ఆ చర్యలు తీసుకునే విధంగా ఆ రిపోర్ట్ వచ్చినతరువాత ఆలోచించవలసిన అవసరం ఉంది. అది గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. ఇది ఈ రకంగా చెయ్యాలా, ఆ రకంగా చెయ్యాలా అనేది చర్చ.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడడం లేదు. నేను ఒకొక్కదానికి క్లారిఫికేషన్ ఇస్తున్నాను. ఈ ప్రభుత్వం కర్నాటక ప్రభుత్వాన్ని కట్టడాన్ని ఆపు చెయ్యండి, మీరు మాకు ఏ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వలేదు, ఇది అవార్డ్‌కి వ్యతిరేకంగా ఉందనే విషయాలను దృష్టికి తీసుకొచ్చాము. నేను ఒకొక్క సభ్యుడు చెప్పిన దాని మీద స్పందించి ఇంకా ఏమైనా సందేహాలుంటే తప్పనిసరిగా వాళ్లకు ఆన్సర్ చేస్తాను.

అధ్యక్షా, అదే విధంగా నర్సిరెడ్డి గారు జూరాల గురించి 18 టియంసిది 11 టు 12 టియంసిలు వాడుకుంటున్నట్లుగా .. ఏదైతే ముంపుకు గురైందో ఆ కాంపెన్సేషన్ గతంలోనే ఇచ్చాము. ఈ 9 మాసాలలో వారితో మూడు సార్లు అక్కడ డిస్కషన్ జరిగింది. వారక్కడ ప్రయత్నం చేస్తున్నారు, దానిని దృష్టికి తీసుకురావడం జరిగింది. కెపాసిటీ పెంచడానికి చేసే ప్రయత్నం ఈ రాష్ట్రప్రభుత్వం వెంటనే చేపట్టిందనే మాట కూడా గుర్తుచేస్తున్నాను. గౌరవసభ్యులు దేవేందర్ గౌడ్ గారు చాలా ఆవేదనతో ఆవేశంగా మాట్లాడారు. అంత కంటే ఏమాత్రం తక్కువ కాకుండా గౌరవసభ్యులు జనార్థన రెడ్డి గారు కూడా మాట్లాడారు. ఏమన్నారంటే, ఇంజనీర్లు ఒక లెటర్ రాసినట్లు, ఆ లెటర్ లోని కొన్ని విషయాలు చెప్పారు. దురదృష్టం ఏమిటంటే, ఈ చట్ట సభలో మనకు ఏమి కావాలో, ఏమి మాట్లాడాలో అవి మాట్లాడతాము కాని అన్ని విషయాలు మాట్లాడం. అది దురదృష్టకరం. ఆ లెటర్‌లో ఉన్న అంశాలన్నీ టి. దేవేందర్ గౌడ్ గారు, డా.ఎన్. జనార్థన రెడ్డి గారు మెన్షన్ చేసి ఉంటే బాగుండేది.

(అంతరాయం)

The Letter was written to the Government of Karnataka. That letter is with you.

(INTERRUPTIONS)

There is nothing to hide. He has quoted in this House.

మిత్రులు ఇది రాజకీయం చెయ్యడానికి, ప్రభుత్వం మీద బురద జల్లడానికి .....

(INTERRUPTIONS)

ఇంజనీర్లు రాసిన లెటర్ మీద ....

(అంతరాయం)

అధికారికంగా, ఈ రాష్ట్రప్రభుత్వం దగ్గర I am telling you categorically. Officially this Government does not have information. It is the information gathered by our Engineers at the instance of this Government. I don't know whether it is right or wrong. You have the audacity to mention those figures. I can't do that unless I ascertain from the Karnataka Government. You must understand that. It is not that I am getting away from the subject. No. As a Minister, may be.

(INTERRUPTIONS)

I can't talk like a common man.
మ 1.00

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- చాలా సంతోషం. చాలా ప్రేమ పుట్టుకు వచ్చింది. 1083 తీసి వేస్తున్నారు.

(INTERRUPTIONS)

1090.5 అప్పర్ లెవల్లో ఉంది అని కూడా చెప్పి అదే లెటరులో రాశాను. 1090.5 పైన ఫ్లడ్ ఉన్నప్పుడు మాత్రమే తీసుకోవాలని రాశారు. ఈ దురదృష్టం ఏమిటి? 1090.5 మీద ఉన్న కండిషన్ మా ఇంజనీర్లు రాసింది మాత్రం చెప్పరు. అందుకే ఇది శాశ్వతంగా ప్రభుత్వ పరంగా ఫ్యాక్ట్స్ అన్ని అసెర్టయిన్ చేయడానికే కమిటీ వేశాము. అది కర్నాటక ప్రభుత్వ అధికారులతో at the highest level you can't talk about an incident like this. It has to be ascertained before I make a statement in this august House. I must have the full authority. I must have the full information with me to say so. I can't talk like some of the Members who are talking and quoting some figures out of context or in the letter, whatever it is. You must understand. In any case,

(INTERRUPTIONS)

DR. N. JANARDHAN REDDY: Point of order.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- పేపర్ రిపోర్టుల గురించి చెప్పారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిముషం మీరు ఇద్దరూ కూర్చోండి. Please take your seats. One moment. You please sit down. Let me clarify.

The question is very clear. During the course of your reply, you have quoted some figures. What the Government's version was till the Minister gets official figures and he is convinced with the official figures, it will not be proper to quote the figures. Please take your seats.

(INTERRUPTIONS)

DR. N. JANARDHAN REDDY: Sir,

MR. SPEAKER: You have the information. You pass on information.

శ్రీ . పొన్నాల లక్ష్మయ్య:- పేపర్ రిపోర్ట్స్ చదువుతూ అంటున్నారు. అది నన్ను కూడా చదవమంటారా?

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్:- వారిని పూర్తి చేయనివ్వండి. మీరు మా ''దగ్గర సమాచారం ఉంది'' అంటున్నారు.

డా. ఎన్. జనార్థన్ రెడ్డి:- ఒక్క నిముషం ఇవ్వండి సర్. I will just read.

మిస్టర్ స్పీకర్:- మీరు ఆ లెటరులో ఒక పార్ట్ చదివారు. మీరు కోట్ చేశారు. మీరు ఈ ఫిగర్స్ కోట్ చేశారని మినిస్టర్ has agreed. Take your seat.

(అంతరాయం)

మినిస్టర్ గారి రిప్లయ్ కాగానే క్లారిఫికేషన్స్ ఉంటాయి. మధ్యనఆపి రిప్లయ్ మధ్యలోనే ఇంకా సబ్ క్లారిఫికేషన్ అంటే how he will go on. Let him give clarification. వారు ఇప్పుడు ఒక ఇస్యూ చెప్పగానే వారి జవాబు పూర్తి కాకుండా నే మళ్లీ క్లారిఫికేషన్స్ అంటే ఏమిటి? చాలా మంది సభ్యులు క్లారిఫికేషన్స్ అడిగారు. Let him complete. After that you can ask.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- వారు పేపర్ రిపోర్టు చదివారు. నేను కూడా ఇవ్వాళ రెండు పేపర్లు చదివాను. ఎక్కడా ఒకదానికి ఒక దానికి పొంతన లేదు. అంటే మీకు అవసరమైన కేవలం గవర్నమెంటు మీద బురద చల్లడానికిఅక్కరకు వచ్చినవి మాత్రమే మీరు చదువుతారు. ఇంకో రకంగా ఉన్నని మీరు చదవరు. పేపర్ రిపోర్టు చెబుతున్నారు. రైతులకు పనికి వచ్చేది ఉండదు. This is irresponsible way of putting the things in the House.

DR. N. JANARDHAN REDDY: Who is irresponsible Sir?

(అంతరాయం)

SRI PONNALA LAKSHMAIAH: Sir, గౌరవ సభ్యులు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వం టేకోవర్ చేస్తే చేయమనండి. లేకపోతే వారికి డబ్బులు ఇవ్వమన్నా మేము జోలె పట్టుకుని అయినా ఇస్తాము అన్నారు. చాలా సంతోషం. వారు జోలె పట్టుకుని ఎప్పుడు వచ్చారు? రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాష్ట్రంలో వారి కుటుంబాలను ఆదుకోవడానికినిమ్మకు నీరెత్తినట్లు మీరు జోలె పట్టుకున్నారా? మేము రైతుల కోసం జోలె పట్టుకున్నాము. మేము రైతుల కోసం భిక్షాటన చేశాము. రైతు కుటుంబాలను ఆదుకోవడానికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇచ్చాము. వీరా జో పట్టుకునేది? ఈ రకమైన మాటలతో ప్రజలను నమ్మించలేరు. అలాగే ఎమ్. సత్యనారాయణ రెడ్డి గారు కొన్ని సలహాలు చెప్పారు. Stop the work అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు రిప్రజెంట్ చేయమని , సుప్రీం కోర్టుకు అయినా వెళ్లమని అన్నారు. చాలా సంతోషం. ఈ సలహాలు చాలా అవసరం. ఇది అంతర్ రాష్ట్ర వివాదం ఉంది. మనం ఎక్కువ శాతం నీళ్లు వాడుకునేందుకు ఉన్నా కంట్రోలు మన చేతులలో లేదు. గతంలో మన కంట్రోలు కావాలన్నప్పుడు ఇది మన చేతికి ఇవ్వలేదు. మళ్లీ రేపు ట్రిబ్యునల్‌లో వస్తున్నది. ఈ విషయాలు అన్నీ ట్రిబ్యునల్‌లో వచ్చినప్పుడు వారి ముందు ఉంచుతాము.

గఫూర్ గారు, వెంకట రెడ్డి గారు కర్నాటక ప్రభుత్వం మీద వత్తిడి తీసుకురమ్మంటున్నారు. నేను మళ్లీ చెబుతున్నాను. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రాగానే స్టాప్ చేయమన్నాము. ఇంజనీర్లతో ప్రాథమికంగా అనఫిషియల్‌గా అయినా ఇన్‌ఫర్మేషన్ తీసుకుని చర్చించమని చెప్పాము. ఈ విషయాలు మన దృష్టికి రాగానే 27 వ తేదీ వచ్చిన లెటరు ఆధారంగా ఒక అభ్యున్నత

ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి అది అఫిషియల్‌గా రెండు ప్రభుత్వాల ఇంజనీర్లతో సమావేశం జరిపి, దానిని అసెర్టయిన్ చేసిన తరువాత చేసే ముందు కూడా గతంలోనే మేము ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. మేము ప్రభుత్వం మీద వత్తిడి తీసుకువస్తాము. వివిధ ఫోరాలలో ఈ సమస్యలు తీసుకు వెళ్లి ఆర్.డి.ఎస్ రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ఉన్నాము. ఇది మొసలి కన్నీరు కాదు. మొసలి కన్నీరు కార్చేవారు వేరే ఉన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఆ ఆయకట్‌కు నీరు అందకపోతే వనుం చేసిన పని ఏమిటో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుంటూ వివిధ ఫోరమ్స్‌లో రిక్వెస్ట్ చేసిన సందర్భాలలో మీరు ఏవిధంగా మసి పూసి మారేడు కాయ చేసి ప్రచారంతో ప్రజలను నమ్మ చూపితే అయ్యేది కాదు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:-పాపం నేను రాసిన లెటరు కూడా చదివి వినిపించారు.. ఆ ఇంగ్లీష్ సెంటెన్స్ I know. I was told that he is a very good Doctor. But I have never had the fortune of consulting him. I hope God will not give me an opportunity to consult him. But, in any way, I am not an expert. I am not a Literature student.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, వారిని ప్రతి రోజూ చూస్తున్నాము. వారు మమ్ములను తిడితే మీరు ఏమీ అనరు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- నేను వారిని ఏమైనా తిట్టానా? స్పీకర్ సర్ నాకు సలహాలు ఇస్తున్నారు. వచ్చే రోజులలో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వానికి లెటరు రాయవలసి వస్తే ఇంగ్లీషులో తప్పనిసరిగా వారిని కన్సల్ట్ చేస్తాను అని కూడా మనవి చేస్తున్నాను.

మ. 1.10

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, మా క్లారిఫికేషన్ అయ్యాక ముఖ్యమంత్రిగారిని మాట్లాడమనండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, నిన్న, ఈరోజు కూడా రాజోలుబండ ఆనకట్ట దగ్గర ఒక పవర్ ప్రాజెక్టు వస్తూవుంది, ఆ పవర్ ప్రాజెక్టు నా తోడల్లుడికి సంబంధించింది అనే విషయం సభ చర్చించడం జరిగింది. మొత్తం మీద అదేమి ఖర్మో గాని ఇది ఈరోజు కొత్తగా వచ్చింది కూడా కాదు అధ్యక్షా. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఈ శాసనసభ నాకు సంబంధించిన లేకపోతే నా బంధువులకు సంబంధించిన ఎంత చిన్న విషయమైనా, వున్నా లేకపోయినా అనవసరమైన ఆరోపణలతో గడచిన 4, 5, 6 సంవత్సరాలుగా ఎన్నోసార్లు ఈసభ విట్‌నెస్ చేసిన విషయం, ఈ సభలో చర్చించబడిన విషయం మీకు తెలుసు. It is nothing new for me. You are also a Member for all these years అధ్యక్షా. ఏదో ఒక విధంగా డైరెక్ట్‌గా క్యారక్టర్ ఎసాసినేషన్ చేసే కార్యక్రమం జరుగుతూ వుంది. 1996లో ఒకసారి ఎన్నికల్లో నా పైన 26 కేసులు నమోదు చేసి, 26 కేసులు నమోదు కాబడ్డాయి కాబట్టి నేను క్రిమినల్‌ను అని ప్రచారం చేసే కార్యక్రమం చేశారు. ఒక్క కేసులో అయినా కోర్టు శిక్ష విధించిందా? ఒకవేళ కోర్టు శిక్ష విధించకపోతే , కోర్టు ఆబ్జర్వ్ చేస్తే కనీసం అప్పీలుకు కూడా పోలేదే ఆనాడు అధికారంలో వున్న వారు. ఆనాడు అప్పీలుకు పోనివారు 26 క్రిమినల్ కేసులు, 26 క్రిమినల్ కేసులు అంటూ పదే పదే ఎలా చెబుతున్నారు?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, పొద్దుటి నుండి సభ ఏ తీరుగా జరుగుతోందో చూడండి. ప్రతి రోజు చూడండి. వారు మాట్లాడుతూ వుంటే మేము ప్రశాంతంగా వినాలి.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డాక్టర్ యన్. జనార్దనరెడ్డి: వారు ప్రశాంతంగా వున్నారా? ఎంతోమంది లేచారు.

శ్రీ కె. రోశయ్య: ఒకపక్క పక్కనున్న పెద్దమనిషి చెయ్యి పట్టి లాగి, లాగి, ఐదుసార్లు లాగినా ఆయన కూర్చోలేదు. వారు ఎక్కడ ఆగుతారు? ఈరోజు సభ ప్రారంభం అయిన తరువాత ఉదయం 9.15 గంటలకు తెలుగుదేశం వారు ఒకసారి పోడియం దగ్గరకు పోయారు. ఉదయం 9.20కి యింకా ఫోర్సిబుల్‌గా పోడియం దగ్గరకు వచ్చారు. ఉదయం 11.10 గంటలకు మరలా పోడియం దగ్గరకు వచ్చారు. ఇలా రోజుకు ఎన్నిసార్లు పోడియం దగ్గరకు వస్తారు? ఇది శాసనసభా, కాదా? మంత్రిగారు జవాబు చెబుతూవుంటే కయ్యిమని ఒకేసారి 20 మంది లేచి మీద పడతారు. ఇంకొకరు మాట్లాడుతూ వుంటే వారు సహించరు. వారు మాట్లాడుతూ ఆరోపణలు చేస్తూ వుంటే చెవిలో పువ్వు పెట్టుకొని వింటూ కూర్చోవాలా? సభా నాయకుడు జోక్యం చేసుకొని మాట్లాడుతూ వుంటే ఇదంతా ఏమిటి? డెప్యూటీ లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మంచి చదువరి . రాజకీయాల్లో ఉత్సాహంగా వుంటారు. అన్నీ బాగున్నాయి కానీ ఈ ఒక్క గుణం బాగా లేదు. వారి పక్కన కూర్చున్న వారిని చూచి నేర్చుకోమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా మా సభ్యుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేయడానికి లేచారు. ఎందుకంటే ముఖ్యమంత్రిగారి క్యారక్టర్ మీద, వారి క్రిమినల్ క్యా రక్టర్ మీద యిప్పుడు చర్చ జరగడం లేదు. ఇప్పుడు చర్చ జరిగేది ఆర్‌డియస్ మీద. దానికి సంబంధించి ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారని ఎదురు చూస్తూ వుంటే పాత విషయాలు, క్రిమినల్ క్యారక్టర్ గురించి, పాత కేసులను గురించి చెబుతూవుంటే Generally we object to it . దానిలో తప్పు లేదు. మేము ముఖ్యమంత్రిగారిని సూటిగా అడుగుతున్నాము. ఆర్‌డియస్ గురించి వారు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది, చెప్పమనండి. తరువాత క్లారిఫికేషన్స్ అడుగుతాము.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు యనమల రామకృష్ణుడు గారు మాట్లాడిన దానిలో క్యారక్టర్ ఎస్సాసినేషన్ వుంది. ఎంత అన్యాయంగా క్యారక్టర్ ఎస్సాసినేషన్ చేస్తున్నారో కనబడుతోంది. ముఖ్యమంత్రిగారి క్రిమినల్ క్యారక్టర్ పైన ఈరోజు ఈసభ చర్చించడం లేదని చెబుతున్నారు. They all tried their best. వారు చేతనయినంత ప్రయత్నం చేశారు. గడచిన కొన్ని సంవత్సరాలుగా ఎక్కడ వీలుపడితే అక్కడ ప్రయత్నం చేశారు. నన్ను క్రిమినల్‌గా చూపించడానికి , క్రిమినల్‌గా ముద్ర వేయడానికి మీ శాయశక్తులా ప్రయత్నం చేశారు కాని జనం ఒప్పుకోలేదు రామకృష్ణుడూ .

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మీ యిష్టం వచ్చినట్లు మాట్లాడతారు.కనీసం జవాబు చెప్పుకోవడానికి మాకు అవకాశం యివ్వరు. ఇదెక్కడి న్యాయమయ్యా? ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన పార్టీ ప్రభుత్వం మాది. 190 మంది శాసనసభ్యులం వున్న పార్టీ మాది.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మేము ప్రతిపక్షంలో వున్నప్పుడు 91 మంది శాసనసభ్యులం వుండగా అందులో సగం కూడా లేరు యిప్పుడు.

( అధికార పార్టీ సభ్యుల నుండి షేమ్, షేమ్ అంటూ కేకలు )

45 మంది శాసనసభ్యులే మీకు వున్నా కూడా మీరు ఎన్ని మాట్లాడినా మాట్లాడడానికి అవకాశం యిస్తున్నాము. మీరు మాట్లాడిన తరువాత కనీసం జవాబు చెప్పుకోవడానికి మాకు అవకాశం లేకపోతే ఇది ప్రజాస్వామ్యం అనిపించుకోదు అధ్యక్షా. ఇదే హౌస్‌లో గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఎన్నిసార్లు, ఎన్నెన్నిసార్లు నిందలు మోపలేదు? నా కుమారుడిపైన సూట్‌కేస్ బాంబ్ అని అభియోగం మోపారు. దానిపై ఎడ్జర్న్‌మెంట్ మోషన్ తెచ్చారు ఈ హౌస్‌లో. ప్రభుత్వంలో అధికారంలో వున్న రూలింగ్ పార్టీ, వారి మిత్రపక్షమైన బిజెపి పార్టీ కలిసి ఈ హౌస్‌ను అభిశంసించే తీర్మానం పెట్టారు. వై.యస్. రాజశేఖరరెడ్డి కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సూట్‌కేస్ బాంబుతో సంబంధం వుంది కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని చెప్పారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR.SPEAKER: Please take your seats. He has an apprehension. He is expressing it. What is wrong in it?

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: ఆ రోజు మొత్తం యిదే సమస్య పైన డిస్కషన్ జరిగింది. చర్చ జరిగిన తరువాత ఆ కేసులో సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారు కదా. కనీసం ఛార్జ్ షీట్ పెట్టే లెవెల్‌కు పోగలిగారా? అధ్యక్షా, అది అయిపోయింది. వారు అడ్డగోలుగా పవర్ పర్ఛేజ్ అగ్రిమెంట్‌పైన సంతకాలు పెట్టారని , రు. 200 కోట్లు ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోందని కేటగారికల్‌గా కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా చెబితే, ఆరోజు ...

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

నా కుమారునికి కర్నాటకలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వుందని దాని గురించి డిస్కస్ చేయడానికి సభా సమయాన్ని పూర్తిగా వృధా చేశారు అధ్యక్షా.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

MR.SPEAKER: It is not proper. Take your seats. When the Chief Minister is speaking, it is not proper.

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడపడితే అక్కడ ఏదో ఒకవిధంగా పర్సనల్‌గా నా క్యారక్టర్‌ను ఎస్సాసినేట్ చేయడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. ఏదో ఒక విధంగా నాపై బురద చల్లే కార్యక్రమం చేస్తున్నారు అధ్యక్షా. ఎందుకు యింతగా భయపడుతున్నారని అడుగుతున్నాను.గడచిన 9, 10 సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని ఏలేరే? 9, 10 సంవత్సరాలుగా మీరు రాజ్యమేలిన తరువాత మీ పరిపాలన కంటే మేలైన పరిపాలన కాంగ్రెస్ యిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాష్ట్ర ప్రజలు మాకు అధికారం యిచ్చారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

మేము చేసిన ఎన్నికల వాగ్దానం మేరకు యిరిగేషన్, యిరిగేషన్ ప్రాజెక్టులు ప్రధాన కార్యక్రమంగా తీసుకుపోతున్నాము.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్. వారు తమ స్థానాలను వదిలి ముందుకు వచ్చి నిలబడ్డారు )

గడచిన కొన్ని సంవత్సరాలుగా సేద్యపు నీటి రంగాన్ని పూర్తిగా అలక్ష్యం చేసిన ఆ ప్రభుత్వాలు , వారి నిర్వాకానికి వ్యతిరేకంగా మేము సేద్యపు నీటి రంగాన్ని ముందుకు తీసుకుపోవడాన్ని సహించలేకపోతున్నారు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. You cannot dictate what he has to say. ఇదే మాట్లాడాలి, అదే మాట్లాడాలి అనడం ఏమిటి? అందరూ మాట్లాడారు. I will come back to you. What is this? Please take your seat. I am not allowing anyone. Certain allegations were made about his family members. Certain apprehensions have been raised in this House. He is clearing it. After he finishes, if you have any doubts, I will come back to you. I am allowing him. Yes, he is speaking. He is clearing the doubts. మీరు ఆరోపణలు చేశారు. అప్రెహెన్షన్స్ వున్నాయి. వారు క్లియర్ చేస్తున్నారు.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MR.SPEAKER: Please take your seat. I am not allowing any one. I have made it very clear.

SRI Y.RAMAKRISHNUDU: I am on a Point of Order?

(INTERRUPTIONS)

MR.SPEAKER: There was a repeated plea from the Members that the Chief Minister should react. The Chief Minister should respond. The Chief Minister should respond on two aspects. One aspect was that allegations were cast on him. He has to clear it. Secondly you wanted clarifications on the project. He is clearing first part of it. Let him complete. After that, if you have any doubts, I will come back to you. Please take your seat. You cannot dictate. The Leader of the House is expressing himself.

మ.1.20

రామకృష్ణుడు గారూ, రెండు రోజులు చర్చ జరిగింది. చర్చ జరిగిన తరువాత, the Chief Minister is responding to all the queries raised by all of you. After he completes, వారిది పూర్తయిన తరువాత యింకా ఏదయినా అడగాలని మీరు అనుకుంటే అప్పుడు రెయిజ్ చేయండి. వారు మాట్లాడడం మొదలుపెట్టగానే ఇదే మాట్లాడాలి, అది మాట్లాడకూడదు అనడం సబబు కాదు. He has got well within his right to respond to the allegations. He is reacting to it. He has to do it. I do not see anything objectionable in this. I am sorry.

SRI Y.RAMAKRISHNUDU: I am raising a Point of Order.

(INTERRUPTIONS)

MR.SPEAKER: I have made the issue very clear. Take your seat. Let me complete. Then, I will come to you. I have to set the records straight. I cannot be dictated like this. I have to set the records straight. First, let me put the House in order before I come to you. First take your seat. Yes, Ramakrishnudu Garu, what is your Point of Order?

SRI Y.RAMAKRISHNUDU: We wanted a reply from the Chief Minister. అధ్యక్షా, మేము రెయిజ్ చేసిన సబ్జెక్ట్‌కు సంబంధించి వారు జవాబు చెప్పవచ్చు. పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సుబ్బారెడ్డిగారి రోల్‌కి సంబంధించి చెప్పవచ్చు. అధ్యక్షా, తమరు రూలింగ్ యివ్వవలసిన అవసరం వుంది. కాగ్ రిపోర్టుకు దీనికి ఏమిటి సంబంధం?

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, కాగ్ రిపోర్ట్ ఏ సంవత్సరంలో వచ్చింది? కాగ్ రిపోర్టుకు ఆర్‌డియస్‌కు ఏమిటి సంబంధం? ముఖ్యమంత్రి కాగ్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారు. సియల్‌పి లీడర్‌గా ఆయన దీన్ని గురించి చాలాసార్లు మాట్లాడారు. వారు యిక్కడ సంబంధం లేని విషయాలను గురించి మాట్లాడుతున్నారు.

MR.SPEAKER: Your point is over now. You have made you point clear Ramakrishnudu Garu. Please take your seat. Yes, you have made your point clear. What more do you want? You are talking about deviation. Take your seat.

(INTERRUPTIONS)

All of you take your seats. Let me explain. The issue is very clear. The Hon'ble Minister has responded to all the queries raised by the Members. During the course of the Debate, allegations were made on the power project. Allegations were made on the relatives of the Chief Minister. The Chief Minister is reacting to it. He is well within his right to do it. We cannot dictate. You can only talk like this. You cannot talk like this. He is the Leader of the House and is entitled to speak. You are very much aware of it. Yes, about referring to C&AG Reports, yes, if the Chief Minister feels that these are to be quoted, these are the incidents which have happened, let him complete first. After he completes, if you have any doubts, you can seek clarifications. But this is not a proper practice and it is a very bad practice to interrupt the Leader of the House and the Leader of the Opposition. I will not allow this. Yes, please take your seat. Let him clarify. I am sorry. You have made your point.

శ్రీ వై. రామకృష్ణుడు: మేము సబ్జెక్ట్ డీవియేట్ కావడంలేదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మెదక్): స్పీకర్ సర్, వారు అనుకున్న రీతిలోనే హౌస్ నడవాలా?

( ఇంటరప్షన్స్ )

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: కాగ్ రిపోర్ట్‌ను కోట్ చేయడం చాలా తప్పుగా వారు భావిస్తున్నారు. That is an official Document presented to the House by no less a person than the level of the Supreme Court Judge. ఆ రిపోర్టును గురించి యిక్కడ కోట్ చేస్తే యిర్రిలవెంట్ అంటారు. నేను కర్నాటక ఛీఫ్ మినిస్టర్‌కు నా తోడల్లుడు సుబ్బారెడ్డికి పవర్ ప్రాజెక్టును శాంక్షన్ చేయండి అని చెప్పేనని ఆయనగారు అంటారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా ? చంద్రబాబునాయుడు గారు యిక్కడ అధికార పక్షంలో వున్నప్పుడు, మీరు అక్కడ ప్రతిపక్షంలో వున్నప్పుడు జరిగిన చర్చలు చూశారు. నా అదృష్టం కొద్దీ నేను లేను. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా లేచి నిలబడినప్పుడు గంటలు, గంటలు ఏమి మాట్లాడారో చెబితే చర్వితచరణం అవుతుంది. ఆయన తనకు యిష్టం వచ్చిందల్లా మాట్లాడేవారు. I have got the right అన్నారు. అప్పుడు ఆయన – రామకృష్ణుడు గారు – అక్కడే వున్నారే. పక్కనే కూర్చున్నారే. రామకృష్ణుడు గారికి అది గుర్తుకు రావడం లేదు.

( డాక్టర్ యన్. జనార్దనరెడ్డి నుండి యింటరప్షన్స్ )

సుబ్బారెడ్డి సంగతి కూడా చెబుతాను. ఎందుకు తొందరపడుతున్నావు? కాగ్ రిపోర్టును గురించి ఎందుకు మాట్లాడానంటే కాగ్‌రిపోర్టులో కొన్ని ప్రైవేట్ పవర్ ప్రాజెక్టులకు అదనంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వెన్ కంపేర్డ్ టు ఎపిజీపిసియల్, ఎపిజీపిసియల్ అనే గవర్నమెంట్ కంపెనీ రేట్స్‌తో కంపేర్ చేస్తే , జివికె, స్పెక్ట్రం లాంటి పవర్ ప్రాజెక్టులకు ప్రతి సంవత్సరం రు. 200 కోట్లు అధికంగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ ఛార్జెస్ రూపంలో, కరెంట్ కొనుగోలు రూపంలో చెల్లిస్తోందని, ఇది తప్పని, వీటికి సంబంధించిన పిపిఎలు రినెగోషియేట్ చేయండని చెప్పడం జరిగింది. రినెగోషియేట్ చేయమని చెప్పినా, రినెగోషియేట్ చేయకపోతే , అది ఈ హౌస్‌లో చర్చకు వస్తే ,ఈ హౌస్‌లో నా కుమారుడికి సంబంధించిన కరీంనగర్‌లోని మినీ హైడ్రో పవర్ ప్రాజెక్టుకు రు. 3 చొప్పున

చెల్లిస్తున్నారు. ఇది ఏమిటి ? లేకపోతే కర్నాటకలో నా కుమారుడు చేస్తున్న మరొక రు. 150 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించి లోన్ ఎలా తెచ్చారు? ప్రపంచ బ్యాంక్ లోన్ ఎలా యిస్తుంది అంటారు. ప్రపంచ బ్యాంకు జీతగాడు అని చెప్పి చంద్రబాబునాయుడును అంటారే మీరు? ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రిని అంటున్నారే మీరు? మీకు సంబంధించిన ప్రైవేట్ ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంకు నుండి ఎలా రుణం తెచ్చారు? అంటున్నారు. ప్రపంచ బ్యాంకు టై అప్‌తో వున్న గవర్నమెంట్ సంస్థ 'ఇరుడా ' సంస్థకు లోన్ అప్లికేషన్ పెడితే, ప్రపంచ బ్యాంక్ దగ్గర లోన్ తెచ్చే ఇరుడా దగ్గర లోన్ తేవాలా, ప్రపంచ బ్యాంక్ దగ్గర లోన్ తేవాలా అని ఆలోచించి చివరకు కమర్షియల్ బ్యాంక్ దగ్గర లోన్ తీసుకున్నాము. నా కొడుకు పూర్తిగా చేశాడు ప్రాజెక్టులు. వాటిని గురించి డిస్కస్ చేస్తూ ఆనాడు గంటలు గంటలు హౌస్ సమయం వృధా చేశారే. ఆనాటి పవర్ మినిస్టర్ సుబ్బారాయుడు గారు యిక్కడే వున్నారు. ఆనాడు మంత్రిగా సుబ్బారాయుడు గారు యిచ్చిన స్టేట్‌మెంట్ చదువుతాను. ' వై.యస్. పవర్ ప్రాజెక్ట్స్ పై విచారణ జరిపే ఆలోచన లేదు' – కొత్తపల్లి . అన్నవరం నుండిం ఏప్రిల్ 4, 2003 సంవత్సరంది. ఆరోజు అంటాడు అధ్యక్షా.
మ.1.30

పవర్ మినిస్టరు గారు స్టేట్‌మెంటు ఇలా ఉంది. సిఎల్పి నేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన మినీ హైడల్ పవర్ ప్రాజెక్టులతో బాటు రాష్ట్రంలోని 27 హైడల్ పవర్ ప్రాజెక్టుల అనుమతులు, పని తీరు, ఆ ప్రాజెక్టులు ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎటువంటి సమీక్ష జరిపే ఉద్దేశ్యం లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు చెప్పారు. అధ్యక్షా, ఇక్కడేమో హౌసులో చర్చ చేస్తారు. మళ్లీ వాటికి సంబంధించి సమీక్ష జరపడం లేదని అంటారు. శుక్రవారం అన్నవరంలో విలేఖరులతో మాట్లాడుతూ, రాజశేఖర రెడ్డి కుటుంబానికి చెందిన విద్యుత్ ప్రాజెక్టులు నిబంధనలకు లోబడే ఉన్నాయని, విచారణ జరిపించాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని ఆయన స్పష్టం చేశారు. అన్నీ సవ్యంగా ఉన్నపుడు మరి అసెంబ్లీ సమావేశాలలో రాజశేఖర రెడ్డి గారి ప్రాజెక్టుల గురించి అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు ఎందుకు ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించగా, మంత్రి గారు సమాధానం ఇస్తూ, ట్రాన్స్‌కో విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగినట్లు కాంగ్రెసు సభ్యులు తరచు ఆరోపణలు చేస్తూవుండటంతో అన్ని ప్రైవేటు ప్రాజెక్టుల నుంచీ ఒకే విధంగా కొనుగోళ్లు చేస్తున్నామని వివరించేందుకు రాజశేఖర రెడ్డి గారి విద్యుత్ ప్రాజెక్టుల గురించి ప్రస్తావించవలసి వస్తోందని వివరించారు.

ఇదేమిటి అధ్యక్షా? ఏ విధమైన ఇర్రెగ్యులారిటీ లేకపోయినా ఏదో విధంగా రాజశేఖర రెడ్డి కుటుంబానికి పవర్ ప్రాజెక్టులు ఉన్నాయని అంటే, ఎవరేమైనా ధారాదత్తం చేస్తే వచ్చాయా అవి? చంద్రబాబు నాయుడు గారు ఉచితంగా డబ్బు సహాయం చేస్తే నేను పెట్టుకున్నానా? నా కుటుంబ సభ్యులు పెట్టుకున్నారా? ప్రతి సారీ సమయం వచ్చినపుడల్లా నా గురించి, నా కుటుంబ సభ్యుల గురించి మాట్లాడటం వారికి అలవాటైపోయింది. నా కేరెక్టర్ ఎసాసినేట్ చేస్తే వారికి పండగ. వారికి ఏదో విధంగా పబ్బం గడుపుకోవడమే తప్ప వేరే మరొకటి లేదు.

ఎన్నికలు అయిపోయాయి. ప్రధానంగా సాగునీటి అవసరాలు, త్రాగునీటి అవసరాలు తీర్చడానికి మా ప్రభుత్వానికి ప్రధాన కర్తవ్యాలుగా ఉంటాయి. వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేకమైన కృషి చేస్తామని, గడచిన 10 సంవత్సరాలలో రాష్ట్రంలో సేద్యపు నీటి రంగాన్ని పూర్తిగా విస్మరించడం వల్ల ఎన్ని రకాల ఇబ్బందులు వచ్చాయో చాలా గట్టిగా చెప్పాము. ఎన్నికలలో ప్రజల వద్దకు వెళ్లినపుడు దీనిని ప్రధానాంశంగా ప్రచారంలో వాడుకున్నాం. ఎన్నికలు అయిపోయాయి. ఒక వారం రోజులు కూడా కాకుండానే చాలా గట్టిగా ప్రయత్నం చేశాము. సేద్యపునీటి రంగానికి సంబంధించి రాష్ట్ర అవసరాలు పూర్తిగా తీర్చాలని, గోదావరి నదిలో వృధాగా పోతున్న 3000 టిఎంసి నీటిని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి వాడాలని, ఆ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాము. అంతకు ముందు పూర్తిగా కోల్డ్ స్టోరేజీలో, కప్‌బోర్డుల్లో ఉన్న ప్రాజెక్టు రిపోర్టులను బయటకు తీసి, పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి పెద్ద ఎత్తున కార్యక్రమాలకు ప్రయత్నాలు చేస్తే, టెండర్లు పిలిస్తే, ప్రీక్వాలిఫికేషన్సు చేస్తే, ప్రీక్వాలిఫికేషన్సులోనే

విపరీతమైన అవినీతి జరిగిందని, కమిషన్లు ముట్టాయని, రూ.2 వేల కోట్లు కమిషను తిన్నారని రూ.4 వేల కోట్లు కమిషన్లు తిన్నారని నోటికి తాళం లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడే కార్యక్రమం చేశారే!

డా.ఎన్. జనార్ధన రెడ్డి : మేము ప్రూవ్ చేస్తాము.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఏమిటయ్యా మీరు ప్రూవ్ చేసేది? హైకోర్టు అయిపోయింది. ఆఖరుకు సుప్రీం కోర్టులో కూడా మేమిచ్చిన టెండరు విధానంలో ఏమాత్రం తప్పు లేదని తీర్పు ఇచ్చినప్పటికీ రోజూ ఈ విధంగా నిస్సిగ్గుగా మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారు. వీరికి చిత్తశుద్ధి ఉందా? వీరికి ఒకటే – గడచిన 10 సంవత్సరాలలో ఒక్క ప్రాజెక్టు కూడా మేము కట్టలేకపోయాము. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది. వచ్చే 5 సంవత్సరాలలో 31 ప్రాజెక్టులు కడతామంటున్నారు. వాళ్లు ఆ ప్రాజెక్టులు కడితే మాకు పుట్టగతులు ఉండవని భయం ఏర్పడింది వారికి. ఇష్టం వచ్చినట్లు అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. చిత్తశుద్ధితో మేము మాట్లాడుతున్నాం. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేందుకు ఆ దిశలో పోతున్నాం.

అధ్యక్షా, మా అదృష్టం కొద్దీ సుప్రీం కోర్టు కూడా త్వరగానే తీర్పు ఇచ్చి, ఏ విధంగానూ ఇర్రెగ్యులారిటీ లేదని చెప్పేక, ఆ ప్రాజెక్టుల గురించి పెద్దగా మాట్లాడే అవకాశం వీరికి లేకుండా పోయింది.

ఇంతలో పరిటాల రవి హత్య వచ్చింది. ఈ హత్యా ఉదంతంలో నా కుమారుడు జగన్మోహన రెడ్డికి, మా క్యాబినెట్‌లో ఉన్న దివాకర రెడ్డి గారికి సంబంధం ఉందని చెప్పి, ఎఫ్ఐఆర్‌లో వారి పేర్లు ప్రస్తావించడం జరిగింది. చిత్తశుద్ధి ఉన్న వాళ్లం కాబట్టి, మేము దాచుకోవాల్సింది ఏమీ లేదు కాబట్టి నిష్పక్షపాతమైన ఎంక్వయిరీకి సిద్ధమని ప్రపంచానికి తెలియాలి. వారు గవర్నరు వద్దకు వెళ్లి అడిగిన 24 గంటలు కూడా ఆలస్యం చేయకుండా జనవరి 24న మధ్యాహ్నం 2–3 గంటల ప్రాంతంలో హత్య జరిగితే రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎఫ్ఐఆర్‌లో నా కుమారుడి పేరు, దివాకర రెడ్డి గారి పేరు ప్రస్తావించబడితే అంతకు ముందు 24వ తేదీ సాయంత్రం 4–5 గంటల మధ్యలోనే చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష నేతగా గవర్నరు గారి వద్దకు వెళ్లి, దివాకర రెడ్డి, జగన్మోహన రెడ్డి గార్లను కుట్రదారులుగా చేర్చాలని 4–5 గంటల మధ్య లోనే గవర్నరుకు చెప్పినట్లు ఆ విధంగా టీవీ కెమెరాలకు చెబితే మేము ఆలస్యం చేయలేదు.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు తమ సీట్ల నుంచి ముందుకు వచ్చారు. అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. He will come to the subject.

మ . 1 . 40

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, దె ఆర్ కంట్రోలింగ్ ..........

MR. SPEAKER: I have called him. Take your seats. I have calledl him. Take your seats.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇదేహౌస్‌లో ఆర్‌డిఎస్ ఇష్యూ వచ్చినపుడు నామీద , జనార్ధన రెడ్డిగారి మీద ఏదోవిధంగా ఆరోపణలు చేస్తూ, ఎదురుదాడి చేశారు . అప్పుడు కూడా నేను చెప్పాను . మీరు ఎదురుదాడి చేస్తే మళ్లీ చేయాల్సిన అవసరం లేదు . ఆర్‌డిఎస్‌ను పక్కదారి పట్టించడం కోసం కావాలని ఎదురుదాడి చేస్తున్నారు అని చెప్పాము . ఈ రోజు రికార్డులు వైరిఫై చేసి రూలింగ్ ఇవ్వాలి . ముఖ్యమంత్రిగారు లేచారు ఏమి మాట్లాడారు . ఒక

తోడల్లుడు ఆ ప్రాజెక్టు తీసుకున్నారు అనిచెప్పే విషయం తప్ప ఆరోపణలు ఏమీ చేయలేదు . ఎక్కడనుండి స్టార్ట్ చేశారు ? ఏమి మాట్లాడుతున్నారు? ఆయన కుటుంబం గురించి, రాజకీయ హత్యల గురించి, గత చరిత్ర గురించి, ఆయన చరిత్ర గురించి చెబుతున్నారు . ఈ విధంగా మీరు ఫ్రీగా ఇస్తారా ? అదే విధంగా ఎవరు ఏదన్నా మాట్లాడవచ్చు, ముఖ్యమంత్రిగారే ఆదర్శం, మీరు మాట్లాడేది మీరు మాట్లాడవచ్చు, వారు మాట్లాడేది వారు మాట్లాడవచ్చు, అపోజిషన్ పార్టీ మాట్లాడండి అంటే ఎవరికీ బాధ లేదు . దీనిపై ఒక రూలింగ్ ఇవ్వండి, ముఖ్యమంత్రిగారికి ఒక రూలింగ్, మాకు ఒక రూలింగ్ అని మీరు ఒక రూలింగ్ ఇవ్వండి . ఆ తరువాత ఆర్‌డిఎస్ పై ఒక రూలింగ్ కన్‌సైన్ చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది . తప్పించుకోవాలని ఆర్‌డిఎస్ తప్పించి మిగిలినవి మాట్లాడడం మంచిది కాదు . ముఖ్యమంత్రిగారు ఇక్కడ మాట్లాడినదానిపై మీరు ఒక రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు) ః అధ్యక్షా, ఈ విధంగా ఈ హౌస్‌ను గత కొంతకాలం నుండి, కొన్ని సంవత్సరాల నుండి మిస్‌యూజ్ చేసి వారి కుటుంబసభ్యులపైన అభియోగాలు మోపుతూ వచ్చారు . ఒక్కొక్కరికి ఒకటి చెబుతూ వస్తున్నారు . ఏదయితే పర్సనల్‌గా ఎలిగేషన్స్ చేశారో, ఇంతకుముందు కూడా చేసి ప్రూవ్ చేయలేక తోకముడుచుకుని ఏ విధంగా కూర్చున్నారో చెబుతున్నారు . అలాంటివి చెప్పడంలో పొరబాటు లేదు . కేవలం క్లారిఫై చేస్తున్నారు . ఈ హౌస్ ఇంతకుముందు చర్చ ఏ విధంగా జరిగిందనేది మాత్రమే చెబుతున్నారు .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః నో మోర్ డిస్కషన్ . వారు మాట్లాడిన తరువాత మళ్లీ మీకు ఏదన్నా ఫర్‌దర్‌గా కావాలంటే I will give you. I have made it clear. I have to set the records straight. There are two aspects. One is allegations made against the Chief Minister and the second is on the subject. The Chief Minister is reacting to the first one. The second part is there and definitely he will react to it. అవునండీ . ఆ సబ్జక్టు పైన మినిస్టరుగారు క్లారిఫికేషన్ ఇచ్చారు . ఇచ్చిన దానిపై he will react to it. I said I will come back. You should allow the Leader of the House to give his clarification on the issue. I have made it very clear. He is very much entitled. He is well within his right to clear the aspersions cast on him. After him definitely we are discussing the RDS subject.

( అంతరాయం )

He has to react to any allegations made against him or his family members. After that there is need for further explanation. Definitely he will give. After CM reply if you have got any doubts I will definitely come back to you. I have made the issue very clear. The Leader of the Opposition has also made his point clear. I said that I will set the records straight.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు గారు కొంచెం సంయమనం పాటించాలని కోరుతున్నాను . ఆయన లేచి మాట్లాడే ప్రయత్నం చేసినపుడు, ఆయనకు అవకాశం ఇచ్చినపుడు మాకు సంబంధించిన ఒక నలుగురు సభ్యులు లేస్తే మీరు కంట్రోల్ చేస్తున్నారు అని కోపానికి వచ్చారు . మేము మాట్లాడుతుంటే, వెనుకనుండి మీవాళ్లను అందరినీ ముందుకు రమ్మని చేయవూపి, ముందుకు పంపుతున్నారు . ఇది ఎక్కడి పద్ధతండీ ? ప్రతిపక్ష నాయకుడుగా మీరు చేయాల్సిన పని ఇదా ? ఆర్‌డిఎస్‌కు జవాబు ఇవ్వకుండా తప్పించుకోడానికి ఏదోదో విషయాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నామని ప్రతిపక్ష నాయకుడు గారు అన్నారు . తప్పించుకునే అలవాటు మాకు ఎప్పుడైనా ఉందా ? ఎటువంటి సిట్యుయేషన్ అయినా I have got the habit of facing it head on.

( పాలకపక్షం వైపు నుండి చప్పట్లు )

ఇంతవరకు ఇంటా వంటా తప్పించుకునే అలవాటు లేదు . మోసం చేసే అలవాటు నాకు లేదు . ఒకటి చెప్పి ఇంకొకటి చేసే అలవాటు నాకు అసలు లేదు . వెన్నుపోటు పొడిచే అలవాటు జీవితంలోనే అలవాటు పడలేదు .

( పాలకపక్షం వైపు నుండి షేమ్, షేమ్ అని కేకలు )

మీరు గమనించే ఉంటారు . ఇదే హౌస్‌లో ఐ ఎం ఎఫ్ ఎల్ లిక్కర్‌కు సంబంధించిన రేట్ల గురించి డిస్కషన్‌కు వచ్చినపుడు మేము ప్రతిపక్షంగా అక్కడ నుండి ఎలిగేషన్ పెట్టి, ప్రతి సంవత్సరం కనీసం రు 220 కోట్లు అదనంగా ఈ కంపెనీలకు చెల్లిస్తున్నారు అని వారు అపాయింట్ చేసిన విజిలెన్స్ కమీషనర్ రిపోర్టు కోట్ చేసి రెండురోజులు అసెంబ్లీలో డిస్కస్ చేస్తే ఇక్కడనుండి జవాబు చెప్పే పరిస్థితి ఉందా ? లేకపోతే రూంలో కూర్చుని టివి లో చూశారు తప్ప ఇక్కడకు వచ్చి జవాబు చెప్పే పరిస్థితి ఉందా లేదా అనేది రాష్ట్రానికి తెలుసు .

( పాలకపక్షం వైపు నుండి షేమ్, షేమ్ అని కేకలు )

తప్పించుకున్నది ఎవరు ? జవాబు చెప్పలేక తప్పించుకుంది ఎవరు అనే విషయం రాష్ట్రానికి మొత్తానికి తెలుసు . నాకు ఎప్పుడూ అలాంటి అలవాటు లేదు . తప్పనిసరిగా నేను జవాబు చెబుతాను . దయచేసి కొంత సంయమనం పాటించాలని కోరుతున్నాను . రాజోలిబండ వ్యవహారం వచ్చింది . రాజోలిబండ కాంగ్రెస్ నెత్తికి బండ అనే మాటలు మాట్లాడారు . రకరకాలుగా ఇది జరిగిపోతుంది అన్నట్లుగా మాట్లాడారు . ఇంతచేస్తే రాజోలిబండ ఆనకట్ట దగ్గర కట్టబడుతున్న మినీ హైడల్ ప్రాజెక్టు 4 . 5 ఎం . వికి సంబంధించిన ప్రాజెక్టు . అందులో ఒక ప్రమోటరుగా నా తోడల్లుడు సుబ్బారెడ్డి వున్నారు . ఈ పవర్ ప్రాజెక్టుకు సంబంధించిన కాస్ట్ నాకు తెలిసిన మేరకు రు . 22 కోట్లు . అది ప్రొడ్యూస్ చేసే కరంటు 15 మిలియన్ యూనిట్లు . ఇది కర్ణాటక రేటు ప్రకారం తీసుకుంటే రు 4 కోట్ల వరకు వస్తుంది . రు 22 కోట్ల ప్రాజెక్టుకు కనీసం 9, 10 శాతం ఇంటరెస్ట్ వేసుకున్నా ఒక రు 2 కోట్లు దానికి సంబంధించిన రీపేమెంట్ ఇన్‌స్టాల్‌మెంట్ లేకపోతే డిప్రిసియేషన్ లెక్క తీసుకుంటే 7, 8 సంవత్సరాలలో పూర్తిగా చేయాలి . రు . 1 . 5 లేక 2 కోట్లు . ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ కు ఎంత తక్కువ అనుకున్నా అది ఒక రు 20 లక్షలు . మొత్తం రు 4 కోట్లకు ఖర్చు వస్తున్నది . రు 4 కోట్లు ఆదాయం వస్తున్నది . ఒక వేళ మిగిలేది ఉంటే రు 10, 20, 30 ప్రమోటరుకు లక్షలు ప్రతినెల మిగులుతుంది . ఇటువంటి పని ఒక రాష్ట్రానికి సంబంధించిన, మరీ ముఖ్యంగా సేద్యపునీటి రంగం అంటే చాలా ఎక్కువగా ఆలోచన ఉన్న నేను మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన 87వేల ఎకరాలకు నీళ్లు వస్తుంటే , ఆ నీళ్లు రాకుండా గండి కొట్టే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందా ?

మ.1.50

అధ్యక్షా, దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను. మీరు ఎలిగేషన్ చేయండి. ఏదైనా సబ్‌స్టాన్షియల్ మెటీరియల్ వుంటే చేయండి. ఇంత చిన్న ప్రాజక్ట్‌కు, కేవలం రు.10 లక్షలు, 20 లక్షలు సంవత్సరానికి ఆదాయం నా తోడల్లుడికి వస్తూ వుంటే, ఆయన ఆదాయం కోసం లక్ష మంది రైతుల గొంతులు నేను కోస్తానా ? Can I do it? నన్ను గురించి తెలిసిన వారు ఏ ఒక్కరూ నమ్మరని ప్రతిపక్షానికి నేను సవినయంగా మనవి చేస్తున్నాను. చిత్తశుద్ధి నాకు ఏ ఒక్క రోజూ కరువు కాదు.

అధ్యక్షా, నేను ఈవాళ హెరిటేజ్ గురించి మాట్లాడదలచుకోలేదు. హెరిటేజ్ వల్ల ఎ.పి. డెయిరీ గడచిన 7, 8 సంవత్సరాలుగా ఎంత నిర్వీర్యమైపోయిందో నేను మాట్లాడ దలచుకోలేదు. హెరిటేజ్ గత 7, 8 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం రు.2 కోట్లు ......

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మీ వాళ్లని ' లే, లే ' అని అరుస్తున్నారెందుకు ? మీరేమో ' లే, లే' అని మేము మా వాళ్లని కూర్చో, కూర్చోమని చెప్పాల్సి వస్తోంది.

శ్రీ పై.రామకృష్ణుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మా వాళ్ల చేతులు చూసి కామెంట్ చేస్తున్నారు. మేమనేది అది కాదు. మీరు చెప్పుకునే సోది మీరు చెప్పుకోండని అన్నాము.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి : థాంక్ యు రామకృష్ణుడు గారూ. నేను చెప్పేది మీకు సోది గానే కనపడుతోంది. కాని హెరిటేజ్ వల్ల ఆంధ్ర ప్రదేశ్ డెయిరీ అంతా ఎంత నాశనమై పోయిందో గమనించమని కోరుతున్నాను. Chittoor dairy was supposed to be one of the greatest and biggest dairies in the entire country. 3 లక్షల లీటర్ల పాలు వచ్చే చిత్తూరు డెయిరీ హెరిటేజ్ వల్ల ఎంత నాశనమైపోయిందనేది రాష్ట్రానికంతటికీ తెలుసు. అది మీకు సోదిలాగ కనపడుతోంది. నేను హెరిటేజ్ గురించి మాట్లాడుతూ వుంటే మీకు సోదిగా వుంది.

ఆ హెరిటేజ్‌లో ఎవరెవరు భాగస్తులు ? అప్పటి ముఖ్యమంత్రి గారు భాగస్తులు, వారి భార్య మేనేజింగ్ డైరక్టర్ కాదా ? కాని ఇక్కడేమో నా తోడల్లుడికి ఆ పవర్ ప్రాజక్ట్ విషయంలో సంబంధం వుందట. అదీ ఈ రాష్ట్రానికి సంబంధించింది కాదు. ఒకసారి పెళ్లి చేసుకుంటే భార్యకు పుట్టింటితో సంబంధం వుండదు. అటువంటిది భార్య చెల్లెలి మొగుడు. అంతేనా ఇంకా ఏమైనానా ? ఏమిటండీ ఇది ?

( తెలుగు దేశం సభ్యుల నుంచి తిరిగి అంతరాయం )

ఆయన హౌజ్‌లోకి వచ్చాడట. ఏం, రాకూడదా ? ఇదేమైనా నిషిద్ధమైన ప్రదేశమా లేక ఆయనేమైనా దొంగగా, దోపిడీదారుగా వచ్చాడా ? ఇదేమిటో నాకు అర్థం కాలేదు. అధ్యక్షా, నేను కర్నాటక మంత్రులకు ఫోన్స్ చేయించి పవర్ ప్రాజక్ట్‌ను ఇప్పించానని అంటున్నారు. లెటర్స్ వ్రాసానని అంటున్నారు. నాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. ఎక్కడైనా, ఏ ఒక్కరికైనా ఇర్రెగ్యులర్‌గా నేను పని చేయించమని అడిగితే చెప్పండి. నేను కొన్ని వందల, వేల, లక్షలాది మందికి ఉత్తరాలు వ్రాయించి వుంటాను. నేను ఈ రోజున రాజకీయాలలో ఈ స్థాయికి ఎదిగానంటే కొన్న లక్షల మందికి సాయం చేసి వుంటాను.

( తిరిగి అంతరాయం )

కడపలో ఒకసారి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన డిసిడెంట్స్ ప్లస్ తెలుగుదేశం పార్టీ వారు ప్లస్ పోలీసు వారంతా నా మీద పడితే, ఒక ఎలక్షన్‌లో కేవలం 5,550 ఓట్లతో నేను గెలిచాను. ఎన్నికలలో నేను ఎట్లా గెలిచానంటే, అందరూ చెప్పింది ఏమిటంటే, నీ ఉత్తరాల వల్లే నువ్వు గెలిచావయ్యా అన్నారు. ఎవరు నా దగ్గరకు వచ్చినా పలికే అలవాటు నాకుంది. వీలైనంత మేరకు సాయపడే అలవాటుంది. కాని నేను జనార్ధనరెడ్డి గారిని ప్రత్యేకంగా ఒకటే అడుగుతున్నాను. ఈ విషయమే కాదు, ఆ రోజు ప్రతిపక్ష నాయకుడిగా నాకున్న హోదాలో అయినా, నేను ఎక్కడైనా, ఏ ఒక్కరికైనా అన్‌డ్యూ ఇన్‌ఫ్లుయన్స్ చేసి వుంటే, ఫోన్స్ చేసి కాని, లెటర్స్ కాని వ్రాసి ఈ పవర్ ప్రాజక్ట్ రావడానికి నేను కారణమని చెప్పి రుజువు చేయాలని వారు అనుకుంటే నాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. I will appoint a judicial commission.

రుజువు చేయమని చెప్పండి. ఆ విధంగా రుజువు చేస్తే దాని మేరకు ఎటువంటి శిక్ష పొందడానికైనా నేను సిద్ధంగా వుంటాను. రుజువు చేయలేకపోతే కనీసం ఆ ఎలిగేషన్ చేసిన నాగం జనార్ధన రెడ్డి గారు తన శాసన సభ్యత్వానికి రాజీనామా

చేస్తారా అని అడుగుతున్నాను. అంతకంటే ఎక్కువ అడగను. శాసన సభ్యత్వానికి రాజీనామా చేయమనండి, కావాలంటే మళ్లీ ఎన్నికలలో పోటీ చేయవచ్చునని చెబుతున్నాను. I am ready to appoint a judicial commission for that.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

నేనేమీ అనడం లేదు. మీ ఇష్టం. మీకు కావాలంటేనే. నేను ఛాలెంజ్ చేసాను, మీకు దమ్ముందా అనే మాటలేవీ నేను మాట్లాడడం లేదు. మీరు కావాలంటే చేస్తానని అంటున్నాను. ఈ పర్టిక్యులర్ ప్లాంట్ ఎక్కడ వస్తోంది ? రాజోలిబండ ఆనకట్ట దగ్గర వస్తోంది. నాకు ఇంతకు ముందు కూడా తెలియదు, మా మంత్రిగారు ఇంతకు ముందు చదివినప్పుడే విన్నాను. ఓవర్ ఫ్లో అయ్యే నీటి మీదే, ఓవర్‌ఫ్లో అయ్యే సమయంలోనే ఈ ప్లాంట్ ఆపరేట్ చేయాలి, లేకపోతే చేయకూడదనే విధంగా గవర్నమెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ వున్నట్లు అర్థమవుతోంది. ఇదేదో ఆ గవర్నమెంట్‌ను క్లారిఫై చేసుకోగా మాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ అని చెప్పడం లేదు. We are asking the technical committee to go into all the details and all the aspects.

దీని ప్రకారంగా, నిజంగా ఓవర్‌ఫ్లో అయిన వాటర్‌ను మాత్రం వాడుకోగలిగితే, ఆ ఓవర్‌ఫ్లో అయ్యే వాటర్ పైకి పోకుండా ఈ పవర్ ప్రాజెక్ట్ ద్వారా పోతూ కరెంట్ జనరేట్ అయితే పెద్ద సమస్య వుండదని అంటున్నారు. కాని ఏ ఒక్క ప్రైవేటు వ్యక్తి చేతిలోనైనా ఇటువంటి సంస్థలు వుంటే, నాగం జనార్ధన రెడ్డిగారు చెప్పినట్లుగా – ఎందుకంటే, ప్రైవేటు వ్యక్తులు ఏ ఏ విధంగా మిస్–అప్రాప్రియేట్ చేస్తారు, ఏ విధంగా మిస్‌యూజ్ చేస్తారనేది వారికి బాగా తెలుసు. ఆ విధంగా చేస్తారనే అనుమానం ఏ ఒక్కరి మీదనైనా వుండవచ్చు.

అందువల్ల ఏ ఒక్క ప్రైవేటు వ్యక్తి చేతిలో వుండకూడదు, ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చినట్లయితే ఈ రాష్ట్రానికీ, రాష్ట్రానికి సంబంధించిన రైతులకూ నష్టం వస్తుందనే భావనతోనే మా రాష్ట్ర ప్రభుత్వం విషయం తెలిసిన వెనువెంటనే కర్నాటక ప్రభుత్వానికి ఉత్తరం వ్రాయడం జరిగింది.

మ.2.00

2003లోఅనుమతి వస్తే, ఇది ఒక్కటే కాదు, కనీసం 100 స్ట్రక్చర్స్ తుంగభద్ర, భద్ర, కృష్ణా నదిపై ఆఖరికి మంజీర పైన చిన్న పెద్ద నదుల మీద వందల స్ట్రక్చర్స్ కట్టారు. కర్ణాటకలో కట్టారు. ఆల్‌మట్టి డ్యామ్ కడితే రాష్ట్రానికి సంబంధించిన పూర్తి ప్రయోజనాలు శాశ్వతంగా సమాధి కాబడుతూ ఉంటే, ఆ రోజు మా పార్టీకి సంబంధించిన ప్రతిపక్షనాయకుడు, కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు పి. జనార్ధనరెడ్డిగారు ఆల్‌మట్టిడ్యాం వద్దకు వెళ్లి చూసేవరకూ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తనట్లు ఉన్నారు. అప్పర్ తుంగ విషయంగా దివాకరరెడ్డి గారు, వారు అందరూ వెళ్లి వచ్చే వరకూ వీరికి విషయాలు తెలియవు. అధికారం లేకున్నా రాష్ట్ర ప్రయోజనాల గురించి కొంత ఆలోచన ఉన్న వారము కాబట్టి మాకు ఎప్పుడూ, తలలో ఇవి మెదులుతూ ఉంటాయి. రాష్ట్రానికి సంబంధించిన పరిస్థితులు మాకు ఉంటాయి. వందల స్ట్రక్చర్స్‌కడుతూ ఉంటే, పూర్తిగా కుంభకర్ణుడి మాదిరిగా నిద్ర పోయి ఈ పర్టిక్యులర్ ఇష్యూలో కూడా 2003వ సంవత్సరంలో దీనికి సంబంధించిన పర్మిషన్ వస్తే, ఆ రోజు అధికారంలో ఉన్న వీరు దాని గురించి ఏమీ మాట్లాడలేదు. నేను పెద్దగా టెక్నికాలిటీస్ గురించి పోలేదు. భద్ర, తుంగభద్ర పైన కట్టిన ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ వల్ల ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో 75 టియంసి నీరు ఇంపౌండ్ అవుతుందని అన్నారు. ఎప్పుడయినా వరదవస్తే అది వేరు. ఈ ప్రాజెక్ట్ క్రింద మామూలుగా వచ్చే నీరు, దీని క్రింద శుంకేశ్వరం బ్యారేజ్ నుండి వచ్చే నీటికి సంబంధించి ఇరిగేషన్ సిస్టం, కె.సి. కెనాల్ ఇరిగేషన్ సిస్టంకానీ, మిగిలిన ఇరిగేషన్ సిస్టమ్స్‌కి రావలసిన నీరు అష్యూర్డ్ వాటర్ కనీసం ఇంపౌండ్ చేసిన వాటర్‌లో సగం కూడా కనబడ లేదు. పెద్ద ఎత్తున వాటర్ ఇంపౌండ్ చేసుకుంటూ ఉంటే, దాని గురించి ఏ మాత్రమూ పట్టించుకోని వారు పర్మిషన్స్ ఇచ్చేటప్పుడు ఏ కొంచెమూ పట్టించుకోని వారు మా దృష్టికి ఈ విషయం వస్తూనే మా ప్రభుత్వం వెంటనే స్పందించింది. జనవరిలో ఈ విషయం మా దృష్టికి వస్తూనే, వచ్చిన వారం, 10 రోజుల్లో గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటకకి

ఉత్తరం వ్రాస్తే అది మేము పొడుస్తామనీ, తంతామనీ, కొడతామని ఆ పద్ధతిలో వ్రాయాలా? చాలా మర్యాదగా వ్రాశారని అంటారా? ఆ విధంగా చెప్పే అలవాటు మాకు లేదు. మేము మర్యాదగా వ్రాశాము. తంతామనీ, కొడతామనీ, పొడుస్తామని వ్రాయలేదు. కర్ణాటకలో చిన్న ప్రాజెక్ట్ కడుతూ ఉంటే, ఆ ప్రాజెక్ట్ ఆపడానికి తగు విధమైన ప్రయత్నం చేయలేదు. అనంతపురం జిల్లాలో, కోలార్ ఆ ప్రాంతంలో ఒక ప్రాజెక్ట్ కడుతూ ఉంటే, తెలుగు దేశం పార్టీకి సంబంధించిన స్థానిక నాయకులని ఆ రోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు ప్రత్యేకంగా తన అనుమతితో వీరందరిని పంపించి అక్కడ ఏదో చేసామని వారిని అరెస్ట్‌చేయించి ఫోటోస్ చూపించడానికి అంతా అలా చేశారు. కానీ మేము పబ్లిసిటి కోసం కాదు. మేము ఈ కార్యక్రమం చేసామంటే, అసెంబ్లీలో చెప్పాము. పబ్లిసిటి కోసం పని చేయము. చిత్తశుద్ధితో పని చేస్తాము. ప్రతీ విషయానికి పర్సనల్‌గా క్యారెక్టర్ గురించి మాట్లాడడం కాదు. అలా చేసే కార్యక్రమం మంచిది కాదు. చంద్రబాబునాయుడుగారికి స్వయంగా బావమరిది బాలకృష్ణ ఇంట్లో రెండు హత్యలు జరిగాయి. ఒకటి 302 కేస్, మరొకటి 307 కేసు. ఏ ఒక్కసారైనా పొరపాటున అయినా నేను చంద్రబాబునాయుడుగారు పోలీసులకు ఫోన్ చేశారనో, సహాయం చేయమనో లేకుంటే, చంద్రబాబునాయుడుగారికి సంబంధం ఉంది, ఈ హత్య వెనక, అటెంప్ట్ టు మర్డర్ వెనక తాను ఉన్నారని నేను అన్నానా? ఏ ఒక్కసారి అనను. బాలకృష్ణ పేరు ఎక్కడైనా అన్నానా? అవతల ప్రతిపక్ష పార్టీ నాయకుడి బావమరిది ఉన్నారని అన్నానా? Why should I interfere in any such matters? అటువంటి మాటలు మాట్లాడడానికి మాకు కర్టసీ, సంస్కారం అడ్డం వస్తాయి.కానీ వారికి మాత్రం లైటెస్ట్ ప్రొవొకేషన్ లేకున్నా, ప్రొవొకేషన్‌ని సంపాదించుకుంటారు. వారు చేసే కార్యక్రమాలు ఏదో ఒక విధంగా బురద చల్లే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. మాకు వారికి ఉన్న మేజర్ తేడా ఇది. ప్రత్యూష కేసులో దేవేందర్‌గౌడ్‌గారి కుమారుడి పేరు మీడియాలో వచ్చినా, నేను ఎప్పుడైనా హౌజ్‌లో చెప్పానా? No, I never resorted to such a sort of thing.

( అంతరాయం )

It is nothing but a sheer courtesy.

( తెలుగుదేశం పార్టీ సభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

నేను ఏ ఎలిగేషన్ చేయలేదు. అది మీడియాలో వచ్చినా కూడా హౌజ్‌లో రైజ్ చేయలేదు.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, నా పేరు తీసారు.......

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మీకు ఇస్తాను.

డా.వై.ఎస్ రాజశేఖరరెడ్డిః వారి గురించి ఒక్క మాట అంటే నన్ను అనమనండి. ఒక్క మాట కూడా అనలేను. అనను. I have not made any allegations on Mr.Devender Goud.

MR.SPEAKER: I will come to you. I told you that I will give to you after Hon'ble Chief Minster finishes. వారు పూర్తి చేసిన తరువాత మీకు అవకాశం ఇస్తాను.

( ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకున్నారు )

నేను మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తానుఅన్న తరువాత ఇంకా ఏమిటి? మీకు అవకాశం ఇచ్చినప్పుడు మీరు అడగండి. Let the Hon'ble Chief Minister complete. I will come back to you.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః  ఈ రోజు హౌజ్ ఎటువంటి దీనస్థితికి దిగజారిందంటే వారు హౌజ్‌లో ఉన్నారు, మేమూ ఉన్నాము. వారు మమ్ముల గురించి మాట్లాడితే మేమూ కూడా జవాబు చెప్పవచ్చు.

**మ. 2.10**

కానీ, అధ్యక్షా, రాజకీయాలు ఎంతగా దిగజారుతున్నాయంటే హౌజ్‌లో లేని వారి గురించి, అధికారుల గురించి కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ సభ్యులు సభాపతి పోడియం వద్దకు వెళ్లారు.)

మిస్టర్ స్పీకర్ :- ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత I will come back to you. మీకు చర్చ అవసరం లేకపోతే I will leave it to you. You can not dictate terms to the Chair.

(Interruptions)

ప్రతిసారిపోడియం వద్దకు వచ్చి వెళ్లిన వెంటనే, నేను మైక్ ఇస్తానని అనుకోరాదు. I have made it very clear. ముఖ్యమంత్రి గారు పూర్తి చేసిన తరువాతే మీకు అవకాశం ఇస్తాను. I will come back to you. Please take your seats. మీరు వెళ్లి కూర్చోండి. You can not dictate terms like this. If you want to protest, you can do that. First, you kindly go and resume your seats.

(అంతరాయం )

శ్రీ ఇ.దయాకరరావు (వర్ధన్నపేట) :- మీ ఇష్టం వచ్చినట్లు హౌజ్ నడిపించుకొంటారా?

(అంతరాయం )

( తెలుగుదేశం పార్టీ గౌ.శాసనసభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

(అంతరాయం )

MR.SPEAKER : I have made it very clear. పోడియం వద్దకు వచ్చి ఇన్‌సిస్ట్‌చేసి, మళ్లీ మైక్ తీసుకోవడం is not good. I myself can not set a very bad practice like this. Kindly listen to me. ముఖ్యమంత్రి గారు పూర్తి చేసిన తరువాత మీకు అవకాశం ఇస్తాను. I have made it very clear. So, I request you to kindly resume your seat.

(Sri Chandrababu Naidu resumed his seat)

MR. SPEAKER : Rajasekhara Reddy garu, you can continue your speech.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా,ఇది కేవలం ఆరోపణలు, ప్రత్యారోపణల కోసం రైజ్ చేయడం ఏమాత్రం పద్ధతి కాదు. చేతలతో మా ప్రభుత్వం పని చేస్తోంది. వీలు ఉన్న చోటల్లా మమ్మల్ని అంటున్నారు. ఈ సభలో చెప్పు కోడానికి మాకు అవకాశం ఉంటుంది. మేము వారిని అన్నప్పుడు, వారు జవాబు చెప్పుకోడానికి అవకాశం ఇక్కడ ఉంటుంది. కానీ, హౌజ్‌లో లేని ఆఫీసర్స్‌పై నీలాపనిందలు వేయడం, 20,30 సంవత్సరాలపాటు సర్వీసు చేసి, చాలా మంచి పేరు గడించిన అధికారులను పట్టుకొని, ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడడం, ఏమాత్రం మంచి పద్ధతి కాదు. I appeal to the Leader of the Opposition and also Members of the opposition... మీరు, గత 9,10 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఈ రోజు ప్రతిపక్షనాయకుడిగా ఉండే అవకాశం మీకు వచ్చింది. ఈ అవకాశాన్ని వాడుకోండి. ప్రజాస్వామ్యంలో ఇక్కడి (పాలకపక్షం) వారు అక్కడకి (ప్రతిపక్షం వైపు) అక్కడి వారు ఇక్కడికి వస్తారు. Let us not feel bad about it. కేవలం అధికారం పోయిందని ఎందుకంత ఫ్రస్టేట్ అవుతున్నారో అర్ధం కావడం లేదు. Please do not get frustrated. Your frustration is getting reflected on your face. ఫేస్ రీడింగ్ చెప్పే వాళ్లు ఎవరైనా చెపుతారు. మీరు ఫ్రస్టేట్ అవుతున్నారు.

నాగం జనార్ధనరెడ్డి గారి గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. Let all stand together to keep the system alive. We all have our respective responsibilities. We, as a Government, has our own responsibility. being an opposition, you too have your responsibility. Let all of us stand by our responsibilities and do the job assigned to us. సిస్టమ్ పై నమ్మకం పోయేట్లు మనం చేయవద్దు. Sir, it all just like a stage play. ఒక్కో సారి ఒక్కో యాక్టర్ వస్తారు, తాను చేసే పనిని నిర్వహించి పోతారు. మీరు 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేశారు. You have done your job. మీ పరిపాలనలో పనులు బాగా జరిగాయా, లేదా అన్న విషయాలు ప్రజలు గమనించారు. వారు తీర్పు ఇచ్చారు. All this is a part of democracy. Let all of us take it the proper perspective and let us not get unusual.

**మ.2.20**

అధ్యక్షా, కానీ ఒక్క. ఈ పర్టిక్యులర్ రాజోలిబండ ఇష్యూలో రెండు విషయాలు అందరూ గమనించాలి. మిగిలిన అన్ని ప్రాజెక్టులలో కర్ణాటక గవర్నమెంట్ సింగూరు దగ్గర నుంచి మొదలు పెడితే భద్ర, తుంగభద్ర , చిన్న పెద్ద , కృష్ణా లాంటి నదుల వాళ్లు ఎక్కడెక్కడయితే వాటర్ ఇంపోర్టు చేస్తున్నారో అది వారికి సంబంధించిన అడ్వాంటేజ్ కోసం చేసుకున్నారు. కానీ ఈ పర్టిక్యులర్ పవర్ ప్రాజెక్టు వల్ల నష్టం వస్తే , నష్టం రావడానికి ప్రైయివేట్ వ్యక్తుల చేతులలో ఉంటే నష్టం రావడానికి అవకాశం వుంటుందనే ఉద్దేశ్యం మా ప్రభుత్వానికి లేదు. Sir, the Government of Karnataka and Andhra Pradesh are on the similar footing. I am not a technical fellow, but... ఆ నష్టం వస్తే ఇద్దరికీ కూడా వస్తుంది. అప్పుడు అక్కడ కర్ణాటకకు సంబంధించిన 5 లేక 6 వేల ఎకరాలకు నష్టం వస్తుంది. మనకు సంబంధించిన 87 వేల ఎకరాలకు నష్టం వస్తుంది. ఈ పర్టిక్యులర్ పవర్ ప్రాజెక్టు విషయంలో బోత్ కర్ణాటక అండ్ ఆంధ్ర ప్రదేశ్ సెయిలింగ్ ఆన్ ది సేమ్ అండ్ సిమిలర్ అని నేను అనుకుంటున్నాను. నాకు వచ్చిన అండర్‌స్టాండింగ్ మేరకు దీనిని కూడా గమనిస్తున్నాం. అందువల్ల ఒక టెక్నికల్ టీమ్‌ను అపాయింట్ చేయడం జరిగింది. టెక్నికల్ టీం ద్వారా ప్రాజెక్టు యొక్క పూర్వాపరాలను అన్నిటినీ మేము గమనిస్తున్నాం . మొత్తం మీద లీగాలిటీస్‌ను కూడా చూడాల్సి ఉంది. This has to be properly sorted out.

జనార్దన రెడ్డి లేకపోతే దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ నేను ఆగిపొమ్మంటే ఆగిపోతుందని అంటున్నారు. ఇంతకు ముందు చెప్పినట్లుగా నా తోడల్లుడు అతను ఇప్పటివరకూ రూ. 6 కోట్లు ఖర్చు పెట్టారు. ఆగిపో ఇక ఈ ప్రాజెక్టు వదిలేయి అని నేను అంటాను అనుకోండి . ఆయన ఈ రూ. 6 కోట్లు పోగొట్టుకోడానికి కూడా సిద్ధపడతాడు అనుకోండి. ఇప్పుడు ఇందులో జనార్దన రెడ్డి జోలి అవసరం లేదు. ( సభ్యులు జనార్ధన రెడ్డిని ఉద్దేశించి ) నోనో ఆర్గ్యూమెంట్‌కు వెళ్లకు . అలా

నేను అనడం భావ్యమా? ఒకవేళ అంటే కర్ణాటక ఇదే ప్రాజెక్టును మరొకరికి ఎలకేట్ చేయకుండా ఉంటుందనే గ్యారంటీ ఉందా? Is it proper on my part to do like that. నేను నా తోడల్లుడు అయినంత మాత్రాన , ఆ రోజు తెలుగు దేశం పార్టీ ఇక్కడ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఆయనకు అక్కడ ప్రాజెక్టు ఇచ్చి ఆ ప్రాజెక్టులో తాను రూ. 6 కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత ఈ రూ. 6 కోట్లూ గాలికి వదిలేయి , తుంగభద్రలో కలిసిపోయిందని అనుకో, నీవు ఈ రూ. 6 కోట్ల గురించి పట్టించుకోవద్దు, నేను చెబుతున్నాను మానుకోండి అంటే , అతను ఒక వేళ ఇందులో తన రూ. 6 కోట్లను వదులుకోడానికి సిద్ధపడ్డా Is it proper on my part to say like that ? ఇంతకు ముందు చెప్పినట్లు ఒక వేళ ఇతను మానుకున్నా ఇదే ప్రాజెక్టు ఇంకొకరికి ఎలకేట్ చేయకుండా మనం ఇవ్వకుండా ఆపుతామా? That is the reason why, we have appointed a Technical Committee. This Technical Committee will go into different aspects. డిఫరెంట్ యాస్పెక్ట్స్ ఇందులో ఈ టెక్నికల్ కమిటీని చూసి దీనికి సంబంధించి అన్ని రకాలుగానూ, ఏ విధమైన రెమిడియల్ స్టెప్స్ తీసుకోవాలి అన్నది ...let them talk to the relevant officers in Karnataka and let them come up with proper solution. అయినా ప్రైయివేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటమో లేకపోతే ఒక వేళ ఉన్న ఆ గేట్స్‌కు సంబంధించిన జాయింట్ మేనేజ్‌మెంట్ ఏమైనా ఉందా? ప్రైయివేట్ వ్యక్తుల చేతుల్లో ఉండటమే తప్పు అయితే గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటకతో మాట్లాడి వారి ప్రభుత్వం, మన ప్రభుత్వం కలిసి చేసుకోవడమా, లేకపోతే మరో విధరగా చేయాలా అన్న విషయమై ఆలోచన చేయాలి. నేను ఒక విషయం మనవి చేస్తాను. ఈ రోజు చిత్త శుద్ధితో మేము మా పనులు చేస్తున్నాం . మరీ ముఖ్యంగా మహబూబ్ నగర్‌కు జిల్లాకు సంబంధించి ఎన్నెన్ని సార్లు మాట్లాడామో అందరికీ తెలుసు. నేను అక్కడ ప్రతి పక్ష నాయకుడుగా ఉన్నప్పుడు, అంతకు ముందు ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఉన్నప్పటి నుంచీ కూడా ఈ ప్రాంతాలకు సంబంధించిన ప్రజలతో నాకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయి. ఆ జిల్లాను నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత నేను అక్కడికి వెళ్లినప్పుడు మా పార్టీకి సంబంధించిన వాళ్లు చాలా మంది దానిని దత్తత తీసుకోవలసిందిగా నాకు చెప్పారు. కానీ నేను అంతకు ముందు దత్తత తీసుకున్న వారు సక్రమంగా పనులు చేయలేదు. కాబట్టి మళ్లీ నేను దత్తత తీసుకోవాలనే కార్యక్రమాన్ని అనౌన్స్ చేయలేదు. కానీ ఆ జిల్లాకు సంబంధించిన కనీసం 10, 20 లేక 30 లక్షల ఎకరాలకు కొత్తగా నీటిని ఇప్పించాలనే ప్రయత్నం మాత్రం చేస్తున్నాం . ఆ ఆలోచన తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పుడు చేసిందా? ఇప్పటికే టెండర్స్ ఫైనలైజేషన్ స్టేజ్‌లో బీమా లిఫ్ట్ కు సంబంధించిన రూ. 1400 కోట్ల టెండర్స్ ఫైనలైజ్ చేశాం . కల్వకుర్తి రూ. 1492 కోట్ల టెండర్స్ ఫైనలైజ్ అయినట్లున్నాయి. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుల యొక్క బ్యాలెన్సు వర్క్స్‌కు సంబంధించిన దాదాపు రూ. 50 కోట్ల పనులకు టెండర్స్ పిలవడం జరిగిందనుకుంటున్నాను. ఆర్‌డిఎస్ ఇప్పుడు అనుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన మోడ్రనైజేషన్ ఇన్వెస్టిగేషన్ జరుగుతోంది. దానికి రూ. 75 కోట్లు దానికి ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్స్ ఫైనలైజ్ చేసే కార్యక్రమాల్లో 12 ప్యాకేజీలు, కేటగిరీ 2 కు సంబంధించిన కంట్రాక్టు రూ . 800 కోట్లు . మా కంటే మీకు ఎక్కువ తెలుసు. రూ. 800 కోట్లకు సంబంధించిన పనులు కొన్ని ఎలకేషన్స్ వస్తే ఏమి చేయాలో గవర్నమెంటు పరిశీలన చేస్తున్నది. ఇవన్నీ చేస్తున్నప్పటికీ, ఒక విషయాన్ని మీకు చెప్పాలి. రాజోలిబండ ఆయకట్టుకు సంబంధించిన చిట్టచివరి ఆయకట్టుదారునికి తన ఎకరం ఏదో ఒక విధంగా నీళ్లు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయడంలో మా ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుంది. ఇక్కడికి రావలసిన నీరు , నదులు కలిపి కర్నూలుకో మరో చోటుకో తీసుకు పోవలసిన అవసరం నాకు లేదు. ఎవరికి రావలసిన నీరు వారికి, ఎవరికి సంబంధించిన అధికారం వారికి, ఎవరికి సంబంధించిన హక్కు వారికి ఉంది. అది ప్రొటెక్టు చేస్తూనే, ఇంకా మిగిలిన సహాయం చేసి వారికి నీరు ఇవ్వడానికి ఏదో విధంగా ప్రయత్నం చేయవచ్చు . మహబూబ్ నగర్ జిల్లా మొత్తం తెలంగాణా జిల్లాలలో అత్యంత వెనుకబడ్డ జిల్లా. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోనే మహబూబ్‌నగర్ జిల్లా వెనుకబడ్డ జిల్లాగా ఉంది. ఇంకోటి ఉందా , అంటే, అనంతపురం ఉంది. ఇంత వెనుకబడిన జిల్లాకు సంబంధించిన ఆయకట్‌దారుల నోట మట్టి కొట్టే కార్యక్రమాన్ని నేను చేస్తానా అధ్యక్షా? కేవలం 10, 20 30 లక్షల రూ పాయలు నా తోడల్లునికి వచ్చేలా చూస్తానా? నా ప్రభుత్వాన్ని పణంగా పెడతానా అధ్యక్షా? ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఎంతో నమ్మకం నా పైన పెట్టుకుని మా పార్టీని గెలిపించారు. అలా గెలిపించి వారు నన్ను ముఖ్యమంత్రి గా చేస్తే , నేను పొరపాటుగా ఇటువంటి ఆలోచనచేస్తానా? నా కలలో కూడా

ఇటువంటి ఆలోచన వచ్చినా సరే నాకు పుట్టగతులు అనేవి ఉండవనే విషయం నాకు తెలుసు. Take it from me, I will do nothing against the interests of the farmers. అటువంటి పనులు చేసే అలవాటు గానీ ఆలోచన గానీ ఈ జన్మకు కాదు, మళ్లీ జన్మ కలిగినా నేను చేయనని మనవి చేస్తున్నాను. థాంక్యూ.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, I hope you will not adjourn the House as per our discussion. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు టూ టైమ్స్ ఒక పర్సనల్ విషయాన్ని ఇక్కడకు తీసుకు వస్తున్నారు. అధ్యక్షా, వారు స్పష్టంగా రెండు సార్లు అన్నారు. ఎక్కడో వార్తలో వస్తే నేను ఇక్కడ హౌస్‌లో సరిగా లేపలేదని అన్నారు. బహుశా వారు మరచి పోయి ఉంటారు. When I was Home Minister... హోం మినిస్టరుగా ఉన్నప్పుడు ఈ సబ్జెక్టు వచ్చింది. కొంత మంది కావాలని చెప్పి దీనిని ఏదో రకంగా , కొంత పుకార్లు పుట్టించి, చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తారు. అధ్యక్షా, రాజకీయాలలో ఉన్నప్పుడు రకరకాల కార్యక్రమాలు చేస్తారు. ఆ విధంగా వచ్చినప్పుడు హౌస్‌లో ఈ డిస్కషన్ వచ్చింది. I want to recall the things happened during that time. హౌస్‌లో డిస్కషన్ వచ్చినపుడు ఇమీడియట్‌గా సిబిఐ ఎంక్వయిరీ వేశారు.
మ.2.30

The day to day investigation has been done under the supervision of High Court. బహుశ ఆంధ్రప్రదేశ్ హిస్టరీలో ఏ కేసులో ఏది కూడా ఇంత సీరియస్‌గా డె టుడే బేసెస్ లోపల కంప్లీట్‌గా ఇన్‌వెస్ట్‌గేషన్ చేసినది లేదు. ఆరకంగా under the supervision of High Court జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారిని నేను ఒకటి అడగదల్చుకున్నాను. Now, you are the Chief Minister of the State. మీరు 1, 2 సార్లు ప్రస్తావన తీసుకొచ్చారు, ఇన్‌డైరక్టుగా ఏదో చెబుతున్నారు. నేను ఎలిగేషన్ అనుకుంటేనే చెబుతు వున్నారు. ఇప్పుడు ప్రభుత్వం మీ దగ్గర వున్నది ఆ రోజు జరిగిన సంఘటనపై ఆ అమ్మాయి చనిపోయినపుడు కనీసం మా పిల్లలు ఈ రాష్ట్రంలో ఉన్నారని ప్రూవ్ చేస్తే నేను రాజకీయల నుంచి సన్యాసం తీసుకుంటాను. ఎక్కడో అమెరికాలో చదువుకుంటే పిల్లలు ఎవరో ఒకరు చెప్పినారు, ఎవో పేపర్లో రాశారని చెప్పి, అది కూడా ఊహాజనితంగా రాసినట్టు చెప్పి మీరు ఆ రోజు తీసుకొని వచ్చి నానారభస చేయడానికి ప్రయత్నాలు చేసినారు. అసెంబ్లీ రికార్డ్సులో స్పష్టంగా వున్నది. వారు అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు వారిని నేను ఆప్షన్ అడిగినాను. జుడిషియల్ ఎంక్వైరీనా, సిబిఐ ఎంక్వైరీ కావాలా which enquiry do you want? ఏమి ఎంక్వైరీ వేస్తారో వేసుకోండి నాకు అభ్యంతరం లేదని చెప్పారు. మిగతా అపోజిషన్ వాళ్లు సిబిఐ వేస్తే పెఫర్‌బుల్ అని చెప్పారు. ఆ విధంగా సిబిఐ ఎంక్వైరీ వేశాము. సిబిఐ ఎంక్వైరీ జరిగింది. దాని పైన హైకోర్టు టేకప్ చేసింది ఇంత జరిగిన తరువాత ఈరోజు మీరే అధికారంలో ఉన్నారు, ఆ సంఘటన జరిగినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లయితే నేను రాజకీయల నుంచి వెళ్లిపోతాను. నేను వాళ్ల సన్ మీద కానియండి, వారి మీద కానియండి unless and until there is substantial evidence, I never enquired into the matter. ఎవరన్నా ఇన్‌ఫర్మేషన్ ఉంటే తప్ప. సూట్‌కేసు బాంబ్ కేసు అప్పుడు I told very clearly to the police officers that unless there is proper information, I will not pursue it నేను చాలా స్పష్టంగా చెప్పాను. If you do not have proper information, do not initiate action. This is what I told to them. మీరుఈ రోజు ఆ విధంగా అనఅవసరమైన విషయాల్లో ఇది అంతా వారు ట్యాక్టిస్ చేస్తున్నారు. ఎవరు గట్టిగా మాట్లాడితే వాళ్లయొక్క గొంత నొక్కాలనే దాని మీద ఏదో రకమైన ట్యాటిస్ ఏదీ అనజాలక చేస్తున్నారు. ఇటువంటి విషయాల్లో అభూత కల్పనలు ఒక ముఖ్యమంత్రి లెవెల్లో ఉన్నటువంటి వ్యక్తి ఈ విధంగా మాట్లాడం ధర్మం కాదు. అతను ఒక చాలెంజీ ఇస్యూ చేశారు. మేము మొత్తం రాష్ట్రంలో బ్రహ్మాండమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నాము అన్నారు. మేము అడిగిందోమో ఆర్‌డిఎస్ మీద దీని మీద జుడిషియల్ ఎంక్వైరీ వేయడానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు. ఆ రోజు కూడా ఇరిగే షన్ ప్రాజెక్టుల మీద చాలా స్పష్టంగా మాట్లాడుతూ నేను ఆఫర్ చేశాను. I am sticking on to my allegation that more than thousand crores of rupees have been misused. ఇది ఒకవేళ కాదు అనుకుంటే మేము అందరం రాజకీయల నుంచి వదిలివేస్తాము.

{interruptions}

కోట్ల రూపాయలు దోచుకు తింటున్నారు. ఈ ప్రాజెక్టులు ఈయన సొంతం కోసం డబ్బుల కోసం కడుతున్నాడు. కనుక ప్రాజెక్టుల పేరుతో దోపిడిని ప్రూవ్ చేయలేకపోయినట్లయితే తెలుగుదేశం పార్టీ మొత్తం పార్టీ ఇక్కడ నుంచి వెళ్లిపోతాము. మొత్తం రాజీనామా చేస్తాము ఎగైన్ యాక్సెప్టు చేయమని చెప్పి నేను ఛాలెంజి చేస్తున్నాను. రాజశేఖరరెడ్డిగారిది పచ్చి మోసం .

MR. SPEAKER: Please get into the subject.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు వారి పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పారు. దాని గురించి నేను కాని మరొకరు కాని మాట్లాడే దానికి సిద్దంగా లేము. వారిని ఆలోచించమని కోరుతున్నాను. సుప్రిం కోర్టు వరకు వెళ్లి ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన తీర్పు వచ్చిన తరువాత..........................................................

(అంతరాయం)

వారు మాట్లాడుతూవుంటే మేము విన్నాము. రెండు మాటలు వినే ఒపిక లేకుండా ఇది ఎక్కడ నేర్చుకున్నారు అయ్యా, ఏమిటి గోల ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించినంతవరకు వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్లి అంతమైనటువంటి తీర్పు వచ్చింది. ఇప్పుడు ప్రాజెక్టులలో పనులు చేస్తున్నారు. మీ ఉద్దేశ్యం జుడిషియల్ ఎంక్వైరీ వేసి పనులు అన్ని ఆపివేసి జుడిషియల్ ఎంక్వైరీ 2,3 సంవత్సరాలు పూర్తి అయ్యే వరకు కూడా ఈ ప్రాజెక్టులు ఆపమనా? జుడిషియల్ ఎంక్వైరీ సుప్రీం కోర్టు కంటే మించింది అవుతుందా ఆలోచించండి. అందువల్ల జనరలైజ్ చేసి మాట్లాడబాకండి. దయచేసి మీరు ఆర్‌డిఎస్ ప్రాజెక్టు గురించి దాని ఇబ్బంది ఏర్పడుతుంది అనే మాట మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు వివరణ ఇచ్చారు. అందుకోసం జాగ్రత్త తీసుకోండని అందరు అభిప్రాయాలు చెప్పారు. లేకపోతే రైతాంగం నష్ట పోతుంది అంతవరకు పరిమితి ఉండాలి కాని జనరలైజ్ చేసి ప్రాజెక్టులకు విఘాతం కట్టేరకంగా మాత్రం మీరుఆలోచన ఉండకూడదని కోరుతున్నాను.

MR. SPEAKER: Let us leave the challenges and confine to the discussion on R.D.S. subject.

SRI T. DEVENDER GOUD: I want to clarify one thing to Rosaiah garu. ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారు హైకోర్టు, సుప్రీం కోర్టు ప్రస్తావన ఇక్కడ తెస్తున్నారు. అది ఏదో వీళ్లు చేసే పనులకు అన్నిటికి ఆమోదముద్ర వేసినట్లుగా చెబుతున్నారు. అక్కడ ఉన్నటువంటి ఒకే పాయింటు, అక్కడ కాంట్రాక్టు ఇచ్చారు. మీరు కాంట్రాక్టు కాన్సిలేషన్ చేయాలి. అవి ఇమిడీయట్ చెప్పిన తరువాత క్యాన్సిలేషన్ చేయకుండా వర్క్సు అవార్డు చేశారు. వర్క్సు అవార్డు చేసినందుకు వాళ్లు ఏమి అన్నారు మాకు నష్టం వస్తుంది కనుక ఇది క్యాన్సిలేషన్ చేయకూడదు అనే దానిపైన హైకోర్టు అన్నది ఆల్‌రెడీ అవార్డు చేసి వుంటే మాత్రం You allow them ఇవి అన్ని సుప్రీం కోర్టు బలపర్చింది that is the only limited point before the court.

ఇక్కడ మేము అంటున్నాము టోటల్‌గా వేల కోట్ల రూపాయలు మీరు అవినీతికి పాల్పడుతున్నారు. టెండర్సులో అవినీతి జరుగుతోంది. మా పార్టీ తరుపున మేము ప్రూవ్ చేస్తాము వేల కోట్లరూపాయలు తింటున్నారు. ప్రతి రోజు ఆఫీసర్సు గురించి చెప్పారు. వాళ్లు ఏమి అంటున్నారు అంటే ఆఫీసర్ల గురించి ఎలిగేషన్ చెబుతున్నారు.

MR. SPEAKER: Let us leave the challenges and get into the subject.

{interruptions from treasury benches}

SRI T. DEVENDER GOUD: I stand by it, including your officer, which I have mentioned in this House.వాళ్లతో సహా ఖచ్చితంగా ఏజంట్లుగా వాళ్లు ఉన్నారు. వాళ్లు డబ్బులు వసూలు చేసి ఇస్తున్నారు. మేము ప్రూవ్ చేస్తాము, చేయకపోతే రాజకీయాల నుంచి తెలుగుదేశం పార్టీ ......................................................

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, చాలా రోజుల నుంచి అటువంటి మాట మాట్లాడుతున్నారు. వారికి ఈ రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ఇష్టంలేదు. మీరు స్పెసిఫిక్‌గా వేల కోట్ల రూపాయలు తిన్నారని ఆయన అంటున్నారు. మరొక ఆయన 3 వేల కోట్ల రూపాయలు అంటున్నారు, వాళ్ల వాళ్ల మధ్యనే వేల కోట్ల రూపాయలు తేడా వున్నది. ఒక ఆయన వెయ్యి కోట్ల రూపాయల అంటే ఇంకొక ఆయన మూడు వేల కోట్ల రూపాయలు అంటున్నారు, ఒక ఆయన మొత్తం 2,913 కోట్ల 37 లక్షల 13 రూపాయలు అంటున్నారు. ఈ ఆరోపణలు విషయం దేవేందర్‌గౌడ్‌గారు మీ దగ్గర స్పెసిఫిక్‌గా ఏదైనా ఒక ఆరోపణ వుంటే మాకు ఇవ్వండి ప్రభుత్వం విచారిస్తుంది.

MR. SPEAKER: Please get into the subject. Now, we will leave it.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, గౌరవనీయులు రోశయ్య గారిని ఒకటి అడుగుతాను.He is the Finance Minister of the state. నేను వేరే విషయాల గురించి తరువాత మాట్లాడుతాను.As a Finance Minister వారిలో ఉన్నటువంటి ఇద్దరు సీనియర్ మినిష్టర్సును మీ దగ్గర ఫైల్సు తీసుకొని రమ్మనమనండి, let him bring the relevent files to your chambers. కనీసం మీ దగ్గర డిస్కస్ చేద్దాము మీ దగ్గర ఒకవేళ ప్రూవ్ చేయకపోతే మేము వెనుకకు అవుతాము తప్పనిసరిగా , ఎన్నో వందల కోట్లు తింటున్నారు. ఎట్లా ఎస్టిమేట్సు మారుస్తున్నారో. ఈ విధంగా వేల కోట్ల రూపాయలు తింటున్నారు. మీ దగ్గర కూర్చొందాము , ఎలిగేషన్ ప్రూవ్ చేయకపోతే ఎలిగేషన్ మేము వెనక్కితీసుకుంటాము. రాత్రికి రాత్రే ఎస్టిమేట్సు మారుస్తు న్నారు. వేల కోట్లరూపాయలు తింటున్నారు. మీ యొక్క సమీక్షంలో పరిశీద్దాము We are not asking any thing more than that.

MR. SPEAKER: You have made your point very clear. We will close the issue now. I am closing the issue after this.
మ.2.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నేను వారితో వాదప్రతివాదాలు, ఎక్రాస్ ది టేబుల్ డిస్కషన్స్ అవుతాయనే ఆలోచనతో మాట్లాడటంలేదు. నేను వారికి చెప్పాను. ఇప్పుడు వారు ఏమంటున్నారంటే ఫైల్స్ మీవద్దకు తీసుకురండి, ఏ ఎస్టిమేట్ ఎలా మారింది, దాంట్లో ఎన్ని వేల కోట్ల రూపాయలు ఉంటాయో అంచనావేసి చెబుతామని అంటున్నారు. నేనడిగింది ఏమంటే మీవద్ద ఏదైనా సమాచారం ఉంటే దయచేసి ఇవ్వండి, గవర్నమెంట్ విచారిస్తుందని అడిగాను. మరొక విషయం ఏమంటే మీరు కూడా చాలాకాలం, 9 ఏళ్లపాటు గవర్నమెంట్ నడిపారు. ఆ 9 ఏళ్ల కాలంలో అనేకమైన ఆరోపణలు మీపైన వచ్చాయి. మీ 9 ఏళ్ల పదవీకాలంలో ఫలానా విషయంలో మేము విచారణకు అంగీకరించాము, విచారణకు ఆదేశించామని ఒక్క ఉదాహరణ చెప్పమనండి. వందల కోట్ల రూపాయలు, వేల కోట్ల రూపాయలు దుర్వినియోగమయ్యాయి. నైతికంగా అటువంటి డిమాండ్ పెట్టే రైట్ మీకు లేదు దేవేందర్‌గౌడ్‌గారు.

MR. SPEAKER: We are closing the issue after this. జనార్ధనరెడ్డిగారూ, ముఖ్యమంత్రిగారు, మంత్రిగారూ ఆర్.డి.ఎస్.పైన చెప్పారు. ఫర్‌దర్‌గా మీరు ఏదైనా మాట్లాడాలంటే మాట్లాడండి. మీరు మాట్లాడిన తరువాత I am closing the issue.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: రోశయ్యగారు చెప్పారు. సెట్టెంపాడు అంచనాలు ఏవిధంగా మారాయో మొత్తం మేము చెబుతాము. దానిపై ఎంక్వైరీ చేయిస్తారా?

MR. SPEAKER: Please confine to R.D.S. only.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఒక్క నిమిషం సర్. వారు చెప్పినప్పుడు మేము కూడా చెప్పాలి కదా సర్. కరీంనగర్ ఫ్లడ్ ఫ్లో కెనాల్ విషయానికి వస్తే ఆనాడు కేటగిరి-2లో 78 కిలోమీటరునుండి 120 కిలోమీటరు వరకు ఆనాడు 7 ప్యాకేజ్‌లు పిలిచి రూ.500 కోట్లకు ఎస్టిమేట్‌చేసి టెండర్స్ పిలిస్తే రూ.350 కోట్లకు వచ్చింది. అటువంటిది మరల పిలిచినప్పుడు కేటగిరి-1లోకి మార్చి దానిని రూ.632 కోట్లు ఎస్టిమేట్ చేయించి రూ.630 కోట్లకు అగ్రిమెంట్ పెడుతున్నారు. దానిని చర్చించమని చెబుతున్నాను. I am agreeing for the challenge made by the Hon'ble Chief Minister. I request him to appoint a judicial commission on both the Chief Minister's involvement in getting permission for the mini hydel project to Sri Y.V. Subba Reddy and large scale ..

{Interruptions from treasury benchs}

MR. SPEAKER: Janardhana Reddygaru, I made it very clear. Please listen to me. The Government has made their stand very clear. If you have any thing more than that, you can put forth.

(Interruptions)

డా. ఎన్. జనార్ధనరెడ్డి: సర్, మీకు దణ్ణం పెడుతున్నాను. ఈ ఆర్.డి.ఎస్. చర్చను ప్రక్కదోవ పట్టించవద్దని ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆర్.డి.ఎస్.పైనే అడగండని ఎప్పటినుండో చెబుతున్నాను. మీరు అడగండి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఈ ఆర్.డి.ఎస్. పనులు వెంటనే ఆపాలి. ముఖ్యమంత్రిగారు కేంద్రంతో మాట్లాడతారా?

MR. SPEAKER: Janardhana Reddy garu, please listen to me. There are lots of repetitions. They said that they would appoint a Committee. That is the government's stand. Beyond that మీకు ఏదైనా ఉంటే, నిరసన తెలపాలంటే తెలపండి. మరలా రిపిటీషన్ అవుతుంది. మీరు చెప్పిందే చెబుతున్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఈ గవర్నమెంట్‌కు ఎస్.ఇ.గారు వ్రాసిన లెటర్‌లో ఒక భాగం నేను చదివి వినిపిస్తాను సర్.

MR. SPEAKER: They would appoint a Committee.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: మంచి సూచన ఇస్తున్నానుసర్. I am reading out the letter written by Sri P. Srinivasa Rao, Project Administrator and Superintending Engineer, Gadwal. "In this connection, it is observed that the R.D.S., is an inter-state project. However, no concurrence of the Government of Andhra Pradesh was obtained for the newly proposed hydel scheme being taken up in the FSL of R.D.S. "

మిస్టర్ స్పీకర్: జనార్ధనరెడ్డిగారూ, ఇవన్నీ అయిపోయాయి. మీరు ఇంతకుముందు కూడా చదివారు, చెప్పారు. ఈ ఇస్యూపైన గవర్నమెంట్ ఒక కమిటీని అపాయింట్ చేస్తామని అంటున్నారు. I am not allowing repetitions. ప్రభుత్వ నిర్ణయంపై మీరు సంతృప్తిపొందకపోతే you can express your protest. I have to close it now. సబ్జక్ట్‌లోకి పోవద్దు.

DR. N. JANARDHANA REDDY: The scheme is meant to draw water during floods above 1090.5 feet. But the bed level of the open channel is proposed at 330.08. Hence, there is every likelihood of flowing 4765 cusecs into the open channel, leaving less scope to draw 850 cusecs into R.D.S. Canal. As such, the bed level of the project has to be modified suitably before escavation. Further, there will be no control over the release of water. As such it may please be examined that the bed level of the open channel of 4.5 MWs project at above the FSL of R.D.S. Canal.

MR. SPEAKER: How to enlighten you? The Government has made their stand very clear.

డా. ఎన్. జనార్దనరెడ్డి: వారి అధికారే వ్రాశారు సర్. మిస్‌లీడ్ చేయటానికే మంత్రిగారు చెప్పారు. మీరు అధికారంలో ఉన్నారు. కర్ణాటకలో, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నది. మా కెనాల్‌క్రింద నీరు పోతున్నాయి. ఈనాడు ముఖ్యమంత్రిగారు రక్షిస్తామని చెబుతున్నారు. ఎట్లా రక్షిస్తారో చెప్పాలి. సుబ్బారెడ్డిగారికి సంబంధించిన హైడల్ ప్రాజెక్ట్‌ను ఆపమని చెప్పాలని వేడుకుంటున్నాను. నేను రాజకీయం చేయదలచుకోలేదు సర్. ఆర్.డి.ఎస్.ను కాపాడమని ముఖ్యమంత్రిగారిని, మంత్రిగారిని వేడుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన దానిపైకి నేను పోవటంలేదు. అందుకే మిమ్మల్ని ఒక రూలింగ్ కూడా ఇవ్వమని చెప్పాము. కనీసం ఈరోజు ఇవ్వకపోయినా రేపైనా ఇవ్వండి. ఈరోజు ఆర్.డి.ఎస్.పై జరిగిన చర్చకు సంబంధించిన రికార్డ్స్ అన్నీ మీరుచూసి ఒకసారి రూలింగ్ ఇవ్వండి. మేము తప్పు మాట్లాడి ఉంటే, మేము డీవియేట్ అయి ఉంటే ఆ డీవియేషన్స్‌పైన మరియు ముఖ్యమంత్రిగారుగాని, ఇంకొకరుగాని డీవియేట్ అయి ఉంటే వారికీ ఒకే రూలింగ్ ఇవ్వండి. కనీసం రెండు రోజుల టైమ్ తీసుకుని మీరు ఒక రూలింగ్ ఇస్తే ప్రజలకు కూడా తెలుస్తుంది. దయచేసి రూలింగ్ ఇవ్వవలసినదిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈరోజు ఈ ఇస్యూపైన డిస్కస్ కూడా చేశాము. క్వశ్చన్ అవర్‌నుండి ఎండింగ్‌వరకు చాలా డీవియేషన్స్ వస్తున్నాయి. **I will go through everything and give a ruling.**

SRI N. CHANDRABABU NAIDU: Thank you sir. అదేవిధం గా కమిటి వేశామని అన్నారు. కమిటి అవసరంలేదని మా పార్టీ అభిప్రాయం. ఎందుక ంటే అక్కడి ఇ.ఇ. పర్సనల్‌గా వెళ్లి స్పాట్ మొత్తం చూసిన తరువాత చాలా క్లియర్‌గా నష్టం ఏవిధంగా వస్తుందో తెలియచేస్తూ ఒక లెటర్ పంపించారు. 06-01-05 నాడు పంపించిన లెటర్ మంత్రిగారివద్ద ఉన్నది. అందులో డీటెయిల్స్ ఉన్నాయి. ఆయన చెప్పినదాంట్లో, The scheme is meant to draw water during floods above 1090.5 feet. But the bed level of the open channel is proposed at 330.08. Hence, there is every likelihood of flowing 4765 cusecs into the open channel, leaving less scope to draw 850 cusecs into R.D.S. Canal. As such, the bed level of the project has to be modified suitably before escavation.

At the site of the work, flood flow has been extended into the river bed with huge quantity of escavating scrap consisting of big boulders, due to which supply of water to R.D.S. Head Regulator gets badly affected. Unless the entire obstruction with huge boulders is removed from the site the supply of water will badly affect the scheme. The construction drawings for the mini hydel scheme are not approved by the Technical Officers of the Government of Karnataka. A private company is executing the works as per the drawings prepared by the consultants' viz., Renewal Energy Constructions Private Limited.

మ.2.50

అంటే ఇ ఇ తను రాసిన లెటర్లో కర్నాటక గవర్నమెంట్ అప్రూవ్ చేయలేదు, ప్రైవేట్ పార్టీ వారు అప్రూవ్ చేశారని, అదే మాదిరిగా ప్రైవేట్ పార్టీ వారు ఆ ప్రాజెక్టు కడుతున్నారని చాలా స్పష్టంగాచెప్పడం జరిగింది. దీనిని బేస్ చేసుకొని ఎస్ ఇ కర్నాటక

గవర్నమెంటుకు లెటర్ రాయడం జరిగింది. కాబట్టి దయచేసి ఇష్యూను డైవర్ట్ చేయకుండా ఆలోచించమని కోరుతున్నాను. In this connection ...ఇది very important.అధ్యక్షా. "It is observed that though the RDS Project is inter-state Project, no concurrence of the Government of Andhra Pradesh was obtained for the newly proposed hydel scheme being taken up in the vicinity of RDS anicut side. The scheme is meant to draw water during flood above 332.28 and the bed level of open channel has been proposed at 330.8. The FSL of RDS canal Head Regulator is 331.92. Hence, there is every likelihood of flowing 4,765 cusecs in the open channel leaving less scope to draw 850 cusecs into RDS Canal ......"

MR. SPEAKER: Because of this, they want to constitute a Committee.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను ఒకటే మిమ్మల్ని అడిగేది. నేను రెండు లెటర్స్ చదివి వినిపించాను. ఈ లెటర్స్‌లో రాసిన వాటిని కూడా Copy to the Engineer-in-Chief, Irrigation, Hyderabad for favour of kind information and taking further action in the matter with reference to memo so and so dated 7.2.05. Copy to the Engineer-in-Chief, Tungabhadra Project, Central Zone, Muneerabad, Karnataka for information and necessary action. Copy forwarded to the EE, RDS .......

MR. SPEAKER: That letter is not being denied. They are not denying that letter.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, నేను మిమ్మల్ని కోరేది ఏమిటంటే ముఖ్యమంత్రి గారా చాలా విషయాలు అన్ రిలేటెడ్ మాట్లాడారు. వన్ అవర్ చెప్పారు. నేను ఆ ఇష్యూ క్రిందికి పోవడం లేదు. ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదని చెబుతున్నాను.

MR. SPEAKER: You have pressed for certain demands. మీ సభ్యులు మాట్లాడుతూ కొన్ని డిమాండ్స్ పెట్టారు. దానిపై గవర్నమెంట్ రియాక్ట్ అవుతూ దానిపైన కొన్ని డెసిషన్స్ తీసుకున్నామని చెప్పారు..You have pressed for certain Demands. Government re-act గవర్నమెంట్ చెప్పిన దానికి మీరు శాటిస్పై కాకపోతే If you are not satisfied మీరు ప్రొటెస్ట్ చేయవచ్చు.

These letters have been explained. If you want anything further .....

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, కనీసం ప్రొటెస్ట్ చేయడానికి రీజన్స్ అయినా చెప్పనివ్వాలి కదా?

MR. SPEAKER: I can't allow discussion to go on. మీరు ప్రొటెస్ట్ చేయాలనుకుంటే చేయవచ్చు. కాని సబ్జెక్ట్‌లోకి వెళ్లి మాట్లాడాలంటే కుదరదు.If you have anything to protest, you kindly protest.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః మీ ఉద్దేశం మమ్మల్ని ఓన్లీ ప్రొటెస్ట్ చేసి వెళ్లమనా? దానికి కారణం చెప్పాల్సిన అవసరం లేదా? ఏం మాట్లాడుతున్నారు సార్ మీరు?

MR. SPEAKER: Discussion is going on since yesterday. నిన్నటి నుండి జరుగుతున్న ఈ చర్చకు ఏదో ఒక లెవెల్‌లో ఆపాలి కదా? మీరు మాట్లాడుతున్నారు. వాళ్లు మాట్లాడుతున్నారు.Government has expressed. ఇంతటితో దీనిని స్టాప్ చేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు.

మిస్టర్ స్పీకర్‌ః ఇక దయచేసి కూర్చోండి. You have asked for ruling. I will give tomorrow.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా రెండు నిమిషాలైనా వినే ఓపిక లేకపోతే ఎట్లా అండీ? మేము వన్ అవర్ విన్నామండీ. అధ్యక్షా, చాలా స్పష్టంగా అక్కడ ఇ ఇ కాని ఎస్ ఇ కాని చాలా స్పష్టంగా కర్నాటక గవర్నమెంటుకు రాశారు. దానిపైన మళ్లీ కొత్తగా ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు, దాని వల్ల అనవసర కాలయాపన తప్ప జరిగే ప్రయోజనం లేదని తెలియజేస్తున్నాను. ఈ రోజు మంత్రి గారు లెటర్ రాశారు. దానిపైన కర్నాటక గవర్నమెంట్ రిప్లై ఇచ్చింది. ఆ రిప్లై మీరు చూశారు. అందులో చాలా స్పష్టంగా చెబుతూ ఈ ప్రభుత్వం మళ్లీ ఫాలో అప్ చేయలేదు కాబట్టి దానిపైన యాక్షన్ తీసుకోలేమని చెప్పారు. ఇవన్నీ చూస్తూ ఈ రోజు ఈ హౌస్‌లో మాట్లాడితే ఎదురు దాడికి దిగడం వారికి బాగా అలవాటైంది. ఏదో మెంబర్స్ ఎదురు దాడికి దిగితే ఫరవా లేదు. కాని మంత్రులు కూడా ఎదురు దాడికి దిగే పరిస్థితికి వచ్చారు. కడకు ముఖ్యమంత్రి గారు కూడా ఎదురు దాడి చేస్తూ బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేయడం మంచిది కాదు. ఈ విషయం ఇప్పటికైనా గుర్తించవలసిన అవసరముంది. మేము ప్రజా సమస్యలపైన స్పందించి మాట్లాడుతుంటే దానిపైన ఎదురు దాడి చేస్తున్నారు. మేము ఆరోపణలు చేసిన తరువాత ఏదో మా మీద బురద చల్లాలని, ఎదురు దాడి చేస్తే భయపడతామని అనుకుంటున్నారు. మేము ప్రజా సమస్యలపైన స్పందించి మాట్లాడుతున్నాము. ఈ విషయంలో ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు. అదేవిధంగా ఈ ఆర్ డి ఎ స్ ఏదైతే వుందో దాని క్రింద నిర్మాణమౌతున్న ఈ హైడల్ ప్రాజెక్టు పూర్తయితే ఒక్క డ్రాప్ ఆఫ్ వాటర్ కూడా ఆ ఆయకట్టు రైతులకు ఉపయోగపడే పరిస్థితి ఉండదు కాబట్టి ఈ విషయంలో మాపార్టీ తరపున సహకరిస్తాము. ముఖ్యమంత్రి గారే వ్యాపారం చేసుకుంటానంటే మేము మాట్లాడేవాళ్లం కాదు. ఆయన తోడల్లుడు వ్యాపారం చేసుకుంటున్నారన్నది వాస్తవం . కాని ఈ విషయం కూడా వారు చెప్పడం లేదు. అందువల్ల ఈ విషయంలో మీ నిజాయితీ నిరూపించుకోవలసిన అవసరముంది. ఈ విషయంలో కర్నాటక గవర్నమెంటుపైన ఒత్తిడి తెద్దాం . అవసరమైతే కేంద్రంపై కూడా ఒత్తిడి తెద్దాం . ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆర్ డి ఎస్ విషయంలో మన రైతుల హక్కులను కాపాడుదాం . ఆ విధంగా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకుందాం . కర్నాటక రాష్ట్రం చేస్తున్న పని తప్పు. ఈ రాష్ట్రం యావత్తు దీనిని ఖండించవలసిన అవసరముంది. ఇందులో ముఖ్యమంత్రి గారి బంధువు ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టి దీనికెంతో గ్రావిటీ వుంటుంది. అందువల్ల ఈ ప్రాజెక్టును ప్రభుత్వం క్యాన్సిల్ చేయాలని కోరుతున్నాను. అందరం కలిసి దీనిని క్యాన్సిల్‌చేయించవలసిన అవసరముంది. కాబట్టి ఈ ప్రాజెక్టును క్యాన్సిల్ చేయించడానికి అందరూ సహకరించాలని ఆర్ డి ఎస్ క్రింద మన రైతుల హక్కులను కాపాడడంలో సహకరించాలని ఈ విషయంలో ప్రభుత్వం కూడా సహకరించాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వకమైన స్టేట్‌మెంట్‌లో ఖచ్చితంగా ఈ హైడల్ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే నష్టం జరిగే ప్రమాదం వుందని, కర్నాటక గవర్నమెంట్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నది కాబట్టి రాష్ట్రంలో వున్న అందరూ దీనిని వ్యతిరేకించడంలో సహకరించాలన్న సారాంశం వున్న పరిస్థితి ఆ స్టేట్‌మెంట్‌లో వుంది. కాబట్టి మా పార్టీ తరపున కోరేది ఏమంటే దీనికి సంబంధించిన మొత్తం డీటెయిల్స్ ఇప్పటి వరకు రాలేదు. కర్నాటక ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదన్న ఆరోపణలు, ప్రత్యారోపణలతోనూ, అరుపులు, పెడబొబ్బలతోనూ ఆర్ డి ఎస్ కు న్యాయం జరగదు. మేమడిగేది ఒకటే. ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఎంతవరకు వచ్చింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మనం కేంద్ర ప్రభుత్వం ద్వారా ఒత్తిడి తెప్పించడానికి వీలుంది. ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడానికి వీలు లేదని అవసరమైతే కర్నాటక ప్రభుత్వానికి కోర్టు ద్వారా నిలుపుదల చేసే అవకాశముంది. ఈ విషయాలను ఆలోచించవలసిన అవసరముంది. ఇకపోతే ఈ పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆర్ డి ఎస్ ప్రాజెక్టు క్రింది రైతులకు ఎలాంటి నష్టం లేదని ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఇచ్చినట్లయితే కూడా ప్రభుత్వం ఆ రిపోర్టును అందరికీ తెలియజేసినట్లయితే సమస్య కొంతవరకు పరిష్కార మవుతుంది. ఈ విషయంలో ఎవరైనా పేరు కోసం ఆరోపణలు చేస్తున్నారు తప్పితే అలాంటి ఆరోపణలు అవసరం లేదు. కాబట్టి ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు ద్వారా ఈ ఆర్ డి ఎస్ నీళ్లకు ఎటువంటి నష్టం లేదని తేలాల్సిన అవసరముంది. ఆ విధంగా తేలితే ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు లేకుండా వుంటుందని మా అభిప్రాయం .

MR. SPEAKER: Anything you want to add Minister garu?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, కొన్ని విషయాలను క్లారిఫై చేయవలసిన అవసరముంది. ఊరికే క్లారిఫికేషన్ల పేరుతో మాట్లాడుతున్నారు. దానిపైన క్లారిఫై చేయకపోతే లాభం లేదు. ఎస్....The Collector has given a message on 4th January. We directed the local Engineers to find out on the same day - the 6th. The EE has forwarded a letter to the Government and we have written a letter to the Government of Karnataka on 15th January itself within nine days asking some information initially.

మ.3.00

We have asked the Government of Karnataka to stop it because it is unilateral. That is very categorical. I don't know what they want from the Government. On the top of it, we have been ascertaining the facts which we have never heard. We have constituted a Committee as of now. The Committee will look into the details and whatever necessary action to stop the work and at the same time to protect the interests of RDS in such a short time. The Government is bound by it. We are confirming it. We are concerned about it.

MR. SPEAKER: The House is adjourned to meet again at 04.00 PM today.

(The House then adjourned at 03.02 PM to meet again at 04.00 PM on Friday, the 11th March, 2005)

**(THE HOUSE MET AT 4.08 P.M. WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)**

MR.SPEAKER: I request the Minister for Finance and Legislative Affairs on behalf of the Chief Minister to move the Motion for taking into consideration the Bill to amend the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005. (L.A.Bill No.1 of 2005)

SRI AKBARUDDIN OWAISI: When you adjourned the House, you said, we will meet at 4.00 p.m. The Bell should be given before 4.00 p.m. According to Rules and Regulations, the Hon'ble Speaker should be here at 4.00 p.m.

MR.SPEAKER: I was waiting for all of you to come.

SRI AKBARUDDIN OWAISI: If the quorum is incomplete, the Hon'ble Speaker has to adjourn the House and again come back and see if the quorum is there.

MR.SPEAKER: You have made your point. Let us now take up the Bills.

(INTERRUPTIONS)

డా.ఎన్.జనార్ధన రెడ్డిః పదిహేను నిమిషాలు కోరమ్ బెల్ మ్రోగింది. ఈ విధంగా ఈ రోజే చూశాము. మా ఆర్‌డిఎస్ సర్.

మిస్టర్ స్పీకర్ః మధ్యలో ఉన్నాము. సగం అయింది. ఐ విల్ కమ్ టు యు. నేను మధ్యలో సగం చదివాను. I have asked the Minister to move the Motion on the Bill. He will just move it and I will come to you before going into discussion.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, దేవేందర్ గౌడ్‌గారు కూడా ఉన్నారు. రామకృష్ణుడు గారు ఉన్నారు. మార్నింగ్ మిగతా కార్యక్రమాలు పూర్తి చేసుకొని సాయంత్రం గవర్నమెంట్ బిజినెస్ తీసుకుందామని అనుకున్నాము. ఇది అయిన తరువాత గవర్నమెంట్ బిల్సు అయిన తరువాత ఏదైనా కావాలంటే స్పెషల్ మెన్షన్ తీసుకోండి. నాకు అభ్యంతరం లేదు.

/తెలుగుదేశం సభ్యులు డా. ఎన్.జనార్ధన్ రెడ్డి, శ్రీ ఇ. దయాకర్ రావు, శ్రీ పి. కేశవ్ తదితరులు నిలబడి తమ అభ్యంతరం తెలుపసాగారు.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2005, జాతీయ న్యాయశాస్త్ర అధ్యయన, పరిశోధనల అకాడమీ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

(2005/ఎల్.ఎ.బిల్లు నెం.1 )(ఆమోదించబడినది)

(MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) (SRI K.ROSAIAH)(ON BEHALF OF THE CHIEF MINISTER) : Speaker Sir, I beg to move:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005 (L.A.Bill No.1 of 2005) be taken into consideration."

MR.SPEAKER: Motion moved.

Before taking up the discussion on the Bill,

(INTERRUPTIONS)

మిస్టర్ స్పీకర్ః బిఫోర్ అడ్జర్నింగ్ ది హౌస్ నేను రెండు సార్లు క్లియర్‌గా చెప్పాను. ఒకసారి క్లారిఫికేషన్సు కాగానే మినిస్టరుగారు సమాధానం చెప్పారు. రెండవ సారి క్లారిఫికేషన్సు అయ్యాక మినిస్టరుగారు జవాబు చెప్పారు. మూడవసారి క్లోజ్ చేసే సమయంలో నేను చెప్పాను. అది అయిపోయిన తరువాత అయామ్ క్లోసింగ్ ఇట్. ప్రభుత్వం తన స్టాండ్ చెప్పింది. Beyond that, if there was anything else, I asked you. See, I am not subscribing to your opinion or his

opinion. The decision of the Government, the opinion of the Government was expressed. Then, I gave you the option of protesting. ఒపినియన్ మెన్షన్ చేశారు. ప్రొటెస్ట్ చేయాలనుకుంటే చేయమని చెప్పకూడదు, అయినా చెప్పాను. సమయం సా.3.00 అవుతుందని చెప్పాను. After that, I said, I am adjourning the House and I have adjourned the House. ఎందుకంటే వనవర్ బ్రేక్ తీసుకొని we are taking up the Bills. ప్రతి ఇష్యూను ఒక సమయం ప్రకారం పెట్టుకొని క్లోజ్ చేయాలి. క్లోజ్ చేసే సమయంలో మీరు ప్రభుత్వం ఇచ్చిన జవాబుతో సంతృప్తి చెందకపోతే మీరు ప్రొటెస్ట్ తెలపవచ్చు. Janardhana Reddy Garu, every issue is important. మీ అభిప్రాయాలు మీరు చెప్పారు. వారి అభిప్రాయాలు వారు చెప్పారు. It is closed. . మీరు అడుగుతూనే ఉంటారు, వారు చెబుతూనే ఉంటారు. రోజూ అదే జరగాలంటే సాధ్యం కాదు కదా. You see, I am not going into the details. Whatever the Government had to say, they said. మీరు నిరసన తెలపాలంటే నిరసన తెలపాలి. కాని సాయంత్రం మూడు గంటల వరకు చర్చించాము. నిన్నటి నుండి చర్చించాము. మీ ఉద్దేశ్యపూర్వకమైన సమాధానం ప్రభుత్వం నుండి రావాలంటే ఎలా? మీరు నిరసన తెలిపే అవకాశం ఇచ్చాను. You should have utilized the option. Once the issue is closed means, it is closed. I have to draw a line. I am closing this issue. I made it very clear. I went on record and said that if you want to register your protest, do it. If you have not found a solution, yes, I appreciate it.

డా.ఎన్.జనార్ధన రెడ్డిః మాకు సొల్యూషన్ రాలేదు.

మిస్టర్ స్పీకర్ః రెండు రోజులు చర్చ జరిగింది. You think that you have not found a solution. But I have also to end the Debate. I cannot go on like this. The Government have expressed their opinion. They have considered to a certain level. మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. ఒకసారి క్లోజ్ అయిన తరువాత ఎలా అండీ? సాయంకాలం బిల్స్ కొరకు పెట్టుకున్నాము. You want to continue. But I have made my point very clear. I gave you an opportunity. I am sorry. ప్రభుత్వాన్ని రెండు సార్లు అడిగాను. ప్రభుత్వం వారి స్టాండ్ క్లియర్‌గా చెప్పారు. మీ అభిప్రాయాలు మీరు క్లియర్‌గా చెప్పారు. After that, I have closed the issue. మీరు శాటిస్‌ఫై కాకపోతే, to a certain level, I allowed. I allowed you to request the Government, to demand the Government and to protest on the Government. The House cannot go beyond that. మీకు ప్రతి రూలు ఈ విధంగా ఉంటుందని చెప్పవలసిన అవసరం లేదు. మీకు కొన్నిటి మీద అవగాహన ఉంటుంది. They have said that they are appointing a Committee.

(INTERRUPTIONS)

సా.4.10

Janardhana Reddy Garu, you are a Senior Legislator. I need not enlighten you on the Rules and Regulations. If you are not satisfied, you again use a different opportunity. There are other occasions. ప్రశ్నోత్తరాలు ఉంటుంది. దానిలో పూర్తిగా రావాలంటే సాధ్యం కాదు. మీకు మరల బడ్జెట్ వస్తుంది. తీర్మానం వస్తుంది. దానిలో you can take it up. రెండు సార్లు చర్చ జరిగింది. I have allowed for two days. I am sorry. I cannot allow. I have closed the issue. నేను చెప్పి వెళ్లాను. I have not adjourned the House abruptly. I cannot re-open the issue. ఇరిగేషన్ డిమాండ్స్, అగ్రికల్చర్ డిమాండ్స్ున్నాయి. You can raise it there. You can make an appeal. But not now. The matter is closed. N.Janardhana Reddy Garu, you have to be sensitive to my Ruling. I made it very clear. నేను మీకు క్లియర్‌గా చెప్పాను.

శ్రీ కె. రోశయ్య: నేను వారిని రెక్వెస్ట్ చేసేది ఒకటే.. జనార్ధన్‌రెడ్డిగారు లేచి మాట్లాడుతున్నారు. వారి వలె మీరు కూడా వ్యతిరేకంగా ఉండి వారితోబాటు నిల్చున్నారా? నాకు అర్ధం కావడం లేదు. హౌస్ ఆర్డర్‌లో ఉంటే వారు మాట్లాడడం కాని, నేను మాట్లాడడం కాని స్పీకర్‌గారి అనుమతితో జరగాలి. అలా కాకుండా మార్నింగ్ జరిగిన ఇష్యూను కంటిన్యూ చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. మీరందరూ ఎందుకు నిల్చున్నారు? నాకు అర్ధం కావడం లేదు. నా అప్పీల్ ఒకటే. దేవేందర్‌గౌడ్‌గారు, రామకృష్ణుడుగారు బిఏసిలో ఒప్పుకున్నారు. జనార్ధన్ రెడ్డిగారు ఈ రోజు బిఏసికి రాలేదు. వారిద్దరిని అడగండి. వారు సాయంకాలం బిల్సు చేసుకుందామని, మార్నింగ్ అన్నీ ముగించుకుందామని చెప్పారు. ఆ మాట ప్రకారం చేద్దాము. లెటజ్ టేకప్ ది బిల్స్. డిమాండ్సు మీద, ఇరిగేషన్ డిమాండ్సు మీద మరల మాట్లాడండి. మీరు ఇన్‌కంప్లీట్‌గా ఉంది అని అనుకుంటే, సమాధానం రావలసి ఉంటే ఇరిగేషన్ డిమాండు వస్తుంది. దానిలో మిగతా వాళ్లు కాకుండా మరల జనార్ధన్ రెడ్డిగారినే మాట్లాడమనండి. ఎవరూ అభ్యంతరం చేయలేదు. క్లోజ్ చేసిన ఇష్యూను మరల రీఓపెన్ చేయడానికి ప్రయత్నం చేసి సభా కార్యక్రమాలకు దయచేసి భంగం కలిగించవద్దని తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Let us now take up the Government Bills. I have already told you that I have closed the issue. ప్రభుత్వం వారి అభిప్రాయం చెప్పారు. మీరు మీ స్టాండ్ చెప్పారు. The option has been made very clear. Now, there is no question of appeal. Before adjourning the House, I have asked the Government about their stand.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: వాళ్ల స్టాండ్ కాదు. మాకు సొల్యూషన్ కావాలి.

మిస్టర్ స్పీకర్: అది వారి అభిప్రాయం . మీఅభిప్రాయం మీరు అడిగారు. వారు జవాబు చెప్పారు. That is the Government stand. That is the Government decision to find a solution. But beyond that, we have to close it. నేను క్లియర్‌గా చెప్పాను. నేను క్లోజ్ చేసే సమయంలో చెప్పాను. We cannot continue like this. నిరసన తెలిపితే తెలపమని చెప్పాను. Yes, I am sorry. This is not the practice. We are run by certain regulations. What more do you want me to say? Yes, if you want to meet the Chief Minister, you can go in a delegation, seek an appointment and meet him. I have no objection. But not here. I am closing the Debate. The matter has been closed. The matter has to be closed at some point. If you are not satisfied, you have the option of expressing your displeasure which you have not utilized. There is no more appeal. వారు చెప్పేది వారు చెప్పారు, మీరు అడిగేది అడిగారు. The issue is closed now.

(INTERRUPTIONS)

I am sorry. If you want to represent to the Hon'ble Chief Minister you can go and meet him. But here, the issue is closed.
సా.4.20

MR. SPEAKER: The issue is closed. Janardhana Reddy garu, kindly understand. I request all of you to understand. The subject is closed. మీకు ఇంకా ఏదైనా కావాలంటే వేరే ఆప్షన్స్ ఉన్నాయి. You can avail that option. మీరు మాట్లాడాలనుకుంటే You utilize some other occasion. The House cannot go continuously like this. ఇదే విధంగా చర్చ కొనసాగిస్తామంటే చెప్పండి. I am making myself very clear. మీకు అలకేట్ చేసిన టైంలో మీరు మాట్లాడాలి. We have to go to certain extent and it may not be satisfactory to you.

(అంతరాయం)

I am sorry to say. The Government version is వాళ్లు మేము కమిటీ అపాయింట్ చేసామని చెప్పారు. The Minister has replied. I cannot ask them to do this and this. It is not legislative decision and it is administrative decision and the Government is entitled. Government have taken a decision. Kindly take your seats. You avail other options. మీకు టైం ఇచ్చాను, ముగ్గురు సభ్యులు మాట్లాడే అవకాశాన్ని ఇచ్చాను. ఆ తరువాత నిరసన తెలపాలంటే తెలపమని కూడా చెప్పాను. This is not the end. I request you to use other options. It is not proper. Today I have called up evening sitting to take up Bills. After Bills we will take it up. Till then you take your seats. Do not persist with an issue which has been closed. మీరు లేవనెత్తే సమస్యను మళ్లీ రీ ఓపెన్ చెయ్యడానికి వీలు లేదు. If you are not satisfied I gave you the option. You can take it up under Agriculture or Irrigation Demand. ఆ డిమాండ్స్‌లో మీరు మాట్లాడండి. Beyond that I cannot allow. I am sorry. When I have closed the issue. నేను మళ్లీ ఓపెన్ చెయ్యను. I told the Legislative Affairs Minister also. It is not legislative decision and it is executive decision. You use other options. I have made everything clear to you. You use other options.

(అంతరాయం)

You use other options. I am appealing to everybody. The matter is closed. You please be sensitive to what I have been saying. I am not allowing. Even if the Finance Minister wants to speak I will not allow. I am sorry. The matter is closed. I do not allow.

SRI D. SRIDHAR BABU: Sir, while welcoming the Bill to amend ….

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. It is related to Bills. Please understand. Kindly take your seats. దయచేసి కూర్చోండి. It is not agenda. We are already on the Bills now.

SRI D. SRIDHAR BABU: Sir, I welcome the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005.

(అంతరాయం)

MR. SPEAKER: You give me one more notice and I will examine it. Take your seats. ఇప్పుడు ఈ చర్చ చట్టాల మీద ఉంది. దయచేసి కూర్చోండి. చట్టాలు చేయడంపై చర్చిద్దాము. I have made my stand clear. You are asking the Government to come out with their reply. మీరు సలహా ఇచ్చిన తరువాత ..Government felt that it was the solution. If you are not happy with it I have given you the option. I cannot pose to Government. It is an administrative action. It is not connected with Legislature. Please take your seats. You may not be happy. I have given you the option. If you are not happy you register your protest. The reason to adjourn the House after noon is to close the subject. If you are not happy I cannot help it. మీకు వేరే ఆప్షన్స్ ఉన్నాయి. You can avail the option. మీరు నోటీసు ఇవ్వండి. You give me a notice and I will examine it. What more do you want? Beyond this what do you want the Chair to do? నోటీసు ఇవ్వమని చెప్పాను కదా! How can I allow it? How can it that be? Please take your seats. మీకు ఈ బిల్లు పైన మాట్లాడతామంటే అవకాశం ఇస్తాను. If you do not want discussion on the Bill I move the Bill without discussion. I will ask them to straight away consider the Bill. If you do not want to debate on the Bill I will move the motion for consideration of the Bill.

( రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు - ఇదే 9 నెలల రాష్ట్ర పరిపాలన, వై.ఎస్! నీ బంధువుల నోట్లో బంగారం, రైతుల నోట్లో మట్టి, వై.ఎస్ తోడల్లుడి ఘాతుకం - రైతులకిది పెను భారం, రాజోలి బండ వద్దు. హైడల్ పవర్ ప్రాజెక్టు ఆపండి, రైతులను కాపాడండి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చెయ్యసాగారు)

MR. SPEAKER: The question is:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE 2

SRI K. ROSAIAH(ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That for Clause -2 substitute the following:

In the National Academy of Legal Studies and Research University Act, 1998 (hereinafter referred to as the principal Act) in Section 2 to Clause (c) the following shall be added at the end namely:

"hereinafter named as NALSAR University of Law."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That for Clause -2 substitute the following:

In the National Academy of Legal Studies and Research University Act, 1998 (hereinafter referred to as the principal Act) in Section 2 to Clause (c) the following shall be added at the end namely:

"hereinafter named as NALSAR University of Law."

The motion was adopted and Clause 2 was amended.

MR. SPEAKER: The question is:

"That Clause 2 as amended do stand part of the Bill."

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

NEW CLAUSE 3

SRI K. ROSAIAH: (ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That after Clause-2 add the following:

In Section 3 of the Principal Act-

(1) in sub-section (1) for the words "National Academy of Legal Studies and Research University" the words "NALSAR University of Law" shall be substituted:

(2) in sub-section (3) the words "fully residential and be" shall be omitted."

MR. SPEAKER: Amendment moved. The question is:

__"That after Clause-2 add the following:

In Section 3 of the Principal Act-

(1) in sub-section (1) for the words "National Academy of Legal Studies and Research University" the words "NALSAR University of Law" shall be substituted:

(2) in sub-section (3) the words "fully residential and be" shall be omitted."

(PAUSE)

The motion was adopted and the amendment was carried.

MR. SPEAKER: The question is:

"That New Clause - 3 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and New Clause 3 was added to the Bill.

RENUMBERING OF CLAUSES

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That renumber Clauses 3 to 16 as Clauses 4 to 17 respectively."

MR. SPEAKER: Amendment moved. The question is:

"That renumber Clauses 3 to 16 as Clauses 4 to 17 respectively."

(Pause)

The motion was adopted and Clauses 3 to 16 were renumbered as Clauses 4 to 17 respectively.

CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER: The question is:

"That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. ROSAIAH(ON BEHALF OF CHIEF MINISTER): Sir, I beg to move:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005 be passed."

MR. SPEAKER: Motion moved. The question is:

"That the National Academy of Legal Studies and Research University (Amendment) Bill, 2005 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

SRI NOMULA NARASIMHAIAH: The House is not in order. అధ్యక్షా, ఈ రెండు బిల్స్ ప్రధానమైనవి. ప్రధాన ప్రతిపక్షానికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే, రాష్ట్రానికి నష్టం జరుగుతుందని చెప్పి ప్రతిపక్షాలు చెప్పాయి. దీనికి సంబంధించి అవసరమైతే మనం ఖచ్చితంగా కలసి పోరాడుదాం. అంతేకాని, దానికోసం అసెంబ్లీని స్టాల్ చేయించాలని ఈ విధంగా చెయ్యడం మంచిది కాదు. ఈ బిల్స్‌ని కొనసాగించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. SPEAKER: You please move the Statutory Resolution.

శ్రీ నోముల నర్శింహయ్య : అధ్యక్షా,

**2. 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను బిల్లు**

(2005/ఎల్.ఏ.బిల్లు నెం.2 )(ఆమోదించబడినది)

"2005, జనవరి 31వ తేదీన గవర్నరు గారు జారీచేసిన 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను ఆర్డినెన్సు (2005 సం.పు.ఆర్డినెన్సు నెం.1) ను ఈ సభ నిరాకరిస్తుంది"

MR. SPEAKER: Statutory Resolution moved.

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax Bill, 2005 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Discussion on the consideration of the Bill.

సా 4.30

శ్రీ వి. వెంకయ్య(సూర్యాపేట):- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జనరల్ సేల్స్ టాక్స్ స్థానంలో VAT పన్నుల విధానాన్ని 1.4.2005 నుంచి అమలుపరచడానికి సిద్ధం అయ్యి దీనికి ఒక మంచి బిల్లు ప్రవేశపెట్టారు. వాణిజ్య పన్నుల శాఖా మాత్యులు కొణతాల రామకృష్ణ గారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లు సరళీకృతంగా పారదర్శకంగా ఒకే విధానాన్ని అమలుపరుస్తుంది. యావత్ భారత దేశంలో ఒకే విధమైన పన్నుల విధానాన్ని ప్రవేశ పెడుతూంది. గత ప్రభుత్వాలు కేంద్రంలో ఉన్న ఎన్.డి.ఏ ప్రభుత్వం, మన రాష్ట్రంలో ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం ఈ విధానాన్ని అమలుపరచలేకపోయాయి. ముఖ్యంగా చిత్తశుద్ధిలేకపోవడం వల్ల, అన్ని రాష్ట్రాలను ఒక్క తాటిపై నడిపిం చలేకపోవడం వల్ల వ్యాపారస్థులకు వ్యాట్ మీద సత్ఫలితాల గురించి వివరించలేకపోవడం వల్ల రెండు సంవత్సరాల క్రితం రావలసిన ఈ వ్యాట్ విధానాన్ని నిలిపివేయడం జరిగింది. ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వల్ల కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం గారి ఆధ్వర్యంలో ఈ నాడు రాష్ట్రాలన్నీ ఒకే అభిప్రాయానికి ---

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం - కాపాడాలి, కాపాడాలి, ఆర్‌డిఎస్ రైతులను కాపాడాలి అన్న కేకలు)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మా మిత్రులు కాపాడాలి, కాపాడాలి అంటున్నారు. అయితే కాపాడడం సంగతి ఇక్కడే కనపడుతోంది. ఈ సభలో ప్రశాంతత కాపాడాలని మా అందరికీ ఉంది. సభకు భంగం కలిగించాలనే దృష్టితో అధికారం కోల్పోయిన తెలుగు దేశం పార్టీ ఎలా వ్యవహరిస్తున్నదో చూడండి. వాల్యూ యాడెడ్ ట్యాక్స్ బిల్ మీరు తీసుకువచ్చిందే. దానికి మెరుగులు దిద్ది ఇప్పుడు ఇక్కడకు తెచ్చాము. అందరికీ సౌలభ్యంగా ఉండేదానికి ప్రయత్నం చేస్తున్నాము. దయచేసి బిల్ మీద డిస్కస్ చేస్తే సభకు గౌరవం పెరుగుతుంది. మీకూ గౌరవం పెరుగుతుంది. అలా కాకుండా సభ ప్రారంభం అయినప్పటి నుంచీ అడ్డు తగిలి నియమాలకు విరుద్ధంగా ఇలా కేకలు పెడితే,రంకెలు వేస్తె సభా గౌరవాన్ని పెంచదు. మీ గౌరవాన్ని ఏమాత్రం పెంచదు. దయచేసి చంద్రబాబు నాయుడు గారిని, దేవేందర్ గౌడ్ గారిని ఒక్కసారి మీ మనసుతో మీరు ఆలోచించండి అని కోరుతున్నాను. ఇది మర్యాదా? ఇదే కార్యక్రమం జరుగుతుంటే పద్ధతా? ఆలోచించమని నేను కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- బిల్స్ కంప్లీట్ చేయనివ్వండి. బిల్స్ పైన మాట్లాడండి. Let us complete the Bilss.

సా. 4.40

మిస్టర్ స్పీకర్: మీ అభిప్రాయాలు మీరు చెప్పండి. ఏవయినా సజెషన్స్ వుంటే యివ్వండి.

( తెలుగుదేశం శాసనసభ్యులు తమ నినాదాలను కొనసాగించారు )

ఈవెనింగ్ సెషన్ బిల్స్ కొరకు మనం పెట్టుకున్నాము. After passing the Bill, let me have a look at it. We have evening session only for the Bills. బిల్ పాస్ అయిన తరువాత లెట్ అజ్ హ్యావ్ ఎ లుక్. ఈవెనింగ్ సెషన్ బిల్స్ కొరకు మాత్రమే పెట్టుకున్నాము. ఎడ్జర్న్‌మెంట్ సమయంలో యిస్యూ క్లోజ్ అవుతుంది అని చెప్పాను. It cannot go on like this. I have made my stand very clear.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, తమ ద్వారా తెలుగుదేశం మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. పెద్దలు చంద్రబాబు నాయుడు గారు ఒక విషయం ఆలోచించాలి. ప్రజా వ్యతిరేక విధానాలు ఎక్కడ వున్నా, ప్రజలకు నష్టం ఎక్కడ కలిగినా ప్రజలు

తప్పక వారికి గుణపాఠం చెబుతారు. ఇది చరిత్ర నేర్పిన సత్యం . నిన్న ఉదయం చర్చ ముగించారు. ఇప్పుడు యిక్కడ ఆ మంత్రిగారు కూడా లేరు. ప్రధాన ప్రతిపక్షం కొంచెం ప్రశాంతత వహించవలసిందిగా కోరుతున్నాను. తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది ఏమంటే, ఫ్లోర్ లీడర్స్ అందరిని పిలిపించి , ఈ యిస్యూ గురించి చర్చించే విధంగా చూడండి. ఆ అంశం క్లోజ్ అయింది. దాన్ని రిఓపెన్ చేయలేము. మన రాష్ట్రానికి వచ్చే నష్టం గురించి కూడా ఆలోచించాలి. దీని మీద ఫర్దర్ డిస్కషన్ వద్దు. చంద్రబాబునాయుడు గారూ, మీ వారు బిల్‌కు సంబంధించిన డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయమనండి. రాష్ట్రానికి వచ్చే నష్టానికి సంబంధించి అధికార పక్షం, ప్రతిపక్షం కలెక్టివ్‌గా చేయవలసిన అవసరం వుంది. ఈ విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఆర్‌డియస్‌కు సంబంధించిన అంశం నిన్న, ఈరోజు చర్చించబడింది. దీనికి సంబంధించి ప్రభుత్వం పైన ప్రధాన బాధ్యత వుందని చెప్పడం జరిగింది. ప్రజలు అంతా గమనిస్తున్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌కు నష్టం జరుగుతే బాధ్యత వహిస్తామని ప్రభుత్వం వైపు నుండి చెప్పారు. ఫర్దర్‌గా అవసరమైతే మరలా చర్చిద్దాము. స్పాట్‌కు వెళ్లి చూసి మాట్లాడదాము. దానికి సంబంధించి యింకా సమయం వృధా చేయకుండా ఒకవేళ ఆర్‌డియస్‌కు నష్టం వాటిల్లుతే , వారే మూల్యం చెల్లించవలసి వస్తుంది. వారు సభలో హామీ యిచ్చారు. ' ఒక్క చుక్క నీరు రాకున్నా ఊరుకోము' అని చెప్పారు. తప్పకుండా నీరు తేవడానికి ప్రయత్నిస్తామనే హామీ ప్రభుత్వం నుండి వచ్చింది. దానికి సంబంధించి అవసరమైతే మేము అప్పీలు చేస్తాము. అవసరమైతే ఆల్ పార్టీస్ వెళ్లి చూడడానికి ప్రభుత్వం వైపు నుండి అభ్యంతరం వుండవలసిన అవసరం లేదు. దానికి సంబంధించి ఆలోచన చేసి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సుముఖంగా వుంటే మంచిది. ఇది ఒక్క కాంగ్రెస్ పార్టీకో, తెలుగుదేశం పార్టికో సంబంధించిన అంశం కాదు. యావత్ ప్రజలకు సంబంధించిన అంశం . మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగానికి సంబంధించిన అంశం . దీనికి సంబంధించి ఒక ప్రధాన జాతీయ పార్టీగా వున్న మేము ఈ అంశం పైన అన్యాయం జరుగుతూ వుంటే చూస్తూ వూరుకోము. దీనిపై తక్షణమే స్పందిస్తాము. ఆల్ పార్టీ మీటింగ్‌కు పిలుస్తే, చర్చిద్దాము. దానికి అవకాశం యివ్వవలసిందిగా కోరుతున్నాంము.

శ్రీ యం . సత్యనారాయణ రెడ్డి: అధ్యక్షా, నేను తమ ద్వారా టిడిపి మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఆర్‌డియస్‌కు సంబంధించి న్యాయం జరగాలని, మీరు, మేము అంటున్నాము. ' అయ్యా, అమ్మకు అన్నం పెట్టకుండా, గంజి పోయకుండా చచ్చినతరువాత సమాధి మీద బర్రెను కట్టినట్లుగా' వుంది. మీ హయాంలో , ఆరోజున బైరెడ్డి రాజశేఖరరెడ్డి గండి కొట్టిననాడు మీరు మాట్లాడలేదు. మీ హయాంలోనే ఆర్‌డియస్‌కు మంజూరు అయింది. ఎందుకు ఇప్పుడీ వగలమారి మాటలు, ఈ డ్రామాలు?

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, we had a very lengthy discussion and a healthy discussion. Both sides had ample opportunity to put across their grievances, their problems and their suggestions. The opposition has played the role of a healthy opposition. Ruling party had played a role of listening to all that the opposition said and gave reply to it. Chance for seeking clarifications was also given. Clarifications were also raised.

Sir, the issue is closed. We live in a democracy where the people are the main judges. Now let the people decide. You have done your job. They have done their job. Let us leave it to the people to decide as to what is right and what is wrong and let us continue with the other business of the House. VAT is important. I request the Leader of the Opposition to go ahead with VAT and have discussion on that. The opposition has put forward its views. The Government also made its stand clear. Now it is for the people of the State of Andhra Pradesh to decide who is right and who is wrong. Ultimately they will decide. Let us not sit here and decide as to who is right and who is wrong.

శ్రీ కె. రామకృష్ణుడు: అధ్యక్షా, తమ ద్వారా సభ దృష్టికి, ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షం దృష్టికి,వారి నాయకుని దృష్టికి ఒక విషయం తీసుకువస్తున్నాను. అది ఏమంటే యిది చాలా ముఖ్యమైన బిల్. గత ఆరు సంవత్సరాలుగా ఈ బిల్లును తీసుకురావడానికి ప్రభుత్వాలు ట్రై చేశాయి. ఇప్పుడు ప్రతిపక్షంలో వున్న అప్పటి పాలకులు 2002లో బిల్ తెచ్చి, 2003లో యాక్ట్ తెచ్చారు. దురదృష్టవశాత్తు అది అమలు కాకుండా ఆగిపోయింది. ఏడు కోట్ల ఆంధ్రులకు సంబంధించిన అతి ముఖ్యమైన బిల్ యిది. ఇది ఫైనాన్స్‌కు సంబంధించిన బిల్. మన రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో సింహ భాగం ఈ బిల్ పైన ఆధారపడి వుంటుంది. ఇది చాలా ప్రాముఖ్యత గల బిల్. అందరూ చర్చించి వారి తాలూకు అమూల్యమైన సలహాలు యిచ్చి ,తప్పకుండా అందరం కలెక్టివ్‌గా చేయవలసిన అవసరం వుంది. ఆర్‌డియస్ కూడా ముఖ్యమైన విషయం . దాని గురించి సమర్థవంతంగా ఆర్గ్యుమెంట్స్ యిచ్చారు. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఏ రైతుల గురించయితే జలయజ్ఞం మొదలు పెట్టారో, ఆయజ్ఞానికి భంగం కలుగకుండా పూర్తి చేసి రైతులకు ఒక్క చుక్క నీటి విషయంలో కూడా అన్యాయం జరగకుండా చూస్తామని హామీ యిచ్చారు. ఇది ఒక్కటే యిస్యూ కాదు కనుక ముఖ్యమైన వ్యాట్ బిల్ గురించి కూడా చర్చిద్దాము. అది అయిపోయాక ప్రతిపక్ష నాయకులను పిలిపించి కూర్చోబెట్టండి. ఏఎంక్వయిరీ కావాలంటే ఆ ఎంక్వయిరీ వేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు కాబట్టి కావలసిన ఎంక్వయిరీ వేయించుకోమనండి. ఈ బిల్‌కు సంబంధించి కోఆపరేట్ చేయమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, ఇది మా బాధ్యత కూడా . డిబేట్‌కు సంబంధించి తప్పకుండా పార్టిసిపేట్ చేస్తాము. ఉదయం అతి కీలకమైన అంశం పైన చర్చ జరిగిన తరువాత ప్రభుత్వం మా డిమాండ్స్‌కు సంబంధించి ఏమీ చెప్పకుండానే హౌస్ ఎడ్జర్న్ చేసింది. మీరు ఎడ్జర్న్ చేశారు.

మిస్టర్ స్పీకర్: వన్ మినిట్. ' మీరు ఎడ్జర్న్ చేశారు' అంటే I have to set the record straight. I do not want to get into argument. మార్నింగ్ మాట్లాడినప్పుడు I have made it very clear. హౌస్ ఎడ్జర్న్ చేయకముందే చెప్పాను, యిస్యూ క్లోజ్ చేస్తున్నాను, హౌస్ ఎడ్జర్న్ చేస్తున్నాను, ప్రొటెస్ట్ చేయాలంటే చేయండి అని చెప్పాను. If you are not satisfied with the reply that is O.K., but I have to set the record straight. గవర్నమెంట్ వారి స్టాండ్ చెప్పింది. మీ ఒపీనియన్ మీరు చెప్పారు. After that we have to close the issue.

సా.4.50

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : ప్రతి నిమిషం మాకు సంబంధించిన రికార్డులను స్ట్రెయిట్ చేస్తునే ఉన్నారు, మేము ఉదయం నుండి చూస్తున్నాము. ఛైర్ మీద ఉన్న రెస్పెక్ట్‌తో మేము కూడా చాలా కామ్‌గా ఉంటున్నాము. అధ్యక్షా, మేము రిక్వెస్టు చేసేదేమిటంటే, గౌ.ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. ఇది చాలా కీలకమైనటువంటి అంశం. ఎందుకంటే ప్రాజెక్టును ఆపలేదు, ఇంకా పనులు జరుగుతూనే ఉన్నాయి. కనుక కనీసం ఇప్పుడైనా సరే ముఖ్యమంత్రిగారిని, రోశయ్యగారిని కోరేది, ఆల్ పార్టీ డెలిగేషన్‌ను ఒక దానిని ఏర్పాటు చేసి, రేపో, ఎల్లుండో ఎప్పుడైనా సరే, అక్కడకు వెళ్లదాము, అక్కడ జరుగుతున్న ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరిగే డామేజ్ తెలుస్తుంది. అక్కడకే కాకుండా, ఢిల్లీకి కూడా వెళ్లదాము ఆ ప్రాజెక్టు పనులను ఆపడానికి ప్రయత్నం చేద్దాము. దానికి అస్యూరెన్స్ ఇవ్వమనండి. అది చెప్పిన తరువాత తప్పకుండా, we are ready to participate in all debates. Afterall, ఈ హౌజ్ అందరిదీ, వారిదే కాదు. We are all part of this House. పట్టిగా వాళ్లలాగా అల్లరి పెట్టేందుకు రాలేదు. ఇప్పటికే కరవుతో అల్లాడుతున్న ప్రదేశం అది. తీరని అన్యాయం జరుగుతున్నది. ఖచ్చితంగా దీనిపైన చర్చ తీసుకోవాలి. మమ్మల్ని వ్యక్తిగతంగా వాళ్లు ఎన్నో విధాలుగా మాట్లాడుతున్నా, మేము భరిస్తున్నాము పొద్దుటి నుండి. ఎందుకంటే ముఖ్యమైన ఈ అంశాన్ని డీవియేట్ చేయవద్దని. ఆర్‌డిఎస్ యొక్క ఈ సమస్యకు పరిష్కారం దొరకాలని మేము భరిస్తూ వస్తున్నాము. ఇప్పుడు సత్యనారాయణరెడ్డిగారు ఏమి మాట్లాడారండీ? వాళ్ల టిఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వాళ్ల వ్యవహారం ఏమిటో ఒకసారి తెలుసుకోమనండి. చివరకు రాజశేఖర్‌రెడ్డి వారి చేతికి చిప్పే ఇస్తాడు. నాలుగు రోజుల్లో వారికే

తెలుస్తుంది. అధ్యక్షా, కనీసం ఇప్పుడైనా సరే, ఆల్‌పార్టీ డెలిగేషన్‌కు యాక్సెప్ట్ చేయమనండి. చేసిన తరువాత then you can take VAT Bill for discussion. We will participate.

Hon'ble Speaker : We will take up the discussion on the Bill. Yes, Venkaiah garu......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం. వెల్ దగ్గర నిలబడి నినాదాలు ఇవ్వసాగారు)

I have also made it very clear Janardhan Reddy garu, you made an appeal. We will discuss it while taking up the demands. Yes, Venkaiah garu.......

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, కేంద్ర ఆర్థిక మంత్రి సారథ్యంలో .........

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, ఇప్పుడే దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు. ఒక బిల్లు పాస్ అయింది, రెండవ బిల్‌ను కన్సిడరేషన్‌లోకి తీసుకొని ఒక సభ్యుడు మొదలుపెట్టిన తరువాత, మధ్యలో లేచి ఒక ప్రస్తావన చేశారు. అయినా కూడా మేము అడ్డుకోలేదు. నేను ఏమంటున్నాను అంటే, ఇప్పుడే లేచి, మా డిమాండ్‌కు అస్యూరెన్స్ ఇవ్వండి, లేదూ ఇంకొక సలహా చెపుతూ, ఆ సలహా ప్రకారం నడుచుకోండి అని చెప్పడం, ఇదేమి పద్ధతి? వారు ఒక మాట అన్నారు. సభను నడుపుకునే మర్యాద, బాధ్యత అందరికీ ఉంది, మాకు కూడా ఉందని. చాలా సంతోషము. మీకు ధన్యవాదాలు. నేను కూడా దానిని గుర్తించమని కోరుతున్నాను. మీరు చెప్పండి, ఇన్నాళ్లు మీరు పరిపాలన చేశారు, ఒక బిల్లును కన్సిడరేషన్‌లోకి తీసుకొని, స్పీకర్‌గారి ఆదేశం ప్రకారం ఒకరు మాట్లాడుతున్నప్పుడు మధ్యలో లేచి వేరే అంశాన్ని టేకప్ చేసి, దాని మీద మాట్లాడండి అనడం న్యాయమేనా? మీరు చెప్పండి. మేము మరీ మరీ చెపుతున్నాము, వ్యాట్‌కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా దాని మీద డిస్కస్ చేయండి. మీరు ఇంకొక ఫార్మ్‌లో రండి, డిమాండ్స్ మీద రండి, లేకపోతే, మరొక దాంట్లో రండి, మీరు ఏ విధంగా వచ్చినా సభాపతి అనుమతితో మీరు మాట్లాడండి. అప్పుడు గవర్నమెంట్ సమాధానం చెప్పే దానికి తయారుగా ఉంటుంది, తప్పా, మధ్యలో లేచి మీరు ఈ మాట చెప్పండి, మీరు హామి ఇవ్వండి అని అడగటం ధర్మం కాదు, న్యాయం కాదు, సబబు కాదు, సభను నడుపుకునే తీరు అది కాదు. దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, హౌజ్ ఏ పరిస్థితుల్లో ఉందో రోశయ్యగారు ఆలోచించాలి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

హౌజ్‌కు వచ్చినప్పటి నుండి మేము కొన్ని డిమాండ్స్ పెట్టాము. అక్కడ కడుతున్న పవర్ ప్రాజెక్టు పనులను ఆపాలి, రైతులకు నీళ్లు ఇవ్వాలి అన్నాము. అదే మాదిరిగా, మేము ఉదయం నుండి అడుగుతూనే ఉన్నాము, మీరు అప్పీల్ చేస్తూనే ఉన్నారు. అదే మాదిరిగా అధికారపక్షం అయితే బిల్లును మూవ్ చేశారు పాస్ చేసుకున్నది. మేము ఇక్కడే ఉన్నాము. తరువాత అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను మీరు అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వారంతా ఏమి చెప్పారు ప్రాజెక్టు సైట్ దగ్గరకు వెళ్లదాము అని చెప్పారు. ఇప్పుడు మీరు ఆలోచించండి. ఈ సజేషన్ వల్ల ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమిటి? ఆర్‌డిఎస్ నీళ్లు పూర్తిగా మనవి. 93 శాతం మనకు అధికారం ఉండగా, 7 శాతం మాత్రమే కర్ణాటకకు అధికారం ఉంది. ఇంటర్ స్టేట్ అవార్డును వయలేట్ చేసి వారు ఈ రోజు పవర్ ప్రాజెక్టుకు పర్మిషన్ ఇచ్చారు. అది తప్పు. ఇటువంటి వాటిని మనమందరం కలిసి ఫైట్ చేయాలని మంత్రిగారే తమ సమాధానంలో చెప్పారు. అందుకు మేము కూడా సుముఖంగా ఉన్నాము. ఆల్ పార్టీ డెలిగేషన్ వెళ్లదాము, అక్కడ చూసి వచ్చిన తరువాత, ఢిల్లీకి వెళ్లి, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని వద్దాము ఈ ప్రాజెక్టు రానీయకుండా. అలా చేయమంటే రోశయ్యగారు ఎందుకు వెనక్కిపోతున్నారు? ముఖ్యమంత్రిగారు ఎందుకు మాట్లాడరు? దయచేసి

ఆలోచించండి. ఇదెంతో ప్రాధాన్యం గల అంశం. వ్యాట్ కూడా ముఖ్యమైనదే. దానిని కూడా చర్చించాలి. ఓవైసీగారు కూడా చెపుతున్నారు. ఆయనా ఆలోచించాలి. ఆల్ పార్టీ ఫ్లోర్ లీడర్స్ ఆలోచించాలి. అక్కడి రైతుల ప్రయోజనాలను పరిరక్షించాలి. వ్యాట్ బిల్లు విషయంలో మేము మీకు సహకరిస్తామంటే, మీరు సహకారం తీసుకోకుండా వెనక్కి పోవడంలో మీ ఉద్దేశ్యం ఏమిటని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇప్పటికైనా సరే పంతాలకు, పట్టింపులకు పోకుండా ఆల్ పార్టీ డెలిగేషన్‌కు ఒప్పుకోమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

Hon'ble Speaker : Yes, Venkaiah garu you start the discussion on the Bill.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, కేంద్ర ఆర్థిక మంత్రి సారథ్యంలో అన్ని రాష్ట్రాలను ఒప్పించి, ఒకే అభిప్రాయానికి తీసుకుని వచ్చి ఈ వ్యాట్ బిల్లును తీసుకుని రావడం జరిగింది. ఇంతవరకు అమలులో ఉన్న అమ్మకపు పన్ను చట్టాలు వివిధ రాష్ట్రాల్లో విభిన్నంగా ఉన్నాయి. పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు ..........

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు వెల్ దగ్గర నిలబడి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. వ్యాట్ మీద చర్చ ముగిసిన తరువాత I will come to you.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, తమిళనాడు, మహారాష్ట్ర, మొదలైన రాష్ట్రాల్లో వ్యవసాయోత్పత్తులపైన పన్ను మినహాయించడం వల్ల మన రాష్ట్రం నుండి...........

(సభ ఆర్డర్‌లో లేనప్పుడు బిల్లును ఏ విధంగా కన్సిడర్‌లోకి తీసుకుంటారు అని తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రశ్నించారు )

అధ్యక్షా, చెక్‌పోస్టుల ద్వారా నిఘాను ముమ్మరం చేయడం ద్వారా అక్కడి పరిస్థితులను గ్రహించి....

(అంతరాయం )

వ్యాట్ విధానం వల్ల ఒకే పన్ను విధానాన్ని తీసుకుని వచ్చి, 4 పర్సెంట్ పన్నుతో కొన్ని సరుకులు, 12.5 శాతం పన్నుతో కొన్ని సరుకులు ........

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఈ చర్చ కానీయండి. I will come back to you. మీరు కూర్చోండి.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, రూ. 500 కోట్లు దీనికి కేటాయించింది. అధ్యక్షా, ఒక మన రాష్ట్రంలోనే సుమారుగా రూ. 2850 కోట్లు రెవిన్యూ లోటు ....

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : బిల్లు మీద చర్చ పూర్తి కానివ్వండి. I will come to you. మీరు దయచేసి కూర్చోండి. Let him complete.

(అఖిల పక్షం కావాలి, అఖిల పక్షం కావాలి అని అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు నినాదాలివ్వసాగారు)

శ్రీ వి. వెంకయ్య : కొనుగోలుదార్లకు ఎన్నో సౌకర్యాలు కల్గడమే కాకుండా, ప్రభుత్వానికి .........

(అంతరాయం )

ఇప్పుడు ఉన్న వర్గీకరణ ఆధారంగా విధించే అమ్మకం పన్ను .........

(అంతరాయం )

MR. SPEAKER : I have to pass this Bill. బిల్లు అయిన తరువాత మీరు మాట్లాడండి. I will come to you. Let the Bill be taken into consideration.

శ్రీ వి.వెంకయ్య : అధ్యక్షా, పూర్తి స్థాయి పన్ను విధింపు విషయంలో సింగిల్ పాయింట్ ట్యాక్స్ విధానం .......

(అంతరాయం )

MR. SPEAKER : : Please take your seats. I have to pass this Bill. ఈ బిల్లును పాస్ చేసుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ రోజు సాయంకాలం మనం ఈ సెషన్ పెట్టుకున్నాము.

సా.**5.00**

శ్రీ వి.వెంకయ్య : వ్యాట్ వల్ల వ్యాపారస్తులకు చాలా సౌకర్యాలున్నాయి. నెం . 1 . రిజిస్ట్రేషన్. ప్రభుత్వం ఎపిజిఎస్‌టి చట్టంలో రిజిస్ట్రేషన్ కొరకు కట్టవలసిన రిజిస్ట్రేషన్ ఫీజు ప్రతి సంవత్సరంలో కట్టవలసిన రెవిన్యూ ఫీజు వ్యాట్ యాక్ట్‌లో లేదు. మరియు ష్యూరిటీ, సెక్యూరిటీ డిపాజిట్ కూడా వ్యాట్ యాక్ట్‌లో రిజిస్ట్రేషన్ కొరకు సమర్పించవలసిన అవసరం లేదు. ఎపిజిఎస్‌టి లో కంట్రోల్ అండ్ ఫార్మాలిటీ మెకానిజం ..

( అంతరాయం )

తగ్గించి కట్ట వచ్చు. దీనిలో సెక్యూరిటీ అప్రోచ్ ముఖ్యంగా నెం . 1 బిలో ఫైవ్ ల్యాక్స్ ...

(అంతరాయం )

MR. SPEAKER : I appeal to you to kindly resume your seats. Let the debate on the Bill be continued.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, ఎపిజిఎస్‌టి యాక్టులో ప్రతి నెలా డీలర్ రిటర్న్ ఫైల్ చేయాలి. మరి వ్యాట్ చట్టంలో వ్యాట్ డీలర్సు ప్రతి నెలా రిటర్న్స్ ఇవ్వాలి. అది కాకుండా టర్నోవర్ డీలర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి రిటర్న్ ఇస్తే సరిపోతుంది. ఇదే విధంగా ఎపిజిఎస్‌టిలో ఇలాంటి లక్షణం లేదు. అదీ కాకుండా ...

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఇది ఇంపార్టెంట్ బిల్ అండీ. Take your seats.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, వ్యాట్‌లో గాని, టర్నోవరు రిటర్న్సులో గాని అలాంటి పట్టికలు ఇవ్వవలసిన అవసరం లేదు. Returns are very simple.

(Interruptions)

MR. SPEAKER : I am appealing once again. మీరు పోయి కూర్చోండి. అవునండీ, మీరు అడిగే డిమాండు మీరు అడిగేరు. దాని మీద వాళ్లు చెప్పేది వాళ్లు చెప్పేరు. క్లోజ్ చేయాలి కదా. ఇలా పట్టుబడితే ఎలా? ఇది ఇంపార్టెంట్ బిల్.

శ్రీ వి. వెంకయ్య : : అధ్యక్షా, టర్నోవరు పైన 1 శాతం ....

( అంతరాయం )

నెంబర్ 2, ప్రస్తుత వ్యాపారస్థులు ప్రతి సంవత్సరం అసెస్మెంట్ చేసుకోవలసిన అకౌంటు పుస్తకాలను తీసుకువెళ్లి వ్యాట్ పన్ను విధించే అధికారికి సి.ఎ. ఇచ్చిన వాయిదాల ప్రకారంగా పన్ను మదింపు చేసుకోవాలి. ప్రతిపాదించిన వ్యాట్ చట్ట ప్రకారంగా ప్రతి నెల లోనూ ఇచ్చిన రిటర్న్స్ ప్రకారం ఎసెస్మెంటు అవసరం లేదు. ముఖ్యంగా ఇది సెల్ఫ్ ఎసెస్మెంటు. ప్రీ ఎసెస్మెంటు. సంవత్సరం ప్రాంతంలో ఎసెస్మెంటు చేయించుకోవలసిన అవసరం లేదు.

మూడవది, వ్యాపారస్థులు కొనుగోలు చేసిన సరకులపై చెల్లించవలసిన మొత్తం అమ్మకం పైన చెల్లించవలసిన పన్ను నుండి మినహాయింపు ఇస్తారు.

( అంతరాయం)

MR. SPEAKER: I am sorry. I have left with no option but to pass the bill.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, వ్యాట్ అమలు లో ఉన్న సరకులు గత సంవత్సరంలో ఎప్పుడు కొనుగోలు చేసినా వాటి పైన చెల్లించవలసిన పన్ను వ్యాపారస్థులకు క్రెడిట్ ఇస్తారు. రూ.5 లక్షల టర్నోవరు లోపు ఉన్న చిన్న చిన్న వ్యాపారస్థులు రిజిస్ట్రేషను లేకుండా వాణిజ్య పన్నుల అధికారి నుండి ఎలాంటి ...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : కూర్చోండి. Bill has to be passed.

శ్రీ వి. వెంకయ్య : వినియోగదారులకు బిల్లులో పన్ను వేరుగా సూచించబడుతుంది. కాబట్టి వారు కొన్న సరుకులపై ఎంత పన్ను చెల్లించినదీ తెలుసుకోగలుగుతారు. టాక్స్ పై టాక్సు విధించిన తరువాత ...

(అంతరాయం)

MR. SPEAKER : Kindly resume your seats. రిప్లయి తర్వాత నేను మంత్రి గారితో మాట్లాడతాను.

శ్రీ వి. వెంకయ్య : కావున పన్ను భారం తగ్గుతుంది. వ్యాట్లో 4 శాతం మరియు 12.5 శాతం రెండు రేట్లు మాత్రమే ఉన్నందువల్ల ప్రస్తుతం ఫిక్స్డ్ పాయింట్ రేటు గల సిమెంటు, వంటగ్యాస్, 20 శాతం రేటు గల కాస్మొటిక్స్, టూత్ పౌడర్సు 12.5 శాతం రేటుకి తగ్గించారు. దాని వల్ల ఈ వస్తువులను కొనుగోలు చేసే మధ్యతరగతి వినియోగదారులకు పన్ను భారం చాలా తగ్గుతుంది. ముఖ్యంగా మందులపై ప్రస్తుతం ఉన్న 10 శాతం రేటు పైన వ్యాట్ చట్టం ప్రకారం 4 శాతం పన్ను తగ్గుతుంది. దీని వల్ల పౌరులకు, వృద్ధులకు పన్ను భారం తగ్గుతుంది. అలాగే బంగారం, వెండి ఆభరణాలపై ఒక శాతం పన్ను కొనసాగడం జరుగుతుంది. దీని వల్ల ముఖ్యంగా మహిళలకు బంగారం ఆభరణాలు కొనడంలో పన్ను భారం ఉండదు.

( అంతరాయం)

ఈ విధంగా ప్రతిపాదించిన బిల్లు ఇంత సమర్థవంతంగా ఉండాలంటే ఈ క్రింది సూచనలు అమలు పరచాలి. ముున్ముందు ఈ మార్పులు చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER : I once again request you to kindly resume your seats.

శ్రీ వి. వెంకయ్య : అధ్యక్షా, నెంబర్ వన్, రిబేటును సక్రమంగా అమలు పరచే వీలు కల్పించాలి. అది సరిగా జరగకపోతే వ్యాపారస్థులకు వ్యాట్‌పై నమ్మకం పోతుంది. నిరాశ పడతారు. రెండు, ఆడిట్ పేరుతో వాణిజ్య పన్నుల శాఖలోని అధికారుల వేధింపులు లేకుండా చూడాలి. మూడు, ప్రభుత్వం ఎపిజిఎస్‌టి చట్టం ప్రకారం సంస్థలకు ఎన్నో మినహాయింపులు ఇచ్చారు. అదే విధంగా ...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : ఇది ఇంపార్టెంట్ బిల్లు. Kindly allow the discussion to go on.

శ్రీ వి. వెంకయ్య : కాబట్టి, రిఫండ్ ఇవ్వవలసి వస్తుంది. దానికి సక్రమమైన ఆదేశాలు ఇవ్వాలి. వ్యాపారస్థులు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ....

MR. SPEAKER : I am once again appealing to all of you. ఈ బిల్లు పైన పార్టిసిపేట్ కండి. I am once again appealing. You can speak on the bill as well as the statutory resolution. ఈ రెండింటి పైన మీరు మాట్లాడండి.

( అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, రెండు బిల్లుల గురించీ చెబుతున్నాను. చాలా ప్రధానమైన బిల్లు. సభలో ప్రశాంతత లేకుండా బాధాకరమైన పద్ధతులలో ఈ బిల్లు పాస్ కాబడుతోంది. ఇప్పటికే ఒక బిల్ పాసైంది. దీనిలో తమరితో చేసే అపీల్ ఏమంటే ఈ బిల్లుకు సంబంధించిన ఒక రెజల్యూషన్ మనం చేయాల్సిన అవసరం ఉంది. అంటే రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ బిల్లు తయారు చేయడంలో పశ్చిమ బెంగాల్ ఫైనాన్స్ మినిస్టరు గారి అధ్యక్షతన జరిగినప్పటికీ కూడా అక్కడున్న లెఫ్ట్ ఫ్రంట్ పార్టీ ఒక మాట చెప్పింది. ఏమంటే రాష్ట్రాలకు నష్టం వస్తుందని. రాష్ట్రాలకు వచ్చే నష్టాన్ని పూడ్చడం కోసం ఖచ్చితంగా ఏ పద్ధతులలో నైనా కొంత వెసులుబాటు కలిగి ఉండాలి. ఆ రకమైన క్లాజు ఒకటి చేర్చాలి. లేకుంటే రాష్ట్రాలకు నష్టం వస్తుంది. అందుచేత ఈ అంశాలన్నింటినీ మనం గమనించాల్సిన అవసరం ఉంది.

## VOTING ON THE ANDHRA PRADESH VALUE ADDED TAX BILL, 2005

### Statutory Resolution

MR. SPEAKER : The following Statutory Resolution given notice of by Sri Nomula Narasimhaiah and others is before the House.

Now, the question is :

" That this House disapproves the Andhra Pradesh Value Added Ordinance, 2005 (A.P. Ordinance No. 1 of 2005) promulgated by Governor on 31st January, 2005."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

MR. SPEAKER : Now, the question is :

" That the Andhra Pradesh Value Added Tax Bill, 2005" be taken into Consideration.

(Pause)

The motion was adopted and the Bill was taken into Consideration.

MR. SPEAKER : I shall now put the Clauses to vote.

The question is:

"The Clauses 2 to 81 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 81 were added to the Bill.

**Schedule - I**

**Official Amendment**

**SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:**

**" That in schedule -I Item No.44 Seeds of Grass, Vegetables & Flowers " Substitute " Seeds for Sowing and gardening purposes"**

MR. SPEAKER :Amendment moved. The question is:

" That In Schedule-I Item No. 44 " Seeds of grass, vegetables and flowers " substitute " Seeds for sowing and gardening purposes."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. SPEAKER : The question is:

"That Schedule-I as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and the Schedule-1 as amended was added to the Bill.

MR. SPEAKER : The question is :

" That Schedules II and III do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Schedules II and III were added to the Bill.

**Schedule-IV**

**OFFICIAL AMEMNDMENT-I**

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That in schedule-IV Item 55, shall be omittd"

MR. SPEAKER : Amendment moved The question is :

" That In Schedule - IV Item 55, shall be omitted."

(Pause)

The motion was adopted and amendment was carried.

**OFFICIAL AMEMNDMENT-II**

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I beg to move:

"That in Schedule_IV, renumber items 56 to 91 as Items 55 to 90 respectively"

MR. SPEAKER : Amendment moved the Question is :

" That In Schedule -IV, renumber items 56 to 91 as items 55 to 90 respectively."

(Pause)

The motion was adopted and the amendment was carried.

MR. SPEAKER : The question is :

Schedule-IV as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Schedule-IV as amended was added to the Bill.

MR. SPEAKER : The question is :

" That Schedule V, Schedule VI, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Schedule V, Schedule VI, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KONATHALA RAMAKRISHNA : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Value Added Tax Bill, 2005",  be passed.

MR. SPEAKER  :  Motion moved.  The question is :

" That the Andhra Pradesh Value Added Tax Bill, 2005",  be passed.

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. SPEAKER :  Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

**( The House then adjourned at 5-13 PM to meet again at 8-30 AM on Monday, the 14th of March, 2005)**